సంపుటము–XX
సమావేశము–XI - 14వ శాసన సభ
నంబరు. 4

వెల : రూ. 18–00
08 మార్చి, 2018
గురువారం (నాల్గవ రోజు)
(శక సంవత్సరము–1939
ఫాల్గుణ – 21.)

ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

ANDHRA PRADESH
LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక
OFFICIAL REPORT

విషయ సూచిక

క్రమ సంఖ్య	విషయం		పేజీ నం.
1.	సభ ప్రారంభం (ఉ.గం. 9.00లకు)	....	01–01
2.	వాగ్రూప ప్రశ్నలు – సమాధానాలు	....	01–51
3.	ప్రభుత్వ బిల్లు ప్రవేశపెట్టుట (Andhra Pradesh Police reforms amendment bill, 2018)	....	51–51
4.	మాజీ మంత్రివర్యులు డా. కామినేని శ్రీనివాస్ మరియు శ్రీ పి. మాణిక్యాలరావు గార్లు వారి మంత్రి పదవులకు రాజీనామా చేయుటకు గల కారణాలను సభకు నివేదించడం	....	52–62
5.	అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గౌ. ముఖ్యమంత్రిగారి ప్రకటన	....	62–70
6.	సాధారణ బడ్జెట్ 2018–19 సభలో ప్రవేశపెట్టుట	....	70–110
7.	వ్యవసాయ బడ్జెట్ 2018–19 సభలో ప్రవేశపెట్టుట	....	111–141
8.	సభ వాయిదా (మధ్యాహ్నం గం. 2. ని.లకు)	....	141–141

J.No. 156/18

ఆంధ్రప్రదేశ్ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	ః	డా. కోడెల శివప్రసాదరావు
ఉప సభాపతి	ః	శ్రీ మండలి బుద్ధప్రసాద్
కార్యదర్శి(ఇంచార్జ్)	ః	శ్రీ ఎం. విజయరాజు
ఉప కార్యదర్శులు	ః	శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు
సహాయ కార్యదర్శులు	ః	శ్రీ పి.వి.సుబ్బారెడ్డి
		శ్రీ కె.రాజకుమార్
		శ్రీమతి ఆర్.వనితారాణి
		శ్రీమతి డా.వై.కామేశ్వరి
		శ్రీ ఇ. సంజీవరావు
		శ్రీ కె.వెంకటేశ్వరరావు
		శ్రీ డి.జగన్‌మోహన్‌రావు
		శ్రీ బి.ప్రభాకర్‌రావు
చీఫ్ రిపోర్టర్	ః	శ్రీ శ్రీనివాస్ అల్లాడి

– – –

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

గురువారం 8 వ తేది, మార్చి, 2018

(సభ ఉ.9.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

మిస్టర్ స్పీకర్ : ఈరోజు ప్రపంచ మహిళా దినోత్సవం సమస్త మహిళాలోకానికి ఈ సభ హృదయపూర్వకంగా శుభాకాంక్షలను తెలియజేస్తుంది. ప్రతి ప్రభుత్వం, ప్రతి వ్యక్తి, ప్రతి కుటుంబం, ప్రతి వ్యవస్థ కూడా సమగ్రమైన మహిళాసాధికారత కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని ఈ సభ విజ్ఞప్తి చేస్తుంది. Now Question Hour. Question No.3590 Minister for Municipal Administration.

అమరావతి రాజధాని ప్రాంతంలో కంపెనీల కోసం భూమి కేటాయింపు

ప్రశ్న నెం.3590 (29)

శ్రీ తెనాలి శ్రావణ్ కుమార్, ఎమ్మెల్యే

గౌరవనీయులైన పురపాలక పరిపాలన శాఖామంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) అమరావతి రాజధాని పరిధిలో వివిధ పరిశ్రమలను నెలకొల్పడం కోసం భూములు తీసుకున్న వారు అక్కడ ఎటువంటి పనులు ప్రారంభించలేదనే విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? మరియు

ఆ) అయితే, వారికి కేటాయించిన భూమి విస్తీర్ణంతోబాటు ఆయా కంపెనీల వివరాలు ఏమిటి? మరియు అందుకు సంబంధించి తీసుకున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన పురపాలక పరిపాలన శాఖామంత్రి (డా.పి.నారాయణ)

అ) అవునండీ.

ఆ) మొత్తం 1260.84 ఎకరాల భూమిని 46 ఆర్గనైజేషన్స్‌కి ఇవ్వడం జరిగింది. అందులో 1) ఇండో యుకే ఆరోగ్య సంస్థకు (1వ దశలో 50.00 ఎకరాలు)

2) బిఆర్ఎస్ మెడిసిటీ హెల్త్‌కేర్ అండ్ రీసెర్చ్ ప్రైవేటు లిమిటెడ్ (100.00 ఎకరాలు) సత్వరమే పనులు ప్రారంభించవలసిందిగా రెండు కంపెనీలకు సిఆర్‌డిఏ నోటీసులు జారీ చేసింది. ఇంకా కన్‌స్ట్రక్షన్ స్టార్ట్ చేయలేదు.

SUPPLEMENTARY NOTE
on
LAQ No. 3590 (S) notice given by Sri Tenali Sravan Kumar, M.L.A.,

In pursuance of the resolution passed by the AP State Assembly on 0309-2014. In exercise of powers vested u/s 3(3) of the AP CRDA Act, 2014 the Government notified the Capital City area comprising 24 Revenue Villages and Part of Tadepalli Municipality vide G.O.Ms.No. 254, MA & UD (M2) Department, dated: 30-12-2014. The Government directed the AP CRDA to undertake development schemes as provided in Chapter-IX of the AP CRDA Act, 2014 through Land Pooling Scheme in the Capital City area and notified the AP Capital City LPS (F&I) Rules, 2015 vide G.O.Ms.No. 1, MA & UD (M2) Department, dated: 01-01-2015 as per Section 53(f) of the AP CRDA Act, 2014 a share of total area of the scheme specified by the authority in lieu of the cost of development towards the provision of infrastructure, amenities, trunk infrastructure will vest with AP CRDA / Govt. under Land Pooling Scheme and the Authority may use this land for development of Capital City area or for residential or Commercial or public or semi-public or any other purposes as may be approved by the Authority.

The appropriate authority / Govt. have allotted lands to various institutions for development of the Capital City and to provide amenities and facilities to the residents of Capital City in terms of education medical and other services. An extent of Ac. 1260.84 cents have been allocated to 46 institutions under various Govt. Orders (statement enclosed duly indicating the status of the project).

Details of Land Allotment in Amaravati as per various G.Os as on 20.02.2018

S. No	Name of the Organisation	Activity	Extent allocated (In Acres)			G.O. No. & Date	Land cost per acre (In Rs. Crore)	Paid land cost	Lease/Sale Agreement/ Deed executed	Given Possession of Land	Status of the project
			Phase-1	Phase-2	Total						
1	Vellore Institute of Technology	Integrated Multi-Disciplinary University	100.00	100.00	200.00	G.O.Ms.No.171 MA&UD (CRDA.2) Dept., Dt.04-07-2016	0.50	Yes	Yes - Sale Agreement and Sale Deed done	Yes	Built 3.0 Lakh SFt space in year 1. Started academic classes in Jul 2017. Executed Sale deed for Phase-1 land of 100 Ac.
2	SRM University	Integrated Multi-Disciplinary University	100.00	100.00	200.00	G.O.MS No. 296 MA&UD (CRDA.2) Dept.,Dt: 16-11-2016	0.50	Yes	Yes - Sale Agreement and Sale Deed done	Yes	Built 7.0 Lakh SFt space in year 1. Started academic classes in Jul 2017. Requesting for Project revision
3	Amrita University	Integrated Multi-Disciplinary University	150.00	50.00	200.00	G.O.Ms.No 312 MA&UD (CRDA.2) Dept., Dt.01-12-2016	0.50	Yes	Under process	Yes	Access road, Power supply and Water supply provided. Got approvals and started construction in Feb 2018.
4	National Institute of Design	Designing Institute	50.00	0.00	50.00	G.O.Ms.No.171 MA&UD (CRDA.2) Dept., Dt.04-07-2016	0.00	NA	Under process	Yes	Obtained approvals. Construction commenced in May 2017
5	Indo-UK Institute of Technology	Integrated Healthcare project	50.00	100.00	150.00	G.O.Ms.No.171 MA&UD (CRDA.2) Dept., Dt.04-07-2016	0.50	Yes	Under process	Yes	Letter of Allotment issued, Soil tests completed. Performed Foundation ceremony. Master planning & Approvals are under process. Construction yet to be started.
6	BRS Medicity and Healthcare Research Private Limited	Integrated Healthcare project	100.00	0.00	100.00	G.O.Ms.No 330 MA&UD (CRDA.2) Dept., Dt.13-12-2016	0.50	Yes	Under process	Yes	Performed Foundation ceremony. Approvals under process. Construction yet to be started.
7	Sub- Divisional Police Office (SDPO)	Police station and Police Office	1.50	0.00	1.50	G.O.Ms.No 331 MA&UD (CRDA.2) Dept., Dt.13-12-2016	0.00	NA	Under process	Yes	Letter of Intent issued. Site given possession. Construction yet to be commenced.
8	Dr. B.R. Ambedkar Smutivanam (ADCL)	Memorial Park	20.00	0.00	20.00	G.O.Ms .No.368 MA&UD (CRDA.2) Dept., Dt.18-10-2017	0.00	NA	Under process	Yes	Letter of Intent issued. Master Planning & Designs under process.
9	Central Public Works Dept. (CPWD)	General Pool Office and Residential complexes	28.00	0.00	28.00	G.O.Ms.No 310 MA&UD (CRDA.2) Dept., Dt 01-12-2016	1.00	NA	No	No	Letter of Intent issued. Site not given possession due to Master Plan revision of Amaravati Govt. Complex.
10	Reserve Bank of India	Office and Residential complexes	11.00	0.00	11.00	G.O.Ms.No 311 MA&UD (CRDA.2) Dept., Dt.01-12-2016	1.00	No	No	No	Letter of Intent issued. Site not given possession due to Master Plan revision of Amaravati Govt. Complex.
11	Indian Navy	Naval office & Rescue boats unit	15.00	0.00	15.00	G.O.Ms .No.281 MA&UD (CRDA.2) Dept., Dt.21-07-2017,	1.00	No	No	No	Letter of Intent issued. Site not given possession due to Master Plan revision of Amaravati Govt. Complex.
12	Bureau of Indian Standards (BIS)	Office Space	0.30	0.00	0.30	G.O.Ms .No.281 MA&UD (CRDA.2) Dept., Dt.21-07-2017	1.00	No	No	No	Letter of Intent issued. Site not given possession due to Master Plan revision of Amaravati Govt. Complex.
13	Dept. of Posts	Office space	5.50	0.00	5.50	G.O.Ms .No.281 MA&UD (CRDA.2) Dept., Dt.21-07-2017	1.00	No	No	No	Letter of Intent issued. Site not given possession due to Master Plan revision of Amaravati Govt. Complex.
14	Food Corporation of India (FCI)	Office Space	1.10	0.00	1.10	G.O.Ms .No.281 MA&UD (CRDA.2) Dept., Dt.21-07-2017,	4.00	No	No	No	Letter of Intent issued. Site not given possession due to Master Plan revision of Amaravati Govt. Complex.

Details of Land Allotment in Amaravati as per various G.Os as on 20.02.2018

S. No	Name of the Organisation	Activity	Extent allocated (in Acres)			G.O. No. & Date	Land cost per acre	Paid land	Lease/Sale Agreement/	Given Possession	Status of the project
15	Life Insurance Corporation of India (LIC)	Office Space	0.75	0.00	0.75	G.O.Ms .No.281 MA&UD (CRDA.2) Dept., Dt.21-07-2017,	4.00	No	No	No	Letter of Intent issued. Site not given possession due to Master Plan revision of Amaravati Govt. Complex.
16	State Bank of India	Office & Residential	3.30	0.00	3.30	G.O.Ms .No.281 MA&UD (CRDA.2) Dept., Dt.21-07-2017,	4.00	No	No	No	Letter of Intent issued. Site not given possession due to Master Plan revision of Amaravati Govt. Complex.
17	Andhra Bank	Office & Residential	2.65	0.00	2.65	G.O.Ms .No.281 MA&UD (CRDA.2) Dept., Dt.21-07-2017,	4.00	No	No	No	Letter of Intent issued. Site not given possession due to Master Plan revision of Amaravati Govt. Complex.
18	Bank of India	Office & Residential	1.50	0.00	1.50	G.O.Ms .No.281 MA&UD (CRDA.2) Dept., Dt.21-07-2017,	4.00	No	No	No	Letter of Intent issued. Site not given possession due to Master Plan revision of Amaravati Govt. Complex.
19	NABARD	Office & Residential	4.30	0.00	4.30	G.O.Ms .No.281 MA&UD (CRDA.2) Dept., Dt.21-07-2017,	4.00	No	No	No	Letter of Intent issued. Site not given possession due to Master Plan revision of Amaravati Govt. Complex.
20	CAG	Office & Residential	17.00	0.00	17.00	G.O.Ms .No.368 MA&UD (CRDA.2) Dept., Dt.18-10-2017	1.00	No	No	No	Letter of Intent issued. Site not given possession due to Master Plan revision of Amaravati Govt. Complex.
21	New India Assurance Company	Office & Residential	1.93	0.00	1.93	G.O.Ms .No.368 MA&UD (CRDA.2) Dept., Dt.18-10-2017	4.00	No	No	No	Letter of Intent issued. Site not given possession due to Master Plan revision of Amaravati Govt. Complex.
22	Hindustan Petroleum Corporation Limited (HPCL)	Office space	0.50	0.00	0.50	G.O.Ms .No.368 MA&UD (CRDA.2) Dept., Dt.18-10-2017	4.00	No	No	No	Letter of Intent issued. Site not given possession due to Master Plan revision of Amaravati Govt. Complex.
23	Syndicate bank	Office & Residential	1.30	0.00	1.30	G.O.Ms .No.368 MA&UD (CRDA.2) Dept., Dt.18-10-2017	4.00	No	No	No	Letter of Intent issued. Site not given possession due to Master Plan revision of Amaravati Govt. Complex.
24	APNRT Society	Office space	5.00	0.00	5.00	G.O.Ms .No.368 MA&UD (CRDA.2) Dept., Dt.18-10-2017	2.00	No	No	No	Letter of Intent issued. Site not given possession due to Master Plan revision of Amaravati Govt. Complex.
25	APCOB	Office , Residential & Training Centre	4.00	0.00	4.00	G.O.Ms .No.368 MA&UD (CRDA.2) Dept., Dt.18-10-2017	2.00	No	No	No	Letter of Intent issued. Site not given possession due to Master Plan revision of Amaravati Govt. Complex.
26	Indian Oil Corporation Ltd (IOCL)	Fuels Retail Outlet	0.40	0.00	0.40	G.O.Ms .No.281 MA&UD (CRDA.2) Dept., Dt.21-07-2017,	4.00	No	No	No	Letter of Intent issued.

Details of Land Allotment in Amaravati as per various G.Os as on 20.02.2018

S. No	Name of the Organisation	Activity	Extent allocated (in Acres)			G.O. No. & Date	Land cost per acre	Paid land	Lease/Sale Agreement/	Given Possession	Status of the project
27	State Archaeological Museum	Archaeological Museum	8.00	0.00	8.00	G.O.Ms .No.281 MA&UD (CRDA.2) Dept., Dt.21-07-2017,	0.00	No	No	No	Letter of Intent issued.
28	AP state Civil supplies Corporation Limited	Fuels Retail Outlet	0.40	0.00	0.40	G.O.Ms .No.281 MA&UD (CRDA.2) Dept., Dt.21-07-2017,	0.50	Yes	No	No	Letter of Intent issued.
29	Resident Plot for PV Sindhu	Residential Plot	0.20	0.00	0.20	G.O.Ms .No.281 MA&UD (CRDA.2) Dept., Dt.21-07-2017,	0.00	NA	No	No	Letter of Intent issued.
30	NIFT	Fashion desing Institute	10.00	0.00	10.00	G.O.Ms .No.281 MA&UD (CRDA.2) Dept., Dt.21-07-2017	0.00	No	No	No	Letter of Intent issued.
31	RITES	Regional Office & Training Center	1.00	0.00	1.00	G.O.Ms .No.368 MA&UD (CRDA.2) Dept., Dt.18-10-2017	4.00	No	No	No	Letter of Intent issued.
32	State Forensic science Laboratory	Office & Residential	3.00	0.00	3.00	G.O.Ms .No.368 MA&UD (CRDA.2) Dept., Dt.18-10-2017	0.00	NA	No	Yes	Letter of Intent issued.
33	Nandamuri Basava Taraka Ramarao Memorial Cancer Foundation	Medical College & Cancer Hospital	15.00	0.00	15.00	G.O.Ms .No.368 MA&UD (CRDA.2) Dept., Dt.18-10-2017	0.25	Yes	No	No	Letter of Intent issued.
34	Xavier School of Management (XLRI)	Management & Bussiness School	50.00	0.00	50.00	G.O.Ms .No.368 MA&UD (CRDA.2) Dept., Dt.18-10-2017	0.10	Yes	No	No	Letter of Intent issued.
35	Gopichand Badminton Academy	Badminton Academy	12.00	0.00	12.00	G.O.Ms .No.368 MA&UD (CRDA.2) Dept., Dt.18-10-2017	0.10	Yes	No	No	Letter of Intent issued.
36	Brahmakumaris Society	Spiritual & Health education	10.00	0.00	10.00	G.O.Ms .No.368 MA&UD (CRDA.2) Dept., Dt.18-10-2017	0.10	Yes	No	No	Letter of Intent issued.
37	Kidambi Srikanth, Badminton Player	Residential Plot	0.21	0.00	0.21	G.O.Ms .No.368 MA&UD (CRDA.2) Dept., Dt.18-10-2017	0.00	NA	No	No	Letter of Intent issued.
38	Hyderaabad Eye Institute	Integrated Healthcare project	12.00	0.00	12.00	G.O.Ms .No.368 MA&UD (CRDA.2) Dept., Dt.18-10-2017	0.25	Yes	No	No	Letter of Intent issued.

Details of Land Allotment in Amaravati as per various G.Os as on 20.02.2018

S. No	Name of the Organisation	Activity	Extent allocated (in Acres)			G.O. No. & Date	Land cost per acre	Paid land	Lease/Sale Agreement/	Given Possession	Status of the project
39	HCL Technologies Ltd (HCL)	IT Project	20.00	0.00	20.00	G.O.Ms .No.422 MA&UD (CRDA.2) Dept., Dt.05-12-2017	0.50	No	No	No	Land yet to be identified
40	Civil Services Institute of Andhra Pradesh	Institute	4.00	0.00	4.00	G.O.Ms .No. 40 MA&UD (CRDA.2) Dept., Dt.25-01-2018	0.10	No	No	No	Land yet to be identified
41	National Biodiversity Museum	Bio-Diversity Museum	25.00	0.00	25.00	G.O.Ms .No.281 MA&UD (CRDA.2) Dept., Dt.21-07-2017,	0.00	No	No	No	Land yet to be identified
42	Kendriya Vidyalaya - 1	Central School	5.00	0.00	5.00	G.O.Ms .No.281 MA&UD (CRDA.2) Dept., Dt.21-07-2017	0.00	No	No	No	Letter of allotment issued. Sent the proposal to GoI for sanction of School.
43	Kendriya Vidyalaya - 2	Central School	5.00	0.00	5.00	G.O.Ms .No.281 MA&UD (CRDA.2) Dept., Dt.21-07-2017	0.00	No	No	No	Letter of allotment issued. Sent the proposal to GoI for sanction of School.
44	AP Human Resources Development Corporation	Human resources Training Institute	25.00	0.00	25.00	G.O.Ms.No.171 MA&UD (CRDA.2) Dept., Dt.04-07-2016	0.00	NA	No	No	Project shifted to Kondapvuluru, Gannavaram mandal in about 200 Ac of land
45	Tirumal Tirupati Devastanam	Lord Venkateswara Temple	25.00	0.00	25.00	G.O.Ms.No.171 MA&UD (CRDA.2) Dept., Dt.04-07-2016	0.50	No	No	No	Project shifted to Pavitra Sangamam, Ibrahimpatnam mandal
46	Central Institute of Tool Design	Tools Design institute	5.00	0.00	5.00	G.O.Ms.No.171 MA&UD (CRDA.2) Dept., Dt.04-07-2016	0.00	NA	No	No	Project approved by DIPP, GoI. Approvals under process
	Total		910.84	350.00	1260.84						

శ్రీ తెనాలి శ్రావణ్ కుమార్ (తాడికొండ) ః అధ్యక్షా, మంత్రిగారి సమాధానం స్పష్టంగానే ఉంది. అయితే రాజధాని శరవేగంగా అభివృద్ధి చెందాలనేది గౌరవ ముఖ్యమంత్రి గారి కోరిక. అంతేకాదు, వరల్డ్ క్లాస్ ఇన్స్టిట్యూషన్స్ అన్నింటినీ అమరావతికి తీసుకువచ్చి, అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా తీసుకెళ్లాలనేది ఆయన కల. అంతేకాకుండా ఆంధ్రులందరి కోరిక. రైతాంగం మొత్తం కూడా భూములిచ్చిన ముఖ్యమైన ఉద్దేశమేమంటే, ఈ ప్రాంతమంతా అభివృద్ధి చెందుతుంది, అభివృద్ధిలో వారు కూడా భాగస్వాములుగా ఉంటారనేది రైతాంగం యొక్క ముఖ్యమైన కోరిక. కాబట్టి భూములను తీసుకున్న సంస్థలు ఏవైతే ఉన్నాయో ఒక్క విద్య, వైద్య రంగాలకే కాకుండా, హైదరాబాదును అభివృద్ధి చేసిన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి గారి ఆలోచనల మేరకు, సాఫ్ట్వేర్ రంగం కూడా ఇక్కడకు రావాల్సిన ఆవశ్యకత ఉంది. క్రీడారంగం కూడా ఇక్కడకు రావాల్సిన ఆవశ్యకత ఉంది. వాటన్నింటిలో కూడా ఆ దిశగా అడుగులు వేయించే దిశగా, సిఆర్డిఏ అధికారులు, సంబంధిత మంత్రివర్యులు కూడా చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రత్యేకంగా కోరుతున్నాను. అంతేకాకుండా ఇటీవల రెండు మూడు సంస్థలు బిఆర్ సెట్టి సంస్థ గానీ, ఇండో బ్రిటీష్ సంస్థ గానీ, వాళ్లు ఆసుపత్రులు మరియు ఆసుపత్రులకు సంబంధించిన ఇన్ఫ్రాస్ట్రక్చర్ అంశాల మీద ఇక్కడ ఒక పెద్ద హబ్గా తయారు చేస్తామనే ఆలోచనతో స్థలం తీసుకున్నారు. శంకుస్థాపన కార్యక్రమం అయితే మొదలైయ్యింది. దానికి ఉన్న అడ్డంకులు ఏమిటో ఎవరికీ అర్థం కావడం లేదు. అంతేకాకుండా ఇక్కడ ఉన్న రైతులు అపారమైన నమ్మకాన్ని కలిగి ఉన్నారు. ఆ నమ్మకాన్ని మరింత పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని, అంతేకాకుండా ఎప్పుడైతే అలాంటి ప్రపంచ స్థాయి సంస్థలన్నీ ఇక్కడికి వస్తాయో ఇక్కడ ఉన్న రైతాంగం యొక్క భూముల విలువలు పెరగడమే కాకుండా, ఈ ప్రాంతం అభివృద్ధికి, ఉపాధికి, ఈ ప్రాంతంలో ఉన్న మామూలు సామాన్య కూలీల ఉపాధి కూడా పెరగడానికి అవకాశం ఉంది. అందుచేత భూములను తీసుకున్న వారికి ఒక టైమ్ ఫ్రేమ్ని పెట్టాలని, ఆ టైమ్ఫ్రేమ్ ప్రకారం, ఒకవేళ వారికేమైనా నిజంగా అడ్డంకులు ఏమైనా ఉండి ఉంటే, నాకు తెలిసి ఇక్కడ నుంచైతే అడ్డంకులు ఏమి లేవు. ఎందుకంటే స్థానిక శాసనసభ్యుడిగా ప్రోయాక్టీవ్గా ప్రభుత్వం ఇక్కడ ఉంది. అటువంటప్పుడు ఏ స్థాయిలో కూడా అడ్డంకులు లేవు. ఎందుకంటే ప్రభుత్వానిదే భూమి, ఆ భూమి అంతా కూడా వారికి అందజేసినప్పుడు వీలున్నంత త్వరగా వారు యాక్టివిటీస్ని ప్రారంభించాలని, ఇప్పటికే ఎస్ఆర్ఎం యూనివర్శిటీ గానీ, విఐటీ యూనివర్శిటీ గాని వారి కార్యకలాపాలను ప్రారంభించాయి. అది ఒక శుభ సంకేతంగా భావిస్తూ, ఇంకా ఏవైతే సంస్థలు అప్లికేషన్స్ని పెట్టుకొని ఉన్నాయో, ఆ అప్లికేషన్స్ ఎక్కడైనా పెండింగ్ ఉండి ఉంటే వాళ్లందరికీ తొందరగా క్లియర్ చేయాలని, దరఖాస్తు చేసుకొని భూకేటాయింపులు జరిగిన సంస్థలన్నీ కూడా ఖచ్చితంగా ఒక టైమ్ఫ్రేమ్ ప్రకారం వారి యొక్క

కార్యకలాపాలను ఇక్కడ ప్రారంభించాలని, కనీసం ఆ ఫౌండేషన్ వేసిన తర్వాత కార్యక్రమాలు మొదలైతే, బిల్డింగులను నిర్మించడంగానీ లేక ఇతర కార్యక్రమాలు ఏమైనా మొదలైతే ఇక్కడున్న స్థానిక రైతాంగానికి మరియు ఈ ప్రాంత ప్రజలకు, ఆంధ్రుల కోరికకు ఒక కార్య రూపం వచ్చే అవకాశం ఉంది. కాబట్టి దయచేసి మంత్రివర్యులను నేను కోరుతున్నాను. ఇంకా ఏమైనా ఇంపార్టెంట్ సంస్థలు గానీ ఉన్నట్లయితే, వారికి కేటాయించాల్సిన స్థలాలన్నీ కేటాయించమని, ఎవరికైతే ఆల్‌రెడీ కేటాయించి ఉన్నారో, ఆ కేటాయించిన సంస్థల వారు బిల్డింగ్ నిర్మాణాలను మరియు ఇతరత్రా కార్యకలాపాలన్నింటినీ ప్రారంభించాలని నేను ప్రత్యేకంగా కోరుతున్నాను. తమరందరికీ తెలుసు ఎటువంటి పరిస్థితుల్లోనూ ఇది ఒక బ్లూ గ్రీన్ కేపిటల్‌గా ఉంది. బ్లూగ్రీన్ కేపిటల్‌గా ఉన్నప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచన ఏ స్థాయిలో ఉందో, ఆ స్థాయిలో పనులను మొదలు పెట్టాలని, వాటిని త్వరగా పూర్తి చేసి కార్యకలాపాలన్నీ వచ్చినట్లయితే పూర్తి స్థాయిలో, ఇక్కడ విద్యా, ఉపాధి అవకాశాలు దొరుకుతాయని ఈ ప్రాంత ప్రజల నమ్మకం.

అంతేకాకుండా తప్పకుండా ఒక క్లియర్‌కట్ time frame for each and every Educational Institution or Medical Institution or any other Institution which were allotted sites or Land to the Particular Institution అని నేను ప్రత్యేకంగా కోరుతున్నాను. ఆ వివరాలను ప్రజలకు కూడా ఎప్పటికప్పుడు పలానా సంస్థకు కేటాయించాము, వారు ఈ స్థాయిలో ఉన్నారని, ఎందుకంటే ఇక్కడ దుష్ప్రచారం ఎక్కువగా ఉంది. ఇక్కడి ప్రజలకు నమ్మకం ఉంది, రైతాంగానికి నమ్మకం ఉంది, తెలుగుదేశం పార్టీకి నమ్మకం ఉంది, అందరికీ నమ్మకం ఉంది. కానీ కొన్ని శక్తులు ఈ అమరావతికి వ్యతిరేకంగా అనేక రకాలైన దుష్ప్రచారాలను చేస్తున్నారు. ఆ దుష్ప్రచారాలను మనం తిప్పికొట్టాలంటే జరుగుతున్న పనిని ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రజల దృష్టికి, స్థానిక ప్రజల దృష్టికి తీసుకురావడం మన బాధ్యత. ఇప్పటికే జారీ చేస్తున్న అధికారుల ప్రకటనలే కాకుండా, అన్నింటినీ కూడా తేటతెల్లంగా బయటకు చెప్పుకుంటూ మంత్రివర్యులు కూడా అప్పుడప్పుడు పీరియాడికల్‌గా, జరుగుతున్న వర్కుల ప్రోగ్రెస్‌ని ప్రజలకు తెలియజేయాలని నేను ప్రత్యేకంగా కోరుతున్నాను. అంతేకాకుండా, ఇంకా కొన్ని అంశాల మీద ముందుకు వెళ్లాలంటే, ఇప్పుడు మొత్తం తొమ్మిది సిటీస్ ఇక్కడ అభివృద్ధి అవుతున్నాయి. క్రీడల పరంగా గానీ, విద్యా వైద్యం పరంగా గానీ తర్వాత సాఫ్ట్‌వేర్ రంగంలో గానీ వివిధ సంస్థలు ఇక్కడకు రావాల్సిన అవసరం ఉంది. ఎవరెవరివి పెండింగ్‌లో ఉన్నాయి? ఎవరెవరు ల్యాండ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు? ఆ దరఖాస్తులు చేసుకున్న సంస్థల యొక్క ప్రీవియస్ హిస్టరీని కూడా అప్పుడప్పుడు ప్రభుత్వ మాధ్యమాల్లో గానీ, లేక పత్రికాముఖంగా గానీ

కథనాలను తీసుకువచ్చి వారి ద్వారా ఒక నమ్మకాన్ని ఈ ప్రాంతానికి కల్పించాలని నేను ప్రత్యేకంగా కోరుతున్నాను.

తప్పకుండా ఇది ఒక వరల్డ్ క్లాస్ సిటీ అవుతుంది. ఎందుకంటే ముఖ్యమంత్రి గారి ప్రతి ఒక్క చర్య, ఆయన నిన్న కూడా గవర్నర్ గారి ప్రసంగం మీద మాట్లాడుతూ, ఈ ప్రాంత రైతాంగం చేసిన కృషిని, ఈ ప్రాంత రైతాంగం మనకిచ్చిన ఈ సంపదను అభివృద్ధి చేసి, వారికి కూడా లబ్ధిని చేకూర్చాలా, రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా దేశవ్యాప్తంగా కూడా ఈ ప్రాంతానికి, తన ప్రసంగంలో మరలా రెండోసారి కూడా, ఎందుకు ఉండ కూడదు మనకు వరల్డ్ క్లాస్ రాజధాని వారెవరు చెప్పడానికి అనే ఒక ఆలోచన. అంటే ఆయనలో ఉన్న భావోద్వేగాన్ని ఇక్కడ నిర్మించాలన్న ఒక పట్టుదలను మనమందరం కూడా అందిపుచ్చుకొని, ఆ అందిపుచ్చుకున్న వాళ్లం ఖాళీగా ఉండకుండా మనవంతు కృషి మనం చేసే విధంగా మన చర్యలు ఉండాలని నేను కోరుతున్నాను.

రైతాంగం యొక్క ప్రతి ఆశను గౌరవ ముఖ్యమంత్రి గారు నెరవేరుస్తున్నారు. ఎక్కడ కూడా భూమినిచ్చిన రైతులకు ఎక్కడా కూడా అసౌకర్యం కలుగకుండా యంత్రాంగం వీలున్నన్ని చర్యలను తీసుకుంటుంది. కాకపోతే ఇచ్చిన భూమిని వారు, ఒక పారిశ్రామికంగా కేటాయింపులు జరిపితే, ఎప్పుడో పెడతామనే ఒక అభిప్రాయం. ఒక వేళ పొరపాటుగా ఎవరైనా సంస్థలు గనుక అటువంటి అభిప్రాయం ఉండి ఉంటే, అలా కాదు ఇక్కడ ఒక ప్రత్యేకమైన పరిస్థితులు ఉన్నాయి. ఖచ్చితంగా ఈ ప్రాంత వరల్డ్ క్లాస్ రాజధాని కావాలి. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఇవన్నీ కూడా, మీ ఆలోచనలు ఆయనతో సమానంగా పోటీపడేలా దిశ మార్చుకోవాలనే ఒక డైరెక్షన్‌ను మనం ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉంది. ఆ సంస్థలు కూడా పాటించాలని నేను ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తూ, గౌరవ మంత్రి గారిని తమరి ద్వారా కోరేదేమంటే, ఏయే సంస్థలు ఇంకా అప్లికేషన్స్ పెట్టుకున్నాయి. పెండింగ్ ఏమైనా ఉన్నాయా? దరఖాస్తు చేసుకున్న సంస్థలు ఎందుకు ఇప్పటి వరకు పనులను ప్రారంభించలేదు? కొన్ని ప్రారంభించలేదనే అపోహలు ఉన్నాయి. వాటిని తొలగించాల్సిందిగా కోరుతున్నాను.

డా.పి.నారాయణ (పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి) : అధ్యక్షా మొత్తం 46 ఆర్గనైజేషన్స్‌కి ఇవ్వడం జరిగింది. అందులో 12 వచ్చేసి గవర్నమెంటు ఆర్గనైజేషన్స్. 287 ఎకరాలను ఇవ్వడం జరిగింది. అందులో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజైన్‌కి 50 ఎకరాలను ఇచ్చాము. వాళ్లు ఆల్‌రెడీ వర్క్ స్టార్ట్ చేశారు. మిగతా గవర్నమెంట్ ఆర్గనైజేషన్స్ ఆ ప్రాసెస్‌లో ఉన్నాయి. 14 ప్రైవేటు

ఆర్గనైజేషన్స్‌కి ఇచ్చాము. అందులో 973 ఎకరాలు ఇవ్వడం జరిగింది. అయితే 673 ఎకరాలను మాత్రమే వాళ్లకు అగ్రిమెంటు అయ్యింది. అయితే మిగతాది 300 ఎకరాలను కండీషన్ మీద ఇచ్చి ఉన్నాము.

9.10 AM

మిగతా Government Organizations ఆ ప్రాసెస్‌లో ఉన్నాయి. 14 ప్రైవేట్ ఆర్గనైజేషన్స్‌కు ఇచ్చాం. అందులో 973 ఎకరాల భూమి ఇవ్వడం జరిగింది. అయితే 673 ఎకరాల భూమి మాత్రమే వాళ్లకు అగ్రిమెంట్ అయింది. అయితే మిగతా 300 ఎకరాల భూమిని కండీషన్ మీద ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. అంటే First five years ఇంత quantity of students ను అడ్మిట్ చేయగల్గితే మిగిలిన 300 ఎకరాల భూమిని మూడు ఇన్సిట్యూషన్‌కు వంద ఎకరాల భూమి చొప్పున ఇచ్చేట్టుగా వాళ్లకు చెప్పడం జరిగింది. అయితే, 14 Organizations లో పది మంది land cost పే చేశారు. ఐదు మంది మాత్రమే land possession తీసుకున్నారు. మిగతా వాళ్ల ఇంకా land possession తీసుకోలేదు. కాబట్టి Vellore Institute of Technology, S.R.M. and Amritha వంటి మూడు విద్యా సంస్థలు already work start చేయడంతో పాటు, VITS and SRM విద్యా సంస్థలు అడ్మిషన్స్ చేపట్టి రన్ చేస్తున్నాయి. మిగతా సంస్థలు కూడా ఎవరైతే మన దగ్గర ల్యాండ్ తీసుకుని, పనులు ఇంత వరకు మొదలుపెట్టలేదో అటువంటి వాళ్లకు ప్రభుత్వపరంగా నోటీసులు ఇచ్చాం. ఇది Continuous గా follow up చేయడం జరుగుతోంది. అదే విధంగా A.P.CRDA వెబ్‌సైట్‌లో సమాచారం అంతా పెట్టాం. సభ్యులు చెప్పినట్టుగా కచ్చితంగా అందరికీ అవేర్‌నెస్ కల్పించేట్టుగా, ప్రతి సెంటు భూమి ఎవరికి ఇచ్చిందనే వివరాలను పబ్లిక్‌కు తెలియజేయడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

MR SPEAKER: Question No. 3609 (21) Minister for Women Development and Child Welfare..

సాధికార మిత్రలు

ప్రశ్న నంబర్: 3609 (21) శ్రీ జి.వి.ఆంజనేయులు, ఎమ్మెల్యే

గౌరవనీయులైన సెర్ప్, మహిళా సాధికారత, శిశు సంక్షేమం, దివ్యాంగ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖా మంత్రి గారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) రాష్ట్రంలో ప్రభుత్వం ద్వారా నియమించదలచిన సాధికార మిత్రాల వల్ల ప్రయోజనం ఏమిటి;

ఆ) ప్రభుత్వం ద్వారా నియమించడానికి నిర్ణయించిన వ్యక్తుల సంఖ్య; ఇప్పటి వరకు నియమితులైన వ్యక్తుల సంఖ్య ఎంత?

గౌరవ సెర్ప్, మహిళా సాధికారత, శిశు సంక్షేమం, దివ్యాంగ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖా మంత్రి (శ్రీమతి పరిటాల సునీత) గారి సమాధానం:

అధ్యక్షా, ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ సభ ద్వారా మన రాష్ట్రంలో ఉన్న మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

అ) సాధికార మిత్రలు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా వ్యవహరిస్తారు. ప్రభుత్వ పథకాలపై, కార్యక్రమాలపై సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకుని వెళ్లడానికి గానూ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ దారిద్ర్య నిర్మూలనా సొసైటీ (సెర్ప్) వారు ప్రతీ 30-35 కుటుంబాల క్లస్టరు కోసం ఒక స్వయం సహాయక సంఘ మహిళను ఎంపిక చేసి, శిక్షణ ఇవ్వడమయింది.

ఆ) ఆంధ్రప్రదేశ్ గ్రామీణ దారిద్ర్య నిర్మూలనా సొసైటీ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో 3,41,339 సాధికార మిత్రలను ఎంపిక చేసి శిక్షణ ఇవ్వడమైంది.

మిస్టర్ స్పీకర్: ఆంజనేయులు గారూ.............

శ్రీ జి.వి.ఆంజనేయులు (వినుకొండ): అధ్యక్షా, ఈరోజు మహిళా దినోత్సవం. ముందుగా మీ ద్వారా రాష్ట్రంలోని, దేశంలోని మహిళలందరికీ మన శాసనసభ తరపున మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఈరోజున రాష్ట్రంలో పెద్దయెత్తున మహిళా సాధికారత జరుగుతోంది. అనేక సంక్షేమ పథకాలు మహిళల కోసం తీసుకువచ్చారు. చదువులో, విద్యలో అలాగే ఉద్యోగావకాశాల వంటి అన్ని రంగాల్లో మహిళలను ప్రోత్సహిస్తోన్న తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి, గౌరవ ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో మహిళలు మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని, మన రాష్ట్రంలో ఉన్నటువంటి మహిళలు దేశానికి, ప్రపంచానికి ఆదర్శం కావాలని చెప్పి ఈ సందర్భంగా కోరుకుంటూ మరొకసారి మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈరోజున గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు 1100 హెల్ప్ లైన్ నంబర్ ద్వారా ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ఒక వేదికను ఏర్పాటుచేశారు. తద్వారా ప్రజల యొక్క అనేక సమస్యలు పరిష్కారం అవుతున్నాయి. ప్రభుత్వం ఇస్తోన్న ఈ సేవలకు ప్రజలందరు కూడా చాలా సంతోషపడుతున్నారు. అయితే, ప్రజల యొక్క సంతృప్తిని ఇంకా పెద్ద స్థాయిలో పెంచాలని, ఇంకా మైక్రో లెవెల్‌లో కూడా పేద ప్రజలకు ఎప్పటికప్పుడు మెరుగైనటువంటి సేవలు అందించాలని 1100

హెల్ప్ లైన్‌కు ఎప్పటికప్పుడు కంప్లైంట్స్ చేరే విధంగా చేయడం, వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేయడం, అలాగే వాటిని సత్వరమే పరిష్కరించడంలో "సాధికార మిత్ర" ఆవశ్యకత చాలా ఉంది. ప్రతి 35 కుటుంబాలకు ఒక సాధికార మిత్రను ఏర్పాటుచేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వారికి మంచి శిక్షణనిచ్చారు. అయితే, భవిష్యత్తులో వాళ్లకు ఇంకా చక్కటి శిక్షణను పెద్దయెత్తున ఏర్పాటు చేయడం, అవసరమైతే వాళ్లకు స్మార్ట్ మొబైల్స్‌ను ఇవ్వాల్సి ఉంది. ఎందుకంటే గ్రామ సీమల్లో ఎక్కువగా పేదవాళ్లున్నారు. సాధికార మిత్రలోని సభ్యులకు మంచి modern mobile ను ప్రభుత్వపరంగా అందజేసినట్లైతే తద్వారా గ్రామాల్లోని పేద ప్రజలకు మరింత మెరుగైన సేవలందించడానికి ఉపయోగకరంగా ఉంటుంది. అలాగే వీళ్లను ప్రోత్సహించడానికి గానీ, ప్రజలకు బాగా సేవ చేసినటువంటి వాళ్లకు కూడా అప్పుడప్పుడు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహక బహుమతులుంటే కూడా బాగుంటుందని చెప్పి మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఈ ప్రభుత్వం చేపట్టినటువంటి ఈ సాధికార మిత్ర కార్యక్రమం ప్రజలకు మెరుగైన సేవలందించడానికి ఎంతో ఉపయోగపడుతోంది. అందులో మరింతగా శిక్షణనిచ్చి ఇంకా పెద్దయెత్తున ప్రజలకు సేవలందించాలని కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: రామానాయుడు గారూ..

డా. నిమ్మల రామానాయుడు (పాలకొల్లు): ధన్యవాదాలు అధ్యక్షా, అన్న నందమూరి తారకరామారావు గారు ఆరోజు 1982 వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించినప్పటి నుండి, మహిళలకు ఆస్తి హక్కు కల్పించినప్పటి నుండి ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు డ్వాక్రా మహిళా సంఘాలను ఏర్పాటు చేసినప్పటి నుండి, అంటే ఈ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు కూడా మహిళల సంక్షేమం, మహిళల అభివృద్ధి మీద ఒక మహిళా పక్షపాతి ప్రభుత్వంగా ఈరోజున అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికి కూడా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం తరఫున శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈరోజు ఏదైతే సాధికార మిత్ర, ఏదైతే ఈరోజున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి 35 కుటుంబాలకు కూడా ఒక సాధికార మిత్రను నియమించాలనేటటువంటి ప్రభుత్వ ఆలోచన చాలా అభినందనీయం, చాలా సంతోషం. ఎందుకంటే, ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి యొక్క ఆలోచన ఒక్కటే. ఏదైతే ఈ ప్రభుత్వం చేసేటటువంటి ప్రతి సంక్షేమ కార్యక్రమం, ప్రతి అభివృద్ధి కార్యక్రమం ఆఖరి ఇంటి వరకు, ఆఖరి వ్యక్తి వరకు చేరాలనేదే ఆయన ఆలోచన. ఎక్కడైనా ఆ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమం ఎవరికైనా అందకుండా ఏదైనా సమస్య, ఇబ్బంది, కష్టం ఏదైనా క్రింద స్థాయిలో ఉంటే అది కూడా సత్వరమే ప్రభుత్వానికి తెలియజేసి, దాన్ని కూడా పరిష్కారం చేసి నూటికి ఎనభై శాతం పైబడి ప్రజలు తృప్తిగా, సంతోషంగా, ఆనందంగా ఉండాలనేటటువంటి ఆ సంతోషాంధ్రప్రదేశ్ కల నెరవేరాలనే ఉద్దేశంతో శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఈ సాధికార మిత్రను ఏర్పాటుచేయడం జరిగింది. అంతేకాదు, ఈ సాధికార మిత్రల ద్వారా ఏదైతే ఈ మూడున్నర, నాలుగు సంవత్సరాల తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ

పాలనలో, ఏదైతే సంక్షేమ ఇతర అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందిస్తున్నామో వాటి మీద కూడా స్పష్టమైనటువంటి అవగాహన ఆ ప్రజలకు కల్పించడానికి కూడా ఈ సాధికార మిత్ర ఎంతగానో ఉపయోగపడుతుందని కూడా తెలియజేసుకుంటున్నాను. అయితే, ఈ సాధికార మిత్రలు క్రింద స్థాయిలో మంచి సేవ దృక్పథంతో ఎందుకంటే, నేను కూడా ఆ సాధికార మిత్ర శిక్షణా సదస్సుల్లో పాల్గొనడం జరిగింది. వాళ్లందరు కూడా చాలా సంతోషం వ్యక్తం చేశారు. ఎందుకంటే, ఒక 35 కుటుంబాల యొక్క బాధ్యతలు, వారి యొక్క సాధకబాధకాలు మాకు అప్పజెప్పారు, కచ్చితంగా సర్వీస్ మోటివ్‌లో ఒక సేవ దృక్పథంలో మేం పనిచేస్తామని చెప్పి వాళ్లు చాలా సంతోషంగా చెప్పారు. అయితే, కొంత మేరకు ఇందాక శ్రీ ఆంజనేయులు గారు చెప్పినట్టుగా కుటుంబ వివరాలు గానీ, అదే విధంగా ఏదైనా డేటా కలెక్ట్ చేసినప్పుడు గానీ, ఏదైనా సమస్యను గానీ, ఏదైనా అప్‌లోడ్ చేసేటప్పుడు జనరల్‌గా స్మార్ట్ ఫోన్ అనేది ఎక్కువగా అవసరం ఉంటుంది. మరి చాలా మంది సాధికార మిత్రలో పనిచేయాలనేటటువంటి ఉత్సాహం, తెలివితేటలున్నాయి. సేవ చేయాలనేటటువంటి ఆలోచన ఉంది. అందుచేత ప్రభుత్వం నుంచి కొద్దిగా ఏదైనా అవకాశం ఉంటే స్మార్ట్‌ఫోన్‌ను వాళ్లకు అందిస్తే రిజల్ట్ బాగా ఉంటుందని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

అదే విధంగా ఏదైతే మునిసిపాలిటీల్లో మెప్మా నుంచి సి.ఆర్పీలు, అదే విధంగా గ్రామల నుంచైతే సి.ఐ.లు చాలా చాలా కష్టపడి పనిచేస్తున్నారు. ఏ కార్యక్రమం వచ్చినా, ఏ ప్రభుత్వ కార్యక్రమం వచ్చినా కూడా వీళ్లు భుజాన వేసుకుని మనం కష్టపడినట్టుగానే రోజుకు 10, 12, నుంచి 15 గంటల పాటు కష్టపడుతున్నారు. అయితే, వీళ్ల వరకు వచ్చేటప్పటికి ఏ విధమైనటువంటి జీతాలు, వేతనాల వంటివేమి లేకుండా కేవలం ఏవైతే లోన్స్ తీసుకుంటారో ఆ లోన్స్ మీదే 0.50% మాత్రమే జీతం క్రింద వస్తుంది. అయితే, అది మూడు సంవత్సరాల కాలానికి రూ.3.00 లక్షల లోన్ తీసుకుంటే రూ. 1,500/- లు, లేదా రూ.5.00 లక్షలు లోన్ తీసుకుంటే రూ.2,500/- లు మాత్రమే వస్తుంది. అందుచేత వీళ్లు కష్టపడి పనిచేస్తున్నారు కాబట్టి, ప్రభుత్వం వాళ్ల కష్టాలను గుర్తించి వీళ్లకేదైనా గౌరవ వేతనం అంటే స్వయం సహాయక సంఘాలు కాబట్టి ఒకవేళ గౌరవ వేతనాలివ్వడానికి ఏమైనా ఇబ్బందికరమైన పరిస్థితులుంటే కనీసం ఇంటెన్సివ్స్ లాంటి ఏమైనా ప్రోత్సాహకాలిచ్చి వాళ్లను ఇంకా ప్రభుత్వం encourage చేస్తే ఇంకా బాగా పనిచేయడానికి అవకాశం ఉంటుంది. ఈ ప్రభుత్వం ప్రజలకు అందించేటటువంటి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల చెంతకు ఎక్కువగా చేరే అవకాశం ఉంటుంది కాబట్టి ఆ దిశగా గౌరవ మంత్రివర్యులు ఈ కార్యక్రమాన్ని తీసుకోవాలని చెప్పి మీ ద్వారా కోరుతున్నాను. థ్యాంక్యూ.

మిస్టర్ స్పీకర్: మృణాళిని గారూ...............

9.20 AM

మిస్టర్ స్పీకర్: మృణాళిని గారూ...

శ్రీమతి కిమిడి మృణాళిని (చీపురుపల్లి): అధ్యక్షా, మహిళా దినోత్సవం సందర్భంగా సాధికార మిత్రల గురించి మాట్లాడే అవకాశం రావడం అదృష్టం. మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో ఉన్న సోదరీమణులందరికీ తమరిద్వారా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఈరోజు సాధికార మిత్రలు అనేటటువంటి ఆలోచన ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారికి రావడం అనేది ఎంతో అభినందనీయం. ఏవిధంగా వారికి అసలు ఈ ఆలోచన వచ్చిందనేది చాలా ఆశ్చర్యం అనిపిస్తోంది. మహిళలుగా ఉండి మాకే ఈ ఆలోచన రాలేదు, ఇంత క్రింద స్థాయికి వచ్చి ప్రతి కుటుంబానికీ ఇంకా ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ఫలాలు ప్రతి కుటుంబానికీ, ఆ కుటుంబంలో ఉన్న ప్రతి వ్యక్తికీ ఏవిధంగా అందుతున్నాయనేటటువంటి విధానాన్ని తీసుకురావాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రిగారు సాధికార మిత్రలు అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ప్రతి 35 కుటుంబాలకు ఒక సాధికార మిత్ర, కనీసం విద్యార్హత 8వ తరగతిగా పెట్టారు. 10వ తరగతిగా కనీస అర్హత ఉంటే బాగుంటుందని మేము అనుకున్నాము. ప్రతి సాధికార మిత్ర కూడా ప్రభుత్వం చేసే కార్యక్రమాల గురించి తెలుసుకోవాలంటే కనీస విద్యార్హతలు అవసరమనే ఉద్దేశంతో కనీస విద్యార్హతను పెట్టడం జరిగింది. సాధికార మిత్రలను ఉద్దేశించి ముఖ్యమంత్రిగారు గత నెలలోనే వీడియో కాన్ఫరెన్స్‌ను ఏర్పాటుచేయడం జరిగింది. ఆ కాన్ఫరెన్స్‌లో మేము కూడా పార్టిసిపేట్ చేయడం జరిగింది. మహిళలంతా చాలా ఆనందించారు. ముఖ్యమంత్రిగారు ఈ విధంగా అభివృద్ధి కార్యక్రమాల్లో మహిళలను భాగస్వాములు చేయడమనేది మా అదృష్టంగా మేము భావిస్తున్నాము. మాకు శక్తివంచన లేకుండా ఏదైతే 35 కుటుంబాలకు ఒక సాధికార మిత్ర పెట్టారో ఆ యొక్క అభివృద్ధి సంక్షేమ ఫలాలు ఆ కుటుంబానికి అందే విధంగా అధికారుల ద్వారా పని జరిగే విధంగా జరగకపోతే ఈ ప్రభుత్వానికి రియల్ టైమ్ గవర్నన్స్‌లో 1100 ద్వారా తెలియజేయాలనే ఉద్దేశాన్ని కూడా వారు వ్యక్తంచేసి జరగని కార్యక్రమాలను ఆర్.టి.జి. ద్వారా మేము చేశామనేటటువంటి విధానాన్ని కూడా ఆరోజు గౌరవ ముఖ్యమంత్రి గారు వీడియో కాన్ఫరెన్స్‌లో మాకు తెలియజేయడం జరిగింది.

అధ్యక్షా, నేడు రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతంలో 3.57 లక్షల మంది సాధికార మిత్రలు, పట్టణ ప్రాంతంలో 1.17 లక్షలమంది సాధికార మిత్రలు ఉన్నారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్ గానీ, రేషన్ గానీ, ఓ.డి.ఎఫ్. కోసం మనం ఇస్తున్న వ్యక్తిగత మరుగుదొడ్లు గానీ, బాల్యవివాహాల నియంత్రణ గానీ, ఆరోగ్యపరమైన విషయాలను వారికి తెలియజేయడం గానీ, గర్భిణీ స్త్రీలకు ఏవిధంగా పరీక్షలు నిర్వహించుకోవాలి, ఇంజక్షన్లు చేయించుకున్నారా, ఇమ్యునైజేషన్ తీసుకున్నారా, మహిళలు ప్రసవ సమయంలో ఏవిధంగా ఆసుపత్రికి వెళ్లాలి, ఆసుపత్రిలో అందించవలసిన సహాయ కార్యక్రమాల నుంచి తల్లి–బిడ్డ ఎక్స్‌ప్రెస్ ద్వారా ఇంటికి మహిళను, బిడ్డను చేర్చే విధానం లాంటి ప్రతి ఒక్క అంశాన్ని

కూడా ప్రతి కుటుంబానికి తెలియజేసి ప్రభుత్వ కార్యక్రమాలు సక్రమంగా అందుతున్నాయా, లేదా అనేది తెలుసుకుంటూ వారికి సహాయ సహకారాలను అందించే దిశగా ఈ సాధికార మిత్రలు నిస్వార్థంగా, అంకితభావంతో, సేవాభావంగా వారు తీసుకుని ఈ కార్యక్రమం చేయాలనేది ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారి ఉద్దేశం. ఆ దిశగా ఈ సాధికార మిత్రలు పనిచేయడం మాకు చాలా ఆనందంగా ఉందనే విషయాన్ని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.ఈ అవకాశం ఇచ్చిన తమరికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: అనిత గారూ, బ్రీఫ్‌గా చెప్పండి.

శ్రీమతి వంగలపూడి అనిత (పాయకరావు పేట): అధ్యక్షా, మహిళా దినోత్సవం సందర్భంగా మంచి ప్రశ్న వేయడమే కాకుండా సాధికార మిత్రల ద్వారా ప్రభుత్వ పరిపాలనలో ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా మహిళలను భాగస్వాములను చేయడమనేది ఈరోజు వరకూ ఏ ప్రభుత్వం తీసుకోని ధైర్యంతో కూడిన అడుగుగా చెప్పాలి. అది మహిళలపై గౌరవంతో గానీ, మహిళలు చేయగలరనే నమ్మకంతో ఆ బాధ్యతను అప్పజెప్పడం నిజంగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారికి మహిళలందరి తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈరోజు సాధికార మిత్రల యొక్క పాత్ర చాలా ఎక్కువగా ఉంది. ఎందుకంటే, ప్రభుత్వం ఎన్ని సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రవేశపెట్టినా అవి క్షేత్రస్థాయిలో ఉన్న ప్రతి ఒక్క పౌరుడికి చెందాలి, అందాలి అనే ఒకే ఒక్క ధ్యేయంతో నేడు 35 కుటుంబాలకు కలిపి ఒక సాధికార మిత్రను ఏర్పాటుచేయడమే కాకుండా ఆ సాధికార మిత్రకు శిక్షణను ఇచ్చి, ఆ 35 కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయా, లేదా అవి అందకపోతే ఏవిధంగా అందజేయాలో శిక్షణనిచ్చి ఒక మహిళకు ఆ బాధ్యతను అప్పగించడం అనేది మహిళలపై ప్రభుత్వానికి ఉన్న నమ్మకాన్ని తెలియజేస్తుంది. మహిళలంతా కూడా ఈవిధంగా అంటున్నారు, నేడు ఏ ముఖ్యమంత్రి కూడా పరిపాలనలో మహిళలను భాగస్వాములుగా చేయడమనేది చాలా తక్కువ. అలాంటిది, ప్రత్యక్షంగా మమ్మల్ని భాగస్వాములను చేసినందుకు, బాధ్యతతో మా గౌరవాన్ని కూడా మేము నిలబెట్టుకుంటామని చాలామంది మహిళలు మాట్లాడారు. ఒక బృహత్తరమైన కార్యక్రమాన్ని మనం మహిళలకు అప్పజెప్పడం జరిగింది. మహిళల ద్వారా మంచి కార్యక్రమాలను చేయడమే కాకుండా ప్రజల్లో ఒక ఆనందాన్ని, సంతోషాన్ని, గ్రాఫ్‌ను కూడా పెంచాలనే ధ్యేయంగా దీనిని చెప్పవచ్చు. వారికి ఏదైనా చిన్నచిన్న సమస్యలు వస్తే ఆ సమస్యలను ప్రభుత్వానికి చేరవేసే క్రమంలో ఏవైతే మాధ్యమాలు మనం ఉపయోగిస్తున్నామో వాటిని సులభతరం చేయాలని నేను తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మంత్రి గారూ...

శ్రీమతి పరిటాల సునీతమ్మ (రాప్తాడు): అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఒక మంచి ఆలోచన చేసి 35 కుటుంబాలకు ఒక సాధికార మిత్రను నియమించారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్యలో వారధిగా ఉండి ఏవైతే ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ఉన్నాయో, వాటన్నింటినీ ప్రజలకు తెలియజేయడానికే సాధికార మిత్రను ఏర్పాటుచేయడం జరిగింది. మహిళలంటే ఎంతో అభిమానంతో ఈ సాధికార మిత్రలను ఏర్పాటుచేసినందుకు మా మహిళలందరి తరఫున గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. గౌరవసభ్యులు శ్రీ జి.వి.ఆంజనేయులు గారు మాట్లాడుతూ, సాధికార మిత్రలకు శిక్షణ ఇవ్వాలని చెప్పారు. మేము సాధికార మిత్రలకు రెండవసారి కూడా శిక్షణను ఇస్తున్నాము. వారికోసం "సాధికార మిత్ర" అని ఒక పుస్తకాన్ని కూడా ప్రింట్ చేసి సాధికార మిత్రకు మేము అందజేయడం జరిగింది.

అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ రామానాయుడు గారు, సభ్యురాలు శ్రీమతి మృణాళిని గారు, మన సోదరి అనిత గారు కూడా కొన్ని విషయాలను మా దృష్టికి తీసుకువచ్చారు. తప్పకుండా గౌరవసభ్యులు మా దృష్టికి తీసుకువచ్చిన విషయాలను కూడా మేము పరిశీలిస్తామని మీద్వారా వారికి తెలియజేస్తున్నాను.

MR. SPEAKER: Question No. 3654, Minister for Finance.

రాష్ట్రంలో ఖాళీగా వున్న పోస్టుల భర్తీ

ప్రశ్న నెం. 3654 (26)

సర్వశ్రీ అనిల్‌కుమార్ పోలుబోయిన,
కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి,
రాజన్నదొర పీడిక,
కంబాల జోగులు, శాసనసభ్యులు

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) 2018, ఫిబ్రవరి వరకు రాష్ట్రంలోని ప్రభుత్వ శాఖలన్నింటిలో ఖాళీగా ఉన్న పోస్టుల సంఖ్య ఎంత?

ఆ) ఎ.పి.పి.ఎస్.సి. ద్వారా ఆ శాఖలన్నింటినీ భర్తీ చేసేందుకు ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉన్నదా?

ఇ) అయితే, ఎప్పటిలోగా సదరు ఖాళీలను భర్తీ చేయడమవుతుంది?

గౌరవనీయులైన ఆర్థికశాఖ మంత్రిగారు (శ్రీ యనమల రామకృష్ణుడు)
(గౌరవ ముఖ్యమంత్రి గారి తరపున)

అ) 24,209 పోస్టులు

ఆ) అవునండీ

ఇ) ఈ విషయం పరిశీలనలో ఉన్నది.

*****

చేనేత కార్మికుల కోసం నిధుల కేటాయింపు

ప్రశ్న నెం. 3649(22)

శ్రీ ఆళ్ల రామకృష్ణారెడ్డి,
శ్రీమతి ఆర్.కె.రోజా,
శ్రీ రాజమల్లు శివప్రసాద్ రెడ్డి, ఎం.ఎల్.ఏ.లు

గౌరవనీయులైన రవాణా, బి.సి.సంక్షేమం మరియు సాధికారత, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) చేనేతకారులకు 2017-18 సంవత్సరంలో కేటాయించిన నిధుల మొత్తమెంత ; విడుదల చేసిన నిధుల మొత్తమెంత ;

ఆ) చేనేతకారులకు కేటాయించిన నిధుల మొత్తమెంత ; 2014-15, 2015-16 మరియు 2016-17 ఆర్థిక సంవత్సరాలలో విడుదల చేసిన నిధుల మొత్తమెంత ;

ఇ) సదరు సంవత్సరాలలో అందులో ఖర్చుచేసిన నిధుల మొత్తమెంత?

ఈ)చేనేతకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన రవాణా, బి.సి.సంక్షేమం మరియు సాధికారత, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి
(శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు):

అ) 2017-18 సంవత్సరానికి కేటాయించిన, విడుదల చేసిన నిధులు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

వరుస సంఖ్య	సంవత్సరం	బడ్జెట్ కేటాయింపులు	విడుదల చేసిన బడ్జెటు
1.	2017-18	రూ. 231.25 కోట్లు	రూ. 69.72 కోట్లు

ఆ) 2014-15, 2015-16 మరియు 2016-17 ఆర్థిక సంవత్సరంలో కేటాయించి, విడుదల చేసిన నిధులు క్రింది విధంగా ఉన్నాయి.

వరుస సంఖ్య	సంవత్సరం	బడ్జెటు కేటాయింపులు	విడుదల చేసిన బడ్జెటు
1.	2014-15	రూ. 99.87 కోట్లు	రూ. 50.86 కోట్లు
2.	2015-16	రూ. 45.91 కోట్లు	రూ. 40.93 కోట్లు
3.	2016-17	రూ. 125.84 కోట్లు	రూ. 62.70 కోట్లు

ఇ) 2014-15, 2015-16, మరియు 2016-17 ఆర్థిక సంవత్సరాలలో ఖర్చుచేసిన నిధుల ఈ క్రింది విధంగా ఉన్నాయి.

వరుస సంఖ్య	సంవత్సరం	ఖర్చుచేసిన బడ్జెటు
1.	2014-15	రూ. 50.86 కోట్లు
2.	2015-16	రూ. 40.93 కోట్లు
3.	2016-17	రూ. 62.70 కోట్లు

ఈ) చేనేత కారులకు రాష్ట్రప్రభుత్వం ఈ క్రింది అభివృద్ధి పథకాలను అమలుచేస్తున్నది.

1. వడ్డీ సబ్సిడీ / రిబేట్ పథకం / పావలా వడ్డీ పథకం
2. ముడి సరుకులు అంటే చిలపనూలు, అద్దకపు రంగులు మరియు రసాయనాల కొనుగోలుపై 20 శాతం సబ్సిడీ పథకం
3. చేనేత రంగానికి శిక్షణ మరియు మౌలిక సదుపాయాల మద్ధతు పథకం
4. చేనేత కారులకు ఆర్థిక సహాయం.

మిస్టర్ స్పీకర్: పల్లె రఘునాథ రెడ్డి గారూ...

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి (పుట్టపర్తి): అధ్యక్షా, రాష్ట్రవ్యాప్తంగా 24 వేల చేనేత కార్మికుల కుటుంబాలు ఉన్నాయి. వారు ఈ చేనేత వస్త్రాలు తయారుచేసే వృత్తిపైనే ఆధారపడి ఉన్నారు. నూలు ధరలు చాలా విపరీతంగా కిలో రూ. 4500 ల వరకూ పెరిగాయి. వీటికి గిట్టుబాటు ధర లభించడం లేదు. ప్రభుత్వం ఏమైనా ఆ చేనేత వస్త్రాలకు గిట్టుబాటు ధరను ఫిక్స్‌చేసి ఆప్కో ద్వారా కొనుగోలు చేసే ప్రయత్నం ఏదైనా చేస్తుందా?

రెండవది, చేనేత కార్మికులకు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు వారి కష్టాలను, బాధలను దృష్టిలో పెట్టుకుని వారికి పెన్షన్ ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ఎంతమంది చేనేత కార్మికులకు ఈ పెన్షన్‌లు ఇస్తున్నారో మంత్రిగారు తెలియజేయ వలసిందిగా నేను తమరిద్వారా వారిని కోరుతున్నాను.

2004 సంవత్సరంలో మరియు 2009 సంవత్సరంలో ఎన్నికల మేనిఫెస్టోలో చేనేత కార్మికులకు రుణమాఫీ చేస్తామని వై.యస్.రాజశేఖర్ రెడ్డి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించినప్పటికీ వారు ఇవ్వలేదు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేనేత కార్మికులకు రుణమాఫీ

చేయడం జరిగింది. ఎన్ని వేలమంది చేనేత కార్మికులకు ఎన్ని వేలకోట్లు రుణమాఫీ చేశారో తెలియజేయాలి. అదేవిధంగా ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన పథకంలో రూ. 80 లు చెల్లిస్తే, సహజమరణం లేక ప్రమాదవశాత్తూ మరణించినా, ఒక్కొక్కరికీ రూ. 2 లక్షలు ఇస్తున్నారు. ఈ పథకం ఉన్న వారికి చంద్రన్న బీమా పథకం వర్తిస్తుందా లేదా? అది కూడా వర్తింపజేస్తే బాగుంటుందా అనేది మంత్రి గారు తెలియజేయవలసిందిగా నేను వారిని కోరుతున్నాను.

చివరగా, గతంలో **ICICI Lombard Scheme** ద్వారా చేనేత కార్మికులకు హెల్త్ స్కీము ఉండేది. చేనేతకార్మికునికి, అతని భార్యాపిల్లలకు, రూ. 25 వేలు వరకు ఉచితంగా వైద్యసహాయం ఉండేది. ఈ పథకాన్ని తిరిగి పునరుద్ధరించే అవకాశం ఉందా, లేదా? అదేవిధంగా, 20 శాతం సబ్సిడీ కోఆపరేటివ్‌లో ఉన్న వారికి కూడా ఇస్తున్నారు. ఈ మొత్తాన్ని పెంచే అవకాశం ఉన్నదా అనేది తెలియజేయాలని తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

09.30AM

మిస్టర్ స్పీకర్ః నాగేశ్వర రెడ్డి గారు..

డా. బి.జయ నాగేశ్వర రెడ్డి (ఎమ్మిగనూరు)ః ధన్యవాదాలు అధ్యక్షా.. ముందుగా మహిళా దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నాను. మా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో వేలాదిమంది చేనేతలు చేతిలో నైపుణ్యం ఉన్నా కూడా చాలా దుర్భరమైన జీవితం అనుభవిస్తున్నారు. ఈరోజు మంత్రి గారు సమాధానం ఇస్తూ ప్రతి సంవత్సరం ఇన్ని లోన్లు కేటాయించడం జరిగిందని సమాధానం చెప్పడం జరిగింది. ఏ స్కీమ్ ద్వారా లోన్స్ ఇస్తున్నారు, ఏ వైతే ముద్రా రుణాలు ఉన్నాయో అందులో బ్యాంకుల గైడ్‌లైన్స్ కష్టతరంగా ఉండి చాలా ఇబ్బందులు ఉన్నాయి. రుణాలు అందాల్సిన చేనేతలకు రుణాలు అందక ఇబ్బంది పడుతున్నారని ఈ సందర్భంగా తమ ద్వారా తెలియజేస్తున్నాను.

చేనేతకారులకు బ్యాంకు కానీ కార్పోరేషన్ కానీ ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం నుండే వారికి రుణాలు వచ్చే విధంగా, చేనేతలకు ఉపయోగపడే విధంగా ఏర్పాటు చేయాలని తమ ద్వారా మంత్రి గారికి సూచన చేయదలచాను. చేనేత కార్మికుల ఆర్థిక పరిపుష్టి గురించి ఈనాడు ముఖ్యమంత్రి గారి ఆశీర్వచనంతో వారికి రుణమాఫీలు, పెన్షన్లు కాకుండా అనేక కార్యక్రమాలు చేనేతలకు చేయడం జరుగుతుంది. ఇందులో భాగంగా స్కిల్ డెవలప్‌మెంట్, చేనేతలకు సంబంధించిన క్లస్టర్స్ ఏవైతే ఉన్నాయో వాటికి సంబంధించి మా ఎమ్మిగనూరు నియోజకవర్గం నుండి మూడు క్లస్టర్ల ప్రతిపాదనలు కూడా పంపడం జరిగింది. దానిపై ఇంతవరకు ఎటువంటి పరిష్కారం కాలేదు. ఎప్పుడు పరిష్కారం అవుతుందో కూడా తెలియజేయాలని కోరుతున్నాను. చేనేత కారులకు క్లస్టర్లుతోపాటు చేనేతలకు సంబంధించినంత వరకు ఇంటి దగ్గర వర్క్‌షెడ్స్ కూడా.. ఎందుకంటే తెలుగుదేశం ప్రభుత్వం ఈరోజు బీసీల పక్షపాతిగా ఉంటూ అన్నీ కార్యక్రమాలను ముందుకు తీసుకుపోతున్న ప్రభుత్వం. ఆదరణ పథకం కింద

పనిముట్లను కూడా ఇచ్చేందుకు బడ్జెట్‌లో పొందుపరిచారు. దీనిలో వారు పనిచేసుకునే వర్క్‌షెడ్లకు కూడా కొంత మొత్తంను కేటాయించేలాగా చేయాలని తమ ద్వారా మంత్రి గారిని కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : సూర్యనారాయణ గారు..

శ్రీ జి. సూర్యనారాయణ (ధర్మవరం): ధన్యవాదాలు అధ్యక్షా, వ్యవసాయ రంగం తరువాత రాష్ట్రంలో అత్యధికంగా చేనేత రంగంలో కార్మికులు పనిచేసుకుంటున్నారు. అందులో భాగంగా మా నియోజకవర్గంలోనూ దాదాపు ముప్పై వేల కుటుంబాలు చేనేత కార్మికులు ఉన్నారు. ముఖ్యంగా చేనేత లకు ముద్రా రుణాలు చాలా ఇబ్బందికరంగా ఉన్నాయి. ఎందుకంటే పదిమందిలో ఒకరికి కూడా ఇచ్చే పరిస్థితి లేదు. దానిపై గౌరవ మంత్రివర్యులు చర్యలు తీసుకోవాలి. క్లస్టర్స్ ఏవైతే కోరుతున్నామో చాలా వరకు రావడం లేదు. అటు పొరుగు రాష్ట్రం తమిళనాడు కేంద్ర ప్రభుత్వం నుండి ప్రతి సంవత్సరం సుమారు రూ.2000కోట్లు తీసుకుంటుంది. మన రాష్ట్రానికి కనీసం రూ.100–200కోట్లు కూడా రాని పరిస్థితి ఉంది. దయచేసి మంత్రి గారు దీనిపై శ్రద్ధ ఉంచి కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి పక్క రాష్ట్రాలకు కేంద్రం నుండి అందుతున్న డబ్బులు మన రాష్ట్రానికి ఎందుకు రావో ఒక సారి ఆలోచించాలి. అదే విధంగా సిల్క్‌యార్న్‌కు ఇచ్చే సబ్సిడీ ఇంతకు మునుపు రూ.600/– ఉండగా గత ఒకటిన్నర సంవత్సరం క్రితం గౌరవ ముఖ్యమంత్రి గారు రూ.1000/–కు పెంచారు అందుకు ప్రత్యేకంగా ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు. కేంద్ర ప్రభుత్వం డబ్బులు పక్క రాష్ట్రాలకు ఏవిధంగా వెళుతున్నాయో మన రాష్ట్రానికి కూడా అదే విధంగా రావాల్సి ఉంది. సుమారు ముప్పైవేల నేత కార్మిక కుటుంబాలు మా నియోజకవర్గంలోనే ఉన్నారు. మిత్రులు జయనాగేశ్వరరెడ్డి చెప్పినట్లు మంత్రివర్యులు తప్పకుండా వారి కోసం ప్రత్యేక బ్యాంకు ఏర్పాటు చేసినట్లైతే బాగుంటుంది. రుణాలు కావాలని బ్యాంకులకు చేనేత కార్మికులు వెళితే వారిని పురుగులు చూసినట్లు చూస్తున్నారు అటువంటి పరిస్థితి వచ్చింది కాబట్టి ప్రభుత్వమే వారికోసం ప్రత్యేకంగా బ్యాంకును ఏర్పాటు చేయాలని అలాగే ప్రత్యేక కార్పోరేషన్ కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుందని నేను కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : వర్మ గారు...

శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్ వర్మ (పిఠాపురం): అధ్యక్షా మా నియోజకవర్గంలో 'ఉప్పాడ జామ్‌దాని' అన్నది ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన కళ. అటువంటి దానిని చేనేత కార్మికులకు పెట్టుబడి ఇబ్బంది కరంగా దళారుల చేతులలో ఉండి ఒక్కొక్క చీర ఖరీదు రూ.15000 నుండి 1.50లక్షల వరకు ఉంది. అందుచేత వాళ్లకు కూడా ఇబ్బందికర పరిస్థితి ఏమిటంటే వర్షాకాలంలో పడుగులు ఆరబెట్టుకుంటూ రెండు, మూడు నెలలపాటు పనులు ఉండటం లేదు. మా జిల్లా కోస్తాతీర ప్రాంతం కావడం వలన మగ్గాల గొయ్యిలలో నీరు ఊరుతుంటుంది. అందువల్ల ఆ రెండు మూడు నెలలు పనులు చేయలేని పరిస్థితి ఏర్పడుతుంది. అందుకు వారికి ఆ రెండు నెలలపాటు ప్రభుత్వం నుండి చేయూత ఇవ్వాల్సిన బాధ్యత ఉంది. అదే విధంగా ఉప్పాడా జామ్‌దాని చీరలకు మార్కెటింగ్ సదుపాయం కూడా కల్పిస్తే

వారిని ఆర్థికంగా ఎదుగుదలకు తీసుకువచ్చే అవకాశం ఉంటుంది. అరకు కాఫీని ఒక బ్రాండ్‌గా ప్రభుత్వం తీసుకుందో అదే తరహాలో ఉప్పాడా జామ్‌దాని చీరలను కూడా తీసుకోవాలని కోరుతు న్నాను. ప్రతి ఆడ పడుచు కూడా ఉప్పాడా జామ్‌దాని చీరను కట్టుకోవాలనే కోరికతో ఉంటారు. కాబట్టి ఉప్పాడ జామ్‌దాని అనే బ్రాండ్ చీరలను కూడా దేశ వ్యాప్తంగా గుర్తింపు తీసుకు రావాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా పాత డిజైనింగ్ విధానం స్థానంలో కొత్త డిజైన్స్‌తో చీరలు నేసేందుకు చేనేత కార్మి కుల పిల్లలకు మొబైల్ ద్వారాను లేదా అక్కడ ఏదైనా శిక్షణా సంస్థను ఏర్పాటు చేసి మార్కెట్ అనుగు ణంగా కొత్త డిజైన్స్ తయారు చేసే విధంగా చేయాలని కోరుతున్నాను. అన్నింటికంటే ముఖ్యంగా పడు గులు ఆరబెట్టుకోవడం, ఉప్పాడా జామ్‌దాని అనే కాదు రాష్ట్ర వ్యాప్తంగా అందరి చేనేత కార్మికులకు వర్షా కాలంలో రెండు నెలలు పనులు ఉండటం లేదు. ప్రభుత్వం కొంచం కష్టాల్లో ఉన్నప్పటికీ కూడా మత్స్య కారులకు ఏవిధంగా సహాయ పడుతున్నామో ఆ తరహాలో చేనేత కార్మికులకు కూడా సహాయ పడాలని కోరుకుంటున్నాను లేని యెడల ఆ వృత్తి అణగారిపోయే పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి ప్రభుత్వం ఉప్పాడ జామ్‌దానీ చీరలకు బ్రాండ్, మార్కెటింగ్ సదుపాయం కల్పించాలని కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గారు..

శ్రీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ (తెనాలి): అధ్యక్షా చేనేత పరిశ్రమకు సంబంధించి భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమం చేనేత కార్మిక ఉద్యమమే. ఆనాటి చేనేత ఉద్యమం ద్వారానే దేశ సంస్కృతికి ప్రతీకగా వడికే రాట్నాన్ని మనం పెట్టుకోవడం జరిగింది. కానీ దురదృ ష్టం ఎంతో నైపుణ్యం ప్రావీణ్యత కలిగిన ఈయొక్క ప్రావీణ్యత అగ్గిపెట్టెలో ఇమిడే బట్టను నేచిన ఈ చేనేత పరిశ్రమ నానాటికీ దిగజారిపోతుంది. ఈరోజు మన రాష్ట్రంలో అనేకచోట్ల చేనేత కార్మికులు కలిగిన రాష్ట్రంగా మనం చెప్పుకోవచ్చు. ముఖ్యంగా మంగళగిరి, తెనాలి, రేపల్లె, చీరాల ఇవన్నీ చేనేత వస్త్రాలకు ప్రసిద్ధి చెందిన ప్రాంతాలు. అయితే ఎంతమంది ఈరోజున లబ్ధిపొందుతున్నారని చూసినట్లైతే ఈనాడు వ్యక్తిగత నేత కార్మికులు బాగా దెబ్బతింటున్నారు. ఎందుకంటే పెద్దపెద్ద పరిశ్రమలు టెక్స్‌టైల్ పరిశ్ర మలు వచ్చిన తరువాతనే వ్యక్తిగత నేత కార్మికులు దెబ్బతింటున్నారు, అదే ప్రధాన కారణం. అందువ లన ప్రత్యేకమైన రాయితీలు మనం ఇచ్చే సందర్భంలో ఎంతవరకు దరి చేరుతున్నాయి ఏరకమైన లబ్ధిని చేకూరే లాగా ప్రభుత్వం సహాయ పడుతుందో తెలియజెప్పాల్సిన అవసరం ఉంది. అలాగే వ్యక్తిగత నేత కార్మికులకు మనం ఏమైన రుణ ఉపసమనం కల్పించాం. అదేవిధంగా పవర్‌లూమ్ వీవర్స్‌లోనూ కొన్ని గ్రూప్స్‌ను ఏర్పాటు చేశాం, ఆ గ్రూప్స్‌కు ఏదైనా సహాయం చేస్తున్నామా ఇంతకు మునుపు సోదర సభ్యులు సూర్య నారాయణ గారు చెప్పినట్లు క్లష్టర్లు కొన్ని ప్రకటించడం జరిగింది. ఆ క్లష్టర్స్ భవనాలు ఇచ్చే విషయంలో కాని ట్రైనింగ్ ఇచ్చే విషయంలో కాని రాయితీపై రుణాలు ఇచ్చే విషయంలో కాని మాములుగా అయితే స్కీమ్స్ చాలా పెడుతున్నాం, క్రెడిట్ కార్డ్స్ అని ఇంకొకటని పెడుతున్నాం, దానిపై కార్మికునికి సరైన లబ్ధి చేకూరే విధంగా ప్రయత్నం జరుగుతుందా, నిర్దిష్టమైన ప్రణాళిక ఏమైనా ఉందా అని మంత్రి గారిని మీ ద్వారా అడుగుతున్నాను.

మహిళా దినోత్సవ సందర్భంలో రాష్ట్రంలో మహిళా సాధికారిత తీసుకు రావడానికి రాష్ట్రంలో మొట్ట మొదటి వారు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అంతే కాకుండా భారతదేశంలోనే మహిళలకు ఒక గుర్తింపు తీసుకువచ్చిన రాష్ట్రంగా ఈనాటి మహిళా దినోత్సవం సందర్భంగా తమ ద్వారా రాష్ట్రంలోని మహిళలు అందరికీ కూడా ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారు..

శ్రీ కె.అచ్చెన్నాయుడు (టెక్కలి) : అధ్యక్షా రాష్ట్రంలోని 13 జిల్లాలలో సుమారు 8-9 లక్షల మంది చేనేత కుటుంబాలు ఉన్నట్లుగా మొన్న సాధికారిత సర్వేలెక్కలు కూడా చూపాయి. అంటే ఒక్కొక్క కుటుంబంలో యావరేజ్ 3-4 మంది చొప్పున 20-22 లక్షల మంది కార్మికులు ఈ రాష్ట్రంలో ఉన్నారు. అయితే ప్రభుత్వం ఇస్తున్నటువంటి సంక్షేమం కాని, పథకాలు కాని కొంతమందికే అందుతున్నాయి. ఎవరైతే సహకార రంగంలో 1.18లక్షల మంది ఉన్నారో, సహకారేతర రంగంలో ఉన్నటువంటి 1,44,950 మంది సుమారు 22.00లక్షల మంది ఉన్నటువంటి జనాబాలో 2.50లక్షల మందికే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి ఈ పథకాలన్నీ ఇంతవరకు అందుతున్నాయి. ఐతే బడ్జెట్ కేటాయింపులు బాగా చేస్తున్నప్పటికీ కూడా ఖర్చు తగ్గుతుంది ఎందుకంటే సంక్షేమం అయితే విపరీతంగా ఖర్చుపెట్ట వచ్చు చేనేతరంగంలో వృత్తి మీద మనం సబ్సిడీ ఇస్తున్నాం.

09.40AM.

కాబట్టి, ఈరోజు మరమగ్గాలు వచ్చిన తర్వాత ఈ చేనేతరంగంలో వృత్తి బాగా తగ్గిపోవటం వల్ల మనం బడ్జెట్‌లో డబ్బులు పెట్టినా సరే ఖర్చు అనుకున్నంత రీతిలో జరగడం లేదు అనేది ముందు ఒకసారి సభ్యులందరికీ కూడా తెలియజేస్తున్నాను. అయితే నేను మంత్రి అయిన తర్వాత చేనేత కార్మికులందరూ, ఇప్పుడే చాలామంది సభ్యులు చెప్పినట్లుగా వ్యవసాయం తర్వాత అతి పెద్ద రంగం చేనేతరంగం, అతి దుర్భలమైన రంగం కూడా చేనేతరంగమే. వీళ్లకి వారి వృత్తి తప్ప ఇతర వృత్తులు తెలియని రంగం వీళ్లు. వీరిలో అందరికీ సహాయం అందించాలి. సహాయం అందించాలంటే దీనికి సపరేటుగా ఏదైనా ఒక ప్రోగ్రాము తీసుకురాడం కోసం ముఖ్యమంత్రి గారితో చర్చించి నిర్ణయం తీసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నాము. సబ్సిడీ అంటే నూలు మీద సెరీకల్చర్ వాళ్లు ఇస్తారని చాలామంది సభ్యులు చెప్పారు. ఆ డిపార్ట్‌మెంట్‌కు చెప్పి అది కూడా పెంచడానికి తప్పనిసరిగా మేము ప్రయత్నం చేస్తాము.

ఇప్పటివరకు ఈ రాష్ట్రంలో 78,000 మంది చేనేత కార్మికులకు పింఛన్లు ఇస్తున్నాము. మనం 65 సంవత్సరాలు నిండిన వారికి పింఛన్లు ఇస్తున్నాము. చేనేతరంగం వాళ్లకి 50 సంవత్సరాలకే పింఛన్లు ఇస్తున్నాము. మొన్న నేను మంత్రి అయిన తర్వాత ముఖ్యమంత్రిగారిని రిక్వెస్ట్ చేస్తే అదనంగా 25,000 పింఛన్లు మంజూరు చేశారు. 25,000 పింఛన్లు కూడా ఇంకా మిగిలిపోయాయి. కారణం ఏమంటే చేనేతరంగంలో ఉన్న వాళ్లకే ఇవ్వాలి తప్ప, మామూలు వాళ్లకు ఇవ్వటానికి వీల్లేదు. అందుకే దీనిమీద కూడా నేను అధికారులతో మాట్లాడి చేనేతరంగంలో ఉన్నవాళ్లకే కాకుండా, చేనేత కుటుంబంలో ఎవరైతే ఉన్నారో అందులో 50 సంవత్సరాలు నిండిన వాళ్లకి ఇవ్వాలని ఒక ప్రయత్నం చేస్తున్నాము. దానిమీద చర్యలు తీసుకుంటే అందరికీ పింఛన్లు ఇచ్చే కార్యక్రమం చేస్తామని చెప్పి తెలియజేస్తున్నాను.

అదేవిధంగా చాలామంది గతంలో రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చారు. అయితే ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదు. మనం మొన్న ఎన్నికల్లో చెప్పాం. ఇచ్చిన మాట ప్రకారం రూ.103 కోట్లు రుణమాఫీకి కేటాయించాం. అందులో ఈరోజుకి రూ.73 కోట్లు రుణమాఫీ కింద ఇచ్చాం.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

ఇంకా ఎవరైనా సరే, చేనేత కార్మికులు అర్హత ఉండి రుణమాఫీ రాలేదంటే ఇప్పటికైనా సరే ఇబ్బంది లేదు, మీరు మీ జిల్లాలో ఉండే ఎ.డి. గారికి అప్లికేషన్ పెట్టుకుంటే శాచ్యురేషన్ మోడ్‌లో అర్హత కలిగిన ప్రతీ ఒక్క చేనేత కార్మికునికి రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తుందని చెప్పి మీద్వారా సభ్యులకు, రాష్ట్రంలో ఉన్న చేనేత కార్మికులకు తెలియజేస్తున్నాను.

"ముద్ర" స్కీమ్‌ను Government of India పెట్టింది. దీనిమీద మా ఆఫీసు వాళ్లు కూడా ఎక్కువగా పర్స్యూ చేస్తున్నారు. ఎందుకంటే పేరు అయితే పథకం అని ఉంది గాని, అది అమలుచేయటంలో కొద్దిగా ఇబ్బందులున్నాయి. అయినా సరే, మనం ఎక్కువ చర్యలు తీసుకోవడం వలన గత సంవత్సరం 9,000 మందికి రూ.45 కోట్లు ముద్ర లోన్లు, ఈ సంవత్సరం 724 మందికి రూ. 3.92 కోట్లు ఇప్పించాము. ఇంకా కొన్ని బ్రాంచెస్ ముందుకు రావడం లేదు. జిల్లా కలెక్టర్లతో చెప్పి, ఏ జిల్లాలో అయితే ముద్రా లోన్లు వీవర్స్‌కు ఇవ్వడంలో వెనుకబడి ఉన్నాయో, వారికి కూడా అందించడానికి చర్యలు తీసుకొంటున్నాము.

'క్లస్టర్లు' అధ్యక్షా, ఏదో ఇతర రాష్ట్రాలకు వెళిపోతున్నాయి మనకు రావడం లేదని అన్నారు అది తప్పుడు సమాచారం. 200 క్లస్టర్లు కావాలని చెప్పి కేంద్రప్రభుత్వానికి పంపించాం. అందులో ఇప్పటికే మనకు 45 వచ్చాయి. మిగతావి కూడా ఇవ్వమని రెండు మూడుసార్లు కేంద్రమంత్రి స్మృతి ఇరానీ గారిని ఇప్పటికే కలిశారు, గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు, నేను కూడా కలిశాను. క్లస్టర్లు కూడా ఇవ్వటానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తున్నామని చెప్పి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

సభ్యులు వర్మగారు చెప్పినట్లుగా రెండు నెలల వర్షాకాలంలో సముద్రంలో వేట నిషేధించినప్పుడు ఫిషర్‌మెన్‌కు కొంత సహాయం ఇస్తున్నాము. అదేవిధంగా వర్షాకాలంలో రెండు నెలలు వీవర్స్ పనిచేసుకోవడానికి ఇబ్బంది ఉంది కాబట్టి, ఆ సమయంలో వీళ్లకు కూడా సహాయం అందించడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. అది కూడా పూర్తి చేస్తాం. ముఖ్యమంత్రిగారితో నేను చెప్పాను. ముఖ్యమంత్రిగారు కూడా సూత్రప్రాయంగా అంగీకరించారు. ఇన్ని లక్షల మంది ఉంటే మనం 2.50 లక్షల మందికే సహాయం అందిస్తున్నాం. అందుకే ముఖ్యమంత్రిగారికి చెప్పాను. సార్, మనం అందరికీ అందించాలంటే వీవర్స్ బోర్డు ఒకటి పెడితే బాగుంటుందని చెప్పి అంటే ముఖ్యమంత్రిగారు సూత్రప్రాయంగా అంగీకరించారు. దానిమీద కూడా కేబినెట్‌కు పెట్టి అది కూడా బిల్ తీసుకొస్తే ఒక చట్టబద్ధమైన సంక్షేమ బోర్డును వీవర్స్‌కి ఏర్పాటైతే ఈ రాష్ట్రంలో ఉండే వీవర్స్‌కి ఒక సువర్ణావకాశం అధ్యక్షా.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

నేను లేబర్ మినిస్టరుగా ఉన్నప్పుడు అందులో లేబర్ వెల్ఫేర్ బోర్డు ఉండేది. లేబర్ బోర్డులో ఉన్న ప్రతీ వ్యక్తికి ఆరోగ్యం బాగోలేకపోతే డబ్బులు ఇచ్చేవాళ్లం, పిల్లల చదువులకు స్కాలర్‌షిప్స్ ఇచ్చేవాళ్లం, వారు ఏదైనా సరే స్వయంఉపాధి పొందుతామంటే వారికి సహాయం అందించేవాళ్లం. కానీ ఈరోజు ఈ రంగంలో లేనివాళ్లకి ఒక పైసా కూడా మనం ఇవ్వలేకపోతున్నాం. అందుకే ఈ బోర్డు వస్తే, ఈ బోర్డు ద్వారా మనం అందరికీ పథకాలు అందించడానికి ఒక మంచి అవకాశం దొరుకుతుంది. అది కూడా ముఖ్యమంత్రిగారికి చెప్పి ఈ సమావేశాల్లోనే ఆ బిల్లుని తీసుకొస్తే ఒక చట్టబద్ధత వస్తుందని చెప్పి మీద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. అది గానీ వచ్చిందంటే మన రాష్ట్రంలోని వీవర్స్‌కు ఒక మంచి అవకాశం దొరుకుతుందని చెప్పి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈరోజు క్లస్టర్లు పెట్టాం. ట్రైనింగ్ కూడా ఇప్పిస్తున్నాము. దానిమీద కూడా దృష్టి పెట్టాము. ఈరోజు సభ్యులు వర్మగారు చెప్పినట్లుగా

కాపులుప్పాడ ఉంది. అక్కడ సెపరేటుగా ట్రైనింగ్ సెంటర్ పెట్టి ఎప్పటికప్పుడు... ఈరోజు పోటీతత్వం వచ్చింది, ఈరోజు చేనేతరంగాన్ని మనం అభివృద్ధి చేయాలీ అంటే మన ఉత్పత్తులను మనం ఈరోజు దేశం, ప్రపంచంలో అందరికీ తెలియజేసే విధంగా కార్యక్రమాలు చేస్తే తప్ప ఈ రంగం అభివృద్ధి జరగదు. అందుకే ఎగ్జిబిషన్స్ పెడుతున్నాం. ఈ రంగాన్ని ముందుకు తీసుకెళ్లాలని ప్రయత్నం చేస్తున్నాం.

ఇంకొక విషయం అధ్యక్షా, కార్మికులు ఏవైతే బట్టలను నేస్తున్నారో, ఆ బట్టలను ఈరోజు ఆప్కో ద్వారా తీసుకుంటున్నాం. ఇవన్నీ మనం చాలావరకు పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలంటే ఆరోజు మహానుబావుడు, మన పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావుగారు "చీర–దోతి" పథకాన్ని మొట్టమొదట పెట్టారు. మళ్లీ మన ముఖ్యమంత్రిగారు ఆ "చీర–దోతి" పథకాన్ని మన రాష్ట్రంలో పెట్టమని మా డిపార్ట్‌మెంట్‌కు ఆదేశాలు ఇచ్చారు.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

ఇచ్చిన వెంటనే మా అధికారులకు చెప్పి రాష్ట్రం మొత్తం మీద ఎంత సరకు మనదగ్గర ఉంది, ఎందుకంటే మన సరకు మనమే ఇవ్వాలి. మళ్లీ మొన్న తెలంగాణ లాగ ఎక్కడో చీరలు కొనడం, ఆ పనికిమాలిన చీరలు ఇవ్వడం, దానివల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు రావడం, ఇవన్నీ కాకుండా మన చేనేత కార్మికుడు నేసిన బట్టలనే మన రాష్ట్రంలో పేదవాళ్లకి ఇచ్చి వారికి కూడా ఉపాధి కలిగినట్లుగా, కొంతవరకు పేదవాడికి బట్టలు అందించే విధంగా, రెండు రకాలుగా ఉపయోగపడేవిధంగా కార్యక్రమాలన్నీ చేస్తున్నాం. ఈ సంవత్సరం మళ్లీ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో "చీర–దోతి" పథకాన్ని మన రాష్ట్రంలో ప్రవేశపెడుతున్నాం. దానిని కూడా ముందుకు తీసుకువెళ్లడానికి ప్రయత్నం చేస్తున్నామని మీద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. ఎమ్మెల్యేలు కూడా వాళ్లతో మమేకం అవ్వండి, మంచి మంచి కార్యక్రమాలు ఈ సంవత్సరం కూడా చేయడానికి సిద్ధంగా ఉన్నాం. మీ అందరి సలహాలు, సూచనల మేరకు ఈ శాఖను ముందుకు తీసుకువెళ్తామని చెప్పి మీద్వారా సభ్యులకు, రాష్ట్రంలో ఉన్న చేనేత కార్మికులందరికీ తెలియజేస్తున్నాను.

అదేవిధంగా అధ్యక్షా, ఇప్పుడు మనం రూ.1.50 లక్షతో హౌసింగ్ ఇస్తున్నాము. ఆ హౌసింగ్‌కు తోడుగా రూ.75,000లతో వర్క్‌షెడ్‌ను కూడా అదనంగా చేనేత కార్మికులకు ఇస్తున్నాము.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

రెండూ కలిసి నిర్మించుకోడానికి అవకాశం కల్పిస్తున్నాము. అది కూడా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము.

MR SPEAKER: Question No.3574 (23), Minister for Roads & Buildings.

ప్రశ్న నెం.3574 (23) **తూర్పు గోదావరి జిల్లాలో రోడ్డు విస్తరణ పనులు**

శ్రీ పెందుర్తి వెంకటేష్ – ఎమ్మెల్యే.

గౌరవనీయులైన రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

ఎ) తూర్పు గోదావరి జిల్లాలో అనేక రోడ్ల వెడల్పు పనులు నత్తనడకన జరుగుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

బి) తూర్పుగోదావరి జిల్లాలో వెడల్పు పనులు చేపట్టిన రోడ్ల వివరాలు ఏమిటి?

సి) తగినంత వెడల్పు లేని అనేక రోడ్లపై వాహనాలు నడిపేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

డి) అయితే, రోడ్లను వెడల్పు చేసే పనులను వేగంగా పూర్తిచేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి (శ్రీ సి.హెచ్. అయ్యన్నపాత్రుడు) గారి సమాధానం.

ఎ) లేదండీ.

బి) రోడ్డు పనుల వివరాలను 1వ, 2వ అనుబంధాలుగా సభాసమక్షంలో ఉంచడమయింది.

సి) అవునండీ.

డి) అవసరమైనచోట ఐ.ఆర్.సి. మార్గదర్శకాల ప్రకారం రోడ్ల వెడల్పు పనులను చేపట్టడం జరుగుతున్నది. ప్రతిపాదనలకు తగురీతిలో ప్రాధాన్యతనిస్తూ లభ్యంగా ఉన్న నిధులతో దశలవారీగా పనులను చేయడం జరుగుతున్నది. ఏవేని అడ్డంకులను పరిష్కరించడానికి వివిధ స్థాయిల్లో పనుల పురోగతిని సమీక్షించడం జరుగుతున్నది.

ప్రశ్న నెం. 3574 కు అనుబంధం-I

తూర్పు గోదావరి జిల్లాలో మంజూరు అయిన విస్తరణ పనుల సంక్షిప్త వివరాలు

వరుస సంఖ్య	పథకం పేరు	పనుల సంఖ్య	పొడవు కి.మీలలో	పాలనా పరమైన మంజూరు మొత్తం (రూ. లక్షలలో)
1	కోర్ నెట్ ప్రణాళికా పనులు	5	78.95	9770.00
2	ముఖ్యమైన జిల్లా రోడ్డు ప్రణాళిక మరియు ఎ.పి.డి.ఆర్.పి	8	95.60	15060.00
3	గ్రామీణ రోడ్లు	4		2550.00
4	కేంద్ర రహదారి నిధి (సి.ఆర్.ఎఫ్)	16	214.475	23600.00
		33	389.025	50980.00

ప్రశ్న నెం. 3574కు అనుబంధం -II

తూర్పు గోదావరి జిల్లాలో రోడ్డు విస్తరణ పనుల వివరాలు

వరు స సం	నియోజకవర్గం	పని పేరు	పొడవు కి.మీ.లలో	పరిపాలనా మంజూరు మొత్తం	ప్రారంభ తేదీ	పూర్తైన తేదీ ఇ.ఓ.టి	పని యొక్క స్థితి	రిమార్కులు
1	2	3	4	5	6	7	8	9
	కోర్ నెట్ ప్రణాళికా పనులు							
1	పిఠాపురం	తూర్పు గోదావరి జిల్లాలో 40/000 నుండి 46/000 కి.మీ వరకూ వాకలపూడి-ఎదాటం రోడ్డు యొక్క విస్తరణ మరియు పటిష్టపరచడం.	6.00	785.00	06.05.2017	05.05.2018	పని పూర్తయింది	
2	పెద్దాపురం	తూర్పు గోదావరి జిల్లాలో (i) 0/0 కి.మీ. నుండి 8/800 కి.మీ వరకూ సామర్లకోట-గోకవరం రోడ్డు మరియు (ii) 0/0 కి.మీ. నుండి 1/0 కి.మీ. వరకూ పెద్దాపురం-బూరుగుపూడి రోడ్డు విస్తరణలో మెరుగుదల	7.80	3000.00	17.06.2017	16.12.2018	పని పురోగతిలో ఉంది (25 శాతం)	పని పురోగతిలో ఉంది. మరియు నిర్దేశించిన కాల పరిమితిలో పూర్తి అవుతుంది.
3	రాజమండ్రి గ్రామీణ/మండపేట/ రాజానగరం	"తూర్పు గోదావరి జిల్లాలో 0/0 కి.మీ. నుండి 16/910 కి.మీ. వరకూ రాజమండ్రి నుండి కేశవరం రోడ్డు (వి) పుణ్యక్షేత్రం విస్తరణ మరియు పటిష్ట పరచడం - ఉపపని : తూర్పు గోదావరి జిల్లా 13/760 కి.మీ. నుండి 16/910 కి.మీ. వరకు రాజమండ్రి నుండి కేశవరం రోడ్డు (వి) పుణ్యక్షేత్రం విస్తరణ మరియు పటిష్టపరచడం."	3.15	700.00			టెండర్ స్టేజీ	
4	జగ్గంపేట/ రంపచోడవరం	తూర్పు గోదావరి జిల్లాలో 78/00 కి.మీ.ల నుండి 130/00 కి.మీ. వరకు రాజమండ్రి-మారేడిమిల్లి-భద్రాచలం రోడ్డు (మారేడుమిల్లి-చింతూరు ఘాట్ రోడ్డు) మెరుగుదల	52.00	3885.00			సిఓటి కు ఇవ్వడమైనది.	
5	పిఠాపురం	తూర్పు గోదావరి జిల్లాలో 24.00 కి.మీ నుండి 34.00 కి.మీ వరకూ తుని-కత్తిపూడి రోడ్డు విస్తరణ ద్వారా మెరుగుదల.	10.00	1400.00			టెండర్ స్టేజీ	
		ఉప-మొత్తం	78.95	9770.00				

వరు స సం	వియోజకవర్గం	పని పేరు	పొడవు కి.మీ.లలో	పరిపాలనా మంజూరు మొత్తం	ప్రారంభ తేదీ	పూర్తైన తేదీ ఇకిటి	పని యొక్క స్థితి	రిమార్కులు
1	2	3	4	5	6	7	8	9
	ముఖ్యమైన జిల్లా రోడ్ల ప్రణాళిక మరియు ఎ.పి.డి.ఆర్.పి							
1	కాకినాడ గ్రామీణ మరియు పిఠాపురం	0/000 కి.మీ. నుండి 14/000 కి.మీ వరకూ చంద్రపాలెం-పేరంటాలు అలయం రోడ్డు శాశ్వతంగా పూర్వస్థితి కల్పించడం.	10.70	2000.00	24.03.2017	26.03.2019	పని పురోగతిలో ఉంది (40 శాతం)	పని పురోగతిలో ఉంది మరియు నిర్దేశించిన కాలపరిమితిలో పూర్తవుతుంది.
2	రామచంద్రాపురం మరియు అనపర్తి	తూర్పు గోదావరి జిల్లాలో 0.000 కి.మీ. నుండి 9.000 కి.మీ వరకూ వరసాపురపుపేట-కాట్రావులపల్లి రోడ్డు మెరుగుదల.	6.45	1250.00	21.4.2017	20.10.2018	0/00 కి.మీ. నుండి 0/450 కి.మీ వరకూ డ్రైన్ తో పాటుగా (ఇరు ప్రక్కలా) పదకబాట పూర్తయినది. విస్తరణ పూర్తయినది మరియు మొత్తం మీద లేయర్లు పురోగతిలో ఉన్నాయి (45 శాతం)	పని పురోగతిలో ఉంది మరియు నిర్దేశించిన కాలపరిమితిలో పూర్తవుతుంది.
3	జగ్గంపేట	తూర్పుగోదావరి జిల్లాలో 0/0 కి.మీ. నుండి 24/520 కి.మీ. వరకూ జగ్గంపేట-సోమవరం రోడ్డు విస్తరణ / మెరుగుదల.	24.25	3000.00	28.12.2017	27.06.2019	పని పురోగతిలో ఉంది (2 శాతం)	పని పురోగతిలో ఉంది మరియు నిర్దేశించిన కాలపరిమితిలో పూర్తవుతుంది.
4	పిఠాపురం	0/000 కి.మీ. నుండి 8/600 కి.మీ వరకూ జగ్గంపేట-సోమవరం రోడ్డు విస్తరణ / మెరుగుదల.	8.60	1360.00	07.02.2018	06.08.2019	పని ప్రారంభించాల్సివుంది.	పని నిర్దేశించిన కాల పరిమితిలో పూర్తవుతుంది.
5	తుని	తూర్పుగోదావరి జిల్లాలో 0/0 కి.మీ నుండి 6/0 కి.మీ వరకూ ఎ.కొత్తపల్లి-కోదాడ రోడ్డు శాశ్వతంగా పూర్వస్థితి కల్పించడం.	6.00	780.00	02.02.2018	01.02.2019	పని ప్రారంభించాల్సివుంది.	పని నిర్దేశించిన కాల పరిమితిలో పూర్తవుతుంది.
6	తుని	తూర్పు గోదావరి జిల్లాలో 22/260 కి.మీ. నుండి 40/400 కి.మీ వరకూ నర్సీపట్నం-తుని రోడ్డు మరియు 0/0 కి.మీ నుండి 8/6 కి.మీ.	18.14	1785.00	02.02.2018	01.08.2019	పని ప్రారంభించాల్సివుంది.	పని నిర్దేశించిన కాల పరిమితిలో పూర్తవుతుంది.
7	తుని	తూర్పు గోదావరి జిల్లాలో 0/740 కి.మీ. నుండి 25/600 కి.మీ వరకూ తుని-కత్తిపూడి రోడ్డు శాశ్వతంగా పూర్వస్థితి కల్పించడం.	23.26	3385.00	02.02.2018	01.02.2020	పని పురోగతిలో ఉంది. (2 శాతం)	పని పురోగతిలో ఉంది మరియు నిర్దేశించిన కాలపరిమితిలో పూర్తవుతుంది.

2

వరుస సం	వియోజకవర్గం	పని పేరు	పొడవు కి.మీ.లలో	పరిపాలనా మంజూరు మొత్తం	ప్రారంభ తేదీ	పూర్తైన తేదీ ఐడీసీ	పని యొక్క స్థితి	రిమార్కులు
1	2	3	4	5	6	7	8	9
8	కొత్తపేట	తూర్పుగోదావరి జిల్లాలో వంతెనతో కలుపుకొని 0/0 కి.మీ. నుండి 14/5 కి.మీ వరకూ ర్యాలీ నుండి పలివెల రోడ్డు విస్తరణ మరియు పటిష్టపరచడం.	8.9 + 1 చిన్న వంతెన	1500.00	-	-	అంచనా తయారీలో ఉంది.	
		ఉప మొత్తం	95.60	15060.00				

వరుస సం	నియోజకవర్గం	పని పేరు	పొడవు కి.మీ.లలో	పరిపాలనా మంజూరు మొత్తం	ప్రారంభ తేదీ	పూర్తైన తేదీ ఐపిటి	పని యొక్క స్థితి	రిమార్కులు
1	2	3	4	5	6	7	8	9
	గ్రామీణ రోడ్లు							
1	జగ్గంపేట	తూర్పు గోదావరి జిల్లాలో 0/0 కి.మీ నుండి 6/630 కి.మీ వరకు రామాపురం నుండి ఇర్రిపాక రోడ్డు వద్ద ఎన్.హెచ్. 16 కు 870/2 కి.మీ కు విస్తరణ మరియు పటిష్టపరచడం.	6.63	750.00	-	-	టి/ఎస్ ప్రకారం సిఇ(ఆర్ & బి), నాబార్డు, విజయవాడకు అంచనా ఇవ్వడమైనది.	
2	ముమ్మడివరం	తూర్పుగోదావరి జిల్లాలో 0/0 కి.మీ నుండి 10/140 కి.మీ వరకూ ఎదుర్లంక జి.మూలపాలెం రోడ్డుకు విస్తరణ.	4.6	580.00	02.05.2017	01.05.2018	పని పురోగతిలో ఉంది (15 శాతం)	విద్యుత్తు స్తంభాలు మరియు నీటి పైపు లైన్ లను మార్చకపోవడం వల్ల ఆలస్యమయినది. పని పురోగతిలో ఉంది. మరియు నిర్దేశించిన కాల పరిమితిలో పూర్తవుతుంది.
3	ముమ్మడివరం	తూర్పు గోదావరి జిల్లాలో 0/0 కి.మీ నుండి 10/160 కి.మీ. వరకూ మురమళ్ళ నుండి తిళ్ళకుప్ప రోడ్డుకు విస్తరణ మరియు పటిష్టపరచడం.	4.75	620.00	02.05.2017	01.05.2018	పని పురోగతిలో ఉంది (40 శాతం)	విద్యుత్తు స్తంభాలు మరియు నీటి పైపు లైన్ లను మార్చకపోవడం వల్ల ఆలస్యమయినది. పని పురోగతిలో ఉంది. మరియు నిర్దేశించిన కాల పరిమితిలో పూర్తవుతుంది.
4	అనపర్తి	తూర్పుగోదావరి జిల్లాలో 8/8 కి.మీ నుండి 19/600 కి.మీ వరకూ సైనా - కాకినాడ రోడ్డు మెరుగుదల 8/8 కి.మీ నుండి 10/362 కి.మీ & 15/500 కి.మీ నుండి 19/600 కి.మీకు పని దగ్గరలో ఉంది).	10.475	600.00	25.10.2016	24.10.2017 24.03.2018	పని పురోగతిలో ఉంది (65%)	తక్కువ లోతుగల గుంతల వద్ద ఆర్.డబ్ల్యు.ఎస్ శాఖ వారి ప్రధాన నీటి లైన్ మరియు పంట కాలువ రోడ్డును కుదించడం వల్ల ఆలస్యం అయినది. పని పురోగతిలో ఉంది. మరియు 24.03.2018 నాటికి పూర్తవుతుంది.
		ఉప మొత్తం	26.455	2550				

Page 4

4

వరుస సం	నియోజకవర్గం	పని పేరు	పొడవు కి.మీ.లలో	పరిపాలనా మంజూరు మొత్తం	ప్రారంభ తేదీ	పూర్తైన తేదీ ఇఓటి	పని యొక్క స్థితి	రిమార్కులు
1	2	3	4	5	6	7	8	9

కేంద్ర రహదారి నిధి (సి.ఆర్.ఎఫ్)

1	తుని	తూర్పుగోదావరి జిల్లాలో 0/0 కి.మీ నుండి 13/472 కి.మీ కత్తిపూడి-పెరుమాళ్ళపురం రోడ్డు విస్తరణ మరియు పటిష్ఠపరచడం.	10.000	1,000.00	11.01.17	10.01.2018 31.03.2018	90 శాతం పని పూర్తి అయినది. అదనపు పనులను పూర్తి చేయుటకు తేదీ 17-11-2017న రూ. 12.70 కోట్లను సవరించిన పరిపాలన మంజూరును అప్పగించడమైనది.	31.03.2018 వరకు ఇఓటి వర్తిస్తుంది. 31.03.2018 నాటికి పని పూర్తి అవుతుంది.
2	పిఠాపురం	తూర్పు గోదావరి జిల్లాలో 14/0 కి.మీ. నుండి 25/520 కి.మీ వరకు సామర్లకోట నుండి ఉప్పాడ రోడ్డు మెరుగుదల.	10.520	1,000.00	13.02.17	12.02.18 12.05.18	కాంట్రాక్టు గడువులో అంగీకరించిన పనులు పూర్తి అయినాయి. వ్యత్యాసంకు అదనపు మంజూరులు జరిగినవి మరియు పురోగతిలో ఉంది	విద్యుత్ స్తంభాలను మార్చకపోవటం వల్ల ఆలస్యం జరిగింది. 50 శాతం స్తంభాలు మార్చటం పూర్తయింది. 12.05.2018 నాటికి పూర్తి అవుతుంది.
3	కాకినాడ రూరల్ & అనపర్తి	0/0 కి.మీ నుండి 10/0 కి.మీ. వరకు కారప నుండి చింతపల్లి వరకు రహదారి మెరుగుదల.	10.000	1,000.00	02.02.17	01.02.2018 30.05.2018	వ్యత్యాసంకు అదనంగా సంఖ్యలు 7 అదనపు కల్వర్టుల మంజూరు 30.05.2018 వరకు ఇపుడు మంజూరు. పని పురోగతిలో ఉంది (45 శాతం).	దారి పొడవున పంట బోదెలు (మురుగు పంట కాల్వ) వుండటం, తక్కువ భూమి వెడల్పు వుండటం వలన వెడల్పు ఆలస్యం అయింది. 30-05-2018 నాటికి పని పూర్తి అవుతుంది.
4	మండపేట & అనపర్తి	తూర్పుగోదావరి జిల్లాలో 0/0 కి.మీ నుండి 12/673 కి.మీ వరకు సోమేశ్వరం నుండి రాజానగరం వరకు రోడ్డు విస్తరణ మరియు పటిష్ఠపరచడం.	12.673	900.00	02.02.17	01.02.18	పని పూర్తి అయినది. తుది బిల్లు చెల్లించవలెను.	

Page 5

5

వరు స సం	నియోజకవర్గం	పని పేరు	పొడవు కి.మీ.లలో	పరిపాలనా మంజూరు మొత్తం	ప్రారంభ తేదీ	పూర్తైన తేదీ ఇ.ఓ.టి	పని యొక్క స్థితి	రిమార్కులు
1	2	3	4	5	6	7	8	9
5	రామచంద్రాపురం & మండపేట	తూర్పు గోదావరి జిల్లాలో 0/0 కి.మీ. నుండి 9/950 కి.మీ వరకు పామర్రు నుండి ఉత్రుమెల్లి రోడ్డు విస్తరణ మరియు పటిష్టపరచడం	9.950	1,000.00	07.02.17	06.02.18	పని పూర్తి అయినది. తుది బిల్లు చెల్లించవలెను.	
6	కొత్త పేట & రాజమండ్రి రూరల్	తూర్పుగోదావరి జిల్లాలో కి.మీ 0/0 కి.మీ నుండి 13/570 కి.మీ. వరకు నర్సిపూడి & మురమండ మీదుగా ఎన్.హెచ్-5 వద్ద మాడికి నుండి మెర్నిపాడు రోడ్ మెరుగుదల.	13.570	1000.00			2వ సారి టెండర్లు పిలవబడినాయి. సిఓటి అంగీకారం కొరకు పంపబడినవి.	
7	పిఠాపురం	తూర్పు గోదావరి జిల్లాలో 0/0 కి.మీ నుండి 18/665 కి.మీ వరకు పిఠాపురం నుండి కొనపాప పేట రోడ్డు విస్తరణ మరియు పటిష్టపరచడం.	18.660	2500.00	21.09.17	20.03.19	పని పురోగతి ఉంది. (20 శాతం)	నిర్దిష్ట సమయానికి పని పూర్తి అవుతుంది.
8	పిఠాపురం & ప్రత్తిపాడు	తూర్పు గోదావరి జిల్లాలో 0/0 కి.మీ నుండి 9/540 కి.మీ వరకు పిఠాపురం ధర్మవరం రోడ్ విస్తరణ మరియు పటిష్టపరచడం.	9.540	1500.00	05.09.17	04.03.19	పని పురోగతిపు ఉంది (40 శాతం)	నిర్దిష్ట సమయానికి పని పూర్తి అవుతుంది.
9	రామచంద్రాపురం & మండపేట	తూర్పు గోదావరి జిల్లాలో ఎ) 16/0 కి.మీ నుండి 20/0 కి.మీ (సిసి రోడ్డు) ద్వారపూడి నుండి యానం వరకు రోడ్డు మెరుగుదల & బి) 0/0 కి.మీ నుండి 0/8 కి.మీ (సిసి రోడ్) వరకు రామచంద్రాపురం నుండి పెనుగుదూరు వరకు రోడ్డు మెరుగుదల.	4.800	2000.00	01.08.17	28.02.19	పని పురోగతిపు ఉంది (72 శాతం)	పని పురోగతిలో ఉన్నది మరియు నిర్దిష్ట సమయానికి పూర్తి అవుతుంది.
10	మండపేట	తూర్పు గోదావరి జిల్లాలో (వెంటూరు గ్రామ పరిధిలో) 4/0 కి.మీ నుండి 6/6 కి.మీ వరకు పామర్రు నుండి ఉట్రుపల్లి రోడ్డు మరియు 0/0 కి.మీ నుండి 5/4 కి.మీ వరకు పసలపూడి నుండి వెంటూరు రోడ్డు విస్తరణ మరియు పటిష్టపరచడం.	8.000	1000.00	19.09.17	18.09.18	పని పురోగతిపు ఉంది (25 శాతం)	పని పురోగతిలో ఉన్నది మరియు నిర్దిష్ట సమయానికి పూర్తి అవుతుంది.
11	జగ్గంపేట	తూర్పుగోదావరి జిల్లా 14/000 కి.మీ నుండి 35/000 కి.మీ వరకు సామర్లకోట నుండి గోకవరం వరకు సరకు రవాణా రోడ్డు విస్తరణ మరియు పటిష్ట పరచటం.	21.000	2500.00			సిఓటి కి దాఖలు పరచడమైనది.	
12	పిఠాపురం	తూర్పు గోదావరి జిల్లాలో 0/0 కి.మీ నుండి 9/950 కి.మీ వరకు పిఠాపురం నుండి కాండ్రకోట రోడ్డు విస్తరణ మరియు పటిష్టపరచడం.	9.950	800.00	13.02.17	12.02.18	పని పూర్తి అయినది. తుది బిల్లు చెల్లించవలెను.	

6

వరుస సం	నియోజకవర్గం	పని పేరు	పొడవు కి.మీ.లలో	పరిపాలనా మంజూరు మొత్తం	ప్రారంభ తేదీ	పూర్తైన తేదీ ఇ.ఓ.టి	పని యొక్క స్థితి	రిమార్కులు
1	2	3	4	5	6	7	8	9
13	ప్రత్తిపాడు	తూర్పు గోదావరి జిల్లాలో 0/0 కి.మీ నుండి 37/6 కి.మీ వరకు పంతత్రాముయం మరియు పదసంకర్లపూడి, చెవసంర్లపూడి మీదుగా ఏలేశ్వరం నుండి తునిని కలుపుతున్న రోడ్డు విస్తరణ మరియు పటిష్టపరచడం.	37.600	2,500.00	01.09.17	28.02.19	పని పురోగతిలో ఉంది (20 శాతం)	పని పురోగతిలో ఉంది. నిర్దిష్ట సమయానికి పని పూర్తి అవుతుంది.
14	కొత్తపేట	తూర్పు గోదావరి జిల్లాలో 18/3 కి.మీ నుండి 32/00 కి.మీ వరకు రాజవరం నుండి పొదలద వరకు రోడ్డు విస్తరణ మరియు పటిష్టపరచడం.	13.700	1,500.00	26.10.17	25.10.18	పని పురోగతిలో ఉంది. (5 శాతం)	ఆక్రమణలను తొలగించడానికి మరియు విద్యుత్ స్తంభాలను మార్చకపోవడం వలన ఆలస్యం జరిగినది. పని నిర్దిష్ట కాలానికి పూర్తవుతుంది.
15	ముమ్మిడివరం	తూర్పు గోదావరి జిల్లా 0/0 కి.మీ నుండి 19/312 వరకు అనాతవరం నుండి పల్లంకుర్రు వరకూ రోడ్డు విస్తరణ మరియు పటిష్టపరచడం.	19.312	2500.00	26.10.2017	25.04.19	పని పురోగతిలో ఉంది. (7%)	10-01-2018 తేదీన గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారిచే శంకుస్థాపన చేయడమైనది. పని పురోగతిలో ఉంది. నిర్దిష్ట కాలంలో పూర్తవుతుంది.
16	మండపేట	తూర్పుగోదావరి జిల్లా 0/6 కి.మీ. తొగరపాయ మీదుగా వంతెనతో కలిపి 0/0 కి.మీ నుండి 5/2 కి.మీ వరకూ వావపల్లి-అర్తమూరు వారిలంక రోడ్డు మెరుగుదల.	5.200	900.00	31.10.2017	3010.18	పని పురోగతిలో ఉంది (75 శాతం)	పని పురోగతిలో ఉంది మరియు నిర్దిష్టకాలంలో పూర్తవుతుంది.
		ఉప-మొత్తం	214.475	23600.00				
		వెరశి మొత్తం	415.48	50980.00				

7

Page 7

మిస్టర్ స్పీకర్: వెంకటేష్‌గారు.

శ్రీ పెందుర్తి వెంకటేశ్ (రాజానగరం): ధన్యవాదాలు అధ్యక్షా. అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేసుకుంటూ, అంతర్జాతీయంగా అభివృద్ధి చెందాలంటే అది దేశమైనా,

రాష్ట్రమైనా, జిల్లా అయినా రోడ్డు కనెక్టివిటీ చాలా ముఖ్యం. దానిలో భాగంగానే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందీ అంటే ప్రజలందరూ కూడా అనేక దశాబ్దాలుగా పూర్తి కాని పనులు చంద్రబాబునాయుడుగారి ఆధ్వర్యంలో పూర్తిచేస్తారు అని అనేక ఆశలతో ఎదురుచూస్తూ ఉంటారు. ఎన్ని ఎక్కువ పనులు చేసినా ఇంకా ప్రజలు ఎక్కువ ఆశిస్తూనే ఉంటారు. 'పండ్లు ఉన్న చెట్టు మీదే రాళ్లు వేసే విధంగా' పనులు చేస్తున్నప్పుడే డిమాండ్లు కూడా పెరుగుతూ వస్తాయి. ఆ డిమాండ్లలో భాగంగానే తూర్పు గోదావరి జిల్లాలో అనేక ప్రధానమైన రోడ్ల వర్క్‌లు పెండింగ్‌లో ఉండటం జరుగుతోంది. కాకినాడ నుండి రాజానగరం వరకు ఉన్న ఎడిబి రోడ్డు, అదేవిధంగా కాకినాడ నుండి జొన్నాడకు, విజయవాడకు వెళ్లటానికి అవసరమైన రోడ్డు, అదేవిధంగా కాకినాడ నుండి అన్నవరం వెళ్లటానికి, అదేవిధంగా కాకినాడ నుండి వేమగిరి వచ్చే కెనాల్ రోడ్డు చాలా దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉండటం జరుగుతోంది అధ్యక్షా.

9.50 AM

దానిలో భాగంగా కాకినాడ-రాజానగరం రోడ్డును, సామర్లకోట నుంచి రాజానగరం వరకు ఏడిబి రోడ్డుగా మార్చి టెండర్లు పిలవడం జరిగింది. సామర్లకోట నుంచి కాకినాడ వరకు ఏడిబి రోడ్డుగా డిక్లేర్ చేసిన రోడ్డును మరలా సాగరమాల ప్రాజెక్టు క్రిందకు మార్చడం జరిగింది. అదేవిధంగా కాకినాడ నుంచి అన్నవరంకు వెళ్ళే ఏడిబి రోడ్డును సాగరమాల ప్రాజెక్టు క్రిందకు మార్చడం జరిగింది. అంటే సాగరమాలకు మార్చడం వల్ల ఈ రెండు రోడ్లు కూడా ఈ సంవత్సర కాలంలో... డీపీఆర్లు తయారుచేయడానికి సంవత్సర కాలం పట్టే పరిస్థితి ఉంది. దానివల్ల ఈ రెండు రోడ్లు పూర్తి అయ్యే పరిస్థితి కనిపించడం లేదు.

అదేవిధంగా కాకినాడ నుంచి జొన్నాడ రోడ్డు బిఒటీలో మనకు మంజూరు ఇచ్చినా కూడా ఇప్పటి వరకు ఏవిధమైన land acquisition కు ప్రతిపాదనలు కూడా ఇంతవరకు పెట్టడం జరగలేదు.

MR.SPEAKER: Please put your question.

శ్రీ పెందుర్తి వెంకటేశ్ : అదేవిధంగా కెనాల్ రోడ్డు ఉందో.. World Bank funds Rs.300 crores మనం కోల్పోవడం జరిగింది, పనులు సక్రమంగా, సకాలంలో పూర్తి చేయనందువల్ల కోల్పోయాం. ఇటువంటివన్నీ పూర్తి చేయాలని కోరుతున్నాను. అదేవిధంగా రాజానగరం

నియోజకవర్గంలో దివాన్‌చెరువు నుంచి పుణ్యక్షేత్రం రోడ్డు... నిధులు ఉన్నాయి, కానీ ఎస్టిమేషన్స్ మంజూరు చేస్తే ఆ రోడ్డు పూర్తి అయ్యే పరిస్థితి ఉంది.

అదేవిధంగా కొన్ని రోడ్ల ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకొని స్టేట్ హైవేలుగా మార్చడం జరిగింది. ఆ రోడ్లను కూడా విస్తరణ చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. కాకినాడలో ఏడిబి రోడ్డును సాగర్‌మాల ప్రాజెక్టులో పెడితే తొందరగా పూర్తి అయ్యే పరిస్థితి లేదు కాబట్టి ఎన్నికల ముందే ఆ రోడ్డును పూర్తిస్థాయిలో పూర్తి చేసుకుంటే బాగుంటుంది. కాకినాడ నుంచి జొన్నాడ రోడ్డును పూర్తి చేసుకుంటే బాగుంటుంది. వీటన్నింటినీ తక్షణమే పూర్తి చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : రామకృష్ణా రెడ్డి గారూ..

శ్రీ నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి (అనపర్తి): ధన్యవాదాలు అధ్యక్షా, ఈరోజు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ప్రధానంగా తూర్పుగోదావరి జిల్లాలో రాజమండ్రి నుంచి కాకినాడ వరకు ఉన్న కెనాల్ రోడ్డు చాలా ప్రధానమైన రహదారి. పెద్దాపురం, అనపర్తి, మండపేట, రాజమహేంద్రవరం రూరల్ నాలుగు నియోజకవర్గాలకు సంబంధించిన రహదారి. ఏడిబికి సమాంతరంగా ఉన్న ఈ రోడ్డు జిల్లాలో డెల్టా ప్రాంతంలోనున్న వారందరూ రాజమండ్రికి వెళ్లాలంటే ఈ రహదారినే ఉపయోగించుకుంటుంటారు. దీనికి గత ప్రభుత్వ హయాంలో రూ.300 కోట్లు కేటాయించడం, వాటి టెండర్లు ఫైనలైజ్ చేయడం Transstroy Company tenders వేసిన తరువాత కేవలం ఐదు శాతం పనులు మాత్రమే కొనసాగించిన పరిస్థితుల్లో World Bank ఈ ప్రాజెక్ట్ నుంచి విత్‌డ్రా కావడం జరిగింది. అటువంటి పరిస్థితులలో ఈ రోడ్లో దాదాపుగా ఆరు కల్వర్టులు Transstroy Company open చేసి దుర్భరమైన పరిస్థితుల్లో విడిచిపెట్టడం జరిగింది. దానివల్ల ఇప్పటికి పోలీస్ రికార్డుల ప్రకారం ఏడుమంది చనిపోవడం జరిగింది. ఇంకా అనేకమంది గాయాలుపాలు కావడం, అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ కల్వర్టులు పూర్తిచేయడంతోపాటు, ఈ రోడ్డును కూడా వెడల్పు చేయాల్సిన అవసరం ఉంది. ముఖ్యమంత్రి గారి చొరవతో సుమారు రూ.9 కోట్లు ఖర్చు పెట్టి ప్యాచ్‌వర్క్ చేయడం వల్ల కొంతవరకు ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా ఉంది. దీనికి ఈ బడ్జెట్‌లోనైనా నిధులు కేటాయించి ఈ రోడ్డును అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని మంత్రి గారి దృష్టికి తీసుకొస్తున్నాను.

MR.SPEAKER: Surya Rao garu, be brief please.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు (రాజోలు) : అధ్యక్షా, తూర్పుగోదావరి జిల్లాలో సుమారు 32 పనులు వివిధ స్థాయిల్లో ఉన్నాయని మంత్రి గారు వారి సమాధానంలో తెలియజేశారు. ఈ 32 వర్కులు వివిధ నియోజకవర్గాల్లో ఉన్నాయి. తమరికి తెలుసు, రాజోలు నియోజకవర్గం బంగాళాఖాతానికి ఆనుకొని ఉన్న ఆఖరి నియోజకవర్గం. 44 కిలోమీటర్ల తీర రోడ్డు ఉన్న నియోజకవర్గం. ఆ రోడ్డు దుస్థితి ఎలా ఉందో అక్కడ ఉన్న అధికారుల నుంచి ఒకసారి మంత్రి గారు నివేదిక తెచ్చుకొని చూడాలని చాలా వినయంతో మంత్రి గారికి మీ ద్వారా తెలియజేస్తున్నాను

రెండోది, లక్కవరం-శంకరగుప్తం అనే ఒక రోడ్డుకు టెండర్లు పిలిచి సుమారు ఆరు మాసాలు అయ్యింది. ఈ ఆరు మాసాల నుంచి సీఓటి దగ్గరే ఉందని అంటున్నారు. దానిపై మరొక రోడ్డు కూడా శంకర్‌గుప్తం డ్రైయినేజిపై రూ.4 కోట్లతో ఒక రోడ్డు వేయడానికి టెండర్లను పిలిచారు. ఇదే డ్రైయిన్‌పై మరొక టెండర్‌ను కూడా పిలిచారు. ఆ టెండర్‌ను పిలిచిన అధికారులే ఈ టెండర్‌ను కూడా పిలిచారు. ఏ ఆటంకం లేకుండా బాగిరేవు వంతెనపై పిలిచిన టెండర్లో ఉన్న అంశాలు ఇక్కడ ఎందుకు అప్లై కాలేదు నాకు అర్థం కాలేదు. సుమారు సంవత్సర కాలం నుంచి శంకరగుప్తం అన్న డ్రైయిన్ మీద, అంటే ఈ డ్రైయిన్ కట్టకపోతే ఈ రోడ్డుకు విలువే లేదు. సుమారు ఏడు కిలోమీటర్లు ఉన్న ఈ రోడ్డు మధ్యలో డ్రైయిన్ ఉంటే, రోడ్డుకు టెండర్లు పిలిచి ఆరు మాసాలైంది. సీఓటిలో ఇంతవరకు క్లియర్ చేయలేదు, ఇదే డ్రైయిన్‌పై ఉన్న బ్రిడ్జికి ఇంతవరకు టెండర్లు పిలవలేదు.

గూడపల్లి గ్రామానికి వెళ్లాలంటే చాలా బాధ, భయం వేస్తుంది. రెండు, మూడుసార్లు వెళ్లాను. ఒకసారి డబ్బులు లేదని, చిన్న టెక్నికల్ ప్రాబ్లం వచ్చిందని పిలివలేదన్నారు. ముఖ్యమంత్రి గారి ఆఫీసు నుంచి డైరెక్షన్స్ ఇప్పిస్తున్నా కూడా, తీసుకోకపోవడం వారి బాధఏమిటో ఆంతర్యం ఏమిటో నాకు తెలియడం లేదు.

అదేవిధంగా విశ్వేశ్వరాయపురం-దిండి అనే రోడ్డు, ఇలాంటి రోడ్డుపై.. ఎక్కడో భూములు త్రవ్వుకొని చెరువులు వేసుకొనే బదులు, ఈ రోడ్లనే చెరువులుగా వాడితే బాగుంటుందని అందరూ అంటున్నారు. చేపల చెరువులుగా, ప్రాన్స్ కల్చర్‌కు గానీ వాడితే బాగుంటుందని అంటున్నారు.

(సభలో నవ్వులు)

ఈ రకమైన పరిస్థితుల్లో ఆ రోడ్లు ఉన్నాయి అధ్యక్షా. చెరువులకు ఆదాయం పెరుగుతుంది. ఈ రకమైన నివేదికలను అధికారులు మంత్రి గారికి ఎందుకు పంపడం లేదు. పంపినా కూడా సరైన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు. 32 వర్కులు రివ్యూ చేస్తుంటే... ఒక్క వర్క్ కూడా.. సముద్రానికి ఆనుకొని ఉన్న రాజోలు నియోజకవర్గం, పక్కనే ఉన్న పి.గన్నవరం నియోజకవర్గం, ఆవతలవైపు ఉన్న అమలాపుర నియోజకవర్గం, ఈ మూడు నియోజకవర్గాల్లో కూడా ఒక్క వర్క్ కూడా రివ్యూలో లేదు, పెండింగ్‌లో లేదు, ప్రారంభించబడింది, అసంతృప్తిగా ఉంది, ప్రతిపాదనలు తయారుచేస్తున్నాం, టెండర్ స్టేజీలో ఉంది అనే ఏ ఒక్క మాట మేము వినడానికి కూడా వీలులేనివిధంగా ఉన్నాయి.

అమలాపురానికి వెళ్లాలంటే రాజోలు నియోజకవర్గానికి మధ్య వైనతేయ ఉంది, అదేవిధంగా రాజోలు నుంచి పశ్చిమ గోదావరికి వెళ్లాలంటే వశిష్ట నది ఉంది. వశిష్ట నది దాటితే నర్సాపూర్‌కు వెళ్తాం, వైనతేయ నదిని తాడితేనే అమలాపురం గానీ, అన్నవరం గానీ ముమ్మడివరంకు వెళ్తాం. ఒక్కసారి నివేదికలను తెచ్చికొని చూడాలని మంత్రిగారికి కోరుతున్నారు. ఇవ్వండి, ఇవ్వకపోండి అది వేరే విషయం..

(మైక్ కట్ చేయబడింది)

(కొంతమంది అధికారసభ్యులు తాము మాట్లాడడానికి అవకాశం కల్పించాలని గౌరవసభాపతి గారిని కోరసాగారు)

MR.SPEAKER: Minister garu... Time is running short. దయచేసి కూర్చోండి (సభ్యులనుద్దేశించి). Please co-operate.

శ్రీ చింతకాయల అయ్యన్న పాత్రుడు (నర్సీపట్నం) : అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు వేసిన ప్రశ్న ప్రధానంగా ఇప్పటివరకు తూర్పు గోదావరి జిల్లాలో road extension కోసం డబుల్ లేన్ చేయడం కోసం 33 వర్కులు మంజూరు చేయడం జరిగింది. దానిలో correlate plans 5, Major District Roads 8, గ్రామీణ రహదారుల నుంచి గ్రాంటింగ్ 4, Central Road Fund నుంచి 16 మొత్తం 33 వర్క్స్ మంజూరు చేయడం జరిగింది. ఇది మొత్తం 415 కిలోమీటర్ల రోడ్డు. దీనికి రూ.509.80 లక్షలు కేటాయింపు చేయడం జరిగింది. ఇవన్నీ చూసుకుంటే స్టేట్ హైవేలో ఐదు రోడ్లు, మేజర్ జిల్లా

రహదారులు అంటే ఎండీఆర్ నుంచి ఎనిమిది రోడ్లు, ఆర్ఆర్ గ్రాంట్ల నుంచి నాలుగు రోడ్లు, సీఆర్ఎఫ్ గ్రాంట్ నుంచి 16 రోడ్లు, ఇవన్నీ కూడా వివిధ దశల్లో ఉన్నాయి. కొన్ని సీఓటీలు కూడా పెండింగ్‌లో ఉన్నాయి.

సభ్యులు సూర్యారావు గారు చెప్పిన విషయం వాస్తవం అధ్యక్షా, సీఓటిని మూడు డిపార్ట్‌మెంట్ల ఇంజనీర్లను కలిపి టెండర్లు అయిన తరువాత, వచ్చిన టెండర్లును వాళ్లు పరిశీలించి, ఓకే అన్న తరవాత అగ్రిమెంట్లు జరుగుతాయి. ఇప్పుడు ఉన్న డిలే ఏమంటే.. గతంలో ముఖ్యమంత్రి గారి దృష్టికి కూడా తీసుకొవెళ్లాను. కేబినెట్ మీటింగ్‌లో చర్చ కూడా జరిగి...". Irrigation Department, Panchayatraj Department and R&B Department లల్లో ముగ్గురు సీఈలు ఉంటారు. వీరందరూ పరిశీలించిన తరువాత, వాళ్లు ఓకే అన్న తరువాత అగ్రిమెంట్లు జరుగుతాయి. డిలే ఎక్కడవుతున్నాయంటే... సీఓటీలో ప్రతి పదిహేను రోజులకు ఒకసారి సిట్టింగ్ వేయాలి. అది జరగడం లేదు, బాగా డిలే కావడం వల్ల ఈ టెండర్ ప్రాసెస్ డిలే అవుతోంది. రోడ్స్ కూడా డిలే అవుతున్నాయి. అందుకే ముఖ్యమంత్రి గారు ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. రెండు పోర్టుల నుంచి ప్రతి వర్కు కూడా సీఓటీకి వెళుతుంది. మంత్రి గారు ఉమా మహేశ్వర రావు నేను కూర్చోని ఒక నిర్ణయానికి వచ్చాం. రూ.10 కోట్ల వరకు ఉన్న వర్కు సీఓటీకి వెళ్లకుండా డిపార్ట్‌మెంట్‌లోనే శాంక్షన్ ఇస్తే బాగుంటుందని ఒక నిర్ణయం తీసుకున్నాం. రూ.10 కోట్ల పైన ఉంటే సీఓటీకి వెళ్లాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీనివల్ల డిలేను అరికట్టవచ్చునని నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

10.00AM

రెండవది సభ్యులు వెంకటేష్ గారు అడిగిన క్వశ్చన్‌లో కాకినాడ నుంచి జోన్నాడ రోడ్డు. దీని పొడవు 51కిలోమీటర్లు. ఇది పిపిపి మోడ్‌లో శాంక్షన్ అవడం జరిగింది. దీని డీపీఆర్ విలువ రూ.460కోట్లు. ప్రస్తుతం ఇది కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంది కాబట్టి వారికి పంపించడం జరిగింది. వారి నుంచి అనుమతి వచ్చిన వెంటనే దీనిని టేకప్ చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. సాగరమాల ప్రాజెక్టులో దీనిని పెట్టడం వల్ల డిలే అవుతుందని చెప్పి ఎమ్మెల్యే గారు చెబుతున్నారు. ఎక్కువ అమౌంట్ 460కోట్ల రూపాయలు. కాబట్టి, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అంత అమౌంట్ భరించే పరిస్థితిలో లేదు కాబట్టి మేము కేంద్ర ప్రభుత్వంతో పర్స్యూ చేసి తీసుకురావడం కోసం ప్రయత్నం చేస్తున్నాం. ఒకవేళ కేంద్రప్రభుత్వం నుంచి ఈ అమౌంట్ రాకపోయినా ఏవిధంగానైనా పూర్తి చేసుందుకు ప్రయత్నిస్తామని మనవి చేస్తున్నాను. అలాగే కాకినాడ నుండి రాజమండ్రి కెనాల్. నేను ఈమధ్యనే అనపర్తి వెళ్లాను.

నేను ఎమ్మెల్యేగారు వెళ్లి రోడ్డు అంతా చూశాం. ఇది చాలా ఇంపార్టెంట్ రోడ్డు. ఈ కెనాల్ రోడ్డు పొడవు 61కిలోమిటర్లు. దీని అంచనా విలువ 350కోట్ల రూపాయలు. ఇది (ప్రపంచ బ్యాంకు నిధుల నుంచి శాంక్షన్ చేయడం జరిగింది. ఏజెన్సీ ట్రాన్స్‌ట్రాయ్ కంపెనీకి వచ్చింది. 2013వ సంవత్సరంలో శాంక్షన్ అయ్యింది. కానీ ఆ కంపెనీ కేవలం 7కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి పని చేయలేదు. అంచేత మొన్న మేము ఒక నిర్ణయం తీసుకొని, వాళ్లకు నోటీసు ఇచ్చి ఆ కాంట్రాక్టుని రద్దు చేయడం జరిగింది. వెంటనే మళ్లీ టెండర్‌ని పిలిపించి పూర్తి చేయడం కోసం (ప్రయత్నం చేస్తాం. రెండవది ఎమ్మెల్యేగారు చెప్పిన మాట వాస్తవం. ఆ కంపెనీ వాళ్లు మధ్యలో 4కల్వర్టులు ఓపెన్ చేశారు. ఓపెన్ చేసి కనీసం ఫిలప్ చేయకుండా వెళ్లిపోయారు. మళ్లీ అది నేను చూసి ఆ 7 కల్వర్టులలో యాక్సిడెంట్లు అవుతున్నాయి. కాబట్టి వెంటనే రెండు కోట్ల రూపాయలు ఇచ్చి ఆ కల్వర్టులు పూర్తి చేయడం కోసం వెంటనే చర్యలు తీసుకోవడం జరిగిందని చెప్పి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అదేవిధంగా సామర్లకోట నుంచి రాజానగరం వరకు రోడ్డు. ఇది రెండు లేన్ల రోడ్డు. ఇది నాలుగు లేన్ల రోడ్డు చేయడం కోసం (ప్రపోజల్ పెట్టడం జరిగింది. దీనికి కూడా ఇంచుమించు అంచనా విలువ 391 కోట్ల రూపాయలు. దీనికి భూసేకరణ 73ఎకరాలు పూర్తి చేయడం జరిగింది. దీన్ని బిఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ వారికి ఎల్–1గా టెండర్ రావడం జరిగింది. దీనికి పర్మిషన్ వచ్చిన వెంటనే పూర్తి చేయడం జరుగుతుందని వారికి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అదేవిధంగా కాకినాడ నుంచి సామర్లకోట వరకు రెండు రోడ్ల నుంచి నాలుగు రోడ్ల రహదారి వరకు తూర్పు గోదావరి జిల్లాలో తీసుకోవడం జరిగింది. దీని అంచనా విలువ 683 కోట్ల రూపాయలు. ఇది కూడా ఇండస్ట్రీ డిపార్ట్‌మెంట్ వారు డీపీఆర్‌కి అనుమతి ఇచ్చిన వెంటనే డీపీఆర్ పూర్తి చేయడం జరుగుతుందని చెప్పి ఈ సందర్భంగా మీకు మనవి చేస్తున్నాను.

అదికాకుండా 2014వ సంవత్సరం నుంచి ఇప్పటివరకు ఆర్అండ్‌బి డిపార్ట్‌మెంట్ నుంచి తూర్పు గోదావరి జిల్లాకి 442 వర్క్స్ శాంక్షన్ చేశారు. దీని కాస్ట్ రూ.1474.57 కోట్లతో మేము శాంక్షన్ చేయడం జరిగింది. ఆల్‌రెడీ 331 వర్క్‌లు పూర్తయ్యాయి. ఇంకా 111వర్క్‌లు వివిధ దశల్లో ఉన్నాయి. నేను ఎమ్మెల్యేలను కోరేది ఏమంటే డిపార్ట్‌మెంట్ సక్రమంగా చేస్తున్నదని నేను అననూ గాని మీరు కూడా ఎమ్మెల్యేలుగా ఈ రోడ్డులు ఏ పరిస్థితిలో ఉన్నాయి, ఎందుకు అవడం లేదన్న విషయంలో లోకల్‌గా ఉన్న అధికారులతో నేను మాట్లాడి దానిని స్పీడప్ చేయడం కోసం (ప్రయత్నం చేయవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను.

చివరిగా ఒక్క విషయం. సభ్యులు శ్రీ జి. సూర్యారావు గారు చెప్పినది వాస్తవం. ఆర్ అండ్ బి రోడ్లు 13జిల్లాల్లో ఎక్కువగా డ్యామేజీ అయ్యేది ఈస్ట్ గోదావరి జిల్లా, వెస్ట్ గోదావరి జిల్లా, (ప్రకాశం జిల్లాలో

కొంత పార్టు... ఎప్పుడూ కూడా నీటితో, పొలంతో ఉండేటువంటి రోడ్లు ఉన్నాయి కాబట్టి సాయిల్ loose soil అవడం వల్ల రోడ్లు ఆరు నెలలకే డ్యామేజీ అవుతున్నాయి. అంచేత, ఇప్పటి ప్రస్తుత బడ్జెట్‌లో నా ఆలోచన ఏమంటే మిగతా జిల్లాలకంటే ఈరెండు జిల్లాలకి సంబంధించి ప్యాచ్ వర్క్‌లకు గానీ, రెన్యూవల్‌కి గానీ డబుల్ అమౌంట్ ఇవ్వాలని చెప్పి మేము ఆలోచన చేస్తున్నాం తప్పనిసరిగా వర్క్‌లు కూడా టేకప్ చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఇప్పుడు అర్‌అండ్ బి డిపార్ట్‌మెంట్‌లో రోడ్ల రెన్యూవల్ చేయడం గానీ ప్యాచ్ వర్క్‌లు చేయడం గానీ మీరు చూస్తూనే ఉంటారు, అయితే మన కున్న డిపార్ట్‌మెంట్ పరంగా చూసుకుంటే ఇప్పుడు నిధుల కొరత చాలా ఎక్కువగా ఉంది. శాసనసభ్యులకు మనవి చేసేదేమంటే నాలుగైదు నెలల్లో మీరు ఇచ్చినవన్నీ నేను కంప్యూటరైజ్ చేస్తాను. ఆ వర్క్‌లన్నీ పూర్తి చేయాలంటే నాకు రూ.2800కోట్లు నిధులు అవసరం. ఇప్పుడున్న పరిస్థితిలో ఇచ్చే పరిస్థితి లేదు. ఈరోజు మన ఫైనాన్స్ మినిస్టర్ గారు బడ్జెట్ పెడుతున్నారు. కాబట్టి డిపార్ట్‌మెంట్‌కి ఎంత అమౌంట్ ఇస్తున్నారో చూసుకొని ఆ అమౌంట్ ప్రకారంగా శాసనసభ్యులతో మీటింగ్ పెట్టి దీంట్లో అత్యవసరమైన రోడ్లు తీసుకొని దానిని పూర్తి చేయడానికి నేను ప్రయత్నం చేస్తాను. దానికి సహకరించ వలసిన అవసరముందని చెప్పి తమరి ద్వారా సభ్యులందరికీ తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: ఇంకా చాలామంది గౌరవ సభ్యులు మాట్లాడాల్సి ఉంది. అంశం కూడా చాలా ముఖ్యమే. కానీ ఉ.11.30నిమిషాలకు బడ్జెట్ ఉంది. దానికి ముందు ఇంకా చాలా ముఖ్యమైన విషయాలు ప్రస్తావించాల్సిన సందర్భం ఉంది. దయచేసి సహకరించండి. Single Supplementaries from now onwards.

Question no.3665 Deputy Chief Minister for Home.

మహిళల రక్షణ కోసం ప్రత్యేక పోలీసు విభాగం

ప్రశ్న నెం. 3665(24)

సర్వశ్రీ/ శ్రీమతి

ఆర్.కె. రోజ, పాముల పుష్పశ్రీవాణి,

గౌరు చరితా రెడ్డి, ఎం.ఎల్.ఏ.లు.,

గౌరవనీయులైన ఉపముఖ్య మంత్రి (హోం) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) మహిళల పరిరక్షణ కోసం ఒక ప్రత్యేక పోలీసు విభాగాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైన ప్రభుత్వం వద్ద ఉందా;

ఆ) అయితే, ఈ విషయానికి సంబంధించి ప్రభుత్వం ఏవేని విధివిధానాలను రూపొందించిందా; ఎప్పటిలోగా ఈ విభాగాన్ని ఏర్పాటు చేయడమవుతుంది;

ఇ) మహిళా పరిరక్షణ కోసం ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబరును సమకూర్చాలనే ప్రతిపాదన ఏదైన ఉందా;

గౌరవనీయులైన ఉపముఖ్య మంత్రి (హోం) (నిమ్మకాయల చినరాజప్ప)

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) లేదండీ, మహిళల పరిరక్షణ కోసం ఇప్పటికే 1091 మరియు 181 టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్లు ఉన్నాయి. అవి నిర్వహణలో ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్ : నౌ క్వశ్చన్ నెం 3610

తాండవ నది గేట్లను పటిష్ఠ పరచుట

ప్రశ్న నెం. 3610(25)
శ్రీమతి అనిత వంగలపూడి,
ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన జలవనరుల నిర్వాహణాశాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) తుని–పాయకరావు పేట మధ్యనున్న తాండవ నది గట్టులు కుంగడం వల్ల క్రమంగా బలహీనమవుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా.

ఆ) అయితే, ఆ వివరాలేమిటి.

ఇ) తాండవ నది గట్టులను పటిష్టపరచడానికై ప్రభుత్వం తీసుకోదలచిన చర్యలేమిటి?

జలవనరుల నిర్వాహణాశాఖా మంత్రి శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు గారు

అ) అవునండీ.

ఆ) రూ. 19.58 కోట్ల అంచనా వ్యయంతో తాండవ నదీపై వరద గట్టుల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయి. తదుపరి వరద నుండి రక్షణ కోసం తుని పట్టణ పరిధులలో రూ. 26.00 కోట్ల మొత్తంతో అడ్డు గోడను ప్రతిపాదించడం జరిగింది.

ఇ) తాండవ నది గట్టును పటిష్ట పరిచే పనులను త్వరలోనే చేపట్టడమవుతుంది.

మిస్టర్ స్పీకర్ : అనితగారూ.

శ్రీమతి అనిత వంగలపూడి (పాయకరావు పేట): ధన్యవాదాలు అధ్యక్షా, పాయకరావు నియోజ వర్గంలో ఇటు తాండవ నది అటు వరాహ నది మధ్యలో మూడు మండలాలు ఇంచుమించుగా ఉన్నాయి. ఈ తాండవ నదికి సంబంధించి ఇంచుమించుగా 45కిలోమీటర్ల పొడవున ఆ నది ప్రవహిస్తోంది. నర్సీపట్నం నియోజకవర్గం నాతవరం దగ్గర నుంచి చూసుకుంటే అక్కడ పాయకరావుపేట, తుని అక్కడ గ్రామాలు అయితే అరట్లకోట, కొత్తూరు, సత్యవరం, మాసబ్‌పేట, రాజవరం, పెంటకోట. ఇవన్నీ వచ్చి పెంటకోట నదిలో కలిసే నది. ఈ తాండవ నదికి సంబంధించి గత ప్రభుత్వంలో ఏరోజు strengthen చేయడానికి ఎవరూ ముందుకు రాలేదు. దీని వలన సుమారుగా 16వేల ఎకరాలకు సంబంధించి ఆయకట్టు అనేది ప్రతీ సంవత్సరం తుపాను వచ్చినా గానీ వరద వచ్చినా గానీ వర్షాకాలంలో ఎక్కువగా నీరు అక్కడ చేరడం వల్ల చుట్టుపక్కల పొలాలకు ఇబ్బంది పడటం. అదేవిధంగా చిన్న తుపానుకి కూడా చుట్టుపక్కల ఉన్న జనావాసాల్లోకి నీరు చేరడం. ఈవిధంగా చాలా ఎక్కువ ఇబ్బందులు కలుగుతున్నాయి. దీని మీద ప్రతిపాదనలు ఉన్నాయని చెప్పడం మంత్రిగారు చెప్పడం నిజంగా ఆనందదాయకం. దయచేసి మీ ద్వారా మంత్రివర్యులకు చెప్పేది ఏమంటే ప్రతీ సంవత్సరం వచ్చే వరదలకు మనం ఇచ్చే కాంపన్‌జేషన్‌కి అక్కడ తమలపాకు రైతులకు హార్టికల్చర్ విషయంలో గానీ, ప్యాడీ, చెరుకు ఈ పంటల విషయంలో కాంపన్‌జేషన్ ఇవ్వడం అవన్నీ కూడా జరుగుతున్నాయి. దీనికి శాశ్వత పరిష్కారం మన ప్రభుత్వంలోనైనా తమ ద్వారా మంత్రివర్యులకు కోరేది కంపల్సరిగా ఆ ప్రతిపాదనలో కాకుండా ఇంప్లిమెంటేషన్‌లో కొంచెం తొందరగా ఇప్పించే ఏర్పాటు చేయమని మీ ద్వారా కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారూ.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు (మైలవరం): అధ్యక్షా, దగ్గర దగ్గర 70కిలోమీటర్లలో ఈ తాండవ నది ప్రవాహం ఉంది. సుమారు 886చదరపు కిలోమీటర్లలో గోలగొండ, నాతవరం గానీ, కోట నందూరు గానీ, పాయకరావు పేట గానీ, తుని మండలాల అన్ని కూడా ఈ డెబ్బైకిలోమిటర్లలో ఈ భూమి ఆనకట్ట, అదేవిధంగా మొత్తం ఆనకట్ట మధ్యలో లక్షా ముప్పై ఐదు వేల క్యూసెక్కులు ఫ్లడ్ అంతా కూడా వెళ్తు ఉంటుంది. మే 1990లో, 2012వ సంవత్సరంలో నీలం సైక్లోన్, హుద్‌హుద్ 2013వ సంవత్సరంలో కూడా రైల్వే ట్రాక్ దాకా నీళ్లు రావడం, అలాగే నేషనల్ హైవే కలకత్తా – విశాఖపట్నం రోడుక్కి దాటి రావడం, అట్లాగే ఇటు తునిపట్నం గానీ పాయకరావుపేటలోఈ వరద ప్రవాహం వచ్చిన ప్పుడు ఇబ్బంది వస్తోంది. తప్పకుండా సంబంధిత డిజైన్స్ అన్ని కూడా ఫైనల్ అవుతున్నాయి. త్వరలోనే నెలరోజుల్లో టెండర్లు పిలిచి రాబోయే ఆరునెలల్లో ఈ పనులు పూర్తి చేయడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ నెం. 3569 మినిస్టర్ ఫర్ ఇరిగేషన్

కొల్లేరు నీటి వినియోగం

ప్రశ్న నెం. 3569(27)
శ్రీ కాగిత వెంకటరావు, ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన జలవనరుల నిర్వాహణాశాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) కొల్లేరు పిల్లకాలువ మరియు బంగాళాఖాతాలను కలుపుతున్న ఉప్పుటేరు ద్వారా వేలాది క్యూసెక్కుల నీరు సముద్రంలో కలుస్తుందన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

ఆ) సాగునీరు కోసం సదరు నీటిని వినియోగించుకునేందుకు ప్రభుత్వం ఏవైనా ప్రణాళికలను రూపొందించిందా?

ఇ) అయితే, ఆ వివరాలేమిటి;

ఈ) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకోబోయే చర్యలేమిటి?

జలవనరుల నిర్వాహణాశాఖా మంత్రి శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు గారు

అ) అవునండీ, వరదల సమయంలో వరదనీటి విడుదల గరిష్టంగా 15000 క్యూసెక్కులు ఉంటుంది. ఇతర సమయాలలో సాధారణ నీటి విడుదల 1000 నుండి 2000 క్యూసెక్కులు మాత్రమే ఉంది.

ఆ) లేదండీ, అలల ప్రభావం వల్ల అంతేకాకుండా అలల సమయంలో కొల్లేరు నదీ ముఖద్వారానికి వచ్చి కలుస్తున్నట్టి ఉప్పునీటి ప్రభావం వలన తియ్యని నీటి లభ్యతలో అనిశ్చిత ఉంది.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఉ.10.10

శ్రీ కాగిత వెంకటరావు (పెడన)ః అధ్యక్షా, కొల్లేరు నీటివినియోగంలో చాలా పెద్ద సరస్సు. కొన్ని వేల ఎకరాల విస్తీర్ణంలో ఉన్న సరస్సులో నీటి నిల్వ చేసుకొని లిఫ్టులద్వారా వినియోగించుకుంటే వ్యవసాయానికి బాగా ఉపయోగపడుతుంది. లక్ష్మీపురం వద్దగానీ, లేదైనా మరోచోటగానీ సముద్రంనుంచి వచ్చే ఉప్పునీటికి రెగ్యులేటర్‌ను ఏర్పాటుచేసినట్లయితే పైన ఉన్న చప్ప నీరు వ్యవసాయానికి వినియోగించుకోవడానికి వీలవుతుంది. తీరప్రాంతంలోని పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల మధ్యలో ఉన్న కైకలూరు, వట్టిపల్లి, భీమవరం, నర్సాపురం ప్రాంతాలకు చప్పనీరు వచ్చే పరిస్థితులుంటాయి. ఆ నీటిని వ్యవసాయానికి వినియోగించుకోవడానికీలుంటుంది. మేము ఇదివరకే ఎత్తిపోతల పథకాలు కోరాం కాబట్టి వాటిని కూడా అనుమతులిస్తే మంచినీటిని లిఫ్ట్ చేసుకోవడానికి అవకాశముంటుంది. దానిద్వారా వేలాది ఎకరాలు సాగుచేసుకోవడానికి అవకాశముంది. ఇప్పటికే కలిదిండి దగ్గర ఒక లిఫ్ట్ పెట్టుకున్నాం, అది చాలా ఉపయోగపడుతుంది. అలాగే మాదగ్గర కూడా రెండు లిఫ్టులు అడిగాం. ఆ రెండూ వస్తే కృత్తివెన్ను మండలానికి కూడా నీటిఎద్దడి సమయంలోనూ నీరు అందించడానికి అవకాశముంటుంది. కాబట్టి ఆ లిఫ్టులు మంజూరుచేయాలని కోరుతున్నాను. ఉప్పుటేరు, కొల్లేరు నీటిని మనం వినియోగించుకుంటే బాగుంటుంది కాబట్టి వాటి విషయంలో యాక్షన్ ప్లాన్ తీసుకుంటే బాగుంటుంది. మనం ప్రతి చుక్క నీటిని నిల్వ చేసుకోవాలని చూస్తున్నాం కాబట్టి ఈ విషయాలలో ప్రభుత్వం పూర్తిగా సహకరించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ విషయాలను ముఖ్యమంత్రిగారి దృష్టిలో కూడా పెట్టి మంత్రి

గారు ఆలోచించి తగిన చర్యలు తీసుకొని అధికారులతో అంచనాలు వేయించి వాటిని చేపడితే బాగుంటుంది మనవి చేస్తున్నాను.

శ్రీ పులపర్తి రామాంజనేయులు (భీమవరం): అధ్యక్షా, కొల్లేరు బేసిన్‌లో వర్షాకాలంతోబాటు ఇతర కాలాలలో ఉప్పుటేరుద్వారా నీరు సముద్రంలో కలుస్తుంది. సముద్రంలో కలిసే నీటిని రెగ్యులేటర్ నిర్మించినట్లయితే కృష్ణా జిల్లాలో కృత్తివెన్ను, కలిదిండి, కైకలూరు, బంటుమిల్లి మండలాలు, పశ్చిమగోదావరి జిల్లాలోని భీమవరం మండలాలకు సాగునీరు, తాగునీరిచ్చే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం కృత్తివెన్ను మండలానికి సాగునీరు, తాగునీరు ఇవ్వలేని పరిస్థితి ఉంది. చాలా తక్కువ ఖర్చుతో రెగ్యులేటర్ నిర్మించి చాలా ఎక్కువ ప్రాంతానికి నీరిచ్చే అవకాశం ఉంది కాబట్టి మంత్రిగారు ఈ విషయంలో ముఖ్య మంత్రి గారితో చర్చించి చేసినట్లయితే పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా ఎంత మేలు జరుగుతుందో అంతే మేలు జరుగుతుంది. కాబట్టి ఈ విషయంలో ఆలోచన చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పూలపర్తి నారాయణమూర్తి (పి.గన్నవరం): అధ్యక్షా, మా పి.గన్నవరం నియోజకవర్గంలో నీటివసతి లేక ఎందుకూ పనికిరాకుండా బీడుబారిన భూములు సుమారు 5,000 ఎకరాలున్నాయి. గత సంవత్సరంనుంచి ఎత్తిపోతల పథకం గురించి మంత్రిగారిని కోరుతున్నాను. పి.గన్నవరం నియోజకవర్గంలో మామిడికుదురు మండలంలో ఐదు గ్రామాలలో 5,000 ఎకరాలు నీటివసతి లేక ఎందుకూ పనికి రాకుండా ఉంది. మెయిన్ కెనాల్‌నుంచి లిఫ్ట్ ఏర్పాటుచేస్తే బాగుంటుందని గత సంవత్సరం మంత్రిగారికి తెలియజేయగా లిఫ్ట్‌కు రూ.43కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. కాబట్టి ఆ లిఫ్ట్‌ను మంజూరు చేయాల్సిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు: అధ్యక్షా, కొల్లేరు సరస్సుకు సంబంధించి గౌరవసభ్యులు కాగిత వెంకటరావుగారు, పూలపర్తి రామాంజనేయులుగారు చెప్పినవన్నీ తప్పకుండా పరిశీలించడం జరుగుతుంది. అటు ఏలూరు, పెదపాడు, తాడేపల్లిగూడెం, ఇటు ఉంగుటూరు, భీమడోలు, ఆకివీడు, కల్ల, గణపవరం, దెందులూరు, భీమవరం మండలాలున్నాయి. అలాగే ఉప్పుటేరు ద్వారా కొల్లేరు నీరు సముద్రంలో కలుస్తుంది. సుమారుగా 1,32,412 క్యూసెక్కుల ప్రవాహం ఉప్పుటేరులో ఉంటుంది. గౌరవసభ్యులు కాగిత వెంకటరావుగారు చెప్పినట్లుగా మార్టేరు దగ్గర రెండు లిఫ్టులు ఏర్పాటుచేయాలని మా శాఖ సీరియస్‌గా చేపడుతున్నది. గౌరవ మంత్రి కామినేని శ్రీనివాస్‌గారు కూడా కైకలూరు నియోజకవర్గంలో పొన్నంగి దగ్గర 3,897 ఎకరాలకు రూ.6.2కోట్లతో లిఫ్ట్ ఏర్పాటుచేయడం జరిగింది. అలాగే పొన్నంగి–2 ద్వారా 4970 ఎకరాలకు రూ.5.23కోట్లతో మరొక లిఫ్ట్ ఇచ్చాం. బుడమేరు మీద వెలగలేరు దగ్గర రూ.2.95కోట్లతో 695 ఎకరాలకు, కైకలూరు సమీపంలో అలివర్ల దగ్గర కూడా 3597 ఎకరాలకు రూ.8.90కోట్లతో, శివగంగపై కానూరు దగ్గర రూ.81లక్షలతో 880ఎకరాలకు లిఫ్టులు ఇవ్వడం జరిగింది.

ఉప్పుటేరు డిశ్చార్జ్ దగ్గర 15,000క్యూసెక్కులు ఉంటే తక్కువగా ఉన్నప్పుడు వెయ్యి నుంచి రెండువేల క్యూసెక్కులు ఉంటుంది. కొల్లేరు డిశ్చార్జ్ 1,32,412 క్యూసెక్కులు వచ్చినపుడు సుమారుగా 67 డ్రెయిన్లు కొల్లేరులో కలుస్తున్నాయి. పదవ కాంటూరులో 2,22,272 ఎకరాలు, ఏడవ కాంటూరులో 1,66,400 ఎకరాలు, ఐదో కాంటూరులో 75,138 ఎకరాలు ఉన్నాయి. గౌరవసభ్యులు రామాంజనే యులుగారు, కాగిత వెంకటరావు గారు చెప్పినట్లు రెగ్యులేటర్ ఏర్పాటుచేయాలని ప్రతిపాదనలు చాలా కాలంనుంచి ఉన్నాయి. ముఖ్యమంత్రిగారు కూడా దానిని వెంటనే పరిష్కరించమని ఆదేశించారు. శాసన సభ సమావేశాల అనంతరం ఆ ప్రాంత గౌరవ శాసనసభ్యులను ఆహ్వానించి మా అధికారులతో ఆ ప్రాంతాన్ని సందర్శించి ఏ విధంగా చేస్తే బాగుంటుందో చూసి తప్పకుండా చేపడతాం. గౌరవ సభ్యులు నారాయణమూర్తి గారు చెప్పినట్లు లిఫ్ట్ ఏర్పాటుచేస్తే ఆ ప్రాంతంలో బ్రహ్మాండంగా ఉపయోగపడు తుంది. దానిని కూడా తప్పకుండా చేపడతానని తెలియజేస్తున్నాను. గౌరవసభ్యులు కాగిత వెంకటరావు గారు అడిగిన మార్టేరు లిఫ్ట్ ఇరిగేషన్‌ను కూడా టేకప్ చేయడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్ః ప్రశ్న నెం.3667

నిరుద్యోగ యువతకు వడ్డీలేని రుణాలు

ప్రశ్న నెం.3667(28)

సర్వశ్రీ చెవిరెడ్డి భాస్కరరెడ్డి,
అనిల్‌కుమార్ పోలుబోయిన,
రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు.

గౌరవనీయులైన న్యాయశాఖ మంత్రిగారు దయచేసి ఈకింది సమాచారం తెలియజేస్తారా;

అ) నిరుద్యోగ యువతకు స్వయంఉపాధి కల్పించేందుకు వడ్డీలేని రుణాలను మంజూరు చేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా;

ఆ) అయితే, ఇప్పటివరకు స్వయంఉపాధి కోసం ఎంతమంది నిరుద్యోగ యువతకు వడ్డీలేని రుణాలను మంజూరు చేయడం జరిగింది;

ఇ) నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాల వివరాలు ఏమిటి?

గౌ. శాసన, న్యాయ, నైపుణ్యాభివృద్ధి, యువత, క్రీడలు, నిరుద్యోగ ప్రయోజనాలు, ప్రవాస భారతీయ సాధికారత మరియు సంబంధాల శాఖ మంత్రి (శ్రీ కొల్లు రవీంద్ర)ః

అ) లేదండీ.

ఆ) వర్తించదు.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పల్లె రఘునాథరెడ్డిః అధ్యక్షా, ఈరోజు ఏ వ్యవస్థ అయినా ఆర్థికంగా, సామాజికంగా, పారిశ్రామికంగా అన్ని రంగాలలో అనుకూలమైన అభివృద్ధి సాధించాలంటే టెక్నాలజీ ఎంతో ముఖ్యమైనది. ప్రస్తుత వ్యవస్థలో ఏ రాష్ట్రమైతే టెక్నాలజీకి ప్రాధాన్యత ఇస్తున్నదో ఆ రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని గౌరవ ముఖ్యమంత్రిగారు గుర్తించినందున అనేక కంపెనీలు మన రాష్ట్రానికి వస్తున్నాయి. కియా కంపెనీ వచ్చింది. అపోలో టైర్స్, ఫాక్స్‌కాన్ లాంటి సంస్థలతోబాటు, ఇసుజు కంపెనీ కూడా వస్తున్నది. ఆ కంపెనీలో ఉద్యోగాలు రావాలంటే చదువుకున్న విద్యార్థులకు శిక్షణ ఉంటే తప్ప వాటిలో ఉద్యోగావకాశాలు పొందలేరు. ఆ కంపెనీలలో ఉద్యోగాలు పొందేందుకు విద్యార్థులకు, యువతకు శిక్షణ ఇప్పించేందుకు ప్రభుత్వం ఎన్ని కేంద్రాలు ప్రారంభించింది? ఇప్పటివరకు ఎంతమంది శిక్షణ ఇస్తున్నారో తెలియజేయాలి. ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ 2014లో ప్రారంభించారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఎంతమంది స్కిల్ డెవలప్‌మెంట్‌లో శిక్షణ ఇచ్చారు? అదే విధంగా సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో గానీ, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాలలో గానీ అకడమిక్ స్కిల్ కింద శిక్షణ ఇస్తున్నారు. వారిలో ఎంతమందిని కవర్ చేస్తున్నారు? ఇపుడు లేటెస్ట్ టెక్నాలజీ వస్తున్నది. డేటా అనలిటిక్స్, సోషల్ గానీ, మొబైలిటీ గానీ, అనలిటిక్స్‌గానీ, మిషన్ రన్నింగ్ గానీ, క్లౌడ్ కంప్యూటింగ్ కానీ, బ్లాక్‌చైన్ టెక్నాలజీ గానీ, సైబర్ సెక్యూరిటీ గానీ, ఫిన్‌టెక్ టెక్నాలజీవంటి అధునాతన కోర్సులలో ఇపుడు ట్రైనింగ్ ఇవ్వడమే గాకుండా డిగ్రీ కళాశాలలో, ఇంజనీరింగ్ కళాశాలలో సిలబస్ రూపొందిస్తే లక్షలాదిమందికి ఉపయోగపడుతుంది. ఆవిధంగా ఏమైనా ప్రభుత్వం ఆలోచిస్తున్నదా అని మంత్రిగారిని మీద్వారా అడుగుతున్నాను.

శ్రీ కొల్లు రవీంద్ర (మచిలీపట్నం)ః అధ్యక్షా, గౌరవసభ్యులు రఘునాథ రెడ్డిగారు అడిగిన ప్రశ్నతోబాటు తరువాత మరో ప్రశ్న ఉంది. దానిలో రెండు ప్రశ్నలకు సమాధానం చెబుతాను. అది యువతకు స్వయం ఉపాధి గురించి ఉంది కాబట్టి దానిలో సమాధానం చెబుతాను. దానికి సంబంధించి డిపార్టుమెంట్లతోబాటు కార్పోరేషన్లలో స్వయంఉపాధి పథకాలు అమలుజరుగుతున్నాయి. యువతకోసం ప్రత్యేక కార్యక్రమాలు తీసుకోవాలని, అందుకు సంబధించి అవగాహనా కార్యక్రమాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకొన్నాం. అదే విధంగా స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌ద్వారా వారిలో నైపుణ్యాన్ని పెంచి వారిని ముందుకు తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకొన్నాం.

10.20 AM

అధ్యక్షా, ఈ డిపార్ట్‌మెంటు ద్వారా డిఫెన్స్, ఎయిర్‌ఫోర్స్‌కి సంబంధించిన ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ చేస్తున్నాం. ఇదే కాకుండా గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు భృతి కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దానికోసం గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌తో ఒక కమిటీని వేయడం జరిగింది. ఇప్పటికే నాలుగైదు సార్లు సమావేశాలు పెట్టుకున్నాం. ఒక డేటా తెప్పిస్తున్నాం. వాళ్లందరికీ గత సంవత్సరంలో రూ.500 కోట్లు బడ్జెట్‌లో పెట్టడం జరిగింది. ఈ సంవత్సరం కూడా బడ్జెట్‌లో పెద్ద యెత్తున నిధులు కేటాయింపు చేసి తప్పకుండా ఈ బడ్జెట్ అయ్యేలోపు గానీ, అనంతరం గానీ వెంటనే నిరుద్యోగ యువతకు భృతి ఇచ్చేందుకు ప్రభుత్వం శ్రీకారం చుడుతుంది.

MR.SPEAKER: Question No.3698 (30) Minister for Youth Services.

నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉపాధి

ప్రశ్న నెం.3698 (30) సర్వశ్రీ కొరుముట్ల శ్రీనివాసులు,
అనిల్ కుమార్ పోలుబోయిన,
కోన రఘుపతి, ఎం.ఎల్.ఏ.లు.,

గౌరవనీయులైన న్యాయ – శాసన, నైపుణ్యాభివృద్ధి, క్రీడలు, నిరుద్యోగ ప్రయోజనాలు, ఎన్ఆర్ఐ సాధికారత, సంబంధాలు శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉపాధి మరియు జీవనోపాధి అవకాశాలను కల్పించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి ;

ఆ) 2014 నుండి ఇప్పటి వరకు ఉపాధి మరియు జీవనోపాధి అవకాశాలు సమకూర్చబడిన వ్యక్తుల సంఖ్య ఎంత?

న్యాయ, శాసన, నైపుణ్యాభివృద్ధి, క్రీడలు, నిరుద్యోగ ప్రయోజనాలు, ఎన్ఆర్ఐ సాధికారత, సంబంధాల శాఖ మంత్రి (శ్రీ కొల్లు రవీంద్ర) :

అ) ఉపాధి మరియు జీవనోపాధి కార్యకలాపాలను సమకూర్చడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపిఎస్ఎస్‌డిసి) ద్వారా అమలు చేస్తున్న పిఎంకెవివై పథకం క్రింద 64 కేంద్రాలు, డిడియు–జికెవై పథకం క్రింద 131 కేంద్రాలు, ఇతర పథకాల క్రింద 139

కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా ప్లేస్‌మెంటు అనుసంధాన శిక్షణా పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నది.

విద్యార్థులలో ఉద్యోగకల్పన నైపుణ్యాన్ని మెరుగుపరచడానికి ఇంజనీరింగు కళాశాలల్లో 40 సైమన్ కేంద్రాలు, డిగ్రీ కళాశాలల్లో 390 ఉద్యోగకల్పన నైపుణ్య కేంద్రాలు మరియు ఇంజనీరింగు & పాలిటెక్నిక్ కళాశాలల్లో 290 నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయడమయింది.

అంతేగాక, నేరుగా ఉద్యోగాలను సమకూర్చడానికి సంభావ్య యజమానుల సహకారంతో జాబ్ మేళాలను నిర్వహించడమయింది.

ఆ) 2014 నుండి ఇప్పటి వరకు వివిధ ప్లేస్‌మెంటు అనుసంధాన శిక్షణా కార్యక్రమాల ద్వారా 51,295 మంది యువతకు ఉపాధి మరియు జీవనోపాధి అవకాశాలను సమకూర్చడమయింది.

జాబ్‌మేళా ద్వారా అదనంగా 96,362 మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడమయింది.

MR.SPEAKER: Now Question Hour is over. Now introduction of the Government Bill.

I request the Minister for Finance and Legislative affairs on behalf of the Chief Minister to move the motion for leave to introduce the Andhra Pradesh police reforms amendment bill, 2018.

Y.RAMAKRISHNUDU, MINISTER FOR FINANCE (on behalf of Chief Minister):- Sir, on behalf of the Chief Minister of Andhra Pradesh, I beg to move "that leave may be granted to introduce the Andhra Pradesh police reforms amendment bill, 2018".

MR.SPEAKER: Motion moved. Now the question is "that leave may be granted to introduce the Andhra Pradesh police reforms amendment bill 2018".

(Pause)

MR.SPEAKER: The motion was adopted and the Bill was introduced.

MR.SPEAKER: Now a statement by the Hon'ble Minister for Health.

DR.KAMINENI SRINIVAS: Sir, I am not a Minister for Health. ఆల్‌రెడీ రిజైన్ చేశాను.

MR.SPEAKER: For the House you are still, is not communicated to us.

డా.కామినేని శ్రీనివాస్ (కైకలూరు)ః నమస్కారం సార్. నేను, గౌరవ సభ్యులు మాణిక్యాలరావు గారు ఇప్పుడే మా మంత్రి పదవికి రిజైన్ చేసి ముఖ్యమంత్రి గారికి ఇచ్చి వచ్చాం. బి.జె.పి. వలన దేశానికి, టి.డి.పి. వలన రాష్ట్రానికి మంచి జరుగుతుందని ప్రజలందరూ నమ్మారు. నిజంగానే మంచి జరిగింది. ఇంకా జరగాలని కోరుకుంటున్నాను. కానీ ఇప్పుడున్న పరిణామాలు ఆంధ్ర రాష్ట్రానికి గానీ, తెలుగు వాళ్లకు గానీ మంచి జరుగుతుందని అనిపించడం లేదు. కానీ కొన్ని నిజాలు ఇక్కడ మాట్లాడకపోతే మన మీద మనకే నమ్మకం పోతుంది. ఇవేళ ప్రజల మనోభావాలు ఏ విధంగా ఉన్నా కొన్ని విషయాలు నేను మాట్లాడాలి. ఈ రాష్ట్రం గురించి మాట్లాడితే ఈ రాష్ట్ర ప్రజలు విభజనలో అన్యాయమైన పోయిన తరువాత ఈ రాష్ట్రాన్ని చంద్రబాబు నాయుడు గారైతేనే అభివృద్ధి చేయగలరు, ఇది వరకు హైదరాబాద్‌ను ఏ విధంగా అభివృద్ధి చేశారో, ఆ విధంగా చేయగలరనే నమ్మకంతో ఆయనకు అధికారం ఇచ్చారు. కలిసి పోటీ చేశాం. ఆయన నిజంగానే అంత కష్టపడి.... 23 జిల్లాలకు ముఖ్యమంత్రిగా గతంలో పదేళ్లు ఉన్నారు. కానీ ప్రస్తుతం 13 జిల్లాలకు అంత కష్టపడి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. దాంట్లో రెండో అభిప్రాయం లేదు. మనం తెలుసుకోవలసింది ఏమిటంటే, చాలా మంది ముఖ్యమంత్రుల్లో ఏ ముఖ్యమంత్రీ, ఏ నాయకుడూ ఈ సభలో ఉన్న నాయకులందరీతో కంపేర్ చేస్తున్నాను, ఎవరూ అంత కష్టపడలేరు. కష్టపడేతత్వం ఆయనకు అధికారం తెచ్చింది. 68 సంవత్సరాల వయస్సులో నిన్న ఆయన సభలో నిలబడి మూడు గంటలు మాట్లాడితే నేను తరువాత చెప్పాను. చివరి అరగంట మీ వాయిస్‌లో నీరసం వచ్చిందండీ అన్నాను. నిజమే, ఆయన ఆరోగ్యసూత్రాలన్నీ పాటించబట్టే ఈ వయస్సులో ఆ రకంగా చేస్తున్నారు. ఆయన ఈ రాష్ట్రానికి చాలా చేశారు. అధ్యక్షా, ఆయన అవసరం ఈ రాష్ట్రానికి భవిష్యత్తులో కూడా చాలా ఉంది.

అదే విధంగా మనం నిజాలు మాట్లాడుకోవాలి. దీంట్లో కేంద్రం సహకారం కూడా ఉంది. పోలవరమే కాదు, మిగిలిన విషయాల్లో కూడా కేంద్రం సహకారం ఉంది. ఇవేళ రాష్ట్రంలో వేరు, వేరు అభిప్రాయాలు ఉండవచ్చు. కానీ నిజమేమిటంటే ప్రధానమంత్రి మోదీ గారు దేశంలో అధికారంలోకి వచ్చాక 21 రాష్ట్రాల్లో బి.జె.పి. అధికారంలో ఉంది. దేశంలో 2/3 వ వంతు బి.జె.పి. అధికారంలో ఉంది. ఆయన నీతి, నిజాయితీతో ఈ దేశ భవిష్యత్తు కోసం కష్టపడుతున్నారు. ఈ దేశం పేరు ఇవేళ ప్రపంచ

దేశాల్లో ఎప్పుడూ లేనంత ఘనంగా ఉంది. అంత మంచి పేరు తెచ్చుకున్నారు. ఇవన్నీ మన భావితరాల కోసం చేస్తున్నారు. అట్లాంటి నాయకత్వం కూడా దేశంలో ఉండాలని కోరుకుంటున్నాం. తప్పకుండా ఉంటుంది.

నా రాజకీయ జీవితం 1982లో ఎన్‌టి రామారావు గారు పార్టీ పెట్టినప్పుడు ఆ పార్టీలో రిజిస్టర్ నెం.80 గా నేను సంతకం చేసి ఎన్‌టిఆర్ స్టూడియోలో జాయిన్ అయ్యాను. 1984లో భాస్కర్‌రావు గారి ఎపిసోడ్‌లో చాలా కష్టపడి పనిచేశాం. అది చూసి రామారావు గారు 1984లో ఎం.ఎల్.సీ. ఇచ్చారు. తరువాత 30 సంవత్సరాలు ఖాళీగా ఉన్నాను. నేను ఈరోజు ఈ స్థాయిలో ఉండటానికి తప్పకుండా బి.జె.పి. నాయకత్వం, పెద్దలు వెంకయ్యనాయుడు గారు కారణం. వెంకయ్యనాయుడు గారు 2014, జనవరిలో ఫోన్ చేసి నువ్వు ఒకసారి రా మాట్లాడాలి అన్నారు. నేను వెళ్లాను. నువ్వు నాకు 40 సంవత్సరాలుగా స్నేహితుడివి. నేను బి.జె.పి.లో ఉన్నా కూడా నిన్ను ఎప్పుడూ రమ్మనలేదు. ఇవాళ కూడా నేను ఎవర్నీ పిలవను. ఎందుకంటే పిలిస్తే వాళ్ల బాధ్యత నాదవుతుంది. నువ్వు బి.జె.పి.లో చేరు, ఇవేళ దేశంలో నరేంద్ర మోదీ గారి నాయకత్వం అవసరం. మీలాంటి వాళ్లందరూ పార్టీలో ఉండాలంటే నేను బి.జె.పి.లో చేరాను. సీటు వచ్చింది. అక్కడ తెలుగుదేశం, బిజెపి వాళ్లందరూ కలిసి గెలిపించారు. మేము నిజంగా నలుగురం సభ్యులమే బి.జె.పి. నుంచి ఎన్నికయ్యాం. కానీ బిజెపి నుంచి రెండవ మంత్రి రావడానికి వెంకయ్యనాయుడు గారు ముఖ్యమంత్రి గారితో మాట్లాడి నాకు మంత్రి పదవి కూడా రావడానికి వెంకయ్యనాయుడు గారు కారణమయ్యారు. కేంద్రంలో ఉన్న బి.జె.పి.నాయకత్వం, రాష్ట్ర నాయకత్వం కూడా నాకు సపోర్ట్ చేశారు. నేను మంత్రిగా కొంత వరకు సఫలీకృతమయ్యాను. దీంట్లో ముఖ్యంగా ముఖ్యమంత్రి గారు ఇచ్చిన unparallel support, ఏది అడిగినా కాదనకుండా ప్రతీ నిమిషం ఏమి జరుగుతున్నా నాతో చర్చించేవారు. ఆరోగ్యపరంగా కొన్ని సంస్కరణలు తీసుకు రాగలిగాం. అలాగే అందరూ మేము మాత్రమే ఏదో చేసామనుకుంటే అది తప్పు. మంత్రులే కాదు, ప్రతీ నియోజక వర్గంలో ఎంఎల్ఏలు వాళ్ల నియోజక వర్గంలో, ఏ ఆసుపత్రి గురించి ఎంఎల్ఏలు పట్టించుకున్నారో అక్కడ మంచి రిజల్ట్స్ వచ్చాయి. ఇవేళ నిజంగానే హెల్తు పరంగా ఇంకా చేయవలసింది చాలా ఉంది గానీ, కొంత సంతృప్తి ఉంది. ఆసుపత్రులు శుభ్రంగా కనబడుతున్నాయి. శానిటేషన్ అభివృద్ధి చేశాం. డయాగ్నోస్టిక్స్ అన్నీ పెట్టాం. ఓ.పి.లు పెరిగాయి. డెలివరీలు పెరిగాయి. కేంద్ర ప్రభుత్వం నుంచి ఒక సెక్రటరీ ముఖ్యమంత్రి గారి వద్దకు వచ్చి మీరు ఆంధ్రప్రదేశ్‌లో చేసినట్లు దేశంలో ఎక్కడా చేయడం లేదు, best of initiatives అన్ని చేస్తున్నారు. ఇవన్నీ మాతో ఎం.ఒ.యు. అయ్యి మిగిలిన రాష్ట్రాలకు కూడా ఇవ్వాలని అడిగారు. ఈ విధంగా రిఫార్మ్స్ అన్నీ చాలా తీసుకుని వచ్చాం. నన్ను ఎవరైనా జీవితంలో నువ్వు ఏమి సాధించావని అంటే, నా జీవితంలో మంచి స్నేహితులను ఎక్కువ మందిని సాధించుకోగలిగాను. మంత్రిగా కూడా ఎక్కువ మంది మిత్రులను సాధించుకున్నాను. అధ్యక్షా, నాకు మీతో ఉన్న పర్సనల్ ఎక్స్‌పీరియన్స్ ఎవరికీ తెలియనిది, ఇండివిడ్యుయల్‌గా తెలిసింది ఈ సభలో చెప్పవలసిన అవసరముంది. పార్టీలు ఏవైనా కావచ్చు, నేను అందరితో బాగుంటాను. పార్టీలతో

సంబంధం లేకుండా అందరితో బాగుంటూ నా నిబద్ధత నేను మెయింటెయిన్ చేసుకుంటాను. రెండు నెలల క్రితం నేను ముఖ్యమంత్రి గారితో "మూడున్నర సంవత్సరాలు మీతో పనిచేశాను, నా మీద మీ అభిప్రాయమేంటో ఫ్రాంక్‌గా చెప్పమని" అడిగాను. అప్పుడు నాతోపాటు ఇంకొంత మంది ఉన్నారు. "మీలాంటి అజాతశత్రువుని నేను చూడలేదు, మూడున్నర సంవత్సరాల్లో ఎవరూ మీ మీద ఫిర్యాదు చేయలేదు" అన్నారు. నాకది చాలు. పార్టీలు ఏవైనా కావచ్చు.

(ఈ సందర్భంలో టిడిపి, బిజెపి సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ బల్లలు చరిచారు)

అధ్యక్షా, అలాగే మీరు నా గురించి నేను లేనప్పుడు వేరే వాళ్లతో మాట్లాడుతూ "రాజకీయాల్లో అట్లాంటి వాళ్లు చాలా అరుదుగా ఉంటారు, అట్లాంటి వాళ్లను మీరు ఎప్పుడూ కలుపుకుని వెళ్లాలి" అని నేను లేనప్పుడు నా గురించి మీరు ఏమి మాట్లాడారో నాకు తెలుసు. అధ్యక్షా, మీరే కాదు, ఒకసారి చీఫ్ సెక్రటరీ, శ్రీ దినేష్ కుమార్ గారు మా హెల్త్ డిపార్ట్‌మెంటు వాళ్లుండగా నాతో ఒక మాటన్నారు. "నేను చాలా మంది రాజకీయ నాయకుల్లో నిజాయితీపరులను చూశాను గానీ మినిస్టర్ గారూ, మీలాగా కష్టపడి పని చేయడంతో బాటు అందరితో గ్రౌండ్ టు ఎర్త్ నవ్వుతూ సరదాగా ఆప్యాయంగా ఉండే వాళ్లను నేను ఎవర్నీ చూడలేదు" అన్నారు.

10.30 am

మా సెక్రెటరీ పూనం మాలకొండయ్య గారు కూడా వెంకయ్య నాయుడు గారి దగ్గరకు వెళ్లి నా 24 ఏళ్ల సర్వీసులో నేనెవ్వరినీ ఇట్లాంటి మంత్రిని చూడలేదన్నారు. మీరు ఎమ్మెల్యేల్ని ఎవ్వరినైనా అడగండి. ఒక్కళ్లు – మీరు ఈ తప్పు చేశారని వేలెత్తి చూపిస్తే ఇవాళ రాజకీయాల నుంచి నేను తప్పుకుంటాను. అందరితో స్నేహ భావంతో ఉన్నాను. కొన్ని చేయగలగొచ్చు కొన్ని చేయలేకపోవొచ్చు. కానీ స్నేహం విషయంలో ఎవ్వరికీ వ్యత్యాసం చూపించలేదు. తప్పకుండా, మంత్రిగా చేయడానికి నాకు ఇంత అవకాశం వచ్చినా.. నాకు ఒకే ఒక్క చిన్న బాధ ఇవాల్టికి ఉంది. కొన్ని రాజకీయ కారణాలతో బురదజల్లాలనే ఉద్దేశంతో కొందరు నా మీద అపవాదులు వేస్తున్నారు. కొన్ని పేపర్లు.. ఏ పేపర్లనేది చెప్పక్కర్లేదు. నాకు మంత్రిగా నిజాయితీగా పని చేశాడని అనిపించుకోవాలనే కోరిక ఉంటే, వాళ్లు లేనిపోని నిందలు వేశారు. అందుకనే ఈ సభ ద్వారా నేను తెలియజేస్తున్నాను. ఎక్కడైతే అసత్యం చెబితే సర్వనాశనమైపోతారో, సత్య ప్రమాణాలకు అత్యున్నత స్థానంగా, నిజనిర్ధారణకు అత్యున్నత స్థానంగా పరిగణించే కాణిపాకం వరసిద్ధి వినాయకుడి సాక్షిగా నా రాజకీయ జీవితంలో ఎటువంటి అవినీతికీ పాల్పడలేదు, అనైతికంగా ఎవరి దగ్గర డబ్బు తీసుకోలేదని రేపే వెళ్లి ప్రమాణం చేయబోతున్నాను. ఎందుకంటే రాజకీయాల్లో ఉన్నప్పుడు నేను చెప్పాలి కాబట్టి చెబుతున్నాను. అలాగే మంత్రిగా రాజీనామా చేస్తున్నందుకు నాకు బాధ లేదు. నేను ఎప్పుడు చెబుతుంటాను. నేను టెంపరరీ

అనుకుంటే బాధ ఉండదు. లేదు మనం మంత్రిగా పర్మనెంటు అనుకున్నప్పుడు పదవి పోయినప్పుడు బాధగా ఉంటుంది.

రెండోది, రాజకీయాల్లో ఎంట్రీ ఎంత ఘనంగా ఉంటుందో, చాలా మంది exit బాగోదు తిరస్కరించేదాక. అది పదవి కానివ్వండీ లేక రాజకీయాలు కానివ్వండీ. గౌరవ ప్రదంగా వెళ్లడం చాలా బాగుంటుంది. దీంట్లో కేంద్ర పెద్దలు వెంకయ్య నాయుడు గారు బీజేపీ నాయకులు, అలాగే సీఎం గారు.. ఆయనతో మూడున్నర సంవత్సరాలు పని చేశాము. It is a pleasure to watch him working నిజంగా ఆయన పడే కష్టం. నిన్న ఒక సెక్రెటరీ దూరంగా కూర్చున్నాడు. ఆయన సెక్రెటరీ అని నాకు తెలియదు. సీఎం గారు చెప్పారు. I never saw a Chief Minister like him. అంటే సబ్జెక్ట్‌లో చివరి వరకు వెళ్లిపోతారు. ప్రతి డిపార్ట్‌మెంటులో.. ఇరిగేషన్‌లోనో ఎలక్ట్రిసిటీలోనో వెళ్లారంటే అర్థముందు. కానీ ప్రతి డిపార్ట్‌మెంటును పూర్తిగా అవగాహన చేసుకొని ఆయా శాఖల మంత్రులకే ఆయన అవగాహనను కల్పిస్తున్నాడంటే దానిని బట్టి ఆయన నిబద్ధత ఏమిటో తెలుస్తుంది. అలాగే మీరు (గౌరవ సభాపతిని ఉద్దేశించి) అలాగే సహచర శాసనసభ్యులందరికీ, మీ అందరితో కలిసి మంత్రిగా పని చేయడం చాలా సంతోషం. రాబోయే రోజుల్లో కూడా అదే రకంగా ఉంటానని చెబుతూ నా రిజిగ్నేషన్‌ని ముఖ్యమంత్రి గారికి సమర్పిస్తున్నాను.

శ్రీ పైడికొండల మాణిక్యాల రావు (తాడేపల్లిగూడెం) : అధ్యక్షా నేను మంత్రి పదవిని చేపట్టిన తర్వాత, నాకు మంత్రిగా అవకాశం ఇవ్వడమే కాకుండా, నేను కొన్ని నిర్ణయాలను తీసుకోవడంలో సహకరించి, నా డిపార్ట్‌మెంట్లో ఎక్కడా ఇన్వాల్వ్ కాకుండా సూచనలు చేస్తూ, అత్యంత ప్రధానంగా గోదావరి, కృష్ణా రెండు పుష్కరాల సమయంలో, అలాగే ప్రముఖమైన దేవాలయాల్లో నిర్మాణాలకు సంబంధించి అత్యంత పెద్ద పాత్రను నాకు కల్పించిన గౌరవ ముఖ్యమంత్రి పెద్దలు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి నేను హృదయపూర్వకమైన ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. అలాగే భారతీయ జనతా పార్టీలో ఒక సాధారణమైన కార్యకర్తగా సుమారు 11 సంవత్సరాల వయస్సులో 6వ తరగతి చదువుతున్నప్పుడు ఆర్ఎస్ఎస్‌తో నాకు అనుబంధం ఏర్పడింది. కర్రసాము పేరు మీద నేను వెళ్లడం, అదే అనుబంధం బీజేపీలో నాకు కొనసాగడం, బీజేపీ నన్ను గుర్తించి తాడేపల్లిగూడెం నియోజకవర్గానికి, ఈ అలయన్స్‌లో అభ్యర్థిగా నాకు మ్యాన్‌డేట్ ఇవ్వడం, అలాగే ఆ మ్యాన్‌డేట్ ఇవ్వడంలో సహకరించిన తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి,

ప్రధానంగా మ్యాన్‌డేట్‌లో సహకరించిన మా జాతీయ కార్యవర్గ సభ్యులు శ్రీ సోము వీర్రాజు గారికి, అలాగే అక్కడ శాసనసభ సభ్యుడిగా నన్ను ఎన్నుకున్న నా తాడేపల్లిగూడెం ప్రాంత ప్రజలకు నేను ఈ సందర్భంగా హృదయపూర్వకమైన ధన్యవాదాలను తెలియజేసుకుంటున్నాను.

ప్రధానంగా తాడేపల్లిగుడెంలో ఎన్నుకోబడబట్టి నేను ఒక మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగలిగాను. అలాగే ఎండోమెంట్‌లో సమస్యలు చాలా ఎక్కువ. ఒక రకంగా ఒక కరప్టెడ్ శాఖగా ఈ శాఖ ఉన్న పరిస్థితుల్లో, దీని మార్పు కోసం ముఖ్యమంత్రి గారు, ఏదైతే టెక్నాలజీని ఉపయోగించుకోవడం ద్వారా దీంట్లో మార్పు తీసుకురావచ్చనేది ముఖ్యమంత్రి గారి ఆలోచన. కానీ నేను అంతగా టెక్నాలజీని ఉపయోగించిన వాడను కాదు. నా స్మార్ట్ ఫోన్‌లో కూడా కేవలం ఇన్-కమింగ్-అవుట్‌గోయింగ్ కాల్స్ మరియు ఎస్ఎంఎస్‌లు తప్ప మిగిలిన అప్లికేషన్స్‌ని ఉపయోగించడం ఇంతకు ముందు నాకు రాదు. కంప్యూటర్‌ని కూడా పెద్దగా ఆపరేట్ చేసిన అలవాటు నాకు లేదు. కానీ పెద్దలు కామినేని శ్రీనివాస్‌గారు చెప్పినట్లు, ఆయన నిరంతరం ఏ విధంగానైతే నేర్చుకుంటూ ఉంటారో, ఆయన్ని చూసి కొంత నేర్చుకోవాలనే భావన నాకు కలగడం, ఇవ్వాళ నేను కూడా కంప్యూటర్‌ని ఆపరేట్ చేయడం గానీ, స్మార్ట్‌ఫోన్‌లో అన్ని రకాల యాప్స్‌ని ఉపయోగించే పరిస్థితి నాకు రావడానికి కారణం గౌరవ ముఖ్యమంత్రి గారి స్ఫూర్తి అని నేను మనవి చేస్తున్నాను.

ఇదే సందర్భంలో ఇవ్వాళ్ల నేను నా రిజిగ్నేషన్‌ను ఇప్పుడున్న వాతావరణంలో, తప్పని పరిస్థితుల్లో రాజీనామా ఇవ్వాల్సిన పరిస్థితి వచ్చినప్పుడు కూడా, నేను నా నియోజకవర్గానికి సంబంధించిన రెండు విషయాల పైన రిప్రజెంటేషన్‌ని ఇవ్వడం జరిగింది. ఒకటి, ఈ రాష్ట్రంలో ఉన్న 13 జిల్లాల్లో 12 జిల్లాల్లో ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ఉంటే, మా పశ్చిమ గోదావరి జిల్లాకు మెడికల్ కళాశాల లేదు. తాడేపల్లిగూడెంలో ల్యాండు లభ్యత ఉంది. తాడేపల్లిగూడానికి మెడికల్ కళాశాలను మీరు మంజూరు చేయండని నా రిజిగ్నేషన్‌కి ముందు ఒక రిప్రజెంటేషన్‌ను ఆయనకు సమర్పించడం జరిగింది. అలాగే ఏడీజే కోర్టు గురించి చాలా కాలంగా మా దగ్గర క్లైంట్లు, అడ్వొకేట్లు అడుగుతున్నారు. దానిని కూడా రిప్రజెంట్ చేయడం జరిగింది. అలాగే ఒక కెనాల్‌లో పడిపోయి చనిపోయిన గంజి ఉపేంద్రన్న గారి అబ్బాయి విషయంలో చంద్రన్నబీమా లేని కారణంగా అతనికి ఏమి రాలేదు. వాళ్ల తండ్రికి ఒక్కడే కొడుకు. ఇబ్బందికరమైన పరిస్థితి ఉందని దానిని కూడా ఆయన ముందుకు తీసుకెళ్లినప్పుడు వెంటనే రూ.2 లక్షలు మంజూరు చేసినందుకు ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. నేను మంత్రిగా నాకున్న

లెటర్ ప్యాడ్‌లో ఇది ఆఖరి రిప్రజెంటేషన్‌గా వారికి అందించే అవకాశం రావడం, ఆయన కూడా పెద్ద మనస్సుతో ఆలోచించి, మెడికల్ కళాశాల అలాగే ఏడీజే కోర్టు విషయంలో కూడా తప్పనిసరిగా, ఇంతవరకు నా విషయాలన్నింటిలో కూడా సానుకూలంగానే ఉన్నారు. అదే విధంగా దీని విషయంలో కూడా ఆయన రెస్పాండ్ కావాలని కోరుకుంటున్నాను. అలాగే ఈరోజు రెండు పుష్కరాలతోబాటుగా అంటే అరుదైన అవకాశం, 12 సంవత్సరాలకు వచ్చే ఈ పుష్కరాల్లో ఎండోమెంట్ డిపార్ట్‌మెంటుది ప్రధానమైన పాత్ర గనుక నాకు ప్రధానమైన భాగస్వామ్యాన్ని కలిగించే ఆ శాఖను ముఖ్యమంత్రిగారు నాకు కేటాయించడం, అలాగే భారతీయ జనతాపార్టీకి దైవానికి కొంత అనుబంధం ఉన్న నేపథ్యంలో ప్రధానంగా ఈ రెండు శాఖలను, ఒకటి వైద్యాలయమైతే రెండోది దేవాలయం, ఈ రెండు కూడా మా భారతీయ జనతా పార్టీకి కేటాయించిన సందర్భంలో మరొక్కసారి వారికి నేను హృదయపూర్వకంగా ధన్యవాదాలను తెలియజేసుకుంటున్నాను.

అలాగే రాష్ట్రాభివృద్ధి కోసం కొన్ని విషయాలను తప్పనిసరిగా మాట్లాడాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఆరోజు విభజన సమయంలో, ఏదైతే ప్రతి గ్రామాన్ని కూడా ముప్పవరపు వెంకయ్య నాయుడు గారు, బహుశా ఈ ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి గ్రామాన్ని సందర్శించిన ఒక రాజకీయ నాయకుడిగా ఆయన ఉండటమే కాకుండా, దేశంలో ఆయన అడుగుపెట్టని ఏ జిల్లా కూడా లేకుండా ఆయన తిరిగిన నిరంతరం రాజకీయ శ్రామికుడు శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు గారు. ఆరోజు విభజన బిల్లు పార్లమెంటు నుండి రాజ్యసభకు వచ్చిన సందర్భంలో ఏకైక వ్యక్తిగా పొలిటికల్ పార్టీల్లో ఏ పార్టీ కూడా ముందుకు రాని పక్షంలో, ఆంధ్రప్రదేశ్ విభజన అనివార్యమైన పరిస్థితుల్లో, ఈ రాష్ట్రానికి ఏవి కావాలని అడగలేని పరిస్థితుల్లో, ఏకైక వ్యక్తిగా ఆరోజు వెంకయ్య నాయుడు గారు ఆయన స్వరాన్ని రాజ్యసభలో గట్టిగా వినిపించిన పరిస్థితి ఉంటే, అలాంటి వెంకయ్య నాయుడు గారు ఏదైతే ఈ రాష్ట్రం కోసం ఆయన జాతీయ స్థాయి నాయకుడిగా ఉండి, ఈ రాష్ట్ర నుంచి కనీసం ప్రజాప్రతినిధిగా కూడా లేని పరిస్థితుల్లో ఆయన ఈ రాష్ట్రం కోసం పోరాటం చేస్తే ఆయన్ని ఈ రాష్ట్రంలో ఒక ద్రోహిగా నిలబెట్టిన పరిస్థితి ఏదైతే వచ్చిందో, ఇది చాలా దురదృష్టకరమనే విషయాన్ని నేను మనవి చేస్తున్నాను.

10.40 AM

అలాగే, ముఖ్యమంత్రి గారు ప్రమాణ స్వీకారానికి ముందు ఇక్కడేదైతే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్.డి.ఏ. కూటమి విజయం సాధించాకా అక్కడ కేంద్రంలో కూడా ఎన్.డి.ఏ. కూటమి విజయం సాధించాకా ప్రధాన మంత్రిగా శ్రీ నరేంద్ర మోది గారు ప్రమాణ స్వీకారం చేయగానే ముఖ్యమంత్రి గారు

గమనించి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కావాలంటే.......... ఈ సందర్భంగా ఈ వాతావరణంలో కూడా నేను ఒక చిన్న కథను సహచర మిత్రులకు మీ ద్వారా నేను చెప్పుకోవల్సిన అవసరముంది.

అధ్యక్షా, మా ఏరియాలో ఒక కథ చెబుతుంటారు. ఒక పెద్దాయన ఆ గ్రామంలో ఏ ఒక్క ఇద్దరు వ్యక్తులను కూడా కలవనీయకుండా, ఇద్దరి మధ్య ఎప్పుడూ కలహాలు పెడుతూ జీవితం అంతా, చివరకు ఆ ఊరంత కలహాలతో ఉండటం, ఆ సందర్భంలో ఆయనకు అంతిమ ఘడియలు సమీపించినాయట, ఇక గంటో, రెండు గంటల్లోనే ఆ పెద్దాయన చనిపోతాడనే విషయం ఊర్లోని జనమంతటికి తెలిసి, చాలా ఆనందం వేసి ఏదైనా సరే ఆయన చనిపోతాడు, ఊరంతా కలిసి ఉండొచ్చనే ఉద్దేశంతో ప్రజలంతా ఆ పెద్ద మనిషి దగ్గరకు వెళ్లి, "అయ్యా మీరు చనిపోతున్నారు కనుక మాకు చాలా సంతోషంగా ఉంది, ఊరంతా కలిసి ఇక మీదట కలిసి ఉండే పరిస్థితి ఉత్పన్నమవుతుంది, మీకు ఆఖరి కోరికె ఏదైనా ఉంటే దాన్ని మీరు చెబితే ఈ ఆనందంలో మేం మీ కోరికె తీర్చుతామని అన్నారట. అంటే, ఆయన అన్నాడట అయ్యా నేను ఏలాగు చనిపోతున్నాను, మీరు కూడా నా ఆఖరి కోరికె తీర్చుతామని అన్నారు కనుక నా దహన సంస్కారాలను ముస్లీమ్ కబరస్థాన్‌లో చేయండి అని చెప్పాడట. అక్కడికి వెళ్లినోళ్లు కూడా ఆయన చెప్పింది బాగానే ఉంది అలాగే తప్పనిసరిగా నీ ఆఖరి కోరికె తీరుస్తామని అన్నారు, అయిపోయింది, ఆయన చనిపోయాడు, పాడె కట్టడం ముగిసి, శవాన్ని కబరస్థాన్‌కు తీసుకువెళ్తే అక్కడ ముస్లీమ్ పెద్దలు అదెట్ల కుదురుతుంది, మా మతానికి, మా ఆచారానికి సంబంధించిన వ్యక్తిని మేం దహన సంస్కారాలు చేయనిస్తాం గానీ, నీవు శవాన్ని తీసుకురావడం కుదరదు, హిందూ స్మశానవాటికకు తీసుకువెళ్లండని చెప్పాడట". అలా కేవలం ఇద్దరిద్దరిని కలపలేని పరిస్థితి ఏదైతే ఉందో, అలాగే చనిపోయాక రెండు వర్గాల మధ్యన ఈ గలాటా చేసిన పరిస్థితి ఏదైతే ఉందో ఆ పాపం ఆనాడు కేంద్రంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని యు.పి.ఎ. ప్రభుత్వానిది. ఒక ప్రక్కన విభజన బిల్లును తీసుకువస్తూనే పోలవరం ప్రాజెక్టును కేంద్రం నిర్మించే ప్రాజెక్టుగా ఒక ప్రక్కన పెడుతూ పోలవరం ప్రాజెక్టు క్రింద ఉన్న ముంపు మండలాలను తీసుకువెళ్లి తెలంగాణ రాష్ట్రంలో పెట్టిన రాజనీతి ఏదైతే ఉందో అది ఇందాక చెప్పినట్టుగా ఆ పెద్ద మనిషి చేసిన రాజనీతికి ఏ మాత్రం తక్కువ కాదనేది నా భావన. ఆ రకంగా చేస్తే పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి ఇంకా ఒక రూపాయి కూడా ఇవ్వనక్కర్లేదు, పైసా ఇవ్వనక్కర్లేదు, కట్టనక్కర్లేదు, నీళ్లు కడతామంటే వాళ్లు మునిగిపోతుంది కనుక వద్దంటారు, ఇది శాశ్వతంగా ఇబ్బంది లేదు, ఈ రాష్ట్రం, ఆ రాష్ట్రం మధ్య ఒక గొడవ మొదలైతే ఏదో ఒక రాష్ట్రంలో మేం అధికారంలో ఉండొచ్చనే ఒక తప్పుడు ఆలోచనతో ఆరోజున చేస్తే, దీన్ని ముఖ్యమంత్రి గారు ముందుగానే గమనించి ఒక రకంగా బి.జె.పి. నుంచి సోము వీర్రాజు గారు కూడా ఈ విషయాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లడం, ముఖ్యమంత్రి గారు హుటాహుటిన సదరు అంశాన్ని నరేంద్ర మోది గారి దృష్టికి తీసుకువెళ్లి ఏదైతే ఈ ప్రభుత్వాలు, ఈ రాష్ట్ర ప్రభుత్వాలు కూడా బైఫర్‌కేషన్ తరువాత ఏర్పాటైతే compulsory Assembly కి వెళ్లాల్సిన పరిస్థితి వస్తే ఈ ఇష్యూ tight అయి, ఎట్టి పరిస్థితుల్లోనూ ముంపు మండలాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలిసే పరిస్థితి ఉండదు కనుక ఆంధ్రప్రదేశ్

రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడక ముందుగానే కేంద్రం ఒక నిర్ణయాన్ని తీసుకుని ముంపు మండలాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విలీనం చేయాలని భావించినప్పుడు, ఇప్పుడు కేవలం ఆంధ్రప్రదేశ్‌లో అప్పటికి ఉన్న పరిస్థితి గానీ, తెలంగాణ రాష్ట్రంలో గానీ బి.జె.పి. పరిస్థితి చూస్తే, తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ టి.ఆర్.ఎస్. పార్టీకి, కాంగ్రెస్ పార్టీకి ఒక alternative Political Party గా డెవలప్ అయ్యే అవకాశం ఉంది. ప్రధాని నరేంద్ర మోది గారు దీన్ని గమనించి తెలంగాణ రాష్ట్ర పార్టీ people ను కూడా పిలవడం జరిగింది. ముఖ్యమంత్రి గారు కూడా అంతే స్పీడ్‌గా......... ఆయన ఒక వేదిక పైన చెబుతుంటే నేను వినడం జరిగింది. ముంపు మండలాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విలీనం చేయకపోతే నేను ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసినా ఉపయోగం ఉండదు, అందువల్ల మీరు వెంటనే నిర్ణయం తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఈయన (ఆ సందర్భంగా మంత్రి శ్రీ పి. మాణిక్యాల రావు గారు గౌరవ ముఖ్యమంత్రి గారి వైపు చూడసాగారు) అడగడం జరిగింది. మోది గారు సమావేశానికి పిలిచినప్పుడు వీరి ప్రతిపాదనను తెలంగాణ రాష్ట్రానికి చెందిన భారతీయ జనతా పార్టీ నాయకులు వ్యతిరేకించడం జరిగింది. ఆ ముంపు మండలాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కనుక విలీనం చేస్తే తెలంగాణ రాష్ట్రంలో బి.జె.పి.కి ఆత్మహత్యా సదృశం అవుతుందని, ఇలాంటి పరిస్థితుల్లో ఎలానో అది కాంగ్రెస్ పార్టీ నేతృ త్వంలోని యు.పి.ఎ. ప్రభుత్వం పెట్టింది కాబట్టి దాన్ని కంటిన్యూ చేస్తే ఏదో ఒకటి జరుగుతుంది, ఇవాళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ రూపురేఖలేమి మారవు కానీ తెలంగాణ రాష్ట్రంలో బలీయమైన శక్తిగా ఎదిగే మమ్మల్ని మాత్రం మీరు దెబ్బకొట్టినట్లవుతుంది కాబట్టి దాన్ని అట్లే కొనసాగించమని అంటూ ప్రధానమంత్రి గారిని కోరడం కూడా జరిగింది. అయినా, ఎక్కడ లాభం, ఎక్కడ అభివృద్ధి, ఎక్కడ ఏది అవసరమో అది చేయడానికి నిష్పక్షగా నిర్ణయం తీసుకోగల్గిన వ్యక్తిగా నరేంద్ర మోది గారు ఆరోజున ఒక నిర్ణయాన్ని తీసుకున్నారు. అత్యవసరంగా కేబినెట్ సమావేశాన్ని ఏర్పాటుచేశాడు. మంత్రులందరూ ఉత్సాహంగా ప్రమాణ స్వీకారం చేసి వారి వారి నియోజకవర్గాలకు వెళ్లి ఉత్సాహంగా సన్మానాలు, సత్కారాల వంటి కార్యక్రమాల్లో నిమగ్నులైన వారిని వెంటనే అర్జంటుగా కేబినెట్ మీటింగ్ ఉందని చెప్పి వెనక్కు పిలిపించారు. అర్జంట్ సమావేశాన్ని ఏర్పాటుచేసి ఆ కేబినెట్‌లో పోలవరం ప్రాజెక్టు ముంపు మండలాలకు సంబంధించిన ఆర్డినెన్స్‌ను తీసుకురావడం ద్వారా ఆ ముంపు మండలాలు ఏవైతే ఉన్నాయో, వాటిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విలీనం చేశారో, దీన్ని ఒకసారి ఇవాళ ప్రజా ద్రోహిగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ద్రోహిగా ఆలోచిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకం నరేంద్ర మోది గారి యొక్క చిత్తశుద్ధిని ఒకసారి అవగాహన చేసుకోవాల్సిన అవసరముందన్న విషయాన్ని నేను మీ ద్వారా మనవి చేసుకుంటున్నాను. అదే సమయంలో ఒక ప్రక్కన రాష్ట్రంలో సమైఖ్యాంధ్ర ఉద్యమం చాలా పెద్దయెత్తున జరుగుతోంది. అప్పుడు కూడా భారతీయ జనతా పార్టీ తరఫున ప్రత్యేకాంధ్ర ఉద్యమాన్ని మేం నడిపాం. ఆ సందర్భంలోనే డా.ఆకుల సత్యనారాయణ గారు భారతీయ జనతా పార్టీకి దగ్గరవ్వడం జరిగింది. నేను కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోవడం ద్వారా మాత్రమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది, కలిసి ఉంటే హైదరాబాద్‌కే పరిమితం అవుతుంది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కచ్చితంగా విడిపోవాలనే ఆలోచన నాకూ ఉంది. నేను మీతో

కలిసి ప్రయాణం చేస్తానని డా. ఆకుల సత్యనారాయణ గారు బి.జె.పి.లోకి రావడం జరిగింది. మేం ఊరూరా పార్టీ తరఫున సమావేశాలను ఏర్పాటుచేసినప్పుడు ప్రతి చోట గాజులు, పసుపు చివరకు కొజ్జావాళ్లను తీసుకువచ్చి అక్కడ మాకు సత్కారాలు చేసే పరిస్థితి కూడా ఎదురైంది. దానికి మాతో పాటు ఏ ఒక్క భారతీయ జనతా పార్టీ కార్యకర్త కూడా ఎక్కడ కూడా ఒరవలేదు. ఏదైతే మేం నమ్మిన సిద్ధాంతం ఉందో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విభజన ద్వారా మాత్రమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సమృద్ధిగా అభివృద్ధి చెందుతుంది, మనం పోలవరం ప్రాజెక్టు నిర్మాణం చేసుకోవాలన్నా, క్యాపిటల్ నిర్మాణం చేసుకోవాలన్నా, జిల్లాల్లో ఏదైతే ఇరిగేషన్ ఫెసిలిటీస్ పెంచాలన్నా, పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందాలన్నా, ఉపాధి అవకాశాలు రావాలన్నా కేవలం ఆంధ్రప్రదేశ్ విభజన ద్వారానే సాధ్యమవుతుందని మేం భావించాం. అట్లాగే ఉద్యమాలు చేశాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన జరిగింది. ఇవాళ ఆరోజు సమైక్యాంధ్రలో ఉద్యమం చేసిన వాళ్లది కచ్చితంగా తప్పు అని అంగీకరించవల్సిన అవసరముంది. ఆరోజున ఉద్యమం ఎంత ఉన్నా, ఎంత మంది ఊగినా, ఉగ్రూతలూగినా ఒకటిన్నర సంవత్సరం పాటు ఈ రాష్ట్రాన్ని ఏ పని చేయనీయకుండా మానేసినా ఇవాళ ఆంధ్రప్రదేశ్ విభజన వల్లే మనం అమరావతి నిర్మాణం చేసుకున్నాం, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం చేసుకుంటున్నాం. నిన్నే ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఏదైతే రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులను నిర్మిస్తూ ఏ రకంగానైతే మనం అభివృద్ధి చేసుకోగల్గుతున్నామో, అదే విధంగా ఇవాళ విశాఖపట్టణాన్ని ఒక వాణిజ్య రాజధానిగా మనం అభివృద్ధి చేసుకునే పరిస్థితి గానీ, అదే విధంగా ఇవాళ మనం తిరుపతిని ఏ రకంగా అభివృద్ధి చేసుకుంటున్నామనే విషయాన్ని గానీ, అలాగే అనంతపురం, కడప, కర్నూలు, ఏదైతే వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేసుకోవాలనే ఆలోచన గానీ మనకు కల్గింది. ఇవాళ ప్రతి గ్రామంలో, తాడేపల్లిగూడెం లాంటి ఒక చిన్న పట్టణంలో National Institute of Technology అట్లాగే మంగళగిరి లాంటి చోట ఎయిమ్స్ వంటి వాటి విషయంలో మనం పురోగతిని సాధించామంటే కచ్చితంగా ఏదైతే ప్రత్యేకాంధ్ర కావాలని ఆవేళ మేమేదైతే ఉద్యమం నడిపామో దాని కారణంగా మాత్రమే ఉద్యమం సక్సెస్ అయినా, కాకపోయినా ఆరోజున మేం నమ్మిన సిద్ధాంతం ఏదైతే ఉందో, ఆ సిద్దాంతం కారణంగానే ఇవాళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందుతోంది అనే విషయంలో ఎవరికీ అనుమానం ఉండనవసరంలేదు.

ఇదే సందర్భంలో ఇవాళ స్పెషల్ క్యాటగిరీ స్టేటస్ గురించి కూడా చర్చించుకోవాలి. దీని కోసం కూడా ఆరోజున ఏదైతే సమైక్యాంధ్ర ఉద్యమంలో ప్రజలు పెద్దయెత్తున దాని గురించి ఆలోచించారో ఇవాళ వారందరు కూడా ఒకసారి వెనక్కి తిరిగి ఆలోచిస్తే, ఇవాళ మనం విడిపోవడం ద్వారా మాత్రమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందుతోందనే విషయం ఎంత స్పష్టమో స్పెషల్ కేటగిరీ స్టేటస్ ఇవ్వడానికి అవకాశం లేనప్పుడు అదే రకమైన ప్యాకేజీ ద్వారా ఆర్థికమైన అవకాశాన్ని కల్పిస్తామనేది కూడా అంతే స్పష్టత. ఏదైతే ఆరోజున తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీకి నష్టం వస్తుందని తెలిసినప్పటికీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అవసరమని భావించి భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోది గారు పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ముంపు మండలాలను తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్

రాష్ట్రంలో విలీనం చేశారో అదే విధంగా ఇవాళ కూడా అంతే స్పష్టంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కచ్చితంగా ఈ రాష్ట్రంలో పుట్టి ఇవాళ దేశ స్థాయిలో ప్రధాన పాత్ర పోషిస్తోన్న ఉప రాష్ట్రపతిగా ఉన్న శ్రీ ఎం.వెంకయ్య నాయుడు గారు కానీ, కేవలం టీ అమ్మిన సాధారణమైన వ్యక్తి కుటుంబం నుంచి వచ్చిన భారత ప్రధాన మంత్రి గారైన శ్రీ నరేంద్ర మోది గారు గానీ ప్రజల కష్టాలు గానీ, విడిపోయిన రాష్ట్రం యొక్క ఆలోచన గానీ, దీని బాధ గానీ కచ్చితంగా తెలిసిన వ్యక్తులే దానికి కచ్చితంగా నిలబడి ఉన్నారు. ఏదైతే ఈ రాష్ట్ర అభివృద్ధికి భారతీయ జనతా పార్టీ శత్రువు కాదు మిత్రుడనే విషయాన్ని మీ ద్వారా, మీడియా ద్వారా అందరికీ నేను సమాజంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేస్తున్నాను. మేం కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పుట్టి పెరిగిన వాళ్లమే. మేమేమి ఈ రాష్ట్రం నుంచి బయటకు పోయే వాళ్లం కాదు. నిరంతరం మనమంతా కలిసి ఉండవల్సిన పరిస్థితి ఉంది.

ఇవాళ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి గురించి గానీ, ముఖ్యంగా నా నియోజకవర్గం గురించి నేను చెప్పదలచుకుంటే రాబోయే ఆరు మాసాల్లో 2018, జూన్ మాసం నాటికి ఏ ఒక్క వ్యక్తి కూడా నియోజకవర్గంలో సిమెంట్ రోడ్డు తాకకుండా వారి ఇంటిలోకి వెళ్లవల్సిన పరిస్థితి లేని ఒక వాతావరణం నిర్మాణం అయిందంటే రాష్ట్ర ముఖ్యమంత్రి గారి సమర్థత, సమర్థతతోపాటుగా కేంద్ర ప్రభుత్వం యొక్క సహకారం అనే విషయాన్ని నేను మనవి చేస్తున్నాను. ఇవాళ చక్కటి పరిపాలనా దక్షతతో కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులను తెచ్చే విషయంలో గానీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉన్న కష్టంలో అభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకానికి గానీ, అధికారులకు గానీ, రాజకీయనాయకులను గానీ చైతన్య పరుస్తూ ఇవాళ ముందుకు సాగుతోన్న ముఖ్యమంత్రి గారికి నేను మరొకసారి హృదయ పూర్వకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. అలాగే ఈరోజు ఏదైతే ఒక అపోహ కల్గుతోందో ఆరోజు సమైఖ్యాంధ్ర ఉద్యమంలో ఏదైతే ఉగ్రూతలూగుతూ జనం అంతా కూడా పెద్దయెత్తున వస్తే ఇవాళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన ద్వారా మాత్రమే రాష్ట్రానికి లాభం చేకూరిందనేదే స్పష్టంగా ఇవాళ మనం ఒక నిదర్శనంగా చూస్తున్నాం. అదే పరిస్థితి రాబోయే రోజుల్లో కూడా భారతీయ జనతా పార్టీని కచ్చితంగా ప్రజలు అర్థం చేసుకుంటారు, నరేంద్ర మోది గారిని కచ్చితంగా ఈ ప్రజానీకం అవగాహన చేసుకుంటారనే విషయాన్ని కూడా నేను మనవి చేసుకుంటూ గౌరవ ముఖ్యమంత్రి గారికి కూడా నేను హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఆయన సంయమనంతో ఉన్న మాట వాస్తవం. వారు నిన్న మాట్లాడిన విషయంలో కూడా వారి బాధతో కచ్చితంగా మేం ఏకీభవిస్తున్నాం. అలాగే, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అవసరమైన ప్రతి విషయంలోనూ కూడా ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి వెన్నంటి ఉండే రకంగానే భారతీయ జనతా పార్టీ తరఫున సభలో ఉన్నటువంటి నలుగురు శాసనసభ్యులు, ముగ్గురు ఎమ్మెల్సీలు వెన్నంటి ఉంటారనే విషయాన్ని కూడా నేను మనవి చేసుకుంటూ ఈ చక్కటి అవకాశాన్ని ఇచ్చిన మీ అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రధానంగా నన్ను ఎమ్మెల్యేగా ఎన్నుకుని ఇక్కడకు పంపి, ఇక్కడ మాట్లాడే అవకాశం కల్పించిన నా తాడేపల్లిగూడెం నియోజకవర్గ

ప్రజానీకానికి, అక్కడున్న తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతా పార్టీతో పాటు అలాగే మిగిలిన నాకు ఓటు వేసిన ప్రతి వ్యక్తికి నేను నా హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ, మంత్రి పదవి ఉండగా ఏదైతే మీ సేవా కార్యక్రమంలో ఉన్నానో రేపటి నుంచి కూడా అదే రకంగా మరింత సమయాన్ని వెచ్చించి మీతోటే నేనుంటాననే విషయాన్ని కూడా నేను మనవి చేసుకుంటూ నా బాధ్యతలో నాకు అన్ని రకాలుగా సహకారాన్ని అందించిన సహచర మంత్రివర్గ సభ్యులందరికీ, శాసనసభ్యులందరికీ నేను హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

10.50 AM

మా కామినేని శ్రీనివాస్ గారు మంచి పర్సనల్ రిలేషన్స్ మెయిన్‌టెన్ చేయడంలో చాలా అద్భుతంగా చేస్తారు. ఆయన ఎప్పుడూ నవ్వుతూనే ఉంటారు. ఆయనకు నాకు పూర్తి వ్యత్యాసముంది. నేను మాట్లాడేటపుడు నిర్మొహమాటంగా మాట్లాడే అలవాటు నాకుంది. దీని కారణంగా, ఎవరికైనా బాధ కలిగించివుంటే అది నా వ్యక్తిగతం కాదు, కేవలం పరిపాలనాపరమైన విషయాల్లో ఎక్కడైనా నేను ఆ విధంగా మాట్లాడివుంటే అందరికీ కూడా చేతులెత్తి వినమ్రంగా నేను మొక్కుతున్నాను. దానిని ఎక్కడా కూడా అపార్థం చేసుకోవద్దని మరొకసారి నేను అందర్నీ వినయంగా వేడుకుంటూ, నాకు సహకరించిన మాశాఖ కార్యదర్శి గారికి, కమీషనరు గారికి, మా సిబ్బందికి, శాసనసభ్యులందరికీ కూడా పేరు పేరునా నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ నేను శెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి గారి ప్రకటన.

శ్రీ నారా చంద్రబాబునాయుడు తాడేపల్లిగూడెం(కుప్పం): అధ్యక్షా, ఇద్దరు మంత్రులు డా.కామినేని శ్రీనివాస్ గారు, శ్రీ పైడికొండల మాణిక్యాలరావు గారు చాలా బాగా పనిచేసినందుకు, బాగా సహకరించినందుకు వారిని మనస్ఫూర్తిగా నేను అభినందిస్తున్నాను. కొన్ని రాజకీయ కారణాల వల్ల వారిద్దరూ కూడా రాజీనామా చేశారు. నిన్న తెలుగుదేశం పార్టీ కేంద్రమంత్రులు ఢిల్లీలో రాజీనామా చేయాలని నిర్ణయం తీసుకోవడం, ఆ తర్వాత ఇక్కడ వారిద్దరూ కూడా రాజీనామా చేశారు. వారు మంత్రులుగా పనిచేసిన దానిలో ఎక్కడా ఒక్క శాతం కూడా ఆక్షేపణ లేదు. వారు చాలా సమర్థవంతంగా పనిచేశారు. దానికి నేను వారిద్దరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. డా. కామినేని శ్రీనివాస్ గారు ఆరోగ్య శాఖలో చాలా సంస్కరణలను తీసుకువచ్చారు. అదే మాదిరిగా శ్రీ పైడికొండల మాణిక్యాలరావు గారు కూడా దేవదాయ శాఖలో చాలా సంస్కరణలను తీసుకువచ్చారు. రెండు పుష్కరాలు, గోదావరి పుష్కరాలు మరియు కృష్ణా పుష్కరాలు సమర్థవంతంగా నిర్వహించడం, ఎండోమెంట్ వ్యవస్థను కూడా

చాలా స్ట్రీమ్‌లైన్ చేసి ఒక విధంగా పవిత్రతను పెంచడం, మరొకపక్క ఎక్కడికక్కడ ఆదాయం కూడా పెరిగే విధంగా పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ ఆయన ముందుకు వెళ్లారు. ఈ రాష్ట్రప్రభుత్వ ముఖ్యమంత్రిగా నేను వారిద్దరినీ అభినందిస్తున్నాను.

అధ్యక్షా, ఈరోజు మనం ఆలోచించుకోవలసింది, ఇప్పుడే మాణిక్యాలరావు గారు ఒక మాట చెప్పారు. ఆరోజు కూడా రాష్ట్రానికి అన్యాయం జరిగింది. ఆరోజు భారతీయ జనతాపార్టీ రెండు రాష్ట్రాల విభజనకు మీరు సహకరించారు, అది పార్టీ సిద్ధాంతం. ఎందుకంటే, కాకినాడలో మీరు తీర్మానం పాస్‌చేయడం, అంతకుముందు తెలుగుదేశం పార్టీ ఉన్నప్పుడు మీరు అది చేయలేదు. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ దూరం అయిన తర్వాత మీరు విభజన కోసం ముందుకు వెళ్లారు. ఆ విభజనకు సహకరించారు. కానీ, నేడు దేశమంతా కూడా గుర్తుపెట్టుకోవలసిన అవసరముంది. ఏవైతే జాతీయపార్టీలు ఉన్నాయో, ఈ జాతీయపార్టీలు జాతి ప్రయోజనాల కోసం బాధ్యతగా ప్రవర్తించవలసిన అవసరముంది. ఎందుకంటే, ఈరోజు ఒక సీనియర్ నాయకుడిగా నేను 40 సంవత్సరాలు రాజకీయాల్లో ఉన్నాను. అదే సమయంలో, జాతీయ రాజకీయాల్లో కూడా తెలుగుదేశం పార్టీ కొన్ని ప్రయోగాలు చేసింది. మొట్టమొదటిసారిగా స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ గారి ఆధిపత్యాన్ని సవాలుచేస్తూ, ఈ దేశంలో ప్రత్యామ్నాయం రావాలని సమావేశాలను నిర్వహించి, దేశంలో అన్ని కాంగ్రెసేతర రాజకీయ పార్టీలను ఏకతాటిపై తీసుకువచ్చిన ఘనత స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారికే దక్కుతుందనే విషయాన్ని ఈరోజు మనమంతా గుర్తుంచుకోవాలి.

(సభలో హర్షధ్వానాలు)

అధ్యక్షా, ఆరోజు శ్రీ ఎన్.టి.రామారావు గారు తెలుగుదేశం పార్టీ పెట్టింది ఎందుకో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు కూడా చెప్పారు. తెలుగువారికి అవమానం జరిగింది కాబట్టి, తెలుగువారి ఆత్మగౌరవం కోసం సినిమా జీవితాన్ని వదలిపెట్టి స్వర్గీయ శ్రీ ఎన్.టి.రామారావు గారు రాజకీయాల్లోకి వచ్చారని, నూతనంగా పార్టీని కూడా స్థాపించారని మొన్న కూడా ఆయన చెప్పారు. అదే సమయంలో, ఫెడరల్ సెటప్‌కు కూడా స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారు శ్రీకారం చుట్టారు. ఒక మీటింగు కాదు, రెండు మీటింగులు కాదు, దేశమంతా కూడా అన్ని రాజకీయ పార్టీలను కలిపి ఫెడరల్ స్ఫూర్తితో ముందుకు పోవాలని ఆనాడు ఆయన కృషిచేయడం జరిగింది. సర్కారియా కమీషన్, గవర్నరు పాత్ర, కేంద్రం మరియు రాష్ట్ర సంబంధాలను రీడిఫైన్ చేయించింది ఆనాటి తెలుగుదేశం పార్టీ ద్వారా స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారనే విషయాన్ని కూడా మనమంతా గుర్తుపెట్టుకోవలసిన అవసరముంది.

అధ్యక్షా, మన విషయంలో ఏమి జరిగింది? వారు సపోర్ట్ చేశారు, నేను కాదని అనను. వారు మన రాష్ట్రాన్ని ఏవిధంగా విభజించారు? ఎన్ని అవమానాలు, ఒకపక్క అన్యాయం, ఆరోజు జరిగిన విభజనకు హేతుబద్ధత ఉందా? సరే, హేతుబద్ధత లేదు, కనీసం ఒక పద్ధతి ప్రకారం అయినా మనకు న్యాయం చేశారా? డిఫెన్స్ విమానంలో బిల్లు పంపించడం, వార్ రూమ్ పెట్టడం, పార్లమెంటు తలుపులు మూసివేయడం, టెలివిజన్ ఛానళ్ల ప్రసారాలను కట్‌చేసి బిల్లును వారు పాస్‌చేయడం జరిగింది. ఆరోజు భారతీయ జనతాపార్టీ ఏమి చేసింది? ఎందుకు వారు చెప్పలేకపోయారు? ఒక జాతీయపార్టీగా అది మంచి పద్ధతి కాదని ఆనాడు చెప్పివుంటే, మనకు ఈరోజు ఇన్ని సమస్యలు వచ్చి ఉండేవి కాదు కదా? ఆరోజు వారు చెప్పలేదు. అక్కడ వారు తప్పుచేశారు. అది పూర్తయిన తర్వాత రాజ్యసభలో శ్రీ వెంకయ్యనాయుడు గారు చెప్పారు. ఆరోజు ఆంధ్రప్రదేశ్ ఏవిధంగా survive అవుతుందని, ఆదాయాలు ఎక్కడ ఉన్నాయని అడిగారు. హైదరాబాదు పోగొట్టుకున్న తర్వాత ఏమవుతుందని అడిగితే, ఆరోజు వారు మాట్లాడుకున్న తర్వాత 5 సంవత్సరాలు స్పెషల్ స్టేటస్ ఇస్తామని ఒప్పుకున్నారు. దానినే మీరు మీ ఎన్నికల మేనిఫెస్టోలో 10 సంవత్సరాలు పెట్టారు.

అధ్యక్షా, జరిగిన అవమానం తిరిగి రాదు. కానీ, అన్యాయం జరిగిందని మీరు నిలదీసినప్పుడు నేను కొంత తృప్తిపడి దేశస్థాయిలో మరలా ఒక అండ ఉండాలని, మన రాష్ట్రానికి న్యాయం జరగాలనే ఉద్దేశంతో మేము పొత్తు పెట్టుకోవడం జరిగింది. పొత్తు పెట్టుకున్న తర్వాత ప్రత్యామ్నాయమని ఈరోజు మీరు చెబుతున్నారు. ఆరోజు కేబినెట్‌లో కూడా మళ్లీ ఒక నిర్ణయం చేసి ప్లానింగ్ కమీషన్‌కు పంపిస్తే, అక్కడ రిజక్ట్ చేయడం, అక్కడ నుంచి ఆగిపోయింది. మనమంతా కలిసి ఏమి చెప్పాము? విభజన జరిగే సమయంలో ఏదైతే బిల్లు పెట్టారో ఆ బిల్లులో ఉండే అంశాలు గానీ, ఆ తర్వాత ఏవైతే రాజ్యసభలో ఇచ్చిన హామీలను నెరవేరుద్దామనే కదా మనం ఎన్నికలకు వెళ్లాము, మీరు కాదని చెప్పగలరా, అవన్నీ నెరవేరుస్తామని ఎన్నికలకు వెళ్లిన తర్వాత అవి నెరవేర్చడం కోసం 29 సార్లు నేను ఢిల్లీకి వెళ్లాను. నేను తిరిగాక అవన్నీ కానపుడు ఈరోజు ప్రజల్లో అసహనం పెరిగిన తర్వాత విధిలేని పరిస్థితిలో నేడు ఈ రకంగా చేశాము. ఒక జాతీయపార్టీగా భారతీయ జనతాపార్టీకి కూడా ఇది తగదు. ఆరోజు కాంగ్రెస్‌పార్టీ చేసినట్లుగా భారతీయ జనతాపార్టీ కూడా ఈరోజు అదే మాదిరిగా చేస్తే, జాతీయపార్టీలపై నమ్మకం ఏవిధంగా వస్తుందని నేను అడుగుతున్నాను. మొత్తం ఎందుకు సమీక్ష చేయకూడదని నేను అడుగుతున్నాను. ఒకసారి సమీక్ష చేసి ఈ సమస్యలన్నీ కూడా ఈ విధంగా ఉన్నాయి, ఇవి చేశాము, ఇవి సాధ్యం, మిగిలినవి సాధ్యం కాదని ప్రజలకు చెప్పండి. నిన్న శ్రీ అరుణ్ జైట్లీ గారు ఏమి మాట్లాడారు? మనమంతా నిన్న ఈ సభలో దాదాపు 3 గంటలపాటు చర్చించుకున్నాము. నేను ఎంతో హుందాగా ఇప్పటికైనా కొద్దిగా అయినా మార్పు రావాలని, న్యాయం జరగాలని నేను మాట్లాడాను.

11.00AM

నిన్న అయిదున్నర గంటలకే ఆయన జరిపిన ప్రెస్ కాన్ఫెరెన్స్‌లో ఏమి చెప్పారు.. మాకు ఒక బాధ్యత ఉంది దేశాన్ని కాపాడవలసిన బాధ్యత కూడా మాకు ఉంది, సెంటిమెంట్స్‌తో డబ్బులు రావు, రాజకీయ వత్తిడిలతో డబ్బులు రావు ఒక రాష్ట్రానికే మొత్తం ఇవ్వలేము, 29 రాష్ట్రాలు ఉన్నాయని మాట్లాడారు. అక్కడే బాధ కలిగింది. ఇది న్యాయమా అని నేను అడుగుతున్నాను. అధ్యక్షా, నావి గొంతమ్మ కోర్కెలా.. ఈ సభలో నేను చెప్పింది మీరు ఆరోజు కమిట్‌మెంట్ అయిన తరువాత విభజన చట్టంలో పెట్టిన తరువాత, రాజ్యసభలో ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పిన తరువాత, కాంగ్రెస్ పార్టీని ఎందుకు పనిష్ చేశారండీ.. అన్యాయం జరిగిందనే కదా! అవన్నీ న్యాయం చేయమని నేను అడిగితే కనీసం సమాధానం కూడా చెప్పకపోతే ఏ పరిస్థితుల్లో మనం ముందుకు పోతామని అడుగుతున్నాను.

అధ్యక్షా, అదే ఈ రోజు మనం నిర్ణయం తీసుకున్నాం, నేను అందుకే చెబుతున్నాను. నాకు ఎవరిమీద కోపం లేదు. కానీ ఒక సీనియర్ నాయకునిగా మళ్లీ చెబుతున్నాను, జాతి ప్రయోజనాలను ఆకాంక్షించి మనందరం రాజకీయాల్లో ఉన్నాం. ఇప్పుడు కామినేని శ్రీనివాస్ గారు అందరితో బాగున్నారు, ఒక అజాత శత్రువు. మాణిక్యాల రావు గారు కూడా బాగా పనిచేశారు ప్రజల కోసం పని చేశారు. మూడున్నర సంవత్సరాలు పనిచేశానని మీకూ తృప్తి ఉంది. అదే దేశ రాజకీయాల్లో ఉండే ఈ నాయకులు ఈ విషయం ఆలోచించాలి కదా, పార్టీలు ఈ విషయాలను ఆలోచించాలి కదా, ప్రజల మనో భావాలను గౌరవించాలి కదా, ప్రజల మనో భావాలను గౌరవించాలి.

అన్యాయం జరిగితే కరెక్ట్ చేయాలి, అదేవిధంగా భవిష్యత్తులో కూడా అందరినీ కలుపుకుని ముందుకు పోవాలి తప్ప ఆరోజు వాళ్ల చేశారు కాబట్టి ఈ రోజు మేము కూడా అదే చేస్తామంటే అది ఏ విధంగా కుదురుతుంది. నేను ఒకటే అడిగాను స్పెషల్ స్టేటస్.. ఇంత వరకు మీరేమి ఇచ్చారు. ఏ యే రాష్ట్రానికి ఏ మేమి ఇచ్చారు. ఒక వేళ స్పెషల్ స్టేటస్‌లో 90-10 ఇస్తామని మాట్లాడారు. నేను 90-10 కాదు స్పెషల్ స్టేటస్‌లో ఏదైతే ఉందో అవన్నీ ఇవ్వమని ఇస్తే నేను ఒప్ప కుంటానని అడిగాను. ఆరోజు స్పెషల్ అసిస్టెన్స్ ఇస్తామన్నారు. అదే నార్త్ ఈస్టరన్ స్టేట్స్‌కు మీరు ఏమి ఇచ్చారు 90-10 ఇస్తూ వాళ్లకు పాస్ ఆన్ చేశారు. మనకేమి చేశారు ఇప్పుడు ఈఏపి ఇస్తాం లేదా నాబార్డు నుండి ఇస్తాం అని మాట్లాడుతున్నారు. అంటే ఎప్పటికి వస్తుంది, మనకు ఇచ్చిన mandate ఎన్ని సంవత్సరాలకు, ఐదు సంవత్సరాలుకు mandate ఇస్తే, ఐదవ సంవత్సరం వచ్చిన తరువాత కూడా మీరు ఇవ్వకపోతే, ఏవిధంగా ఖర్చు పెడుతాం, ఈ విషయాలు కూడా మీరు ఆలోచించుకోవాల్సిన అవసరం ఉంది. రెండవది ఒక్క ఈఏపి లేదా నాబార్డ్‌లో 30 శాతం ఇస్తామన్నారు. అందులో Externally Aided Projects (EAP) 90-10 ఇస్తారు. అది ఎందుకు ఇవ్వరు! అది ఇవ్వడం లేదు. ఇంకొక ప్రక్కన అదే రాష్ట్రాలకు ఇంకొక జీఓ కింద ఈ రోజు Industrial Incentives ఇచ్చారు. అది కూడా ఇవ్వమని చెప్పాం. నేను ఈ విషయాలు అడిగితే నేను తప్పు చేసినట్లు.. ఇవన్నీ చేయడం కరెక్ట్ కాదు, ఇంకొక విషయం కూడా నేను చెప్పాను, డెఫిసిట్ ఫైనాన్స్.. మీరందరూ గుర్తుంచుకోవాలి, రాష్ట్ర ప్రయోజనాలను ఆకాంక్షించి అందరం ఉన్నాం కాబట్టి అది కూడా మనం గుర్తు పెట్టుకోవాలి. సీఏజి చెప్పింది, 14వ ఆర్థిక సంఘం చెప్పింది, కడాన మీకు

రూ.138కోట్లు వస్తుంది మీరు తీసుకోండి ఇంకొక ఫార్ములా వర్కౌట్ చేస్తే, రూ.1500కోట్లు వస్తుంది, జంటిల్‌మెన్ అగ్రిమెంట్ కూర్చొనబెట్టినప్పుడు రూ.7000కోట్లు ఇస్తామని చెప్పి ఈరోజు మీకు రూ.1500కోట్లు వస్తుంది, ఇష్టం అయితే తీసుకోండి అని చెప్పే పరిస్థితి ఉంది. అది మీకు న్యాయమా అని అడుగుతున్నాను.

ఇంకొక ప్రక్క చూస్తే బ్యాక్‌వర్డ్ ఏరియా కోసం మనం ఎంత ప్రయత్నం చేస్తున్నామంటే రూ.300 కోట్లు సంవత్సరానికి ఇచ్చారు. బుందేల్‌ఖండ్ ప్యాకేజ్ మనం ఇవ్వమని చర్చ చేశాం, జిల్లాకు రూ.50కోట్లు ఆ డబ్బులు మూడు సంవత్సరాలకు ఇచ్చారు, యూ.సీలు పంపించాము. నిన్నా, మొన్నా పత్రికల్లో చూశాం.. యూ.సీలు పంపించలేదని చెప్పారు. యూ.సీలు పంపించాము. అవి కూడా నేను ప్రెస్‌లో చెప్పాను యూ.సీలు పంపిస్తే రూ.350కోట్లు రిలీజ్ చేసి మన అకౌంట్‌లో క్రెడిట్ అయిన తరువాత మళ్లీ ఆ అకౌంట్ విత్‌డ్రా చేసి వాళ్లు డెబిట్ చేసుకున్నారంటే ఇదెక్కడి న్యాయమండి. పీ.ఎం.ఓ పర్మిషన్ లేదని చెప్పి మళ్లా ఆ డబ్బులు మేము డెబిట్ చేసుకున్నాం అంటే ఇదెక్కడి న్యాయం అని అడుగుతున్నాను. ఇలాంటివి చాలా ఉన్నాయి. అందుకే నేను మిమ్మలందరినీ కోరుతున్నాను. ఈ రోజు రాష్ట్ర ప్రజల కోసం మనందరం కూడా ఐకమత్యంగా ఉండాల్సిన అవసరం ఉంది. ఈ రాష్ట్రంలో పుట్టిన ప్రతి ఒక్క వ్యక్తి కూడా.. అవసరమైతే మీ పార్టీ పరంగా సిద్ధాంతాలు మార్చుకోమని నేను అడగలేదు. కాని రాష్ట్రానికి నష్టం వచ్చినప్పుడు, కష్టం వచ్చినప్పుడు కాని మీరు కూడా నిలబడి గట్టిగా చెప్ప గలిగితే మీరు కొంత వరకైనా న్యాయం చేయగలిగిన వారు అవుతారు. లేకపోతే కాంగ్రెస్ మాదిరిగా మీరు కూడా ఇబ్బంది పడే పరిస్థితి వస్తుంది. అది చేయాలని మరొకసారి తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా ఏది ఏమైనా వ్యక్తులుగా వీరు ఇద్దరూ మాత్రం చాలా సమర్ధవంతంగా పనిచేశారు. పార్టీ నుండి వచ్చినా వ్యక్తులుగా వచ్చి ఆ పార్టీ తరఫున ఇక్కడ ఉన్నంత వరకు బ్రహ్మాండంగా పనిచేశారు. బాగా పనిచేశారు, బాగా సహకరించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం దోహదం చేశారు. వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని మీకు తెలియజేసుకుంటున్నాను.

(ఈ సందర్భంలో సభలోని అందరు సభ్యులు బల్లలు చరిచారు)

ఒక పార్టీ పరంగా రాజీనామా చేశారు కాబట్టి రాష్ట్రానికి న్యాయం చేసేందుకు మీరు కూడా ప్రయత్నాలు చేయండి, రాష్ట్రానికి న్యాయం చేపించే విషయంలో మీరు ముందు ఉండాలని మరొక్కసారి మిమ్మల్ని కూడా కోరుకుంటూ, చేస్తారని ఆశిస్తు సెలవు తీసుకుంటున్నాను.

అధ్యక్షా, ఈ రోజు మహిళా దినోత్సవం. ప్రపంచం మొత్తం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా మహిళలు అందరికీ అభినందనలు, శుభాకాంక్షలు. ఈ రోజు మహిళలు అన్ని రంగాల్లో రాణించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఆధునిక యుగంలో టెక్నాలజి ఏజ్ లో మగ వాళ్ల కంటే మహిళలే ఎక్కువుగా రాణిస్తున్నారు. అవకాశాలు వస్తే ఆకాశమే హద్దుగా ముందుకు పోయే

పరిస్థితికి వచ్చారు. అందుకనే అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ మొదటి నుండి కూడా మహిళలకు అనేక విధాలుగా సహకరిస్తూ వచ్చింది. మన నాయకుడు ఎన్‌టీ రామారావు గారు మొట్టమొదటి సారిగా ఆస్తిలో సమాన హక్కు ఇవ్వాలని మహిళా బిల్లు తీసుకు వస్తే తరువాత ఇరవై, ముప్పై సంవత్సరాలకు జాతీయ స్థాయిలో టేకప్ చేసే పరిస్థితికి వచ్చారు. మరొక ప్రక్క మొదటిసారి రాజకీయాల్లో స్థానిక సంస్థ లలో ఎనిమిది శాతం రిజర్వేషన్లు తీసుకు రావాలని ఆరోజుల్లో ఆలోచన చేసింది ఎన్‌టీ రామారావు గారు. ఆ విధంగా రిజర్వేషన్లు పెడితే, ఇప్పుడు రాష్ట్రంలో యాభై శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ వచ్చే పరిస్థి తులు వచ్చాయి.

మహిళలు బాగా చదువుకోవాలి, బాగా చదువుకోవాలంటే వీరందరకీ ప్రాధాన్యతను ఇవ్వాలనే ఉద్దేశంతో మహిళా విశ్వ విద్యాలయానికి కూడా శ్రీకారం చుట్టారు. ఆరోజుల్లోనే రెండు, మూడు మహిళా విశ్వవిద్యాలయాల్లో మనది ఒక మహిళా విశ్వ విద్యాలయం అని కూడా మీకు తెలియజేసుకు న్నాను. నేను వచ్చిన తరువాత ఇంకా కొంచెం ఎక్కువగా ఆలోచించి మహిళలు అన్ని రంగాల్లో రాణించా లనే విధంగా ముందుకు తీసుకుపోవాలని ఆలోచించాను. ఉద్యోగాల్లో 33 శాతం రిజర్వేషన్ తీసుకు వచ్చాం. కళాశాల సీట్లలో 33 శాతం రిజర్వేషన్ తీసుకు వచ్చాం. నాకెంతో ఆనందం, కళాశాలల్లో 33 శాతం రిజర్వేషన్ పెట్టిన తరువాత 50శాతం కంటే ఎక్కువ ఐటీ లో కాని ఉన్నత విద్యలో కాని ఆడపిల్లలు బాగా రాణిస్తున్నారు. దీనివల్ల బ్రహ్మాండంగా ఐటీ ఉద్యోగాలు వస్తున్నాయి. అనేక సామాజిక సమస్యలకు పరిష్కార మార్గం చూపించింది. ఇప్పుడు వరకట్నాలు (డౌరీ) కూడా తగ్గిపోయే పరిస్థితి వచ్చింది, రాబో యే రోజుల్లో రివర్స్ డౌరీ అంటే మగ పిల్లలే కట్నాలు ఇచ్చి ఆడపిల్లలను పెళ్లి చేసుకునే రోజులు తొంద రలోనే వస్తున్నాయని కూడా ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను.

(ఈ సందర్భంలో కొంతమంది సభ్యులు చప్పట్లు కొట్టారు, మరికొంతమంది సభ్యులు
'ఇప్పటికే మొదలయింది' అన్నారు)

అధ్యక్షా, ఇప్పటికే కొన్ని చోట్ల మొదలయింది అని సభ్యులు అంటున్నారు. చాలా సంతోషం, ఇంకా ఎక్కువ పెరుగుతుంది చాలా సంతోషం. It is a very good trend. ఇంకొక ప్రక్క మీరు చూస్తే, డ్వాక్రా సంఘాలు ద్వారా ఒక నాయకత్వాన్ని ఇచ్చి ఎక్కడికక్కడ సాధికారిత కోసం ముందుకు పోవడం, ఇంకొక ప్రక్కన చూస్తే, ఈ రోజు మన దగ్గర 90లక్షల మంది మహిళలు డ్వాక్రా సంఘాల్లో పని చేస్తు న్నారు. చాలా సమర్ధవంతంగా పని చేస్తున్నారు. కడానా వాళ్లను డిజిటల్ లిట్రసీ నేర్చుకోమంటే, వీరు నేర్చుకుని అందరికీ నేర్పించే పరిస్థితికి వస్తున్నారు. జియో ట్యాగింగ్ చేస్తున్నారు ఇటీవల ఒక పని కాదు ఏ పని చెప్పినా బ్రహ్మాండంగా చేసే పరిస్థితికి వచ్చారు. వీళ్లను ఆధారంగా చేసుకుని ఒకసారి ఆలోచించిన ప్పుడు రాబోయే రోజుల్లో పేదరిక నిర్మూలన అదే విధంగా inclusive Growth Rate చూసినప్పుడు ఇది కూడా తొందరలోనే సాధ్యమవుతుందని తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, మిమ్మల్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. మీరు (సభాపతి గారిని ఉద్దేశించి) మొన్ననే మహిళా పార్లమెంట్ సదస్సు నిర్వహించారు. ఒక పెద్ద సదస్సు నిర్వహించ గలిగాము. ఇది చరిత్రలో ఉండిపోయే విధంగా..

(ఈ సందర్భంలో సభలో సభ్యులచే చప్పట్లు)

11.10AM.

దేశంలో ఉండే ప్రతీ ఒక్కరినీ తీసుకొచ్చి, అదేమారుగా విదేశాల నుంచి కూడా చాలామంది వచ్చి మన రాష్ట్రంలో ఉండే మహిళలకు ఒక స్ఫూర్తినిచ్చే విధంగా మీరు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. దానికి కూడా మిమ్మల్ని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తూ, మీరు ఆరోజు తీసుకున్న నిర్ణయాలన్నిటినీ కూడా తు.చ. తప్పకుండా ఈ ప్రభుత్వం అన్ని విధాలా పాటించి జయప్రదం చేస్తామని చెప్పి కూడా నేను మీకు తెలియజేస్తున్నాను.

ఇంకోపక్కన ఈ రాష్ట్రంలో శిశు మరణాలు కూడా తగ్గాలి. మహిళా ఎంపవర్‌మెంట్‌లో ప్రెగ్నెంట్ లేడీస్‌ని గౌరవించడం, అందుకనే మీరు చూస్తే రాష్ట్రమంతా కూడా పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. శ్రీమంతం చేపిస్తున్నాం, చిన్నపిల్లలకు అన్నప్రాసనం చేపిస్తున్నాం, గర్భిణీ స్త్రీలను అన్నివిధాలా ఆదుకోవడానికి... నేను మనస్ఫూర్తిగా కామినేని శ్రీనివాస్‌ని కూడా అభినందిస్తున్నాను. నిన్నే ఆ ప్రోగ్రామ్‌కి కూడా శ్రీకారం చుట్టి మొత్తం రాష్ట్రంలో ఉండే ఏఎన్ఎంలందరికీ ఏవిధంగా చేయాలో ట్రైనింగ్ పెట్టి ఒక ట్యాబ్ కూడా ఇచ్చి రియల్ టైంలో ప్రెగ్నెన్సీ దగ్గర్నుంచి డెలివరీ అయిన తర్వాత పిల్లల ఆరోగ్యం వరకూ కూడా మానిటర్ చేసే మెకానిజం తీసుకొచ్చారు. దీనిపైన ఫర్ధర్‌గా నేను ముందుకుపోయినప్పుడు ఒకటి చెప్పాను. భవిష్యత్తులో పెద్దయెత్తున ఈ కార్యక్రమాలు తీసుకుపోవాలంటే పంచాయతీలు కూడా ముందుకు రావాలి. ఏ ఊరిలో కూడా అనీమియా రావడానికి వీలు లేదు, పౌష్టికాహార సమస్య రావడానికి వీలు లేదు, చిన్నపిల్లలు stunting ఉండడానికి వీలు లేదు. ఇవన్నీ కూడా పూర్తిగా కరెక్ట్ చేసి ఒక పద్ధతి ప్రకారం ముందుకు పోవాలని కూడా చెప్పడం జరిగింది. ఇది జరిగితే నిజమైన మహిళలకు మనం గౌరవం ఇచ్చినట్లు అవుతుంది.

అదేమారుగా, డ్వాక్రా సంఘాలకు ఒక్కొక్కరికీ రూ.10,000 లు ఇచ్చాం, ఇప్పటికే ఒక మూడు ఇన్‌స్టాల్‌మెంట్స్ డబ్బులు ఇచ్చాం, ఇంకో రూ.4,000 కోట్లు ఇవ్వాలి. ఈరోజు ఈ సందర్భంగా వాళ్లకు కూడా రూ.4,000 కోట్లలో రూ.2,000 కోట్లు రిలీజ్ చేయడానికి ప్రభుత్వం కూడా నిర్ణయం తీసుకుందని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

అదేవిధంగా, sanitary pads to all need a women, BPL families ఎవరైతే ఉన్నారో వారందరికీ సాధికార మిత్ర ద్వారా 50 శాతం సబ్సిడీతో 1.50 కోటి మంది మహిళలకు అంటే 12 నుంచి 50 సంవత్సరాల వయసు ఉన్నవారందరికీ కూడా ఇవ్వాలని చెప్పి నిర్ణయించాం. దీనికి రూ.120 కోట్లు ఖర్చు అవుతుంది.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

ఈ శానిటరీ ప్యాడ్స్ వల్ల చాలా ఆరోగ్యం బాగయ్యే పరిస్థితి వస్తుంది. ఇవి కూడా కొనుక్కోలేకుండా చాలామంది బాధపడే పరిస్థితిలో ఉన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ అనౌన్స్‌మెంట్ కూడా చేస్తున్నానని చెప్పి నేను మీకు తెలియజేసుకుంటూ, రాబోయే రోజుల్లో ఇది చాలా ఇంపాక్ట్ క్రియేట్ చేస్తుంది.

ఇది కాకుండా అధ్యక్షా, మీరు ఒకసారి ఆలోచిస్తే, తల్లీ – బిడ్డ ఎక్స్‌ప్రెస్, ఎన్‌టిఆర్ బేబీ కిడ్స్, మహిళా మాస్టర్ హెల్త్ చెకప్, అన్న అమృత హస్తం ఈ కార్యక్రమాలు అన్నీ కూడా పెద్ద ఎత్తున మహిళల కోసం ఉపయోగపడతాయి.

అదేమారుగా బాలికా శక్తి టీమ్స్. ప్రొటెక్షన్ కోసం దీనిని కూడా మనం తీసుకొచ్చాం. అదేమారుగా "తల్లికి వందనం" కూడా తీసుకొచ్చాం. ఇది first of its kind in India. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా, మహిళలను ఆదరించాలి, గౌరవించాలి, తల్లిని గౌరవించాలి. ఈ సంస్కృతి మనకు ఎప్పటినుంచో వస్తుందనే ఉద్దేశంతోనే అన్ని స్కూల్స్‌లో ఈ సంవత్సరం "తల్లికి వందనం" కార్యక్రమం తీసుకొచ్చాం, చాలా బ్రహ్మాండంగా జరిగింది. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలతో ఇంకా ముందుకుపోతామని తెలియజేసుకుంటున్నాను.

ఇంకోపక్క "పెళ్లి కానుక"ను కూడా తీసుకొస్తున్నాము. ఈ పెళ్లి కానుక ద్వారా ఆడపిల్లల పెళ్లిళ్లు భారం కాకుండా, వాళ్లు కూడా ఒక ఆత్మవిశ్వాసంతో పెళ్లిళ్లు చేసుకునే విధంగా ఈ కార్యక్రమాన్ని తీసుకొని వచ్చాం. ఈరోజు రూ.50,000లు చొప్పున ఎస్టీలకు, మైనార్టీలకు ఇవ్వడం, ఎస్సీలకు రూ.40,000లు, బీసీలకు రూ.35,000లు చొప్పున ఒక్కొక్క పెళ్లికి ఇస్తున్నాం. పెళ్లి కానుక అన్నప్పుడు ఎప్పుడో ఇవ్వడం కాదు, పెళ్లి ఫిక్స్ అవుతూనే రూ.20,000లు అడ్వాన్స్‌గా ఖర్చులకు ఇచ్చి, మ్యారేజ్

జరిగే సమయంలో వాళ్ల సెల్‌ఫోన్ ద్వారా వాళ్ల అకౌంట్‌కు డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేసే విధంగా నిజమైన పెళ్లి కానుక వాళ్లకు అందజేయాలని ఈ ప్రభుత్వం ఆలోచిస్తుంది.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

ఇలాంటి వినూత్నమైన కార్యక్రమాలు, ఇల్లు ఇస్తే వాళ్ల పేరుతోనే ఇస్తున్నాం, ఇంటి జాగా ఇస్తే వాళ్ల పేరుతోనే ఇస్తున్నాం, ఆస్థి అంతా కూడా వాళ్ల పేరుతోనే ఇస్తే వాళ్లకు ఒక భద్రత ఉంటుంది, సమాజంలో గౌరవం ఉంటుందనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నాం. ఇవన్నీ కూడా మనందరం గుర్తు పెట్టుకోవాలి. ఎక్కడైతే మహిళలను గౌరవిస్తామో, ఆ సమాజం అన్ని విధాలా ముందుకుపోయే పరిస్థితి వస్తుంది. ఇది మన సంస్కృతి, ఇది మన సంప్రదాయం. ఒక్క గౌరవించడమే కాదు, వాళ్లని నిరంతరం ఎంపవర్ చేయాల్సిన అవసరం ఉంది, వాళ్లని అన్నివిధాలా ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. ఆ ప్రోత్సాహానికి ఈ ప్రభుత్వం ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలియజేసుకుంటూ మరొక్కసారి మిమ్మల్ని కూడా వ్యక్తిగతంగా మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. మహిళా పార్లమెంట్ – ఇది ఒక చరిత్ర, మీరు ఏవైతే నిర్ణయాలు తీసుకున్నారో ఆ నిర్ణయాలన్నీ తప్పకుండా ఈ ప్రభుత్వం అమలుచేస్తుందని మరొక్కసారి తెలియజేసుకుంటూ మరొక్కసారి అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను అధ్యక్షా.

MR SPEAKER: Tea break for 10 Minutes.

(Then the House adjourned at 11.15 am)

BUDGET PRESENTATION FROM 11.30 AM TO 12.55 PM

2018-19 ఆర్థిక సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్ శాసనసభకు
బడ్జెట్ సమర్పిస్తూ 8 మార్చి, 2018న ఆర్థికశాఖామాత్యులు
శ్రీ యనమల రామకృష్ణుడుగారు చేసిన ప్రసంగం

గౌరవనీయ అధ్యక్షా! మరియు సభ్యులారా!

తమ అనుమతితో 2018–19 ఆర్థిక సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ ప్రతిపాదనలను సవినయంగా ఈ గౌరవ సభకు సమర్పిస్తున్నాను.

2. నా ఈ పదవ బడ్జెట్‌ను ఈ చారిత్రక అమరావతిలో వరుసగా రెండవసారి సమర్పించే గొప్ప అవకాశం లభించడం నా సుకృతంగా భావిస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

గౌరవనీయ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో మన ప్రభుత్వ నిరంతర కృషి కారణంగా ప్రపంచం నలుమూలలా అమరావతిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. అనేక సవాళ్ల నడుమ కూడా పట్టుదల మరియు దృఢచిత్తంతో మనం సాధిస్తున్న పురోగతి ఒక ఆశాజనకమైన, ధైర్యాన్ని, విశ్వాసాన్ని కలిగిస్తుంది. ఈ సందర్భంలో నేను మన మాజీ రాష్ట్రపతి డా. ఎ.పి.జె. అబ్దుల్ కలాంగారి స్ఫూర్తిదాయకమైన మాటలను ప్రగాఢంగా విశ్వసిస్తున్నాను.

"Look at the sky. We are not alone, the whole universe is friendly to us and conspires only to give the best to those who dream and work"

3. అధ్యక్షా, బడ్జెట్ ప్రతిపాదనలను ప్రవేశపెట్టేముందు ప్రస్తుత పరిస్థితులను మననం చేసుకోవలసిన ఆవశ్యకత ఉంది.

4. అసమంజసంగా జరిగిన రాష్ట్ర విభజన వల్ల ప్రధాన ఆర్థిక ఆధారాలైన రాజధాని నగరం, ఆదాయం చేకూర్చే సేవారంగం వంటివి కొరవడిన పరిస్థితులలో, నాలుగు సంవత్సరాల కాలం, రాష్ట్ర పునర్నిర్మాణానికి చాలా తక్కువ సమయమే! కేంద్ర ప్రభుత్వంనుండి సకాలంలో అందని సహాయం సమస్యని మరింత జటిలం చేసింది. కానీ, ఇప్పటి వరకు సాధించినది, మన ప్రయాణం ఎంత వరకు సాగింది, స్వల్ప, దీర్ఘకాలిక ప్రాధాన్యతల సమీక్షకు ఇది సరియైన సమయం.

5. మనలను చుట్టుముట్టిన సమస్యలవలయంలో కూడా ప్రభుత్వ దక్షత, సమర్థవంతమైన నాయకత్వం వలన రాష్ట్రాభివృద్ధికి పటిష్టమైన పునాదులు ఏర్పడ్డాయన్న నా అభిప్రాయంతో గౌరవ సభ్యులందరు ఏకీభవిస్తారని భావిస్తున్నాను. సమస్యలకతీతంగా గత మూడు సంవత్సరాలలో మన రాష్ట్రం సగటున 10.96% రెండంకెల వృద్ధిని సాధిండం ఎంతో ముదావహం. భారతదేశ జాతీయ స్థాయిలో సగటు వృద్ధి 7.30% మాత్రమే. "దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్", అన్న మహాకవి గురజాడ అప్పారావుగారి పలుకులతో

ఉత్తేజితులై కష్టానికి ఓర్చి నిలబడే వివేకవంతులు, విద్యావంతులు, ఔత్సాహికులైన రాష్ట్ర ప్రజానీకం అందించే సహాయ సహకారాలు శ్లాఘనీయం.

6. రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరచిన హక్కులను, రాజ్యసభలో ఆనాటి గౌరవనీయ ప్రధానమంత్రి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కేంద్ర ప్రభుత్వం చూపుతున్న ఉదాసీనత ఇప్పటికే తీవ్ర లోటుతో సతమతమవుతున్న అభివృద్ధిగతిపై ప్రభావం చూపుతుంది. ఒక నిశ్చితమైన దృక్పథంతో నిర్ధిష్ట విధానాన్ని అనుసంధానించడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఈ పరిస్థితులను ఎదుర్కొంది. నిస్పృహ నుండి ఆశకు, భ్రమల నుండి విశ్వాసానికి, నిరాదరణ నుండి అభివృద్ధి దిశగా మనం కొనసాగుతున్నాము. సమర్థవంతమైన వనరుల సమీకరణ, ప్రభావితమైన వనరుల యాజమాన్యం, వనరుల కేటాయింపులో ఏకీకరణ విధానం, సాంకేతిక ప్రయోజనాలను విరివిగా ఉపయోగించుకోవడం ద్వారా ఇది సాధ్యపడింది. దీనివల్ల వివిధ ప్రభుత్వ విభాగాలలో జవాబుదారీతనం, పారదర్శకత ఏర్పడింది. అవిశ్రాంత కృషి , స్వాభావిక అనుకూలతలతో రాష్ట్ర ప్రజల వ్యవస్థాపక సామర్థ్యాలు సమ్మిళితమై మన శక్తి సామర్థ్యాలపై ఒక దఢమైన నమ్మకం ఏర్పడింది. ప్రతి సంక్షోభాన్ని అవకాశంగా మలచుకొన్నాము. కేంద్ర ప్రభుత్వం ఉదాసీనత కనపరచకుంటే మరింత వృద్ధి, ప్రగతిని సాధించగలిగే వారమే.

7. హామీలు అమలు అయ్యేదాకా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి ఇతర రాష్ట్రాలతో సమానంగా నిలిచే వరకు మనం పట్టుదలతో పోరాడదాం. ఈ తరుణంలో జాతి పిత మహాత్మాగాంధీగారి ఆలోచనల నుండి నేను ఉత్తేజాన్ని పొందుతున్నాను.

"***When you go through hardships and decide not to surrender, that is strength***"

8. కేంద్రం నుండి స్పందన కరువైనప్పటికీ, మా ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని, 2022 సంవత్సరానికి దేశంలో ఉత్తమ రాష్ట్రంగా, 2029 నాటికి ప్రపంచంలోనే ఉత్తమ రాష్ట్రంగా, అంతిమంగా 2050 నాటికి ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించే కేంద్రంగా రూపొందించడానికి కట్టుబడి ఉంది. మన గమ్యం చేరుకోవడానికి ప్రభుత్వం ఒక పంథాను గ్లోబల్ బెంచ్ మార్కింగ్‌కు అనుసంధానం చేసి రూపొందించిన మార్గాన్ని అట్టడుగు స్థాయి నుండి అమలుపరుస్తుంది.

9. ప్రజలే ముందు. ఇది మా ప్రధాన నినాదం. సంక్షేమానికి తగు ప్రాధాన్యత ఇవ్వడంతో ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు కావలసిన సమ్మిళితమైన పరిపూర్ణత చేకూరుతుందనే

నమ్మకంతో 2018-19 బడ్జెట్ కేటాయింపులలో సంక్షేమ రంగానికి పెద్ద పీట వేస్తున్నాను. ఉజ్వలమైన సమసమాజాన్ని ఏర్పరచగలిగే ఈ సంక్షేమాధారిత ప్రజా బడ్జెట్ మెరుగైన సామాజిక క్రమాన్ని నెలకొల్పాలనే మా ప్రభుత్వ తపనను నెరవేరుస్తుందని నేను ఆశిస్తున్నాను. రాష్ట్ర నలుమూలల నుండి వివిధ కుటుంబాల అభిప్రాయాలను పరిగణించి, వివిధ వర్గాల ఆకాంక్షలను గుర్తించి ప్రభుత్వం తగువిధమైన పథకాల ప్రమేయంతో అవసరమైన చర్యలు తీసుకుంటోంది. ఈ పథంలో కొన్ని కార్యక్రమాలు-

- బలహీన వర్గాలైన ఎస్సీలు, ఎస్టీలు, బిసిలు మరియు మైనార్టీల జీవనోపాధి వృద్ధితోపాటు కాపులు (తెలగ/బలిజ/ఒంటరి సహా); బ్రాహ్మణులు, వైశ్యులు, క్రిస్టియన్‌లు మరియు ఇతర ఆర్థికంగా వెనుకబడిన తరగతుల సంక్షేమం;
- చేనేత కార్మికులు, మత్స్యకారులు, యాదవులు, రజకులు, దూదేకులు, కళాకారులు మరియు సాంప్రదాయక వృత్తులవారి ఆర్థిక మెరుగుదల;
- నాయీబ్రాహ్మణ, వడ్డెర, భట్రాజ, సాగర/ఉప్పర, వాల్మీకి/బోయ, కృష్ణబలిజ/పూసల, మేదర, విశ్వబ్రాహ్మణ, కుమ్మరి, సాలివాహన మరియు కల్లుగీత తరగతులవారికి జీవనాధార సహాయం;
- అట్టడుగునకు నెట్టబడ్డ నిరాదరణకు గురైన హిజ్రాల అభ్యున్నతి.
- వికలాంగులకు చేయూతనిచ్చి వారిలో ధైర్యం, ఆత్మవిశ్వాసం, కలిగించుట;
- మహిళలు, శిశువులకు మెరుగైన పోషక విలువలతో కూడిన ఆహారం మరియు స్వయం సేవక సంఘాల ఆర్థిక వృద్ధి;
- ఆరోగ్య నిమిత్త ఖర్చు తక్కువ అయ్యే విధంగా కుదింపు;
- యువతకు ఆర్థికాభివృద్ధి, నైపుణ్యాభివృద్ధితో కూడిన సాధికారత మరియు జీవనోపాది వృద్ధి;
- రైతుల సంక్షేమానికి తోడ్పడే జలవనరులు మరియు వగవసాయ అనుబంధ రంగాలైన పశుసంవర్ధకం, మత్స్యపరిశ్రమ, ఉద్యానరంగాలకు ఆర్థిక తోడ్పాటు;
- పట్టు పరిశ్రమకు ఆర్థిక తోడ్పాటు;
- వాస్తవిక, డిజిటల్ తరగతుల ద్వారా భవిష్యత్ తరాలకు జ్ఞాన సంపదను అందచేయుట, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, పోషక ప్రమాణాలు, పరిశుభ్రత పెంపొందించే సహాయం,

అమ్మాయిల సాధికారత కొరకు నిర్దిష్ట పథకాలు, మధ్యాహ్న భోజనంలో అధిక పోషకవిలువలు కలిగిన ఆహారాన్ని అందచేయడానికి డైట్ చార్జీలు పెంపు; మరియు

- క్రీడలు, సాంస్కృతిక, పర్యాటక రంగాల ఉన్నతికై చేయూత.

స్థూలప్రణాళికలు, సూక్ష్మ అమలు అనే విధానముతో నేను ప్రవేశపెట్టే వివిధ పథకాలు మా ప్రభుత్వ ఉద్దేశాలను ద్విగుణీకరిస్తాయని నా గట్టినమ్మకం. బెంజిమెన్ డిశ్రాయలీ చెప్పినట్లు –

మా ప్రభుత్వం రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా స్థిరమైన అభివృద్ధి, కుటుంబ వికాసం, సమాజ వికాసంను పెంపొందించి సమాజంలోని అన్ని వర్గాల సాధికారతకు, శ్రేయస్సుకు, ఆనందానికి ఈ బడ్జెట్ తోడ్పాటునిస్తుందని బలంగా నమ్ముతున్నాను.

10. 2018-19వ సంవత్సరానికి నేను రెవిన్యూ మిగులుతో బడ్జెట్‌ను ప్రతిపాదిస్తుండటం ఇక్కడ గమనించదగ్గ ముఖ్య అంశం. సాధ్యమైన ఆదాయ వనరులను మదింపు చేసి, కేంద్ర ప్రభుత్వం నుండి విభజన చట్ట ప్రకారం రావలసిన అన్ని బకాయిలు అందుతాయనే ఆకాంక్షతో ఇది సాధ్యపడింది. అంతేకాక, రెవిన్యూ పద్దులపై ఖర్చులను తగు రీతిలో ఉంచి కేపిటల్ పద్దుపై ఖర్చులను పెంచడానికి దృష్టిసారించాను.

11. ప్రస్తుత పరిస్థితులలో, అందుబాటులో ఉన్న వనరులను అంచనాలతో, ప్రాధాన్యతలతో సంతులించడం కష్టమైన చర్య. కావున, వివిధ వర్గాలను కలుపుకొని నేను ప్రతిపాదిస్తున్న బడ్జెట్ పద్దులు యొక్క ప్రాముఖ్యతను అభినందించగలరని భావిస్తున్నాను.

సంక్షేమం.

అమెరికన్ తత్వవేత్త జాన్ రాల్స్ మాటల నుండి ప్రేరణ పొందుతున్నాను.

"A just society is a society that if you knew everything about it, you would be willing to enter it in a random place"

12. సమాజంలోని అన్ని వర్గాల జీవనాన్ని మెరుగుపరచడమే మా ప్రభుత్వ పథకాల ముఖ్యోద్దేశం. బలహీన వర్గాలవారి సమస్యల విషయంలో నేటిదాకా అమలు చేస్తున్న కార్యక్రమాలను వేగవంతం చేయడమే కాక, కార్యక్రమాలపరంగా సమ్మిళితం చేసి మెరుగైన అనుసంధానం – సమాచార వ్యవస్థ: ఆర్థికాభివృద్ధి – మెరుగైన జీవన పరిస్థితులు: గుణాత్మక విద్య–శిక్షణ: నైపుణ్యాభివృద్ధి – ఉద్యోగ కల్పన: పౌష్టికాహారం – ఆరోగ్య రక్షణ: వంటి ప్రజల భాగస్వామ్యంతో

పరిపూరక అభివృద్ధి, సాంకేతికతను ప్రభావవంతంగా వినియోగించుకొనుట రాష్ట్ర ప్రభుత్వ విధానం.

13. సంక్షేమం ఒక్కసారి అందించే సహాయం కాదు. జీవితంలో వివిధ దశలలో నిర్దిష్ట అవసరాలు తీర్చే ప్రక్రియ. ప్రభుత్వం వివిధ బలహీన వర్గాలకు రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, ప్రీ-పోస్టుమెట్రిక్ స్కాలర్‌షిప్‌లు, పోటీ పరీక్షల తయారీకి అభ్యర్థులకు అధ్యయన కేంద్రాలు, విదేశీ విద్యకోసం సహాయం, భూమిలేని వారికి భూమి, ఇల్లులేనివారికి ఇల్లు, అవసరమైనవారికి వస్త్రాలు, ఆకొన్నవారికి ఆహారం, జీవనోపాధి అభివృద్ధికి ఆర్థిక మద్దతు, వివాహాల వంటి సాంఘిక కార్యక్రమాలకోసం సహాయం, వైద్య సహాయం, సాధారణ-జీవిత బీమా, పెన్షన్లు వంటి కార్యక్రమాలు అమలు చేస్తుంది.

14. ఇప్పటికే మా ప్రభుత్వం అల్పసంఖ్యాక వర్గాలకు, ఎస్టీ కులాలకు చెందిన వధువులకోసం, దుల్హన్, గిరిపుత్రిక కళ్యాణ పథకాల క్రింద సహాయం అందచేస్తుంది. ఇకనుండి ఎస్సీ, వెనుకబడిన తరగతులకు చెందిన వధువులకు కూడా సహాయం అందచేయడానికి చంద్రన్న పెళ్లికానుక పథకం ద్వారా ఈ బడ్జెట్‌లో నేను షెడ్యూల్డ్ కులాలవారికి, వెనుకబడిన తరగతులకు చెరో వంద కోట్లు చొప్పున ప్రతిపాదిస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

వెనుకబడిన తరగతులు

మహాత్మా జ్యోతిబా ఫూలే మాటలు ఈ సందర్భంగా మననం చేసుకుంటున్నాను.

"***Without education wisdom was lost; without wisdom morals were lost; without morals development was lost; without development wealth was lost; without wealth the shudras were ruined; so much has happened through lack of education***"

15. వెనుకబడిన తరగతుల విద్యార్థుల విషయంలో విద్యా వ్యవస్థను మెరుగుపరచడానికి మేము తీవ్రంగా కృషి చెస్తున్నాము. ప్రీ, పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు, ట్యూషన్ ఫీజువాపసుకు, ఎన్‌టిఆర్ విద్యోన్నతికి, ఎన్‌టిఆర్ విదేశీ విద్యాదరణ, హాస్టల్, రెసిడెన్షియల్ పాఠశాలలకు, దాదాపు 16 లక్షల విద్యార్థులకు లబ్ధిని చేకూర్చే విధంగా బీసీ స్టడీ సర్కిల్ వంటి పథకాలకు గతంలో కేటాయించిన రూ.1,732 కోట్లపై 25% పెంపు చేస్తూ రూ.2,165 కోట్లు ప్రతిపాదిస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

అదేవిధంగా కాపు సామాజికవర్గానికి చెందిన విద్యార్థులకు రూ.400 కోట్లు ప్రతిపాదిస్తున్నాను. ఆర్థికంగా వెనుకబడిన కులాలకు చెందిన విద్యార్థులకు ట్యూషన్ ఫీజుకై రూ.700 కోట్లు ప్రతిపాదిస్తున్నాను.

16. నిరంతరం ఆదాయం పొందుతూ ఆర్థికంగా నిలదొక్కుకొనుటకు వీలుగా, అత్యాధునిక పరికరాలు సమకూర్చుకొనుటకు వెనుకబడిన తరగతులకు చెందిన చేతివృత్తులవారికి ఆదరణ పథకం ద్వారా రాష్ట్రం అంతటా ఆర్థిక సహాయం చేయాలని సంకల్పించాం. దీని ద్వారా 2,55,000 మంది లబ్ధిపొందుతారు. ఈ పథకం అమలుకు నేను ఈ బడ్జెట్‌లో రూ.750 కోట్లు ప్రతిపాదిస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

17. వెనుకబడిన తరగతుల సంక్షేమంకోసం బడ్జెట్ కేటాయింపులను రూ.3,316 కోట్ల నుండి రూ.4,477 కోట్లకు అనగా 35% పెంపును ప్రతిపాదిస్తున్నాను. దీనితోపాటుగా వైశ్యుల సంక్షేమంకోసం రూ.30 కోట్లు, కాపుల సంక్షేమంకోసం రూ.1,000 కోట్లు కేటాయించడమైనది.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

18. చేనేత పనివారు సాంప్రదాయక నైపుణ్యాన్ని కలిగి ఉన్నారు. కాని ఆధునిక సాంకేతికతతో వారు పోటీ పడలేకపోతున్నారు. ప్రభుత్వం వీరు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించడానికి, వీరి సంక్షేమానికి కట్టుబడి ఉంది. ఇందుకుగాను వీరు ఉత్పత్తి చేసే వస్త్రాలన్నింటిని సేకరించి వాటిని నిరుపేదలకు అవసరమైనవారికి 50% సబ్సిడీపై జనతా వస్త్రాలుగా సరఫరాచేయాలని నిర్ణయించాము.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

ఈ పథకానికి, ఇతర సంక్షేమ పథకాలకు ప్రస్తుత కేటాయింపులను దాదాపు 10 రెట్లు పెంచుతూ రూ.200 కోట్లు ప్రతిపాదిస్తున్నాను. అంతేకాక పట్టునేత పనివారికి నూలు కొనుగోలుపై రాయితీ కొరకు నేను రూ.42 కోట్లు ప్రతిపాదిస్తున్నాను.

19. సాంప్రదాయ మత్స్యకారులకు, ఇన్‌లాండ్ మరియు మెరైన్ మత్స్యకారుల ఆదాయం పెంచడానికి మరియు వారి జీవనోపాధి మెరుగుపరచడానికి, సబ్సిడీ రేట్లపై వారికి మర పడవలు, వలలు, డీజిల్ అందించే యోచనవుంది. ఈ బడ్జెట్‌లో ప్రస్తుత కేటాయింపు రూ.12 కోట్ల రూపాయల నుండి 6 రెట్లకు పైగా రూ.77 కోట్ల పెంపుకు ప్రతిపాదిస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

మత్స్యకారుల కష్టములను గుర్తించి 50 సంవత్సరముల పైబడిన మత్స్యకారులకు సామాజిక భద్రత పింఛన్‌ను ప్రతిపదిస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

20. గ్రామాలలో, పట్టణాలలో రజకులకు వారి సాంప్రదాయ వృత్తి కొనసాగించడం కష్టమవుతోంది. మౌలిక సదుపాయాలు కలుగచేసి వారి జీవనాధారం మెరుగుపరచడానికి ఆధునిక వృత్తిపరమైన సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించి నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవడానికి కేటాయింపును రూ.70 లక్షలనుండి రూ.70 కోట్లు అంటే వంద రెట్లు పెంపు ప్రతిపాదిస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

21. దూదేకుల కులంవారు ఆధునిక వృత్తిపరమైన సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించి నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవడానికి కేటాయింపును రూ.2 కోట్ల నుండి 20 రెట్లు పెంచుతూ రూ.40 కోట్లు ప్రతిపాదిస్తున్నాను.

22. నాయీ బ్రాహ్మణులకు ఆధునిక వృత్తిపరమైన సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించి నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవడానికి కేటాయింపును రూ.85 లక్షల నుండి 35 రెట్లు పెంచుతూ రూ.30 కోట్లుగా ప్రతిపాదిస్తున్నాను.

23. ఆంధ్రప్రదేశ్ అత్యంత వెనుకబడిన తరగతుల సంక్షేమ అభివృద్ధి సంస్థకు ఆర్థిక సహాయాన్ని రూ.60 కోట్ల నుండి రూ.100 కోట్ల గణనీయమైన పెంపును ప్రతిపాదిస్తున్నాను.

24. వివిధ వెనుకబడిన తరగతులకు జీవనోపాధి కోసం కేటాయింపులను గణనీయంగా పెంచుతూ దిగువ పేర్కొన్న విధంగా ప్రతిపాదిస్తునాను.

కల్లుగీత కార్మికులకు రూ.35 కోట్ల నుండి రూ.70 కోట్లు

వాల్మీకి/బోయలకు రూ.25 కోట్ల నుండి రూ.50 కోట్లు

వడ్డెరలకు రూ.25 కోట్ల నుండి రూ.50 కోట్లు

విశ్వబ్రాహ్మణులకు రూ.30 కోట్ల నుండి రూ.50 కోట్లు

సాలివాహనులకు రూ.30 కోట్ల నుండి రూ.50 కోట్లు

సాగర/ఉప్పరలకు రూ.25 కోట్ల నుండి రూ.40 కోట్లు

మేదరలకు రూ.20 కోట్ల నుండి రూ.30 కోట్లు

కృష్ణబలిజ/పూసలకు రూ.20 కోట్ల నుండి రూ.25 కోట్లు

పై కేటాయింపులతో బీసీ ఉపకార్యచరణ పథకానికి మొత్తం కేటాయింపులు రూ.10,000 కోట్ల నుండి 20% వృద్ధితో రూ.12,200 కోట్లకు గణనీయంగా పెరిగాయని తెలియచేయడానికి మహదానంద పడుతున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

సాంఘిక సంక్షేమం

ఈ సందర్భంలో డా. బి.ఆర్. అంబేద్కర్ మాటలను మననం చేసుకుంటున్నాను.

"*Equality may be a fiction but nonetheless one must accept it as a governing principle*"

25. నాణ్యమైన విద్యద్వారా షెడ్యూల్డు కులాల సాధికారతకు ప్రభుత్వం 1,067 సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో 97,930 విద్యార్థుల వసతికి, విద్యాభ్యాసానికి వీలుకలిగిస్తోంది. అంతేకాక ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా 188 విద్యాసంస్థలు 1,07,597 మంది విద్యార్థులకు విద్యనందించింది. ఇవి మంచి ఫలితాలను అందచేస్తున్నాయి. నేను ఈ సొసైటీ కేటాయింపును 40% అనగా రూ.749 కోట్లను రూ.1,050 కోట్లకు పెంపు ప్రతిపాదిస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

26. షెడ్యుల కులాల సాధికారత విషయంలో దృష్టి సారించవలసిన మరో కోణం పేద షెడ్యూల్డ్ కులాల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం. దుర్బల వర్గాలకు అందించే ఆర్థిక మద్దతు పథకాలలో సబ్సిడీకి నేను రూ.901 కోట్ల రూపాయలను ప్రతిపాదిస్తున్నాను.

27. ఎండకు, వానకు, చలికి ఎదురునిలిచి రోడ్లప్రక్కన చర్మకారులు, పాదరక్షలను బాగుచేయడం మనం తరచు చూస్తుంటాము. చర్మకారులకు జీవనోపాధిని, వారి నైపుణ్యాన్ని పెంచుకోవడానికి సహాయం అందించాలని మా ప్రభుత్వం యోచిస్తోంది. ఇందుకుగాను నేను ఈ బడ్జెట్ లో రూ.60 కోట్లు ప్రతిపాదిస్తున్నాను. దీనికి తోడు చిన్నతరహా తోలు పరిశ్రమలు ఏర్పాటుచేయడానికి లీడ్‌క్యాప్ సంస్థకు రూ.40 కోట్లు ప్రతిపాదిస్తున్నాను. అలాగే డప్పు కళాకారుల పెన్షన్ల కొరకు రూ.12 కోట్లు ప్రతిపాదిస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

28. అన్నింటికి మించి, షెడ్యూల కులాల సర్వతోముఖివృద్ధికి, సాధికారతకు ఎస్‌సి కాంపోనెంట్ అమలుచేస్తున్నాము. 2017-18 సంవత్సరంలో ఈ కాంపోనెంట్ క్రింద రూ.9,847 కోట్లను 22 శాఖలకు కేటాయించడమైనది. మౌళిక సదుపాయలలో అంతరాలను తొలగించడానికి షెడ్యూల్డ్ కులాల ఆవాసాలను అనుసంధానించడానికి, 250 కంటే జనాభా కలిగి అనుసంధానంలేని ఎస్‌సి ఆవాసాలను కలుపుతూ 446 రహదారులను రూ. 452 కోట్లతో నిర్మించడానికి అనుమతులు మంజూరైనవి. అదేవిధంగా 1,005 షెడ్యూల్డ్ కులాల ఆవాసాలలో రక్షిత మంచినీటి పథకానికి రూ. 226 కోట్లు మంజూరైనవి. ఈ బడ్జెట్‌లో మొత్తం ఎస్‌సి కాంపోనెంట్ కేటాయింపును 14% పెంచుతూ రూ.11,228 కోట్లకు ప్రతిపాదిస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

గిరిజన సంక్షేమం

29. బహుళప్రయోజన విధానం ద్వారా షెడ్యూల్ తెగ కుటుంబాలకు సాధికారం సిద్ధించాలనే లక్ష్యానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. 44,365 గిరిజన విద్యార్థులు 1వ తరగతి నుండి ఇంటర్‌మీడియట్ వరకు 184 గురుకులాలలో చదువుతున్నారు. విద్యానాణ్యతను మరింత మెరగుపరిచేందుకు ప్రభుత్వం 179 హాస్టళ్లను, 80 రెసిడెన్షియల్ స్కూల్స్‌గా, 30 ఆశ్రమ

పాఠశాలలుగా మార్చింది. 14,923 ఎస్‌టి విద్యార్థులు రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ విధానంలోకి వచ్చారు. రెసిడెన్సియల్ స్కూల్ భవనాల నిర్మాణానికి నేను బడ్జెట్ కేటాయింపును రూ.100 కోట్లనుండి 2018–19 సంవత్సర బడ్జెట్‌లో రూ. 250 కోట్లకు పెంపు ప్రతిపాదిస్తున్నాను. అదేవిదంగా గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్స్ కోసం ప్రస్తుత కేటాయింపు రూ.524 కోట్ల నుంచి రూ.670 కోట్లకు పెంపు ప్రతిపాదిస్తున్నాను. షెడ్యూల్డ్ తెగల ఆర్థిక సహాయానికి, నైపుణ్య పెంపు కార్యక్రమాలకు రూ. 262 కోట్లు ప్రతిపాదిస్తున్నాను.

30. గిరిజన ప్రాంతాలలో స్థిరమైన బ్రాడ్‌బాండ్ అనుసంధానం దొరకని కారణంగా, సామాజిక ఆర్థికాభివృద్ధికి ప్రామాణికమైన డిజిటల్ విప్లవం గిరిజన ప్రాంతాలకు చేరటంలేదు. 2018–19 సంవత్సరంలో అత్యాధునిక ట్రిపుల్ ప్లే సర్వీసులను గరిజన ప్రాంతాలలో అన్ని పంచాయితీలకు విస్తరించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఇందుకుగాను వయబులిటి గ్యాప్ సహాయంగా నేను రూ.90 కోట్లు ప్రతిపాదిస్తున్నాను.

31. నేను గిరిజనులకు పోషకాహారాన్ని సమకూర్చుటకు ఫుడ్ బాస్కెట్‌లను రూ.40 కోట్లతో ప్రతిపాదిస్తున్నాను. ఐటిడిఎలలో మార్కెటింగ్ మరియు స్టోరేజ్, మౌలిక సదుపాయాల కల్పన మరింత బలోపేతం చేయడానికి రూ.50 కోట్లు ప్రతిపాదిస్తున్నాను.

32. 2014–15 నుండి 2017–18 వరకు ఎస్‌టి ఉపపథకం క్రింద రూ.10.033 కోట్ల కేటాయింపు జరిగింది. గిరిజన నివాసాలలో మౌలిక అభివృద్ధికోసం ఎస్‌టి కాంపోనెంట్ క్రింద, ఒక నిర్ధిష్ట ప్రణాళిక ప్రకారం 1,057 అవాసాలలో రూ. 156 కోట్లతో రక్షిత త్రాగు నీటి కొరకు, పల్లె రహాదారుల అనుసంధానానికి 2,871 కిలోమీటర్ల మేర 1,534 రహదారుల పనులను రూ. 863 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టడమైంది. 2018–19 సంవత్సర ఎస్‌టి కాంపోనెంట్ క్రింద కేటాయింపును 18% పెంచుతూ రూ.3,528 కోట్ల రూపాయల నుండి రూ.4,176 కోట్ల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

అల్పసంఖ్యాక వర్గ సంక్షేమం

ప్రఖ్యాత ఆంగ్ల చరిత్రకారుడైన జాన్ డాల్బర్గ్–యాక్టన్ ఇలా అన్నారు.

"***The most certain test by which we judge whether a country is really free is the amount of security enjoyed by minorities***"

33. అల్పసంఖ్యాక వర్గాల ఉన్నతికీ, సంక్షేమానికీ మా ప్రభుత్వం శ్రద్ధ చూపుతుంది. ప్రస్తుత, కొత్త పథకాల ద్వారా ఆర్థిక కార్యకలాపాలలో, ఉద్యోగాలలో వారికి సమానమైన వాటా దక్కేలా చూస్తోంది. స్వయం ఉపాధికి, ఆర్థికంగా నిలదొక్కుకొనడానికి, సాంకేతిక శిక్షణ ద్వారా వారి నైపుణ్యం మెరుగుపరుచుకోడానికి మా ప్రభుత్వం అధిక ఋణాలను మంజూరుచేస్తుంది. విదేశీ విద్య పథకాలు అల్పవర్గాల విద్యార్థులకు, ఒక్కొక్క విద్యార్థికి రూ. 10లక్షలు చొప్పున ఆర్థిక సహాయం అందచేస్తోంది. 2018-19కి ఈ పథకం క్రింద కేటాయింపును రూ.5 కోట్ల నుండి రూ. 80 కోట్లకు పెంచుతూ ప్రతిపాదిస్తున్నాను. దుల్హన్ పథకానికి రూ. 60 కోట్ల నుండి రూ.80 కోట్లకు పెంచుతూ ప్రతిపాదిస్తున్నాను. ఇమామ్స్‌కు, మౌజమ్స్‌కు ప్రోత్సాహకాల కేటాయింపును మూడు రెట్లువృద్ధితో రూ.24కోట్ల నుండి రూ.75కోట్లకు పెంచి ప్రతిపాదిస్తున్నాను బ్యాంక్‌లతో అనుసంధానం చేస్తూ ఆదాయ వనరులు చేకూరే పథకాలకు బడ్జెట్ కేటాయింపును రూ.100కోట్ల నుండి రూ.150 కోట్లకు పెంచుతూ ప్రతిపాదిస్తున్నాను. క్రిస్టియన్ మైనారిటీల కేటాయింపును రెట్టింపు చేస్తూ రూ.35కోట్ల నుండి రూ.75 కోట్లు ప్రతిపాదిస్తున్నాను. మొత్తంగా అల్పవర్గాల సంక్షేమానికి బడ్జెట్ కేటాయింపును రూ.840కోట్ల నుండి రూ.1,102 కోట్లకు 31% పెంపును ప్రతిపాదిస్తున్నాను.

మహిళా, శిశు, వికలాంగులు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమం

డా|| బి. ఆర్. అంబేద్కర్ ఇలా అన్నారు.

"I measure the progress of a community by the degree of progress which women have achieved"

34. మహిళలు ప్రగతిలోను, అభివృద్ధిలోను, రక్షణలోను, మానవ హక్కుల పొందడంలోను, ఎటువంటి వివక్షకు గురికాకుండా వారి హక్కులను పరిరక్షించటానికి, వారి అక్కరలను తీర్చడానికి ప్రభుత్వం అన్ని చర్యలను తీసుకుంటుంది. మానవాభివృద్ధి సూచికల ప్రకారం మహిళల జీవనాన్ని పెంపొందించడానికి మేము కట్టుబడి ఉన్నాము. ఐసిడిఎస్, ఐసిపిఎస్, ఎస్ఎన్‌పి, ఎఎహెచ్, గిరి గోరు ముద్దలు, సబల వంటి పథకాలను మహిళా శిశు సంక్షేమానికై మా ప్రభుత్వం అమలుచేస్తోంది.

35. పోషకాహార లోపాన్ని సరిద్ధిటానికి ప్రభుత్వం అధిక శ్రద్ధ చూపుతుంది. పోషకాహార లోపంగల పిల్లలకు, తల్లులకు ప్రతేక పోషకాహార పథకానికి రూ.383కోట్లు ప్రతిపాదిస్తున్నాను. ఐఎంఆర్, ఎంఎంఆర్, సూచికల తగ్గుదల పరచడానికి అన్న అమృత హస్త పథకాన్ని 107 నుండి అన్ని 257 ఐసిడిఎస్ ప్రాజెక్టులను విస్తృతపరుస్తున్నాము. పోషకాహార పథకం అమలు ప్రస్తుత కేటాయింపును దాదాపుగా రెట్టింపు చేస్తూ రూ.523 కోట్ల నుండి రూ.1,016 కోట్ల పెంపుకు ప్రతిపాదిస్తున్నాను.

36. 11నుండి 18 ఏళ్ల, కౌమార దశలో బాలికలకు జీవన విధాన నైపుణ్యాలు, పోషకాహార, విద్య, వ్యక్తిగత పరిశుభ్రత ప్రధానమైన అంశాలు. ఈ అంశాలను సబల పథకం పరిపూర్ణ పద్ధతిలో చేపడుతుంది. ప్రస్తుతం, ఈ పథకం నాలుగు జిల్లాలలో అమలు చేయబడుతోంది. ఈ పథకాన్ని శ్రీకాకుళం, విజయనగరం, తూర్పుగోదావరి, ప్రకాశం, కర్నూలు, కడప జిల్లాలకు విస్తరిస్తున్నాము. ఈ పథకానికి నేను రూ.60 కోట్లు ప్రతిపాదిస్తున్నాను.

37. ఋతుస్రావ సమయంలో కౌమార వయసు బాలికలకు వారి తల్లి దండ్రులకు సంకోచం ఉంటుంది. ఈ సంకోచం సాధారణ కార్యకలాపాలకు, తరగతుల హాజరుకు, ఆటపాటలలో పాల్గోనడానికి అవరోధమవుతుంది. ఇది బాలికల చదువులో వెనుకబాటుతనానికి దారితీస్తుంది. ఈ ఇబ్బందులను అధిగమించడానికి, పరిశుభ్రతను ప్రొత్సహించేందుకు ఉన్నత పాఠశాలలు మరియు ఇంటర్మీడియట్ కళాశాలలోని కౌమార బాలికలకు శానిటరీ నాప్కిన్లు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమానికై నేను రూ.27 కోట్లు ప్రతిపాదిస్తున్నాను. అదేవిధంగా ఎస్‌హెచ్‌జి మహిళలకు మరియు ఇతర కౌమార బాలికలకు శానిటరీ నాప్కిన్లు అందించడానికై రూ.100 కోట్లు ప్రతిపాదిస్తున్నాను.

38. దివ్యాంగుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాము. వారికి ఇచ్చే ఉపకార వేతనాలు రెట్టింపు అయ్యాయి. ప్రభుత్వం, వెన్నెముక గాయాల చికిత్సా కేంద్రాన్ని, బధిరుల కోసం కళాశాలలను ఏర్పాటు చేయుచున్నది. కృత్రిమ అవయవాలు ఏర్పాటు చేసే కార్యక్రమానికి ఈ సంవత్సరం బడ్జెట్‌లో రూ. 13 కోట్ల నుండి రూ.35కోట్లకు పెంచుటకు ప్రతిపాదించడమైనది. అదేవిధంగా ఆర్థిక పునరావాసానికి, ప్రస్తుతం కేటాయింపు రూ. 9 కోట్లపై మూడు రెట్లుకన్నా ఎక్కువగా రూ.30 కోట్లు ప్రతిపాదించడమైనది. దివ్యాంగుల సంక్షేమానికి మొత్తం కేటాయింపులను 36%

వృద్ధితో రూ.121 కోట్లకు పెంచుతున్నాను. కుటుంబంలో ఉన్న అందరి దివ్యాంగులక ఎటువంటి సంఖ్యా పరిమితులులేకుండా పెన్షన్లు ఇవ్వడానికి ప్రతిపాదిస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

39. హిజ్రాలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వానికి అవగాహన ఉన్నది. వారిలో ఎక్కువ మంది యాచన ద్వారా తమ జీవనాన్ని సాగిస్తున్నారు. హిజ్రాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, వారు గౌరవప్రదమైన జీవనం సాగించటానికి ఒక విధానాన్ని రూపొందించాము. దీనికి మద్దతుగా రూ. 20 కోట్లు ప్రతిపాదిస్తున్నాను.

40. మహిళలు, శిశువులు, దివ్యాంగులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమశాఖకు ప్రస్తుతం కేటాయించిన రూ.1,773 కోట్లపై 70% పెంచుతూ రూ. 3,008 కోట్లు కేటాయింపు ప్రతిపాదించడమైనది.

యువజనాభ్యుదయం

స్వామి వివేకానంద సూక్తిని విన్నవిస్తున్నాను.

"***A brave, frank, clean-hearted, courageous and aspiring youth is the only foundation on which the future nation can be built***"

41. యువకుల శక్తియుక్తులను క్రమపద్ధతిలో నియంత్రిస్తూ వారిని నిర్మాణాత్మక కార్యకలాపాలలో పాల్గొనేటట్లు చేయడానికి, వారి సాధికారితకు, పురోగతికి, ప్రభుత్వం సన్‌రైజ్ ఆంధ్రప్రదేశ్ 2029 డాక్యుమెంట్‌కు అనుసంధానిస్తూ యువజన విధానాన్ని రూపొందిస్తోంది. దీనికి నేను రూ.1000 కోట్లు ప్రతిపాదిస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

అదనంగా యువజన సంక్షేమ పథకాలకు రూ.305 కోట్లు ప్రతిపాదిస్తున్నాను.

42. యువజనాభ్యుదయానికి గత కేటాయింపు రూ.778 కోట్ల పై 68% వృద్ధితో రూ.1,307 కోట్లు ప్రతిపాదిస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

క్రీడలు

43. క్రీడలద్వారా ఆరోగ్యవంతమైన జీవనశైలిని ఏర్పరుచుటకు సమగ్ర క్రీడావిధానం 2017-22 రూపకల్పన మన ముఖ్యమంత్రిగారి ప్రగాఢ ఆకాంక్ష. బాలబాలికలను, యువజనులను క్రీడలపై ఆసక్తికలిగించడానికి, ప్రజలు ఆరోగ్యంగా ఉండటానికి తద్వారా అన్ని విధాల రాష్ట్రంలో ఆనందపు సూచికలు పెంపొందించడానికి ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో క్రీడా వికాస కేంద్రాలను నిర్మిస్తున్నాము. శిక్షణా బిరాలు, పోటీలు మరియు ఫిజికల్ డైరెక్టర్లకు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లకు ఓరియంటేషన్ కోర్సులు నిర్వహించడానికి ప్రణాళికలు నిర్వహిస్తున్నాము. జాతీయ అంతర్జాతీయ టోర్నమెంట్‌లలో క్రీడాకారులు అత్యున్నత ప్రమాణాలు చూపడానికి, బాలబాలికలకు ఆరు ఆకాడమీలు, ప్రతి ఒక్క అకాడమీకి 150 మంది చొప్పున ఏర్పరిచాము. 13 జిల్లాల నుండి ఎంపికచేసిన 303 ప్రభుత్వ పాఠశాలల్లో స్పోర్ట్స్ ఎడాప్టెడెట్ స్కూల్ పోగ్రామ్‌ను ఏర్పాటు చేస్తున్నాము. పి.వి. సింధు, కిడాంబి శ్రీకాంత్, రాగాల వరుణ్, జ్యోతికశ్రీ, సంతోషి వంటి క్రీడాకారులు, వాలీబాల్, బాస్కెట్‌బాల్ జట్లు, రాష్ట్రానికి ఎనలేని కీర్తి ఆర్జించారు. శ్రీ అజయ్ కుమార్ రెడ్డి సారథ్యంలో భారత అంధుల క్రికెట్ జట్టు ప్రపంచ కప్‌ను సాధించింది.

44. ఫిజికల్ లిటరసీ కార్యక్రమాలకు రూ. 50 కోట్లు కేటాయిస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

45. రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి 2017-18 కేటాయింపు రూ.211 కోట్ల కంటే 42% అదనంగా రూ.300 కోట్లు ప్రతిపాదిస్తున్నాను.

గృహనిర్మాణం

46. 2022 నాటికి ప్రతి ఒక్కరికి పక్కాఇల్లు కట్టించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంకల్పిస్తోంది. ఫిబ్రవరి 23018 నాటికి 2,70,000 ఇల్లు పూర్తి అయ్యాయి. ప్రధాన మంత్రి అవాస్‌యోజన అనుసంధానంతో ఎన్‌టిఆర్ అర్బన్ హౌసింగ్ క్రింద 1,25,000 ఇల్లు నిర్మాణంలో ఉన్నాయి. మరో 4,50,000 ఇల్లు ఎన్‌టిఆర్ రూరల్ హౌసింగ్ క్రింద వివిధ దశలలో నిర్మాణంలో ఉన్నాయి.

47. ఎన్‌టిఆర్ గృహనిర్మాణ పథకానికి పూర్వం, పూర్తికాని 2,00,000 ఇళ్లకు, ప్రతి ఇంటికి అదనముగా రూ.25,000/- చొప్పున నిర్మాణం పూర్తి చేయడానికి ప్రభుత్వం మంజూరుచేసింది. ఇప్పటికి 31,602 ఇళ్లు పూర్తిచేయడమైనది.

48. 2022 నాటికి పట్టణ ప్రాంతాలలో ప్రతి బీదవానికి పక్కా ఇల్లు ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం 9,00,000 ఇళ్లును నిర్మిస్తుంది.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

దీనికిగాను ఎపిటిడ్‌కొ సంస్థకు ఋణాలు తీర్చడానికి రూ.1,000 కోట్లు గ్రాంట్ ప్రతిపాదించడమైనది.

49. అవసరం ఉండి అర్హులైన ప్రతీవారికి ఇళ్లస్థలాలు ఇవ్వడానికి ప్రభుత్వం దృఢనిశ్చయంతో ఉంది. ఇందుకుగాను నేను రూ.575 కోట్లు ప్రతిపాదిస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

50. గత సంవత్సరం కేటాయించిన రూ.1,452 కోట్లకు మూడురెట్లుపైగా రూ.4,752 కోట్లను ప్రతిపాదిస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

పేదరిక నిర్మూలన

51. గ్రామీణ ప్రాంతాలలో పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం సెర్ప్ ద్వారా వివిధ కార్యక్రమాలను అమలు చేస్తుంది. ఉన్నతి, ఎస్‌హెచ్‌జి-బ్యాంకు లింకేజ్, చంద్రన్న చేయూత-ఎస్‌హెచ్‌జిలకు వడ్డీ రాయితీ, స్త్రీ నిధి, ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు, చంద్రన్న బీమా, ఎపిఆర్ఐజిపి, ఎన్ఆర్ఎల్ఎం, మొదలైనవి ఈ పథకాలలో ఉన్నాయి. 87 లక్షలు గ్రామీణ, పట్టణ మహిళలను, సెల్ఫ్‌హెల్ప్ గ్రూపులలో సంఘటితపరచి, సామాజిక సంస్థలను బలోపేతం చేయడం జరిగింది. రాష్ట్రమంతటా 3,50,000 సాధికార మిత్రలను, ప్రతిసాధికార మిత్రకు 35 కుటుంబాల చొప్పున ఏర్పరచి వారి ద్వారా ప్రభుత్వ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించడం మరొక వినూత్న పథకం.

52. ఎన్‌టిఆర్ పెన్షన్ పథకం క్రింద, రూ.5 వేల కోట్లు, పట్టణ గ్రామీణ ప్రాంతాలలో ఎస్‌హెచ్‌జి మహిళలకు వడ్డీలేని ఋణాలు పథకం క్రింద రూ.1,463 కోట్లు, ఎస్‌హెచ్‌జి మహిళలకు క్యాపిటల్ ఇనఫ్యూజన్ క్రింద రూ.1,700 కోట్లు, స్త్రీ నిధికి రూ.100 కోట్లు కేటాయింపును ప్రతిపాదిస్తున్నారు.

53. ప్రస్తుతం ఉన్న వ్యవస్థలను బలోపేతం చేయడానికి, కొత్త వ్యవస్థలను ప్రోత్సహించడానికి ఎస్ఆర్ఎల్ఎం క్రింద స్టార్ట్-అప్ విలేజ్ ప్రోగ్రాం ఉపకార్యక్రమాన్ని అమలు చేస్తున్నాము. ఇప్పటివరకు రూ.9.15 కోట్ల ఆర్థిక సహాయంతో 2,398 మంది ఎస్‌హెచ్‌జి వ్యవస్థాపకులు శిక్షణ పొందారు.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

ఆరోగ్య సంరక్షణ

54. మా ప్రభుత్వం సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ సాధించడానికి కట్టుబడి ఉంది. నాణ్యతతో కూడిన మెరుగైన సేవలు అందించడానికి పిపిపి విధానంలో ఆరోగ్య సేవలను అందచేస్తున్నాము. సాంకేతిక సూచనలను అందించేందుకు సాంకేతికి సంస్థలను నియమించడమయింది. ఈ విధానం క్రింద అంధించే సేవలలో తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్, ఎన్‌టిఆర్ వైద్య పరీక్ష, ఉచితి డయాగ్నస్టిక్ లేబొరేటరీ సేవలు, టెలిరేడియాలజి ఎక్స్‌రే సేవలు, యంఆర్ఐ, సిటి స్కాన్, సేవలు, ఎన్‌టిఆర్ బేబీకిట్, ఉచిత డయాలసిస్, చంద్రన్న సంచార చికిత్స, ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలు, ముఖ్యమంత్రి ఇ-కంటి కేంద్రం, బయోమెడికల్ ఎక్విప్‌మెంట్ మెయింటెనెన్స్ సర్వీసు, ఆసుపత్రి పారిశుధ్యం, సెక్యూరిటీ, చీడలు, ఎలుకలు నియంత్రణ, పిహెచ్‌సి పారిశుధ్య సేవలు, ఆసుపత్రి లినెన్ మరియు లాండ్రి సేవలు, మహాప్రస్థానం ఉచిత మందులు వంటివి ఉన్నాయి.

55. శ్రీకాకుళం జిల్లా ఉద్దానం గ్రామంలో అధికంగా సంభవించిన మూత్రపిండాల వ్యాధులు ప్రభుత్వాన్ని కలవరపరుస్తున్నాయి. బాధితులకు సత్వరం ఉపశమనం కలగచేయడానికి 14 డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిశ్చయించింది.

56. మొత్తం మీద ఆరోగ్య రంగానికి 2017-18లో కేటాయించిన రూ.7,020 కోట్ల కేటాయింపుపై 21% అదనంగా రూ.8,463 కోట్లు ప్రతిపాదిస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

మానవ వనరుల అభివృద్ధి

57. ఆంధ్రప్రదేశ్‌ను ఎడ్యుకేషన్, నాలెడ్జి హబ్‌గా తీర్చిదిద్దడానికి నాలెడ్జిమిషన్‌ను ప్రారంభిస్తున్నాము. బాలికలకు సైకిళ్ళు ఇవ్వడం, పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లేందుకు సదుపాయం

కలుగచేయడంకాక సాధికారికతను కూడా కలుగజేస్తుంది. ఇది స్వేచ్ఛాభావాన్ని, బాలికలలో వారి స్వశక్తిపై ధైర్యం కూడా కలుగజేస్తుంది. బడికొస్తా కార్యక్రమాన్ని తొమ్మిదవ తరగతి బాలికలకే కాక ఎనిమిదవ తరగతి బాలికలకు 2018-19 విద్యా సంవత్సరం నుంచి వర్తింపచేస్తూ ఈ పథకానికి రూ.160 కోట్లు కేటాయింపు ప్రతిపాదిస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

58. డిజిటల్ తరగతి గదులు కొత్త తరహా బోధనా విధానం, డిజిటల్ సాంకేతికి విధానంతో పల్లెలకు గుణాత్మకమైన విద్య లభిస్తుంది. డిజిటల్ తరగతి గదులు పథకానికి రూ.117 కోట్లు ప్రతిపాదిస్తున్నాను.

59. పాఠశాలలో పారిశుద్ధ్యంలేని మరుగుదొడ్లు ప్రభుత్వానికి దీర్ఘకాలికంగా నెలకొన్న సమస్య. ఇది విద్యార్థుల ఆరోగ్యం, బాలికల హాజరుపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. మొట్టమొదటిసారిగా పాఠశాలలో పారశుద్ధ్య మరుగుదొడ్లను నిర్వహించడానికి నేను రూ.100 కోట్లు కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

60. మోడల్ పాఠశాలలను భారత ప్రభుత్వం ప్రవేశపెట్టింది. 2015-16 విద్యా సంవత్సరంలో వాటిని నిలిపివేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ పాఠశాలలను నడపటానికి కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని కోరుతుంది. వారి దగ్గరినుంచి స్పందనకు లోబడి రూ.377 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

61. మధ్యాహ్నం భోజన పథకంలో పోషకాహార విలువలు పెంచడానికి వారానికి 3 కోడిగ్రుడ్లకు బదులుగా 5 కోడిగ్రుడ్లను సమకూరుస్తాము.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

ఇందుకుగాను రూ.266 కోట్లు ఖర్చు అవుతుంది. పోషకాహార భోజన పథకాన్ని ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రభుత్వం వర్తింపుచేయనున్నది. ఈ పథకానికి రూ.23 కోట్ల రూపాయలు కేటాయింపు ప్రతిపాదిస్తున్నాను.

62. సెంకడరీ విద్యకు 2017-18 సంవత్సరంలో కేటాయించిన రూ.17,952 కోట్ల రూపాయలకు అదనంగా 20% రూ.21,612 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

63. భావప్రకటన లోపం యువకుల ఉద్యోగావకాశాలకు అవరోధం అవుతుంది. ఉద్యోగావకాశాలను మెరుగుపర్చడానికి డిగ్రీ కళాశాలలో ఆంగ్ల ప్రయోగశాలలను ఏర్పరచే యోచన ఉంది. అంతేకాక, డిగ్రీ కళాశాలల మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే దిశలో కొత్త భవనాలను నిర్మించటం, ప్రయోగశాలలను ఆధునీకరించటం, గ్రంథాలయాలలో క్రొత్త పుస్తకానలను చేర్చడం వంటి కార్యక్రమాలు చేపట్టడానికి ప్రభుత్వం పట్టుదలతో ఉంది.

64. కొత్త విశ్వవిద్యాలయాలన్నింటికీ మౌలిక సదుపాయాలను కలిగించడానికి ప్రభుత్వం నిశ్చయించింది. ప్రతి విశ్వవిద్యాలయానికి రూ.40 కోట్ల చొప్పున రాజమండ్రి, ఆది కవి నన్నయ్య విశ్వవిద్యాలయానికి, శ్రీకాకుళం డా.బి.ఆర్.అంబేడ్కర్ విశ్వవిద్యాలయానికి, కర్నూలు రాయలసీమ విశ్వవిద్యాలయానికి, ఉర్దూ విశ్వవిద్యాలయానికి, కడప యోగివేమన విశ్వవిద్యాలయానికి, నెల్లూరు విక్రమ సింహపురి విశ్వవిద్యాలయానికి మౌలిక సదుపాయాలను ప్రతిపాదిస్తున్నాను. తిరుపతి, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయానికి, విద్యార్థినుల హాస్టల్ సౌకర్యం ఏర్పరచటానికి రూ.20 కోట్లు ప్రతిపాదిస్తున్నాను. కొంతకాలంగా నడుస్తూ నిలదొక్కుకున్న విశ్వవిద్యాలయాలు ఆర్థిక స్వయంసమృద్ధిని సాధించాలని ప్రభుత్వం ఆశిస్తుంది.

65. పాలిటెక్నిక్ కళాశాలలో మౌలిక సదుపాయాలను, ప్రయోగశాల సదుపాయాలను మెరుగుపరుచుకోవడానికి 2017-18లో ఉన్న రూ.20 కోట్ల కేటాయింపును దాదాపు ఎనిమిది రెట్లు పెంచుతూ రూ.158 కోట్లు ప్రతిపాదిస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

66. ఉన్నత విద్యాశాఖకు మొత్తం రూ.2,835 కోట్ల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

ఉద్యోగము, శిక్షణ

67. త్వరితగతి పారిశ్రామికాభివృద్ధి, వేగవంతమైన పారిశ్రామికీరకణకు ప్రాథమిక సాంకేతిక విజ్ఞానం, నైపుణ్యంతో కూడిన మానవ వనరులు అవసరమౌవుతాయి. ఆ అవసరాలను

పాలిటెక్నిక్, ఐటిఐలు తీరుస్తాయి. ప్రభుత్వం సాంకేతిక సంస్థల స్థితిగతులను మెరుగుపరడంపై దృష్టిసారిస్తోంది. పాలిటెక్నిక్ కళాశాలలను, ఐటిఐ ప్రయోగశాలలను ఆధునీకరిస్తున్నాము. ఐటిఐలను నిర్మించడానికి, ప్రయోగశాలలను ఆధునీకరించడానికి 2017-18లో రూ.28 కోట్ల కేటాయింపును ఆరు రెట్లకంటే ఎక్కువగా పెంచుతూ రూ.176 కోట్లు ప్రతిపాదిస్తున్నాను.

68. 2017 అక్టోబరు 2వ తారీకు నుండి ఇతర పథకాలతో కూర్చి చంద్రన్న బీమా పథకాన్ని అమలు చేస్తున్నాము. ఈ పథకం క్రింద లాభాలేవంటే ప్రమాదాలలో మరణం లేదా శాశ్వత అంగవైకల్యం కలిగితే శ్రామికులకు రూ.5 లక్షల బీమా, 18-50 సంవత్సరాల మధ్య శ్రామికులకు సహజమరణం సంభవిస్తే రూ.2 లక్షలు, 51-60 వయస్సులో శ్రామికులు మరణిస్తే రూ.30 వేల రూపాయలు, శాశ్వత పాక్షిక అంగవైకల్యానికి రూ.2.5 లక్షలు, రాష్ట్రంలో ఉన్న 2.46 కోట్ల అసంఘటిత శ్రామికులకు లభిస్తుంది. ఇంతేకాక తొమ్మిది, పది, ఇంటర్‌మీడియట్, ఐటిఐలలో చదివే శ్రామికుల పిల్లలకు ఒక్కొక్కరికీ రూ.1,200 రూపాయల చొప్పున స్కాలర్‌షిప్‌ను ఇద్దరు పిల్లల వరకు ఇస్తున్నాము. ఇప్పటివరకు 29,038 అసంఘటిత శ్రామికులకు రూ.392 కోట్ల చెల్లించడమైనది. ఈ పథకానికి నేను రూ.140 కొట్లు ప్రతిపాదిస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

నైపుణ్యాభివృద్ధి

69. విద్యార్థుల, నిరుద్యోగ యువత ప్రయోజనం కోసం, నైపుణ్య శిక్షణ ఉద్యోగ ప్రయత్నాలను సులభతరం చేసే కార్యక్రమాలను పెద్ద స్థాయిలో చేపట్టుతున్నాము. 2018-19 సంవత్సరంలో 1 మిలియన్ లబ్ధిదారులకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు విస్తరింపచేసే యోచనవుంది. రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందిన సాంఘిక సంక్షేమ, గిరిజన పాఠశాలలో డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలో ఉపాధికల్పించే నైపుణ్యాలను, సాంకేతిక పరిజ్ఞానంలో శిక్షణ ఇచ్చి, వారిని ఉద్యోగానికి సంసిద్ధులను చేయడానికి 1000 నైపుణ్య శిక్షణా కేంద్రాలు ప్రారంభంకానున్నాయి. జర్మన్ దేశపు కంపెనీ అయిన ప్రధాన సిమెన్స్ భాగస్వామ్యంతో లక్ష విద్యార్థులకు సంబంధిత కోర్సులలో శిక్షణ ఇవ్వడానికి 34 సాంకేతిక నైపుణ్య సంస్థలు, 6 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కార్యక్రమాలను ప్రారంభించాయి. నైపుణ్యాభివృద్ధి శాఖకు రూ.300 కోట్లు కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

పర్యావరణం అడవులు

గురుదేవ్ రవీంద్రనాథ్‌ఠాగూర్ పర్యావరణ ప్రాముఖ్యాన్ని గురించి చెప్పిన వాక్యాలను నేను ఉదహరిస్తున్నాను.

"The one who plants trees, knowing that he will never sit in their shade, has started to understand the meaning of life"

70. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 2,141 చదరపు మీటర్ల చెట్లతో, అడవులతో గరిష్టంగా నింపి, దేశంలోనే మొదటిస్థానంలో నిలిచిందని తెలియచేయడానికి నేను సంతోషిస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

ఇది గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో హరితాంధ్రప్రదేశ్ స్ఫూర్తితో అడవుల సంరక్షణ కార్యప్రణాళికను ఏర్పరచుకుని, సమర్థవంతంగా అమలు చేయడం వలన సాధ్యపడింది. పర్యావరణ అటవీశాఖకు ప్రస్తుతం కేటాయించిన రూ.364 కోట్ల రూపాయలకు 44% అదనంగా అనగా రూ.524 కోట్లు కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

శీతోష్ణస్థితి స్థితిస్థాపకంగా వ్యవసాయం

71. వ్యవసాయ రంగంలో ముఖ్య సమస్యలను పరిశీలించి వాటిన అధిగమించడానికి తగు సూచనలు చేస్తూ వ్యవసాయాన్ని లాభసాటి వ్యాపకంగా మార్చడానికి ప్రైమరీ సెక్టార్ మిషన్‌ను ఏర్పరచడమైనది. ఉత్పాదకతను పెంచడానికి ప్రాథమికంగా దృష్టిసారిస్తూ చేపట్టిన ప్రాథమిక కార్యక్రమాలు మంచి ఫలితాలను చూపుతూ పూర్తి స్థాయికి చేరుకోనున్నాయి.

72. 2017-18 మొదటి అర్థసంవత్సరంలో 17.44% వ్యవసాయ వృద్ధిరేటు నమోదు కాగా, 2016-17 సంవత్సరానికి ఇది 3.69% మాత్రమే గోదావరి డెల్టా ప్రాంతాలకు మరియు పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టా ప్రాంతాలకు ముందుగానే కాలువ నీరు వదలడం వలన, తొందరగా నూర్పులు చేపట్టడమే కాకుండా అధిక వరిపంటను పండించడమే కాక తద్వారా 70,000 హెక్టార్లలో అదనంగా పప్పు ధాన్యాలను పండించే అవకాశం కలిగింది.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

73. సమగ్ర, దీర్ఘకాలిక సంక్షేమ అభివృద్ధిని సాధించుటకు ప్రతికూల వాతావరణ ప్రభావాల నుండి రక్షించుటకై ప్రభుత్వం జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ ద్వారా రైతులను ప్రోత్సహిస్తుంది. 2017-18 ఆర్థిక సంవత్సరంలో 401 క్లస్టర్లు, 334 మండలాలలో, 972 గ్రామాలలో విస్తరించి 1.59 లక్షల రైతులకు 66 వేల హెక్టార్లలో విస్తరించింది.

74. 2017 ఆంధ్రప్రదేశ్ అగ్రిటెక్ సమావేశం నవంబర్ 2017లో జరిగింది. రాష్ట్రంలో వ్యవసాయం విస్తరణకై ప్రపంచ నాయకులు, వ్యాపారవేత్తలు, స్టార్టప్ స్థాపకులు, ప్రముఖ విధాన రూపకర్తలు, సాంకేతిక నిపుణులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. నేల స్వభావాన్ని తెలుసుకోవడానికి నేలను క్రమబద్ధంగా ఉపయోగించుకోవడానికి ప్రభుత్వం బిల్ అండ్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ అనే సంస్థతో వినూత్న సాంకేతికను అందిపుచ్చుకోడానికి పనిచేస్తోంది. డిజిటల్ విధానంలో నేలను మ్యాపింగ్ చేయుటకు మరియు ఇతర ఆవిష్కరణలకు రూ.30 కోట్ల రూపాయలను ప్రతిపాదిస్తున్నాను.

75. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమును ప్రపంచ విత్తన బాండాగారముగా వృద్ధిచేసేందుకు, రాష్ట్రంలో ప్రతి వ్యవసాయదారునికి తక్కువ వ్యయంతో నాణ్యమైన విత్తనములను అందించుటకు, యూఎస్ఏలోని ఐయోవా స్టేట్ విశ్వవిద్యాలయంతో కలిసి కర్నూలు జిల్లా తంగడెంచా వ్యవసాయ క్షేత్రంలో మెగాసీడ్ ప్రాజెక్టను ప్రారంభించడం జరిగింది. దీనికై రూ.100 కోట్ల రూపాయలను ప్రతిపాదించడమైనది.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

76. 12 లక్షల హెక్టారులలో లోపాలను సరిదిద్దుటకై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మొదటిసారిగా 100% సబ్సిడీతో సూక్ష్మపోషకాలను పంపిణీ చేయడం జరిగింది. వ్యవసాయ యాంత్రికరణకై రూ.250 కోట్లు ప్రదిపాదించడమైనది. ప్రభుత్వానికి ఋణమాఫీ ఎడల ఉన్న నిబద్ధతకనుగుణంగా 2018-19 సంవత్సరానికిగాను వ్యవసాయ ఋణమాఫీకి రూ.4,100 కోట్లు ప్రతిపాదించడమైనది.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

అంతేకాక, రైతులకు వారి పంటలకు సముచిత ధరలు అందజేయడానికి ప్రభుత్వం మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ ఏర్పాటు చేయడానికి యోచిస్తోంది.

77. గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టిలో ఉద్యానవన పంటల విస్తీర్ణంకై ప్రస్తుతం ఉన్న 40 లక్షల ఎకరాలను 100 లక్షల ఎకరాలకు విస్తరించవలసిఉంది. రాబోయే 5 సంవత్సరాల కాలవ్యవధిలో సూక్ష్మ సేద్యం ద్వారా, సంతృప్తికరమైన పద్ధతులలో మిగిలిన ప్రాంతం కవర్ చేయబడుతుంది. ప్రాథమిక రంగంలో మంచి మార్కెట్ అనుసంధానంనకు మరియు గొలుసుకట్టు అభివృద్ధికి 1 మిలియన్ రైతులను 1 వేయి ఎఫ్‌పిఓలుగా సంఘటితం చేయబడును. ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ సేద్య ప్రాజెక్టుకై రూ.1,102 కోట్ల రూపాయలను సబ్సిడీ పెంచడం ద్వారా 49% వృద్ధితో ప్రతిపాదించడమైనది.

78. పట్టు పెంపకం రంగంలో నేడున్న పథకాలతోపాటు, నూలు మద్దతు ధరకై ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన రూ.3 కోట్లకు బదులుగా పట్టు పనివార్లకు రూ.42 కోట్లు 2018-19 సంవత్సరంకుగాను ప్రతిపాదించడమైనది.

79. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన రూ.7,342 కోట్లను 37% వృద్ధిపరిచి రూ. 10,097 కోట్లు వ్యవసాయ మార్కెటింగ్, సహకార, ఉద్యాన మరియు పట్టు పెంపకం విభాగాలకు 2018-19 సంవత్సరానికి ప్రతిపాదించడమైనది. గౌరవ వ్యకసాయ శాఖామాత్యులు వ్యవసాయ బడ్జెట్‌ను సవివివరంగా ప్రతిపాదిస్తారు.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

పశుసంవర్ధక పాడిపరిశ్రమ మరియు మత్స్యశాఖ

80. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఈ రంగం 9% కంటే ఎక్కువ దోహదం చేస్తుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పాలు, మాంసం, గ్రుడ్లు ఉత్పత్తులలో జాతీయ వృద్ధిరేటు 2.05% ఉన్నప్పటికీ, దేశంలోనే మొదటి మూడు స్థానాలలో ఒకటిగా 2022 సంవత్సరానికి తీసుకురావడానికై, ఈ రంగం 13.68% వృద్ధి నమోదుచేయబడింది. రాష్ట్ర ప్రభుత్వం సంచార పశువైద్యశాలలను ప్రారంభించింది. వర్షాభావం వలన పశుగ్రాసం పూర్తిగా లభించనప్పటికీ, ప్రభుత్వం 10 లక్షల క్వింటాళ్ల మరియు 5 లక్షల క్వింటాళ్ల పశుగ్రాస బ్యాంకుల రూపకల్పన చేయడం వలన ఈ కొరతలను అధిగమించగలిగాము. వ్యవస్థాపకుల సహకారంతో భారీ పశుగ్రాస క్షేత్రాల నిర్వహణ చేపట్టాలని

ప్రభుత్వం యొక్క ప్రతిపాదన. 2017-18 సంవత్సరంలో రూ.58 కోట్లు కేటాయించినప్పటికీ నేను 2018-19 సంవత్సరానికి పశువైద్యశాలలకు మరియు చికిత్సాకేంద్రాలకు రూ.111 కోట్లు ప్రతిపాదిస్తున్నాను. క్షేత్రస్థాయి పశు సంవర్థక సంస్థల మౌళిక సదుపాయాల అభివృద్ధికై 2017-18 లో ఉన్న రూ.25 కోట్లను 2018-19 సంవత్సరంలో రూ.75 కోట్లుగా ప్రతిపాదిస్తున్నాను.

81. 10 లక్షల జంతువులను బీమా చేయుటకై రూ.50 కోట్ల రూపాయలతో కొత్తస్కీమ్‌ని ప్రారంభించుటకు ప్రతిపాదిస్తున్నాను. దీనితో 3 లక్షలమంది రైతులు ప్రయోజనం పొందుతారు.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

82. మన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో చేపల పెంపకం రంగం ఎంతో వృద్ధిలో ఉండటమే కాకుండా ఈ రంగంలో ఉద్యోగ అవకాశాలు కూడా మెండుగా ఉండటం ఒక ప్రధానమైన విషయం. జాతీయ వృద్ధిరేటును 13.8% పోలిస్తే మన రాష్ట్ర వృద్ధిరేటు 42.73% ముందజలో ఉంది. ఈ అభివృద్ధికి ముఖ్య కారణం సముద్ర చేపలు, ఉప్పునీటి రొయ్యల ఉత్పత్తి అధికంగా ఉండటం. చంద్రన్న ఆక్వారైతు క్షేత్రాల పథకం క్రింద ఈ రంగంలో అత్యధిక వృద్ధిరేటును సాధించడానికి వ్యవసాయ ఆధారిత చెరువులలో ఆధునిక టెక్నాలజిని ఉపయోగించటం జరుగుతుంది.

83. పశుసంవర్ధక, పాడిపరిశ్రమ మరియు మత్స్యశాఖకు 2017-18 సంవత్సర కేటాయింపు రూ.1,394 కోట్లుపై 25% పెంపుతో రూ.1,743 కోట్ల కేటాయింపును నేను ప్రతిపాదిస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

జలవనరుల శాఖ

84. మా ప్రభుత్వం నీరు చెట్టు కార్యక్రమంలో భాగంగా చక్కటి నీటి నిర్వాహణ పద్ధతులు అవలపభించడం ద్వారా మన రాష్ట్రాన్ని కరువు నిర్మూలన ప్రాంతంగా తీర్చి దిద్దుటకు, అన్ని ప్రయత్నాలను చేస్తోంది.

85. పోలవరం ప్రాజెక్టు నిర్మాణపు పనులు రాష్ట్రంలో వేగవంతంగా జరుగుతున్నాయి. ఈ ప్రాజెక్టును త్వరితగతిలో పూర్తిచేయడానికి మరియు వీటి ఫలాలను రాష్ట్ర ప్రజలకు వేగంగా అందించడానికి

రాష్ట్ర ప్రభుత్వం దృఢనిశ్చయంతో ఉంది. దీనికై, నేను 2018–19 సంవత్సరానికి రూ.9,000 కోట్ల ప్రతిపాదిస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

86. చురుకుగా నడుస్తున్న మహేంద్ర తనయ, వంశధార, తోటపల్లి, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, పురుషోత్తం పట్నం ఎత్తిపోతల పథకం, గోదావరి డెల్టా (ఏలేరుతో కలిపి) ఆధునీకరణ, చింతలపూడి ఎత్తిపోతల పథకం, కృష్ణా డెల్టా ఆధునీకరణ, పట్టిసీమను అత్యధిక స్థాయిలో ఉపయోగించుకోగలగడం, నాగార్జునసాగర్ ఆధునీకరణ, వెలుగొండ ప్రాజెక్టు, సంగం ఆనకట్ట, నెల్లూరు ఆనకట్ట, సోమశిల ప్రాజెక్టు, సోమశిల స్వర్ణముఖి లింక్ కాల్వ, తెలుగు గంగ ప్రాజెక్టు, జిఎన్ఎస్ఎస్ మరియు దాని అనుబంధ పనులు, హెచ్ఎన్ఎస్ఎస్ మరియు దాని అనుబంధ పనులు - వీటినన్నింటిని త్వరితగతిన పూర్తిచేయాలని మా ప్రభుత్వం భావిస్తుంది. ఏపిఎస్ఐడిసి ద్వారా అమలు చేయబడుతున్న అన్ని ఎత్తిపోతల సాగునీటి పథకాలను పూర్తి చేయుటకు మా ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇస్తుంది. ఆంధ్రప్రదేశ్ నీటి భద్రతపై దీర్ఘ ప్రణాళికతో రాష్ట్రంలోని ఐదు ప్రధాన నదులైన వంశధార, నాగావళి, గోదావరి, కృష్ణా, పెన్నాలను అనుసంధానం చేస్తూ ఒక మహాసంగమంను రూపొందించటానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పిస్తుంది.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

87. ఈ రంగానికై 2018-19 సంవత్సరానికిగాను 2017-18 సంవత్సరంతో పోలిస్తే (రూ.12,770) 33% వృద్ధి రేటుతో అత్యధికంగా రూ. 16,978 కోట్లను ప్రతిపాదిస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

ఆహార భద్రత

88. ఆహార భద్రతలో అత్యున్నత లక్ష్యాలను సాధించుటలో రాష్ట్ర ప్రభుత్వం జాతీయ ఆహార భద్రతా చట్టం క్రింద 268 లక్షల పరిమితి దాటడమేకాక మరొక 134 లక్షల యూనిట్ల కవరేజ్‌లు సాధించగలిగింది. 2018 జనవరిలో నిర్వహించిన ఐదవ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా 2,36,000 కొత్త తెలుపు రేషన్ కార్డులను జారీచేయడమైనది. చంద్రన్న కానుక అను పేరుతో సంక్రాంతి, క్రిస్టమస్, రంజాన్ పండుగలలో అర్హులైనవారికి ఉచిత బహుమతి ప్యాక్‌లను ఇవ్వడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు 2017 డిసెంబరు నెలలో

విలేజ్ మాల్ పథకం ప్రారంభించారు. మొదటి దశగా 6500 చౌకదుకాణాలను విలేజ్ మాల్స్ స్థాయికి పెంపొందించడం జరుగుతుంది. తద్వారా నాణ్యమైన ఎఫ్ఎంసిజి ఉత్పత్తులు మరియు ప్రధాన ఆహార దినుసులను మార్కెట్ ధర కంటే తక్కువ ధరలకు అందుబాటులోనికి తీసుకురావడం జరుగుతుంది.

89. నిత్యావసర వస్తువుల స్థిరీకరించుటకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇందుకుగాను పౌరసరఫరాల కార్పొరేషన్‌కు అదనపు కేటాయింపులను ప్రతిపాదిస్తున్నాను.

90. గౌరవ ముఖ్యమంత్రిగారిచే గిరిజన ఎల్‌పిజి ప్యాకేజ్‌ను గిరిజన ప్రాంతాలలో ఉన్న పేద మహిళలకై ప్రారంభించడమైంది. ఈ ప్యాకేజ్ భాగంగా రూ.2,480 విలువగల 5 కిలోల ఎల్‌పిజి సిలెండరు కనెక్షను, ఐఎస్ఐ ప్రామాణ్యతగల స్టవ్, రెగ్యులేటర్, పాస్ పుస్తకము, ఒక పైపు మొదలగునవి ఉచితంగా ఇవ్వబడును. ఇప్పటివరకు 61,444 గిరిజన కుటుంబాలకు లబ్ధిచేకూరింది. నేను ఈ రంగానికై రూ. 3,495 కోట్లు కేటాయిస్తున్నాను.

గ్రామీణాభివృద్ధి

91. రాష్ట్రంలో ఉన్న 56,735 కిలోమీటర్ల అంతర్గత రహదారులలో, 30,546 కిలోమీటర్లు ఇప్పటికే సిమెంట్ పేవ్‌మెంట్ చేయబడ్డాయి. వాడవాడల్లో చంద్రన్న బాట అనే ప్రధాన కార్యక్రమాన్ని చేపట్టడం ద్వారా మా ప్రభుత్వం సిమెంట్ రోడ్లు పూర్తి స్థాయిలో వేయుటకై సంకల్పించింది. 2017-18 సంవత్సరంలో 5,102 కిలోమీటర్ల నిడివిగల అంతర్గత రహదారులను సిమెంట్ పేవ్‌మెంట్ ద్వారా వేయడం జరిగింది.

92. ఎన్‌టిఆర్ సుజల స్రవంతి పథకం క్రింద 103 క్లస్టర్లలో 8000 నివాస యోగ్యాలను కమ్యూనిటీ ట్రీట్‌మెంట్ ప్లాంట్స్ ద్వారా సురక్షిత మంచినీటి సదుపాయాలను ఏర్పాటు చేయడమైంది. అన్ని కుటుంబాలకు కుళాయి సదుపాయం (70 ఎల్‌పిసిడి) కల్పించాలని మా ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో ఉన్న మంచినీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించుటకై ఆంధ్రప్రదేశ్ త్రాగునీటి సరఫరా కార్పొరేషన్ ఏర్పాటు చేయడమైంది. రూ. 22,000 కోట్ల రూపాయాల త్రాగునీటి ప్రాజెక్టు ప్రతిపాదనులు బ్యాంకు ఋణాల ద్వారా మరియు యాన్యుటీ మోడ్స్ ద్వారా ప్రతిపాదించడమైనది. ఎన్‌టిఆర్ సుజల స్రవంతి పథకానికి రూ. 150 కోట్లు కేటాయించడమైనది.

93. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలో లభ్యమయ్యే భూగర్భజలాల వినియోగంతో వ్యవసాయాభివృద్ధిని సాధించుటకై ఎన్‌టిఆర్ జలశ్రీ పథకం క్రింద రూ. 100 కోట్ల రూపాయల వ్యయంతో ప్రభుత్వం 25,000 బోరుబావులను త్రవ్వించుటకై ప్రతిపాదిస్తోంది. ఎన్‌టిఆర్ జలశ్రీ పథకానికి 2017-18లో రూ. 55 కోట్లు కేటాయించడమైనది. దీనికి ఈ బడ్జెట్‌లో రూ. 200 కోట్లు ప్రతిపాదిస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

94. స్వచ్ఛ ఆంధ్ర మిషన్ క్రింద గ్రామీణ ప్రాంతాలలో 71.03 లక్షల కుటుంబాలలో 60.86 లక్షల కుటుంబాలు అనగా 86% ఐహెచ్‌హెచ్‌ఎల్ సదుపాయాలను కలుగచేయడమైంది. రాష్ట్రంలోని 12,854 గ్రామ పంచాయితీలలో 6,311 గ్రామపంచాయితీలు బహిరంగ మల విసర్జన రహిత గ్రామపంచాయితీలుగా ఎంపిక చేయడమైంది. అలాగే మొత్తం 13 జిల్లాలలో 6 జిల్లాలు అనగా పశ్చిమ గోదావరి, నెల్లూరు, కృష్ణా, తూర్పు గోదావరి, ప్రకాశం, గుంటూరు జిల్లాలను కూడా బహిరంగ మల విసర్జన రహిత జిల్లాలుగా ఎంపిక చేయడమైనది. మిగిలిన జిల్లాలు 2018 మార్చి 31 తేదీలోగా బహిరంగ మల విసర్జన రహిత జిల్లాలుగా నిర్ణయించడమగును. ఎంజిఎన్‌ఆర్ఇజిఎ పథకం క్రింద ఒక్కొక్క ఇంటికి ఒక్కొక్క మరుగుదొడ్డి నిర్మాణానికై అదనపు సహాయం నిమిత్తం రూ. 100 కోట్ల రూపాయలను ప్రతిపాదిస్తున్నాను. 2017-18 సంవత్సరంలో రూ. 515 కోట్లు స్వచ్ఛాంధ్ర పథకం క్రింద కేటాయించగా 2018-19 సంవత్సరానికిగాను రూ. 1,450 కోట్ల రూపాయలను ప్రతిపాదిస్తున్నాను.

95. ఎంజిఎన్‌ఆర్ఇజిఎస్ పథకం క్రింద ఉత్పాదక ఆస్తులను ఏర్పాటు చేసుకోవడానికి వివిధ విభాగాలకు వచ్చే నిధులను సద్వినియోగపరచుకొనడానికి 2017-18 సంవత్సరానికిగాను రూ. 330 కోట్లుకాగా, 2018-19 సంవత్సరానికి గాను రూ. 750 కోట్ల కన్వర్జెన్స్ గ్రాంట్ ప్రతిపాదించడమైనది.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

96. 2017-18 సంవత్సరంలో రూ. 21,140 కోట్లు కేటాయించగా, పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు బలోపేతం చేయడానికి 11% వృద్ధిరేటుతో 2018-19 సంవత్సరానికిగాను రూ. 23,439 కోట్లు ప్రతిపాదిస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

పరిశ్రమ మరియు వాణిజ్య రంగం

97. మా ప్రభుత్వం సమతుల్య, సమానమైన, వికేంద్రీకృత, పారిశ్రామిక అభివృద్ధిని సాధించడానికి కట్టుబడి ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆటోమొబైల్, ఆహార రంగం, వస్త్రాలు, సముద్ర ఉత్పత్తులు, సిమెంట్ రంగాలలో పెట్టుబడులను ఆకర్షిస్తోందని చెప్పడానికి నేను ఎంతో సంతోషిస్తున్నాను.

98. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రస్తుతం 18 విభాగాలలో 1,946 పెద్ద మరియు మెగా ప్రాజెక్టుల స్థాపనలకై రూ. 13.54 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు, 31 లక్ష ఉద్యోగావకాశాలు కల్పించే ప్రతిపాదనలను పరిశీలిస్తుంది. వీటిలో 531 ప్రాజెక్టులు రూ. 1.23 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులతో 2.64 లక్షల ఉద్యోగ అవకాశాలతో కార్యకలాపాలు ప్రారంభించాయి. ఈ మధ్యనే ముగిసిన భాగస్వామ్య సమ్మిట్ 2018లో ప్రభుత్వం రూ. 4.39 లక్షల కోట్ల పెట్టుబడి విలువగల మరియు 11 లక్షల ఉద్యోగ అవకాశాలు లభించగల 734 భాగస్వామ ఒప్పందాలు ఖరారు చేసింది. ప్రభుత్వం ప్రజలందరు చూడగలిగే ఒక ఆన్‌లైన్ ఇన్వెస్టుమెంట్ ట్రాకర్ ద్వారా పెట్టుబడులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తుంది. ఇసుజి మోటార్స్, పెప్సి కంపెనీ, మోండలేజ్, ఫాక్స్‌కాన్, బెర్గర్ పెయింట్స్, అరవిందో ఫార్మా, డాక్టర్ రెడ్డీస్ లాబోరేటరీస్, సెల్కాన్, కోల్గేట్ పామోలివ్ వంటి ప్రముఖ సంస్థలు తమ ఉత్పత్తులను ప్రారంభించాయి. కియా మోటార్స్, గ్రీన్ ప్లై, ఏషియన్ పెయింట్స్ వంటి సంస్థల పెట్టుబడులు రాష్ట్రానికి చేరుతున్నాయి.

99. రూ. 11,779 కోట్ల రూపాయల పెట్టుబడులతో, 3.09 లక్షల మందికి ఉపాధితో 26,368 యూనిట్లు సూక్ష్మ మధ్యతరహా పరిశ్రమల రంగంలో ప్రారంభించబడ్డాయి. దీన్ని మరింత అభివృద్ధిపరచుటకై ఎంఎస్ఎంఇ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయబోతుంది. దశలవారిగా 175 అసెంబ్లీ నియోజకవర్గాలలో ప్లగ్ & ప్లే సదుపాయాలతో ఏర్పాటు చేయబోతున్నాము. ఎంఎస్ఎంఇ రంగానికి గాను రూ. 200 కోట్ల రూపాయలు కేటాయించడమైనది.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

100. 2016 లో ప్రపంచ బ్యాంకు మరియు డిఐపిపి నిర్వహించిన ఒక అంచనా ప్రకారం దేశంలోనే మన రాష్ట్రం ఈజ్ ఆఫ్ డూయింగ్ వ్యాపార పరంగా అగ్రగామిగా నిలిచింది. రాష్ట్రంలో సింగిల్

డెస్క్ పోర్టల్ ద్వారా 24,000 ఆమోదాలు పరిశ్రమల స్థాపన నిమిత్తం అందించబడ్డాయి. 16,792 క్లెయిములకు గాను ప్రభుత్వం రూ. 3,061 కోట్ల రూపాయలను పారిశ్రామిక ప్రోత్సాహక మంజూరు చేయడమైనది. ప్రజాసేవలను త్వరితగతిన అందించడానికి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ డెలివరీ గ్యారంటీ యాక్ట్ 2017ను తీసుకురావడమైంది. ఈ చట్టం క్రింద 22 విభాగాలలో 74 సేవలను తీసుకురావడమైంది.

101. రెండు అతి పెద్ద కారిడార్లైన విశాఖపట్టణం-చెన్నై పారిశ్రామిక కారిడార్, చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్లను ప్రభుత్వం నిర్వహిస్తుంది. విశాఖపట్నం-చెన్నై పారిశ్రామిక కారిడార్‌కు సంబంధించిన నాలుగు విభాగాలలో రెండు విభాగాలు విశాఖపట్నం, శ్రీకాళహస్తి-ఏర్పేడు విభాగాలు త్వరలోనే పూర్తి అవుతాయి. చెన్నై-బెంగళూరు కారిడార్‌లో భాగమైన కృష్ణపట్నం అభివృద్ధి కార్యక్రమం త్వరలోనే చేపట్టబోతున్నాము. సంభావిత మాస్టర్ ప్లాన్ ఇప్పటికి ఆమోదించబడినది.

102. 2017-18 సంవత్సరానికి రూ. 2,086 కోట్లు కేటాయింపులుగా ఉండగా నేను పారిశ్రామిక, వాణిజ్య విభాగానికి 2018-19 సంవత్సరానికి గాను 47% వృద్ధి రేటుతో రూ. 3,075 కోట్ల రూపాయలను ప్రతిపాదిస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

ఇన్ఫర్మేషన్ టెక్నాలజి

103. రాష్ట్రంలో ఐటి రంగంలో పెట్టుబడుదారులకు పలు కార్యకలాపాలను కొనసాగించడానికి ఎన్నో విధి విధానాలను చేపట్టింది. ఎలక్ట్రానిక్స్ తయారీని ప్రోత్సహించడానికి ఎలక్ట్రానిక్ తయారీ క్లస్టర్లను పెద్ద ఎత్తులో రూపొందించుటలో ప్రభుత్వం సఫలీకృతమైనది. ఇది ఈ రంగంలో దాదాపు 2 లక్షల ఉపాధి అవకాశాలను కల్పించనున్నది. తిరుపతిలోనున్న ప్రపంచ స్థాయి ఇంటర్‌నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిజిటల్ టెక్నాలజీ తన కార్యకలాపాలను ఇప్పటికే ప్రారంభించింది. అడ్వాన్సుడ్ డిజిటల్ కోర్సులలో రాబోయే 4 సంవత్సరాలలో 12,500 మంది అభ్యర్థులకు శిక్షణ ఇవ్వడం దీని లక్ష్యం. ఆసియాలోనే అతి పెద్దదైన బ్లాక్‌చైన్ సమావేశాన్ని అక్టోబర్ 2017లో మన రాష్ట్రం నిర్వహించింది. ఈ సమావేశానికి 20 దేశాల నుంచి 1,000 మందికిపైగా ప్రతినిధులు హాజరైయ్యారు.

104. మన రాష్ట్రంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగానికి ఉతమిచ్చే స్టార్టప్ వ్యాపార సంస్థలకు ప్రోత్సాహకాలను అందించేందుకు రూ. 100 కోట్ల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

105. నేను ఈ విభాగమునకు రూ. 1,007 కోట్ల రూపాయలను ప్రతిపాదిస్తున్నాను. ఇది గత సంవత్సరపు కేటాయింపు అయిన రూ. 364 కోట్లతో పోలిస్తే మూడు రెట్లు ఎక్కువ.

ఇంధన మరియు మౌలిక సదుపాయాలకల్పన శాఖ

106. నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏవిధమైన విద్యుత్ లోటు లేని రాష్ట్రం. దేశంలోనే నష్టాలబాటలో నడుస్తున్న డిస్కమ్స్‌లలో మన రాష్ట్రంలోనున్న డిస్కమ్స్ అతి తక్కువ నష్టాలతో నడుస్తున్నవి. ప్రస్తుతం ఉన్న 65,000 పంపుసెట్ల స్థానంలో శక్తి సామర్థ్య పంపుసెట్లతో భర్తిచేయడానికి లక్ష్యంగా పెట్టుకుంది. సాంప్రదాయేతర విద్యుత్ శక్తిని వినియోగించుకోడానికి ప్రభుత్వం సౌర విద్యుత్ ఉత్పత్తి పంపు సెట్లను పెట్టుకోడానికి ప్రోత్సాహాన్నిస్తుంది. ఇంతవరకు 20,575 పంపుసెట్లను ఇన్‌స్టాల్ చేయడం జరిగింది. దారిద్ర్య రేఖకు దిగువనున్న ఎస్‌సి/ఎస్‌టి కుటుంబాలకు అదనంగా రెండేసి లెడ్ బల్బులు పంపిణీ చేయబడుతున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో విద్యుత్ లైన్లను బలోపేతం చేయడానికి లెడ్ బల్బుల వినియోగం పెంచేందుకు విద్యుత్ లైన్లను బలోపేతం చేస్తుంది.

107. 2017 డిసెంబర్ నెలలో గౌరవనీయులైన రాష్ట్రపతిగారిచే ఆంధ్రప్రదేశ్ ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్టు ప్రారంభించడం మనకు గొప్ప గర్వకారణం. రాష్ట్రంలోని 13 జిల్లాలలో ఉన్న 55,000 కిలోమీటర్ల నిడివిగల ఆప్టికల్ ఫైబర్ కేబులల్లో ఇప్పటికే 23,000 కిలోమీటర్లకు పైగా కేబుల్లను వేసింది. ఎపి ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్టులో భాగంగా 1 కోటి గృహాలు, 50,000 పాఠశాలలు, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, 5,000 కు పైగా ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్యకేంద్రాలు, అన్ని పంచాయితీ కార్యాలయాలు, అత్యంత వేగంగా నడిచే ఇంటర్‌నెట్ సదుపాయాన్ని, అద్దె చెల్లించనక్కరలేని టెలిఫోన్ సదుపాయాన్ని, కేబుల్ టివి ప్రసారాలను పొందగలవు. నేను ఎపిఎస్‌ఎఫ్ఎల్ కొరకు మరియు దాని అనుబంధ రంగాలకు 2018-19 సంవత్సరానికిగాను రూ. 602 కోట్ల రూపాయలను ప్రతిపాదిస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

108. ప్రపంచానికి పోర్టులే ప్రవేశద్వారాలు, మన రాష్ట్రంలో ప్రాధాన్యతలేని పోర్టులే సుమారు 130.6 మిలియన్ మెట్రిక్ టన్నుల వస్తువులను చేర్చడంతో గుజరాత్ మరియు మహారాష్ట్ర రాష్ట్రాల తర్వాత మూడవ స్థానంలో మన రాష్ట్రం ఉంది. ప్రభుత్వ మరియు ప్రైవేట్ భాగస్వామ్యంతో నడిచే ఒప్పందాల క్రింద భావనపాడు తీర ప్రాంతం, కెఎస్ఇజెడ్ తీర ప్రాంతం, మచిలీపట్నం తీర ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నాము.

109. నేను ఇంధన మరియు మౌలిక సదుపాయాల విభాగాలకు గత సంవత్సరపు రూ. 4,331 కోట్లతో పోలిస్తే 18.66% వృద్ధితో 2018-19 సంవత్సరానికి గాను రూ. 5,140 కోట్ల రూపాయాలను ప్రతిపాదిస్తున్నాను.

రవాణా, రోడ్లు మరియు భవనాలు

110. రాష్ట్రం అంతటా కనెక్టివిటీ మెరుగుపరచడానికి ప్రభుత్వం రహదారుల నెట్‌వర్క్‌ను నవీకరిస్తోంది. గ్రామీణ మరియు పట్టణ ఆర్థిక వ్యవస్థల మధ్య వీరు వారధిగా నిలుస్తారు. వివిధ కార్యకలాపాల ద్వారా ప్రభుత్వం నిరంతరం రోడ్ల నాణ్యతను మెరుగు పరుస్తుంది. రోడ్ల ద్వారా అనుసంధానంగాని గ్రామాలను అనుసంధానం చేయడమే ప్రభుత్వ లక్ష్యం.

111. పల్లెలకు, ప్రత్యేకించి గిరిజన ప్రాంతాలలో ఉన్న గ్రామాలకు బస్సులను నడిపే ఉద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు రూ. 200 కోట్ల గ్రాంట్‌గా మంజూరు చేయుటకు ప్రతిపాదించడమైనది.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

ఈ గ్రాంట్‌తో ఎపిఎస్ఆర్‌టిసి పల్లెవెలుగు బస్సులను కొనుగోలు చేసి పైన తెల్పిన విధంగా బస్సులను నడుపుతుంది. అదే విధంగా వివిధ వర్గాలకు చెందిన పౌరులకు ఎపిఎస్ఆర్‌టిసి ద్వారా విస్తరించబడిన రాయితీలను పూరించేందుకు రూ. 290 కోట్లు ఎపిఎస్ఆర్‌టిసికి తిరిగి చెల్లించుటకు ప్రతిపాదించడమైనది.

112. గత సంవత్సరం కేటాయించిన రూ. 4,042 కోట్లతో పోలిస్తే ఈ సంవత్సరం 16% వృద్ధితో రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖకు నేను రూ. 4,703 కోట్లు ప్రతిపాదిస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి

113. లక్ష్య తేదికి 3 సంవత్సరాల ముందే అక్టోబర్ 2, 2016 నాటికే రాష్ట్రంలో నున్న అన్ని 110 యుఎల్‌బిలు ఒడిఎఫ్ స్థాయికి చేరుకున్నాయి. ప్రభుత్వ మరియు ప్రైవేట్ భాగస్వామ్య ఒప్పందం క్రింద అమృత్ పథకం క్రింద నిర్ణయించబడని 78 పట్టణాలలో ఫీకల్ స్లడ్జ్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్టులు అక్టోబర్ 2, 2018 నాటికి రాష్ట్రం ఓడిఎఫ్ ప్లస్ హోదాకు చేరుకోవడానికి మన రాష్ట్రం ముందంజలో ఉంది. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి జిల్లాలలో, జిల్లాకు ఒక్కటి చొప్పున ప్రభుత్వ మరియు ప్రైవేట్ భాగస్వామ్యం క్రింద మూడు నిర్మాణ మరియు డిమాలిష్ వ్యర్థ ట్రీట్‌మెంట్ ప్రాజెక్టులు లభించాయి. ఇదేవిధంగా ప్రభుత్వ మరియు ప్రైవేట్ భాగస్వామ్యం క్రింద 51 పట్టణ స్థానిక సంస్థలలో పురపాలక వ్యర్థాలను రోజుకు 4,321 టన్నుల వ్యర్థాన్ని శాస్త్రీయ పద్ధతులలో ఇంధన శక్తిగా మార్చుటకు వ్యర్థ పదార్థాలను ఇంధన వనరులుగా మార్చు నిమిత్తం 9 ప్రాజెక్టులు లభించాయి.

114. విశాఖపట్నం, తిరుపతి, కాకినాడ, అమరావతిలతోపాటు శ్రీకాకుళం, ఏలూరు, ఒంగోలు, కర్నూలు, అనంతపురం, నెల్లూరులలో కూడా స్మార్ట్ సిటీస్ మిషన్ అమలు చేస్తోంది. స్మార్ట్ సిటీస్ కొరకు రూ. 800 కోట్లు ప్రతిపాదిస్తున్నాను. పట్టణ స్థానిక సంస్థలకు అనుబంధంలోనున్న షెడ్యూల్డ్ కులాల ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పనకు గత సంవత్సరం రూ. 260 కోట్లుగా ఉన్న కేటాయింపులను 2018-19 సంవత్సరానికిగాను రూ. 600 కోట్లు ప్రతిపాదించడమైనది. అంతేగాక ప్రస్తుత మురికి నీటి వ్యవస్థను మెరుగుపరచడానికి గత సంవత్సరంలో ఉన్న రూ. 100 కోట్ల కేటాయింపులను ఈ సంవత్సరం రూ. 300 కోట్లు ప్రతిపాదిస్తున్నాను.

115. అన్నా క్యాంటిన్ పథకం క్రింద పట్టణ స్థానిక ప్రాంతాలలో నివసిస్తున్న అత్యంత పేదవారికి సబ్సిడీతో కూడిన ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందిస్తున్నాము. రాజధాని ప్రాంతంలో ఇప్పటికే వెలగపూడి, తుళ్లూరు, ఆంధ్రప్రదేశ్ సచివాలయం మరియు యర్రబాలెంలలో నాలుగు అన్నా క్యాంటిన్‌లను ప్రారంభించడం జరిగింది. ప్రభుత్వం మున్సిపల్ కార్పొరేషన్‌లలోను మరియు మున్సిపాల్టీలలోను అన్నా క్యాంటిన్లు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదిస్తుంది. అన్నా క్యాంటిన్ పథకానికై ఈ బడ్జెట్‌లో రూ. 200 కోట్లు ప్రతిపాదిస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

116. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రాథమిక మౌలిక సౌకర్యాల అభివృద్ధికి నేను రూ. 75 కోట్లు ప్రతిపాదిస్తున్నాను.

117. పురపాలక పాఠశాలలలో మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి మరియు విద్యా నాణ్యతను పెంచడానికి ప్రభుత్వం ఎంతో చొరవచూపుతుంది. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న తమ తోటి విద్యార్థులతో సమానంగా పోటీపడటానికి ఇది ఎంతో దోహదం చేస్తుంది. నేను దీనికై రూ. 50 కోట్లు ప్రతిపాదిస్తున్నాను.

118. నగర పంచాయితీలలోను మరియు గ్రేడ్ 3 పురపాలక సంఘాలలోను మౌలిక సదుపాయాలను పెంపొందించుటకు నేను రూ. 119 కోట్లు ప్రతిపాదిస్తున్నాను.

అమరావతి - ప్రజల యొక్క రాజధాని

119. అతి తక్కువ వ్యవధిలోరాజధాని అమరావతిని అభివృద్ధిపరుచుటలో మా ప్రభుత్వం సాధించిన ప్రగతి ఎంతో అద్భుతమైనది. ప్రజారాజధాని అయిన అమరావతి నేడు నిర్మాణంలో అతి కీలక దశకు చేరుకున్నది. రాబోయే సంవత్సరాలలో అమరావతి నగరం స్మార్ట్ సిటీ నగరాలలో మొదటి గ్రీన్ ఫీల్డ్ సిటీగా ఉండటమేకాకుండా ఇది మిగిలిన నగరాలకు ఒక సూచికగా ఉంటుందని చెప్పవచ్చు. సిఆర్‌డిఏ ద్వారా రూ. 45,000 కోట్ల విలువగల ఎన్నో నిర్మాణాత్మక పనులు చేపట్టబడుతున్నాయి.

120. గత సంవత్సరపు కేటాయింపులైన రూ. 5,207 కోట్ల రూపాయాలతో పోలిస్తే 49% అధికంగా ఈ బడ్జెట్‌లో మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖకు మరియు క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథార్టీకు కలిపి నేను ఈ సంవత్సరం రూ. 7,741 కోట్లు ప్రతిపాదిస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

పర్యాటక, సాంస్కృతిక మరియు భాషా శాఖ

121. ప్రపంచంలోనే అత్యంత ఆకర్షణీయ ప్రదేశాలలో ఒకటిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మలచుటయే మా ప్రయత్నం. దేశీయ పర్యాటకుల ఆకర్షణలో మన రాష్ట్రం దేశంలోనే 3వ స్థానంలో ఉంది. 2017-18 సంవత్సరంలో 2016-17 సంవత్సరంతో పోలిస్తే 8% అధికంగా పర్యాటకులను

ఆకర్షించగలిగాము. పర్యాటక రంగాన్ని సామర్థ్య నిర్మాణం మరియు నైపుణ్యాతాభివృద్ధితో బలోపేతం చేయటానికి పర్యాటక, ఆతిథ్య రంగాలలో 2,400 మందికి శిక్షణను ఇవ్వడం జరిగింది. గ్రామీణ పర్యాటక రంగాన్ని అభివృద్ధిచేయుటకు కళలు, సంస్కృతి, హస్తకళలు, కళంకారి, మరియు చేనేతలలో నైపుణ్యాం కలిగిన 12 గ్రామాలలో ప్రాజెక్టు సంస్కృతి పథకాన్ని ప్రారంభించడం జరిగింది.

122. మన సంస్కృతి అభివృద్ధిపరిచే దిశలో కళలు, సంగీతం, చరిత్ర మరియు విజ్ఞాన శాస్త్రం అభివృద్ధికై ప్రభుత్వం 7 అకాడమీలను మంజూరు చేసింది. 2018-19 సంవత్సరం నుండి ఈ అకాడమీలు పనిచేయడం ప్రారంభిస్తాయి. ప్రభుత్వం 6,746 వృద్ధ కళాకారులకు సహాయంచేసే నిమిత్తం వృద్ధ కళాకారులకు పెన్షన్ అందిస్తోంది. స్థానిక కళాకారుల ప్రాతినిధ్యంతో పాటు స్థానిక కళారూపాలను ప్రోత్సహించే నిమిత్తం, మరియు పునరుజ్జీవింపచేసే ఉద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అంతటా ప్రాంతీయ పండుగలను, జాతరలను జరుపుకునే దిశలో సాంస్కృతిక సంబరాలను మొదలుపెట్టింది.

123. పర్యాటక, సాంస్కృతిక శాఖకు నేను ఈ బడ్జెట్‌లో రూ. 290 కోట్లు ప్రతిపాదిస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

ఉద్యోగ సంక్షేమం

124. అన్ని కేడర్ల మరియు వర్గాల ఉద్యోగుల ప్రతి విషయానికి మా ప్రభుత్వం మద్దతునిస్తుంది. మేము ఎల్లప్పుడు ఉద్యోగస్తుల యొక్క సహేతుకమైన, సమంజసమైన కోర్కెలను సానుభూతితో పరిశీలిస్తాము. మేము అధికారంలోకి వచ్చిన తొలినాళ్ల నుండి ఉద్యోగుల సమస్యల పరిష్కృతికి పలుచర్యలు చేపట్టడమైనది. తీవ్రమైన ఆర్థిక వనరుల కొరత ఉన్నప్పటికీనీ ఉద్యోగుల సహేతుకమైన హక్కుగా భావించి వారి రిటైర్మెంట్ వయస్సును 58 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వరకు పెంచడమైనది.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

125. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన స్థాయిలను పదవ వేతన సవరణ సంఘం సిఫార్సుల మేర 29% ఫిట్మెంట్ బదులు ఉదారంగా 43% ఫిట్మెంట్‌తో స్థిరీకరణ చేయడమైనది.

(ఈ సందర్భంలోసభ్యులు బల్లలు చరిచారు)

వేతన సవరణలను స్వయం ప్రతిపత్తి గల సంస్థలకు, రాష్ట్ర స్థాయి ప్రభుత్వ రంగ సంస్థలకు కూడా వర్తింపచేశాము. తాజాగా విడుదల చేసిన జనవరి 1, 2017 కిస్తుతో కలిపి ఏడు కిస్తుల కరువు భత్యాన్ని విడుదల చేశాము. మరో విడత కరువు భత్యాన్ని త్వరలోనే విడుదల చేస్తాము. భవిష్యతులో చెల్లించవలసిన కరువు భత్యం కిస్తులను తగు సమయంలో విడుదల చేస్తాము.

126. అంతేకాకుండా మేము పొరుగుసేవల ఉద్యోగులకు, ఒప్పంద ఉద్యోగులకు, పూర్తికాల, పాక్షికంగా పనిచేస్తున్న కంటింజంట్ ఉద్యోగులకు, అంగనవాడి కార్యకర్తలకు, సహాయకులకు, నైపుణ్యం లేని కార్మికులకు, పురపాలక సంఘ కార్మికులకు, సెర్ఫ్, హెచ్ఆర్ ఉద్యోగులకు, వేతన పెంపుదల చేసామన్న విషయం గుర్తుచేస్తున్నాను.

127. సమైక్యాంధ్ర ఉద్యమంలో పాల్గొన్న ఉద్యోగులకు వారు ఆందోళనలో ఉన్న రోజుల సంఖ్యకు సమానమైన రోజులను ప్రత్యేక సాధారణ సెలవుగా ఇవ్వబడినది. ఉద్యోగులు ఈ సందర్భంగా ఉపయోగించుకున్న సెలవును ఆమేరకు పునరుద్ధరించడమైనది. ఈ అవకాశాన్ని ఏపిఎస్ఆర్టిసి ఉద్యోగులకు కూడా వర్తించడమైనది.

128. కొత్త పెన్షన్ పథకం (ఎన్‌పిఎస్) ప్రకారం పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు గ్రాట్యూటీ మంజూరు చేయడమైనది. అంతేకాకుండా ఈ పథకం క్రింద మరణించిన ఉద్యోగస్తుల కుటుంబాల నుండి అర్హులైన సభ్యులకు కుటుంబ పింఛను, గ్రాట్యూటీ మంజూరు చేయడమైనది. గ్రామ సహాయకులకు పింఛను మంజూరు చేయడమైనది. ఈ సదుపాయం వారి జీవిత భాగస్వాములకు కూడా వర్తింపజేయడమైనది.

129. జిల్లాపరిషత్, పురపాలక సంఘాలలో పనిచేయుచున్న భాషా పండితులను, పి.ఇ.టి.లను పాఠశాల సహాయకులుగా అప్‌గ్రేడ్ చేయడమైనది. రాష్ట్రంలో ఉపాధ్యాయుల కొరకు ఏకీకృత సేవా నియమావళిని అమలు చేయడమైనది.

130. ప్రభుత్వం గత సంవత్సరం ఇచ్చిన మహిళా, పురుష ఉద్యోగుల, వసతి గృహ-భోజన సదుపాయాన్ని ఈ సంవత్సరం కూడా పొడిగించడమైనది. అదే విధంగా హైదరాబాద్ నగరంలో వర్తించే ఇంటి అద్దె భత్యాన్ని, నగర పరిహార భత్యాన్ని ఈ సంవత్సరం కూడా

పొడిగించడమైనది. ఉద్యోగస్తుల పిల్లలకు విద్యా ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచడం కోసమై వారికి స్థానిక హోదా ఇవ్వడం జరిగింది. కొందరు ప్రభుత్వ ఉద్యోగులకు హైదరాబాద్ పట్టణంలో గల గచ్చిబౌలి, జవహర్‌నగర్, నెక్నాంపూర్‌లలో ఇళ్ల స్థలాలు ఇవ్వబడ్డాయి. వారు నూతన రాజధానికి తరలి రావలిసి వచ్చినది. వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని హైదరాబాద్ పట్టణంలో గృహ నిర్మాణ నిమిత్తం అదనపు గృహ నిర్మాణ అడ్వాన్సు క్రింద రూ. 10 లక్షలు మంజూరు చేయడమైనది. మహిళా ఉద్యోగస్తులకు పిల్లలతో వారికున్న అనుబంధాన్ని దృష్టిలో ఉంచుకొని 60 రోజుల పిల్లల సంరక్షణ సెలవును మంజూరు చేయడమైనది. ఉద్యోగుల ఆరోగ్య పథకం క్రింద చికిత్సా కార్డులు జారీచేయడమైనది.

131. ప్రభుత్వం పదవ వేతన సవరణ బాకీలను ఉద్యోగులకు చెల్లించే విషయాన్ని పరిశీలిస్తుంది.

ఆర్థిక నిర్వాహణ

132. గత బడ్జెట్ ప్రసంగంలో ఎస్.ఎ.పి. ప్లాట్‌ఫారంపై కాంప్రహెన్సివ్ ఫైనాన్షియల్ మెనేజ్‌మెంట్ సిస్టమ్స్ ఎండ్ సర్వీసెస్‌ను ప్రారంభింపజేస్తుందనే ప్రభుత్వ నిర్ణయాన్ని తెలియచేసిన విషయం గౌరవ సభ్యుల దృష్టికి తెస్తున్నాను. ఆర్థిక శాఖ నియంత్రణలో పనిచేస్తున్న స్పెషల్ పర్పస్ వెహికల్ ఆంధ్రప్రదేశ్ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ సిస్టమ్స్ ఎండ్ సర్వీసెస్ బడ్జెట్ రిసీట్స్ మాడ్యూల్స్‌ను ప్రారంభించిందని తెలియచేయడానికి నేను చాలా ఆనందిస్తున్నాను. ఇవి విజయవంతంగా నడుస్తున్నాయి. త్వరలోనే ఎక్స్‌పెండిచర్, ఎకౌంటింగ్, హెచ్ఆర్ మాడ్యూల్స్ కూడా ప్రారంభమవుతాయి. ఈ టీమ్ సభ్యులను వారి కృషికి దీర్ఘకాలంగా సాగుతున్న స్వప్నాన్ని నిజం చేసినందుకు వారి పట్టుదలను నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

133. సిఎఫ్ఎంఎస్ రిసీట్స్ మాడ్యూల్స్ ద్వారా పౌరుడు, వ్యాపారి లేదా ఉద్యోగి ప్రభుత్వంతో ఆన్‌లైన్‌లో ఎండ్ టు ఎండ్ వ్యవహారాలను జరిపే అవకాశం ఉంది. ఇంటి నుంచి గాని, కార్యాలయం నుంచి గాని వెబ్/మొబైల్/టాబ్లెట్ ద్వారా ఆన్‌లైన్‌లో వ్యవహారాలు తేలికగా జరపగలగడం ప్రధాన మార్పు. నెట్ బ్యాంకింగ్, డెబిట్‌కార్డ్, క్రెడిట్‌కార్డ్ వంటి బహుళ చెల్లింపు మాధ్యాలతో పేమెంట్ ఏగ్రిగేటర్ ద్వారా సేవలు పొందటానికి వీలుంది. ఆన్‌లైన్‌తో పాటు, రాష్ట్రంలో స్టేట్ బ్యాంక్‌లో ఏ శాఖ నుండైనా చెల్లింపులు జరపవచ్చు. ఈ విధానం ఏ మాత్రం కష్టతరంకాని ఆటోరికన్సిలేషన్ జరిగి పూర్తి రెవిన్యూ రియలైజేషన్ సైకిల్ మెరుగై తద్వారా

ఆదాయాన్ని ముందుగా రాష్ట్ర రాబడిని సరిగా అంచనా వేసుకోవడానికి తద్వారా రాబడిలోటును సరిచూసుకోవడానికి తోడ్పడుతుంది.

134. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌కి లక్ష్యాలను పూర్తిగా సాధించే క్రమంలో హేతుబద్ధమైన క్రమబద్ధీకరణ, సరళీకరణ కావించుకొని ఇఆర్‌పి అప్లికేషన్‌ను ప్రవేశపెట్టిన మొదటి రాష్ట్రంగా మన రాష్ట్రం నిలిచింది. రిజర్వు బ్యాంక్ వారి ఇ- కుబేర్ 2.0 ను వినియోగించుకుంటూ బిల్లుల సమర్పణ, పరిశీలన, చెల్లింపుల క్రయలను కాగిత రహితంగా పూర్తిగా ఆన్‌లైన్‌లో నిర్వహించే విధానాన్ని ప్రవేశపెట్టిన మొట్టమొదటి ప్రభుత్వం మనదే. ఈ క్రొత్త విధానాన్ని సరియైన మౌలిక సదుపాయాలు మరియు నెట్‌వర్క్‌లతో మద్దతు నెలకొల్పేందుకు మా ప్రభుత్వం తగిన చర్యలు, కేటాయింపులు ప్రతిపాదిస్తుంది.

రెవిన్యూ

135. పన్ను పరిపాలన సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి ఎన్నో ఉత్తమ అభ్యాసాలను అమలు చేస్తోంది. రూ. 20 లక్షలు దాటి వ్యాపారకార్యకలాపాలను నిర్వహిస్తున్న వ్యాపార సంస్థలు ఇప్పటివరకు నమోదుకానట్లయితే, వీటిని ఈ పరిధిలోనికి తీసుకురావడానికి ప్రత్యేక డ్రైవ్స్ నిర్వహించబడ్డాయి. జిఎస్‌టి వినియోగ ఆధారిత పన్ను. ఒకవేళ ఇన్వాయిస్‌లు జారీచేయబడనట్లైన ప్రభుత్వం తనకు రావలసిన పన్ను కోల్పోవలసివస్తుంది. కాబట్టి వ్యాపార సంస్థలకు వినియోగదారులకు పన్ను ఇన్వాయిస్‌లు జారీ చేయడం చాలా ముఖ్యమైన పని.

రిజిస్ట్రేషన్ మరియు స్టాంపులు

136. ఆస్తి యజమానుల యొక్క ప్రయోజనాలను సురక్షితంగా ఉంచటానికి మరియు రిజిస్ట్రేషన్ సేవలలో పారదర్శకతను మెరుగుపరిచేందుకు మా ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. 2018 జనవరి 1వ తారీఖు నుండి పౌరులకు రిజిస్ట్రేషన్ ఉచితంగా సేవలను అందించే క్రమంలో ఎన్‌కంబరెన్స్ సర్టిఫికేట్స్, ఇతర సర్టిఫైడ్ కాపీలను ఆన్‌లైన్ ద్వారానే జనవరి 2018 నుండి ఉచితంగా పొందగలిగే చర్యలను ప్రభుత్వం చేపట్టింది. పౌరులు చెల్లించే స్టాంపు డ్యూటీని స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా ఇ- స్టాంపు సదుపాయం ద్వారా చెల్లించేందుకు వీలుగా చర్యలు ప్రారంభించబడ్డాయి.

137. మండల రెవిన్యూ కార్యాలయాలు మరియు రెవిన్యూ డివిజనల్ కార్యాలయాలకు మంచి మౌలిక సదుపాయాలను కల్పించడంలో ప్రభుత్వం ఎంతో ఆశక్తి కలిగి ఉంది. రెవిన్యూ విభాగపు భవనాల నిర్మాణాలకై గత సంవత్సరంలో కేటాయించబడిన రూ. 10 కోట్లు కంటే ఈ బడ్జెట్‌లో రూ. 50 కోట్లు ప్రతిపాదిస్తున్నాను. అలానే ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌కు అంతే బడ్జెట్ ప్రతిపాదిస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

హోమ్

138. అనంతపురం, కడప జిల్లాలలో పైలెట్ ప్రాజెక్టులో భాగంగా మహిళలకు మరియు పోలీస్‌లకు మధ్య అనుసంధానంగా వ్యవహరించడానికి, మహిళలపై జరిగే నేరాలను అరికట్టేందుకు, ఇబ్బందులలో ఉన్న మహిళలకు ఆసరాగా ఉండేందుకు మహిళా పోలీస్ వాలెంటీర్‌లను నియమించడం జరిగింది. రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో ఉన్న 30 మోడల్ పోలీస్ స్టేషన్ భవనాలకు నిధులు మంజూరు చేయడం జరిగింది. ఇక్కడ పనులు ఎంతో పురోగతిలో ఉన్నాయి. అలానే అగ్నిమాపక మరియు విపత్తు నివారణ విభాగమునకు పటిష్టపరచుటకై గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం బడ్జెట్‌ను ఎక్కువ ప్రతిపాదిస్తున్నాను.

139. 2017-18 సంవత్సరంలో కేటాయించబడిన 5,221 కోట్ల రూపాయల కంటే 19.25% వృద్ధి రేటుతో రూ. 6,226 కోట్ల రూపాయలను హోమ్ డిపార్ట్‌మెంట్‌కు ప్రతిపాదిస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

న్యాయశాఖ

140. సబార్డినేట్ జ్యుడిషియరీ చెందిన న్యాయాధికారుల కోర్టు భవనాలు, గృహావసరాలకు నిర్మాణాలు చేయడం ప్రభుత్వ కార్యక్రమాలలో ఒకటి. 86 కోర్టు భవనాలను, 21 వసతి గృహాలను నిర్మించే 45 ప్రాజెక్టులు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమానికి నేను రూ. 95 కోట్లు ప్రతిపాదిస్తున్నాను.

141. పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరం పరిష్కరించేందుకు అవసరాన్ని బట్టి న్యాయాధికారుల నియామకం ప్రభుత్వం చేబడుతుంది.

142. న్యాయశాఖకు నేను రూ. 886 కోట్లు ప్రతిపాదిస్తున్నాను.

ఆర్థిక వ్యవస్థ

143. సమస్యకోర్చి నిలవాలనే రాష్ట్ర ప్రభుత్వ దృఢసంకల్పం సమస్యల నుండి బయటపడాలని విశిష్ట వ్యూహాలు రెండంకెల పరిపూర్వక అభివృద్ధి సాధన దిశలో విజయవంతమైన ఫలితానిచ్చాయి. నిరంతర పరిపూర్వక రెండంకెల అభివృద్ధిని పదిహేను సంవత్సరాలపాటు సాధించే లక్ష్యంతో రాష్ట్రం సాగుతోంది. పయనం ఇప్పటికి ప్రోత్సాహకరంగా ఉంది. మనకు శుభారంభం చేకూరింది. గత మూడు సంవత్సరాల సాధన గణాంకాల ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిమార్గంలో నడుస్తున్నట్లు సూచిస్తున్నాయి.

144. 2014-15 సంవత్సరానికి రాష్ట్రం 9.2% అభివృద్ధి సాధించింది. దేశ వృద్ధి రేటు 7.4% గా నిలిచింది.

145. 2015-16 సంవత్సరంలో రాష్ట్రం గణనీయంగా 10.60% సాధించి దేశంలోనే రెండవ స్థానంలో నిలిచింది. దేశ వృద్ధి రేటు 8.2% గా నిలిచింది.

146. 2016-17 సంవత్సరరలో రాష్ట్రం రెండంకెల ప్రగతిని కొనసాగిస్తూ 11.01% అభివృద్ధిని సాధించగా యావత్భారత దేశం 7.1% ప్రగతిని సాధించింది.

147. నిరంతర అభివృద్ధి, సంతోషకరమైన సమాజానికి దోహదం చేసేది, ఆకట్టుకొనే ఆర్థికాభివృద్ధి రేటును కొనసాగించడం అనేది అత్యావశ్యం అనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించినది. వ్యవసాయ, పరిశ్రమ రంగాలపై దృష్టి పెట్టడమే కాకుండా ప్రభుత్వం ముఖ్యమైన ఉపరంగమైనటువంటి సేవా ఆర్థిక వ్యవస్థపై కూడా దృష్టి సారించుచున్నది. సేవారంగం ఆర్థికాభివృద్ధిరేటు పెంపుదలకు దోహదం చేస్తుందన్నది గుర్తించవలసిన విషయం. అలుపెరగని ప్రయత్నాలు, వినూత్న విధానాలతో ప్రభుత్వం 2017-18 సంవత్సరానికి ముందస్తు అంచనాల ప్రకారం 11.22% వృద్ధిరేటు సాధించగా దేశాభివృద్ధిరేటు 6.6% గా ఉంది. మన రాష్ట్రం వ్యవసాయ మరియు వ్యవసాయ అనుబంధ రంగాలలో అత్యధికంగా 17.76% వృద్ధిరేటు సాధించగా జాతీయ వృద్ధిరేటు 3% వుంది. ఇది నీటివనరులను సరైన తీరులో ఉపయోగించడం వలన సాధ్యమైనది.

148. 2017-18 ముందస్తు అంచనాల ప్రకారం జీవన ప్రమాణానికి సూచికలుగా నిలిచే తలసరి ఆదాయం వృద్ధి కనబడుతుంది. 2016-17 లో రూ. 1,23,664 నుండి 14.87% వృద్ధిరేటు చూపుతూ రూ. 1,42,054 తలసరి ఆదాయం పెరిగింది.

2016-17 ఖాతాలు

149. ఆంధ్రప్రదేశ్ అకౌంటెంట్ జనరల్ పరిష్కరించిన ఆర్థిక ఖాతాల ప్రకారం 2016 ఏప్రిల్ 1 నుండి 2017 మార్చి 31 మధ్య కాలానికి రూ. 17,193.72 కోట్ల రెవెన్యూ లోటు, రూ. 30,908.82 కోట్ల ఆర్థిక లోటు కనిపిస్తున్నది. 2016 ఏప్రిల్ 1 నుండి 2017 మార్చి 31 మధ్య కాలానికి రెవెన్యూ లోటు, ఆర్థిక లోటు రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో వరుసగా 2.52 శాతం 4.52 శాతంగా ఉన్నాయి.

సవరించిన అంచనాలు 2017-18

150. సవరించిన అంచనాల ప్రకారం రెవెన్యూ వ్యయం రూ. 1,27,272.02 కోట్లు కేపిటల్ వ్యయం రూ. 22,875.28 కోట్లు 2017-18 సంవత్సరానికి రెవెన్యూ లోటు దాదాపు రూ. 4,018 కోట్లుకాగా ఆర్థిక లోటు దాదాపు రూ. 27,603.27 కోట్లు. ఇవి రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో వరసగా 0.51% మరియు 3.48%.

బడ్జెటు అంచనాలు 2018-19

151. 2018-19 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 1,91,063.61 కోట్ల వ్యయాన్ని నేను ప్రతిపాదిస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

ఇందులో రెవెన్యూ వ్యయం రూ. 1,50,270.99 కోట్ల మేరకు అంచనా వేయబడగా క్యాపిటల్ వ్యయం రూ. 28,678.49 కోట్లకు అంచనా వేయబడింది. 2017-18 బడ్జెటు అంచనాల కన్నా 2018-19 బడ్జెటు అంచనాలు మొత్తం మీద 21.69 శాతం పెరుగుదలను చూపిస్తున్నాయి. రెవెన్యూ వ్యయం సుమారు 19.35 శాతం పెరగనుండగా, కాపిటల్ వ్యయం 2017-18 ఆర్థిక సంవత్సరం కన్నా 30.60 శాతం ఎక్కువ కానుంది. రెవెన్యూ మిగులు రూ. 5,235.24 కోట్ల మేరకు ఉండగలదని అంచనా వేయగా, ఆర్థిక లోటు సుమారు రూ. 24,205.21 కోట్ల మేరకు

ఉండగలదని అంచనా. ఆర్థిక లోటు రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 2.78 శాతం ఉండగా, రెవెన్యూ మిగులు రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 0.60 శాతం ఉండగలదు.

152. నా ఈ ప్రతిపాదనలు రాష్ట్రంలో ప్రతి పౌరుడు ఆనందంగా ఉండడానికి దోహదపడతాయని ప్రగాఢంగా నమ్ముతున్నాను. మరో మాటలో చెప్పాలంటే ఆనందదాయకమైన సమాజం స్థిరమైన ఆర్థికాభివృద్ధి, పర్యావరణ మరియు సాంప్రదాయ పరిరక్షణ అన్నింటికీ మించి సుపరిపాలన అనే మూలస్థంబాలపై ఆధారపడి ఉంటుంది.

153. మనం ప్రారంభించిన ఈ కఠిన ప్రయాణంలో ఎదురయ్యే ఒడిదుడుకులను నివృత్తి చేయలేకపోయినా, ఈ ప్రయాణ ఆశయాలయిన విజ్ఞానాధారిత భవిష్యత్ జీవావరణవ్యవస్థను ఏర్పాటు చేయగల శక్తియుక్తులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకానికి మాత్రమే కలవని నా ప్రగాఢ విశ్వాసం. స్వావలంబమైన సమసమాజాన్ని నిర్మించడానికి మన రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు పూరించిన శంఖారావాన్ని అందిపుచ్చుకొని శాంతి సామరస్యాలతో కూడిన మెరుగైన ఆనంత సూచికల సాధన కొరకు ఈ రాష్ట్ర యువత అంతా ముందుకు రావాలని నేను కోరుకుంటున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

ఈ సందర్భంగా, స్వామి వివేకానందగారి స్ఫూర్తిదాయకమైన మాటలను గుర్తుచేసుకుంటూ నా ప్రసంగాన్ని ముగిస్తున్నాను.

''*We are what our thoughts have made us; so take care about what you think. Words are secondary. Thoughts live; they travel far*''

154. అధ్యక్షా, ఈ మాటలతో నేను 2018-19 ఆర్థిక సంవత్సరానికి ఈ సంక్షేమ ప్రజా బడ్జెట్‌ను గౌరవ సభ ఆమోదం కోసం సమర్పిస్తున్నాను.

– జై హింద్ –

జై ఆంధ్రప్రదేశ్

జై జన్మభూమి

(Budget Speech by the Hon'ble Minister for Finance was completed at 12.55 p.m.)

(సాధారణ బడ్జెట్ 2018-19కు సంబంధించి రాష్ట్ర ఆర్థిక మరియు శాసనసభ వ్యవహారాల శాఖామాత్యులు శ్రీ యనమల రామకృష్ణుడు గారు సభలో చేసిన బడ్జెట్ ప్రసంగ పాఠం మ.గం 12.55 ని.లకు ముగిసింది.)

(తదుపరి వ్యవసాయ బడ్జెట్ (2018-19) ప్రవేశపెట్టారు).

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MR SPEAKER: Now, presentation of Agricultural Budget for the year, 2018-19 by the Minister for Agriculture Sri Somireddy Chandramohan Reddy ....

2018-19 వ్యవసాయ బడ్జెట్ ప్రసంగము

గౌరవ అధ్యక్షుల వారికి మరియు గౌరవ సభ్యులకు ముందుగా నా నమస్కారములు.

తమరి అనుమతితో 2018-19 సంవత్సరానికి నేను ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నాను. ఈ సందర్భంగా మన ప్రియతమ ముఖ్యమంత్రి గౌరవనీయులైన శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి ఈ ప్రతిష్ఠాత్మక శాసనసభలో 5వ వార్షిక వ్యవసాయం మరియు అనుబంధ రంగాలకు సంబంధించిన బడ్జెట్‌ను ప్రవేశపెట్టే భాగ్యము కల్పించినందుకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

రైతు సంక్షేమం కోసం, "రైతే ముందు" నినాదంతో సాగు ఖర్చులు తగ్గించి, పంటల ఉత్పాదకతను పెంచడం ద్వారా అధిక నికర ఆదాయం సాధించి, రైతుల ఆదాయాన్ని 2022 నాటికి రెట్టింపు చేయుటకకు మరియు వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడానికి వ్యవసాయరంగంలో ఉన్న అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి మన ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు రూపొందించి అమలు చేయుచున్నది.

ప్రాథమిక రంగ అభివృద్ధిః

ప్రాథమిక రంగంలో 2017-18 మొదటి అర్ధ సంవత్సరానికి గాను 25.60 శాతం వృద్ధి రేటు సాధించగా ఇది 2016-17లో 24.44శాతంగా ఉంది. ఈ రంగంలో ముఖ్యంగా మొదటి అర్ధ సంవత్సరానికి మత్స్యశాఖ ద్వారా 42.73 శాతం, ఉద్యానశాఖ ద్వారా 18.62శాతం, వ్యవసాయశాఖ

ద్వారా 17.44శాతం మరియు పశుసంవర్ధక శాఖ ద్వారా 13.68శాతం వృద్ధి రేటు సాధించింది. 2016-17 సంవత్సరానికి ప్రాథమిక రంగ వృద్ధి రేటు దేశంలో 7.11శాతం కాగా రాష్ట్రంలో 14.03శాతం ఉంది.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

చుక్కపొద్దున లేచి.. నాగలికి నమస్కరించి...

పొలానికి ప్రణమిల్లి.. చెమట చుక్కలతో పంటను తడిపి...

ఏపుగా పెరిగిన పంటను బిడ్డగా భావించి, గుండెకు హత్తుకొని...

నిలువెల్లా పరవశించిపోయే సంతోషి కర్షకుడు...

నిత్యం ప్రతీ రైతులో ఈ సంతోషాన్ని చూడాలన్నదే మన చంద్రన్న సంకల్పం..

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

వ్యవసాయ శాఖః

ఖరీఫ్ 2017 సీజన్‌లో 36.70 లక్షల హెక్టార్లలో వివిధ పంటలు సాగు అవ్వగా, ఇది సాధారణ విస్తీర్ణంలో 91 శాతం. కానీ, రబీ 2017-18లో 42శాతం తక్కువ వర్షపాతం నమోదైనప్పటికీ, సాధారణ విస్తీర్ణంలో 96శాతం (22.87 లక్షల హెక్టార్లు) ఇప్పటివరకు సాగైనది.

రెండవ ముందస్తు అంచనాల ప్రకారం 2017-18వ సంవత్సరంలో 157.59 లక్షల మెట్రిక్ టన్నుల ఆహారధాన్యాల ఉత్పత్తిని అంచనా వేశాం. ఇది 2016-17వ సంవత్సరంలో సాధించిన ఉత్పత్తి 149.16 లక్షల మెట్రిక్ టన్నుల కంటే 6 శాతం అధికం. వరి విస్తీర్ణం గత సంవత్సరంతో పోల్చితే 3శాతం తగ్గినప్పటికీ, ఖరీఫ్‌లో సరాసరి వరి దిగుబడి హెక్టారుకు 5176 కిలోలు రావటం వలన ఈ ఉత్పత్తి సాధించగలిగాం. 21.43 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న ఉత్పత్తి గత సంవత్సరంతో పోలిస్తే 29శాతం అధికంగా నమోదయింది. ఖరీఫ్ 2017లో ఈ పంట ఉత్పాదకత గత సంవత్సరాలలో ఎన్నడూ లేని విధంగా అత్యధికంగా హెక్టారుకు 4587 కిలోలుగా నమోదయింది. పప్పుధాన్యాల ఉత్పత్తి 2017-18 సంవత్సరంలో 11.44 లక్షల మెట్రిక్ టన్నుల అంచనా వేయగా, ఇది గత సంవత్సరం నమోదైన 9.31 లక్షల మెట్రిక్ టన్నుల కంటే 23శాతం అధిక ఉత్పత్తిని అంచనా వేసాం.

వేరుసెనగ పంటలో 31శాతం విస్తీర్ణం తగ్గినప్పటికీ 2017 ఖరీఫ్‌లో ఉత్పాదకత హెక్టారుకు 1238 కిలోలకు అనగా గత సంవత్సరం కంటే 195 శాతం అధికంగా నమోదవడం వల్ల 8.02 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని సాధించాం.

భారతదేశంలో మన రాష్ట్రం పంటల ఉత్పాదకతలో మొక్కజొన్న ద్వితీయ స్థానములో, వరి మూడవ స్థానంలో, ప్రత్తి మరియు చెరకు పంటలు నాల్గవ స్థానంలో నిలిచాయి. ఇదేవిధంగా ఉత్పత్తిలో, మన రాష్ట్రం వరి, మొక్కజొన్న మరియు వేరుసెనగ పంటలలో రెండవ స్థానంలో ఉంది.

గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రిగారి ఆదేశాలతో, దేశంలోనే అత్యధిక వ్యవసాయ ఉత్పాదకత సాధించే లక్ష్యంతో, రాష్ట్రంలోని ప్రాంతీయ పరిస్థితులకు అనుగుణంగా వ్యూహాలతో కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకొని అమలు చేస్తున్నాము.

పట్టిసీమ ద్వారా ముందస్తుగా (జూన్ 17న) కృష్ణా డెల్టాకు నీరు విడుదల చేయుట ద్వారా 11 లక్షల ఎకరాల విస్తీర్ణం స్థిరీకరించటమే గాకుండా, రైతాంగం సుమారు రూ.3416 కోట్ల విలువ గల వరి పంట దిగుబడులను సాధించారు. అంతేగాకుండా ముందస్తు నీటి విడుదల ద్వారా గత సంవత్సరం కంటే రబీలో అదనంగా 75 వేల ఎకరాలలో వివిధ పంటల సాగు చేయుటకు వీలు కలిగింది.

గోదావరి డెల్టా:

గోదావరి డెల్టాకు జూన్ 1వ తేదీన నీటిని విడుదల చేయటం వలన ఖరీఫ్ పంట దిగుబడులు గణనీయంగా పెరిగాయి. రబీ పంట చివరి దశలో వచ్చే నీటి ఎద్దడిని కూడా సమర్థవంతంగా నివారించుటకు మార్గం సుగమమైనది. మూడవ పంటగా వేసవి అపరాల సాగు విస్తీర్ణం పెంచటమే గాకుండా పచ్చిరొట్ట పైరులు సాగు చేయటానికి వీలు కలిగింది.

నాగార్జున సాగర్ ఆయకట్టు:

రాష్ట్ర విభజన తరువాత నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా మన రాష్ట్ర నీటివాటా 132 TMCలు మాత్రమే. దీనిని దృష్టిలో పెట్టుకొని రైతులకు సమగ్ర పంటల విధానాలను సూచించటం ద్వారా రైతుల ఆదాయాన్ని సుస్థిర పరిచాం. ఎక్కువ విస్తీర్ణంలో రబీ పంటల సాగుకు మరియు అధిక ఉత్పాకతను సాధించటానికి NSP ద్వారా 40 TMCల నీటిని విడుదల చేసాం.

అధ్యక్షా!

భూసార పరిరక్షణః

ప్రతీ రైతుకు భూసార పరీక్షా పత్రాన్ని అందించే లక్ష్యంగా మొదటి విడతలో మూడు దశలలో 54.27 లక్షల భూసార పరీక్షా ఫలితాల పత్రాలను రైతులకు అందజేసాం. ఈ పథకం అమలులో భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచింది.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

2018-19 సంవత్సరానికి భూసార పరీక్ష ఫలితాల పత్రాల పంపిణీ లక్ష్యం 35.58 లక్షలుగా నిర్ణయించాం. సాంప్రదాయ పద్ధతి అత్యంత వ్యయ ప్రయాసలతో కూడుకొని ఉన్నందున, రాష్ట్ర ప్రభుత్వం బిల్ & మిలిందా గేట్స్ ఫౌండేషన్ (Bill & Melinda Gates Foundation) తో ఒప్పందం కుదుర్చుకొని, డిజిటల్ సాయిల్ మ్యాపింగ్ (Digital Soil Mapping) అనే వినూత్న విధానమును ఆచరించి, రైతాంగానికి వారి యొక్క క్షేత్ర పోషకాల స్థాయిని తెలియ చేయుచూ ఎరువుల యాజమాన్యంపై సూచనలు చేస్తాం.

రైతులకు 100శాతం రాయితీతో సూక్ష్మ పోషకాల పంపిణీః

భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా మన రాష్ట్రంలో భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా 100శాతం రాయితీతో సూక్ష్మపోషకాల ఎరువులను రైతులకు పంపిణీ చేశాం. ఇందు కొరకు 2017-18 సంవత్సరంలో రూ.86.50 కోట్లు ఖర్చు చేశాం. తద్వారా వివిధ పంటలలో 10 నుండి 15 శాతం అధిక దిగుబడులు సాధించాం. వివిధ పంటలలో రూ.719.98 కోట్లు విలువ గల అధిక రాబడిని సాధించాం.

విత్తనాల సరఫరాః

సకాలంలో నాణ్యమైన విత్తనాలను రాయితీపై పారదర్శకంగా రైతులకు సరఫరా చేయుటకు ఆధార్ అనుసంధానంతో బయోమెట్రిక్ విధానం ద్వారా రూ.419 కోట్లు సబ్సిడీ విలువ గల 10.07 లక్ష క్వింటాళ్ల విత్తనాలు రైతులకు పంపిణీ చేసాం. ఈ విత్తన పంపిణీ విధానమునకు రాష్ట్రానికి ప్రతిష్టాత్మక CSI-Nihilent e-Governance Project Excellence జాతీయ స్థాయి అవార్డు లభించింది.

మన ప్రభుత్వ నిర్ణయానుసారం దీర్ఘకాల బెట్ట పరిస్థితులు, కరవును ఎదుర్కొంటున్న రాయలసీమ జిల్లాలకు, రూ.25.31 కోట్లు విలువ చేసే 31,595 క్వింటాళ్ల ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను 100శాతం రాయితీతో రైతులకు సరఫరా చేశాం.

మెగాసీడ్ పార్క్ ఏర్పాటుః

రాష్ట్రాన్ని ప్రపంచ “విత్తన హబ్” గా తీర్చి దిద్ది ప్రతీ ఒక్క రైతుకు నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయాలనే ఉద్దేశ్యముతో రాష్ట్ర ప్రభుత్వం, కర్నూలు జిల్లాలోని తంగడంచ గ్రామంలో 527 ఎకరాలలో ఉన్న వ్యవసాయ విత్తన క్షేత్రములో, రూ.650 కోట్ల అంచనాతో, ప్రపంచములో విత్తన పరిశోధనలో ప్రఖ్యాతిగాంచిన అయోవా విశ్వవిద్యాలయము, అమెరికా వారి విజ్ఞాన మరియు సాంకేతిక భాగస్వామ్యంతో ఈ మెగాసీడ్ పార్క్‌ను ప్రభుత్వ రంగ సంస్థగా ఏర్పాటు చేశాం. దీనిలో రాష్ట్ర వ్యవసాయశాఖ, వ్యవసాయ విశ్వవిద్యాలయము, ఉద్యానశాఖ, ఉద్యాన విశ్వవిద్యాలయము, ఎన్.జి.ఓలు, ప్రైవేటు విత్తన సంస్థలు మరియు అభ్యుదయ రైతులు (FPOs) భాగస్వాములుగా ఉంటారు.

దేశంలోనే మొట్టమొదటిదైన ఈ మెగా సీడ్ పార్క్, దేశ విదేశాలలోని ప్రముఖ విత్తనోత్పత్తి సంస్థల సహకారంతో నాణ్యమైన మరియు నూతన వంగడములు అభివృద్ధి చేయుటకు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలను సమకూరుస్తాం. విత్తనోత్పత్తి మరియు ప్రాసెసింగ్ రంగాలలో పరిశోధన మరియు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సాధించుటకు ఈ పార్క్ ఉపయోగపడుతుంది.

రైతులకు నూతన సాంకేతిక పరిజ్ఞానం అందించుటః

గౌరవ ముఖ్యమంత్రి గారి చొరవతో, అంతర్జాతీయ స్థాయిలో వ్యవసాయంలో అమలవుతున్న నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని రాష్ట్రంలోని రైతాంగానికి అందించుటకు, “అగ్రిటెక్ శిఖరాగ్ర సమావేశాన్ని” నవంబరు 2017లో విశాఖపట్నంలో నిర్వహించాం.

ఈ సందర్భంగా పోటీ ఏర్పాటుచేసి (పిచ్ కాంపిటీషన్) వివిధ వినూత్న సాంకేతిక పద్ధతులను తెలియజేసిన 5 సంస్థలను ఎంపిక చేశాం. దీనిద్వారా రాష్ట్ర రైతాంగ ప్రయోజనాల దృష్ట్యా ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వివిధ జిల్లాల్లో వినియోగిస్తాం. ఇందులో భాగంగా ఇన్ఫీనియం సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (Infinium Solutions Pvt. Ltd), శాట్‌సూర్

ఎనలైటిక్స్ ఇండియా (Satsure analytics India), కిసాన్ నెట్‌వర్క్ (Kisan Network), క్రిషిస్టార్ (Krishi Star), బిగ్‌హాట్ అగ్రోప్రైవేట్ లిమిటెడ్ (BighHaat Agro Pvt. Ltd) వంటి సంస్థలతో వివిధ సాంకేతిక పరిజ్ఞానాలపై ఒప్పందం కుదిరింది.

ఉత్తరాంధ్ర జిల్లాలలో దిగుబడుల వృద్ధికి చర్యలుః

ఉత్తరాంధ్ర జిల్లాలలో వివిధ పంటలలో తక్కువ దిగుబడులు రావటం గమనించాం. దీనిని పరిష్కరించుటకు రైతులతో, విస్తరణాధికారులతో మరియు శాస్త్రవేత్తలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించాం. ఫలితంగా ఆయా జిల్లాలలో లోటుపాట్లను గమనించి 50 శాతం రాయితీపై విత్తనాలు, లుపు మందులను సరఫరా చేశాం. తద్వారా ఖరీఫ్‌లో అదనంగా లక్ష ఎకరాలలో వరి నేరుగా విత్తుకొనే విధానాన్ని ప్రోత్సహించి అధిక దిగుబడిని సాధించాం. శ్రీకాకుళం జిల్లాలో రబీ 2017-18 కాలంలో అదనంగా 1.75 లక్షల ఎకరాల్లో పంటల విస్తీర్ణం పెరిగింది.

ఎరువుల యాజమాన్యంః

మన రాష్ట్రం రసాయనిక ఎరువుల వాడకంలో దేశంలోనే 6వ స్థానంలో ఉంది. ఈ వాడకాన్ని మరింత తగ్గించే దిశగా, భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం, సమగ్ర ఎరువుల యాజమాన్యాన్ని మరియు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్ని ప్రోత్సహించడం ద్వారా, ఖరీఫ్ 2017 సీజన్‌లో 1.57 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల వినియోగాన్ని తగ్గించగలిగాం. తద్వారా రైతులకు రూ.223 కోట్లు ఆదా అవ్వగా కేంద్రప్రభుత్వానికి రూ.152 కోట్లు సబ్సిడీని ఆదా చేయగలిగాం. భారత ప్రభుత్వ విధానాలను అనుసరించి, పారదర్శక పంపిణీ కొరకు e-Pos యంత్రాలను ఉపయోగించి DBT విధానక ద్వారా ఎరువుల పంపిణీ చేస్తున్నాం.

ప్రకృతి వ్యవసాయంః

గౌరవ ముఖ్యమంత్రి గారి దూరదృష్టికి అనుగుణంగా రైతాంగం యొక్క దీర్ఘకాలిక సంక్షేమం, వాతావరణ మార్పుల పరిణామాల నుండి సంరక్షణ కొరకు రాష్ట్రాన్ని ఒక "ఆర్గానిక్ హబ్" గా మార్చుటకు ప్రపంచ దేశాలకు ప్రకృతి స్నేహపూర్వక వ్యవసాయ విధానాలు అమలుపరచే క్రమంలో మన రాష్ట్రం కేంద్ర బిందువుగా, ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్ని ప్రోత్సహిస్తున్నాం. 2022 నాటికి 5 లక్షల హెక్టార్లలో, 5 లక్షల మంది రైతులచే అన్ని మండలాల్లో చేపట్టుటకు ప్రణాళికను నిర్దేశించాం. ఇప్పటివరకు రాష్ట్రంలో 66,930 హెక్టార్లలో, 1.63 లక్షల రైతులు వివిధ పంటలలో ఈ విధానాన్ని అవలంభించుచున్నారు.

ఇందుకొరకు అజీమ్ ప్రేమ్‌జీ ఫిలాంత్రఫిక్ ఇనిషియేటివ్‌తో రూ.100కోట్లతో మన ప్రభుత్వం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకొన్నది.

UNEP, FAO, CGIAR, C-AGG వంటి అంతర్జాతీయ రి ంస్థలు రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయ విస్తరణకు శాస్త్ర సాంకేతిక పరంగా తోడ్పాటు అందించడానికి ఆసక్తి కనపరచాయి.

అధ్యక్షా!

వ్యవసాయ యాంత్రీకరణః

వ్యవసాయం ఖర్చు తగ్గించి, సకాలంలో వ్యవసాయ పనులు చేపట్టి అధిక ఉత్పాదకత సాధించుటకు యాంత్రీకరణపై మన ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది.

ప్రభుత్వం ప్రైవేటు భాగస్వామ్యంతో ఉభయ గోదావరి జిల్లాల్లో కస్టమ్ హైరింగ్ సెంటర్ల (CHCs) ను ఏర్పాటుచేసి సన్న, చిన్నకారు రైతులకు కూడా అధిక విలువగల యంత్రపరికరములు లభ్యమయ్యే విధంగా వివిధ కంపెనీలతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాం. వరి సాగులో నేల చదును మొదలుకొని పంటకోత మరియు నూర్పిడి వరకు కావలసిన అన్ని పరికరాల్ని రైతులకు అందించాం. ఈ పథకం 2018-19 సంవత్సరంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు విస్తరించాం.

రైతుల వద్ద ఉన్న వ్యవసాయ యంత్ర పరికరాలను సమర్థవంతంగా వినియోగించుటకు "ఉబరైజేషన్" (Uberisation) విధానం ద్వారా యంత్ర పరికరాలు అనుసంధానం చేయబడి చరవాణి అప్లికేషన్ ద్వారా రైతులు తమకు కావలసిన పరికరాన్ని ఎంపిక చేసుకొని వాడుకొనే విధంగా పైలెట్ పద్ధతిలో తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా మరియు గుంటూరు జిల్లాలలో ప్రారంభించాం. దీని సత్ఫలితాల దృష్ట్యా రాష్ట్రం మొత్తంలో రాబోయే పంట కాలంలో అమలు చేయటానికి అన్ని చర్యలు తీసుకున్నాం.

రైతు రథం పథకంః

రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా పెద్ద ట్రాక్టర్లు మరియు రోటోవేటర్ల పంపిణీని "రైతు రథం" పథకం ద్వారా రైతులకు గరిష్టంగా రూ.2.5 లక్షల రాయితీతో 12,670 ట్రాక్టర్లను సరఫరా చేయుట లక్ష్యం కాగా, ఇప్పటివరకు 11,900 ట్రాక్టర్లను రైతులకు మంజూరు చేశాం.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

జల వనరుల శాఖ ద్వారా సమన్వయం:

జల వనరుల శాఖ ద్వారా నీటి ప్రణాళికను తయారుచేసుకొని సమర్థవంతంగా నీటి వినియోగం చేయడం ద్వారా అధిక ఉత్పాదకతను సాధించాం. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ, నీటి ఎద్దడికి గురౌచున్న ప్రాంతాలను ముందుగానే అంచనా వేసి పంటలను జల ఫిరంగులను ఉపయోగించి రక్షక తడులు ఇవ్వడం ద్వారా సుస్థిర దిగుబడి స్థాయిలను సాధిస్తున్నాం.

వ్యవసాయ రుణాలు:

రైతులు సకాలంలో పెట్టుబడులు సమకూర్చుకొనుటకు 2017-18 సంవత్సరానికి పంట రుణాల లక్ష్యం రూ.63,106 కోట్లకు గాను రూ.60,611 కోట్లు (91శాతం) మరియు దీర్ఘకాలిక రుణాల లక్ష్యం రూ.24,365 కోట్లు కాగా, రూ.17,670 కోట్ల (73శాతం) ను ఇప్పటివరకు రైతులకు అందచేశాం.

రాష్ట్రంలో కౌలు రైతుల ఆర్థిక ఇబ్బందుల వలన సకాలంలో వివిధ ఉపకరణాలు సమకూర్చుకోలేకపోవడం, పంటల ఉత్పాదకత మీద గణనీయ ప్రభావం చూపుతుంది. దీనిని పరిష్కరించుటకు భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా పంట సాగు ధృవీకరణ పత్రం అందచేసి, తద్వారా కౌలు రైతులకు రుణ సౌకర్యం కల్పించిన ఏకైక రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్. ఇప్పటివరకు 7.25 లక్షల కౌలు రైతులకు రూ.2346 కోట్లు రుణాల పంపిణీ చేశాం.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

రైతు రుణ ఉపశమన పథకం:

గౌరవ ముఖ్యమంత్రి గారు రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం, స్వతంత్ర భారతదేశంలో మొట్టమొదటిసారిగా రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుండి రూ.24 వేల 500 కోట్లు కేటాయించి వ్యవసాయ రుణ ఉపశమన పథకం క్రింద మొదటి రెండు విడతలలో 54.98 లక్షల రైతులకు రూ.10,867 కోట్లు రైతుల ఖాతాలలో జమ చేశాం. మూడవ విడతగా 2017-18 సంవత్సరములో 10 శాతం వడ్డీతో కలిపి రూ.3,629 కోట్లు 26.23 లక్షల ఖాతాలకు కేటాయించగా, ఇప్పటివరకు రూ.3069.83 కోట్లు 26.23 లక్షల రైతు ఖాతాలలో జమ చేశాం.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

రుణ ఉపశమన పథకముపై రైతుల నుండి ఎటువంటి ఫిర్యాదులనైనా స్వీకరించి, అర్హత ఉన్న ప్రతీ రైతుకి రుణ ఉపశమనం అందజేయడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా ఈ ప్రక్రియ కొనసాగుతుంది.

చంద్రన్న రైతు క్షేత్రాలుః

చంద్రన్న రైతు క్షేత్రాల ద్వారా సాగు ఖర్చులను తగ్గించి అధిక దిగుబడులను సాధించుటకు ఉత్తమ సాంకేతిక యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. 2017-18 సంవత్సరంలో 3500 చంద్రన్న రైతు క్షేత్రాలు ఏర్పాటు చేశాం. వివిధ పంటలలో ఈ క్షేత్రాల ద్వారా వేరుసెనగలో 25 నుండి 30 శాతం, వరిలో 15 నుండి 20శాతం అధికంగా ఉత్పాదకతను సాధించి మిగతా రైతులు పాటించే విధంగా చర్యలు చేపడుతున్నాము.

బాహ్య సహాయక ప్రాజెక్టులు (Externally Aided Projects):

1. ఆంధ్రప్రదేశ్ కరువు నివారణ ప్రాజెక్టుః

కరువు బారి నుండి రైతులను విముక్తి చేయుటకు మరియు వారి ఆదాయాన్ని మెరుగుపరచుటకు ఆంధ్రప్రదేశ్ కరువు నివారణ ప్రాజెక్టు (APDMP) ను అమలుచేస్తున్నాం. కరువు నివారణ ద్వారా అనంతపురం, చిత్తూరు, కడప, కర్నూలు, నెల్లూరు మరియు ప్రకాశం జిల్లాల్లోని 1.65 లక్షల రైతు కుటుంబాలను 5 సంవత్సరాలలో ఈ ప్రాజెక్టు ద్వారా అభివృద్ధి చేయనున్నారు. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం సుమారు రూ.1042 కోట్లు కాగా, అందులో రూ.528.24 కోట్లు అంతర్జాతీయ వ్యవసాయాభివృద్ధి నిధి (IFAD) నుండి సమకూరుస్తాం.

2. ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ ఇరిగేషన్ అండ్ అగ్రికల్చర్ ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రాజెక్ట్ః

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.1600 కోట్లతో 2 లక్షల మంది రైతు కుటుంబాలకు 1211 చెరువు ఆయకట్టు ప్రాంతాల్లోని 1.47 లక్షల హెక్టార్ల వ్యవసాయ భూమికి లబ్ధి చేకూరేలా ప్రాజెక్టును ప్రపంచ బ్యాంక్ నిధులతో 6 సంవత్సరాలలో అమలు పరిచేలా చర్యలు చేపడుతుంది. ఇందులో వ్యవసాయ రంగానికి రూ.450 కోట్లు కేటాయించాం.

3. జపాన్ ఇంటర్నేషనల్ కో ఆపరేషన్ ఏజెన్సీ (జైకా)ః

జైకా ప్రాజెక్ట్ క్రింద రూ.2 వేల కోట్లు నీటిపారుదల, వ్యవసాయ మరియు అనుబంధ శాఖలకు కేటాయించాం. రూ.420 కోట్లతో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తుంది. ఈ ప్రాజెక్ట్ వ్యవసాయ యంత్రాల శిక్షణా కేంద్రాలు స్థాపించి సమగ్ర జీవనాధార అభివృద్ధికి ప్రణాళికను ప్రతిపాదించాం.

ఈ శిక్షణా కేంద్రాలు గ్రామీణ యువతకు, రైతులకు అన్ని రకాల వ్యవసాయ యంత్రాల నిర్వహణపై శిక్షణ నిస్తాయి. 20 రైతు ఉత్పాదకత సంఘాలు మరియు 921 గ్రామ స్థాయి సంఘాల ఏర్పాటుకు ఈ ప్రాజెక్టు ప్రోత్సహిస్తోంది.

అగ్రి బిజినెస్ ఎంటర్‌ప్రెన్యూర్ సమ్మిట్ః

వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు చాలా వరకు రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణ రాష్ట్రంలోనే కేంద్రీకృతమై ఉన్నందున వారు అందించే వివిధ వ్యవసాయ ఉపకరణాలు రైతులకు సకాలంలో అందకపోవడం వలన కొన్ని ఇబ్బందులను ఎదుర్కోవటాన్ని గమనించాం. అందువలన మన రాష్ట్రంలో అటువంటి పరిశ్రమలను నెలకొల్పటానికి ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు తగిన ప్రోత్సాహకాలు అందించి, నియమ నిబంధనలను అత్యంత సరళీకృతం చేసి, రాష్ట్రంలో అనువైన జిల్లాల్లో వారు పరిశ్రమల స్థాపన చేసుకొని, రైతాంగానికి చేయూత నివ్వటమే గాకుండా వాటి ద్వారా ఉద్యోగ కల్పనావకాశాలు మెరుగుపరిచేలా చేస్తాం. 31.01.2018వ తేదీన విజయవాడలో జరిగిన శిఖరాగ్ర సమావేశంలో 2 వ్యవసాయ ఆధారిత సంస్థలు వారి యొక్క కర్మాగారాలను నెల్లూరు జిల్లాలో నెలకొల్పుటకు రూ.250 కోట్ల పెట్టుబడితో 1200 మందికి ఉద్యోగావకాశాలు కల్పించటానికి ముందుకు వచ్చాయి.

అదేవిధంగా సూక్ష్మ సేద్య పథకానికి (Micro Irrigation Project) సంబంధించిన బిందు మరియు తుంపర సేద్య పరికరాలు ఉత్పత్తి చేసే సంస్థలు ఉత్తర భారతదేశంలోనే ఉన్నాయి. ప్రస్తుతం అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేయబోయే ప్లాస్టిక్ పార్క్ హబ్ నందు 11 సంస్థలు వారి యొక్క ఉత్పత్తి కేంద్రాలను రూ.148 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయుటకు MoU చేసుకొన్నాం. దీని ద్వారా 1100 మందికి ప్రత్యక్షంగా మరియు 2000 మందికి పరోక్షంగా ఉద్యోగావకాశాలు కల్పించేలా చూస్తాం. వీటి ద్వారా బిందు మరియు తుంపర సేద్య పరికరాలు రాష్ట్రంలోనే త్వరితంగా ఉత్పత్తి జరిగి సకాలంలో రైతులకు అందిస్తాం.

పంటల బీమా పథకంః

2016-17 సంవత్సరంలో బీమా చేసుకొని పంట నష్టపోయిన రైతులకు ఇన్సూరెన్స్ కంపెనీలు రూ.809.60 కోట్లు మంజూరు చేసి, 7.89 లక్షల రైతుల ఖాతాలకు జమ చేశాం. 2017-18 సంవత్సర కాలంలో మొత్తం 16.85 లక్షల రైతులు ఇప్పటివరకు పంటల బీమా చేసుకొనియున్నారు.

ప్రకృతి వైపరీత్యాలుః

రాష్ట్రంలో సంభవించే ప్రకృతి వైపరీత్యాల వలన రైతాంగం పంటలను తరచుగా నష్టపోవడం జరుగుతుంది. కేంద్రప్రభుత్వం నిర్ణయించిన పెట్టుబడి రాయితీ తక్కువగా ఉన్న విషయం దృష్టిలో ఉంచుకొని ఈ రాయితీని మన గౌరవ ముఖ్యమంత్రి గారి చొరవతో గణనీయంగా పెంచాం. ఇప్పటివరకు ఇన్‌పుట్ సబ్సిడీ వివిధ ప్రకృతి వైపరీత్యాలకు సంబంధించిన మొత్తం 16.38 లక్షల రైతులకు రూ.15,000 కోట్ల పెట్టుబడి రాయితీని వారి ఖాతాలలో నగదు బదిలీ పథకము (Direct Benefit Transfer) ద్వారా జమ చేశాం.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా!

2018-19 బడ్జెట్ ప్రతిపాదనలుః

2018-19లో మొత్తము వ్యవసాయ బడ్జెట్ రూ.7607.49కోట్లు కాగా, రెవెన్యూ వ్యయం రూ.7372.49 కోట్లు మరియు పెట్టుబడి (Capital) వ్యయం రూ.235 కోట్లను ప్రతిపాదించాము.

సకాలంలో నాణ్యమైన విత్తనాలు రాయితీపై రైతులకు అందించటానికి గాను రూ.220 కోట్లను ప్రతిపాదించాము.

రాష్ట్రంలో మెగాసీడ్‌పార్క్ కంపెనీ లిమిటెడ్ నిర్వహణ కొరకు ఈ బడ్జెట్ నందు రూ.100 కోట్లను ప్రతిపాదించాము.

సూక్ష్మ పోషక లోపాల సవరణ ద్వారా వివిధ పంటల్లో సాధించిన అధిక ఉత్పాదకత దృష్ట్యా 2018-19 సంవత్సరానికి ఈ పథకం కోసం రూ.59.87 కోట్లను కేటాయించాము.

మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ః

రాష్ట్ర ప్రభుత్వం పంట దిగుబడులను పెంచడానికి దృష్టి సారించడమే కాకుండా, రైతులు పండించే పంటలకు కనీస మద్ధతు ధర కల్పించేందుకు కూడా ప్రత్యేక దృష్టి పెట్టింది. 2016-17 సంవత్సరంలో 89,000 మెట్రిక్ టన్నుల కంది, 5,175 మెట్రిక్ టన్నుల మినుము, పెసలు కనీస మద్ధతు ధరతో రైతుల నుండి కొనుగోలు చేయటం మూలంగా 2017-18 సంవత్సరంలో అపరాల ఉత్పత్తి ఘననీయంగా పెరిగింది. ఈ విధంగా మొక్కజొన్న, వేరుసెనగ, వరి పంటలను కూడా రైతుల నుండి కనీస మద్ధతు ధరపై కొనుగోలు చేసి రైతులను ఆదుకోవటం జరుగుతోంది.

వాణిజ్య పంటలైన మిర్చి, పసుపు పంటలను కూడా మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుండి గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవడం జరిగింది. ఈ సంవత్సరం మార్కెట్ ఇంటర్వెన్షన్ ఆర్థిక శాఖా మాత్యులు చెప్పినట్లు మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ ఫండ్ ప్రత్యేకంగా కేటాయించటం జరుగుతోంది.

పంటలలో సుస్థిర దిగుబడిని సాధించుటకు వివిధ భూసార మరియు నీటి సంరక్షణ పద్ధతులను అమలుచేయుట కొరకు, ఇందుకోసం రూ.5.20 కోట్లను ప్రతిపాదించాము.

పెరుగుతున్న వ్యవసాయ యంత్రాల అవసరాన్ని తీర్చేందుకు వ్యవసాయ యాంత్రీకరణ కొరకు రూ.258.16 కోట్లను కేటాయించాము.

క్షేత్ర స్థాయి శిక్షణ మరియు నైపుణ్యా సామర్థ్య అభివృద్ధిపై మా ప్రభుత్వం దృష్టి పెట్టింది. దీనికోసం రూ.81.77 కోట్లను పొందుపరిచాము.

వినూత్న సాంకేతిక పరిజ్ఞానాన్ని "పొలం పిలుస్తోంది" మరియు "చంద్రన్న రైతు క్షేత్రాల" ద్వారా రైతులను చైతన్య పరిచే కార్యక్రమ నిర్వాహణ కొరకు రూ.12.58 కోట్లను ప్రతిపాదించాము.

వ్యవసాయంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించుకోవడానికి క్రాప్ బుకింగ్, పంటలు మరియు వాతావరణ సలహాలు, మార్కెటింగ్ అనుసంధానం కొరకు, ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నది. ఇందుకుగాను రూ.34.84 కోట్లను కేటాయించాము.

ఆంధ్రప్రదేశ్ మార్క్‌ఫెడ్ ద్వారా ఎరువులను నిల్వ చేస్తూ పంట సమయంలో అవసరమైన ఎరువులను సకాలంలో కొరత లేకుండా సరఫరా చేయుటకు, రూ.40 కోట్లను పొందుపరచాము.

మండల, జిల్లా స్థాయిలలో కార్యాలయ భవనముల ఏర్పాటు చేయుట కొరకు రూ.5 కోట్లను ప్రతిపాదించాము.

వడ్డీ లేని రుణాలు:

లక్ష రూపాయల వరకు తీసుకున్న పంట రుణం సకాలంలో తిరిగి చెల్లించినట్లయితే రైతులకు వడ్డీలేని పంట రుణ సౌకర్యాన్ని కల్పించాం. దీనికొరకు రూ.172 కోట్లను ప్రతిపాదించాము.

పావలా వడ్డీ:

ఒక లక్ష రూపాయల నుండి 3 లక్షల రూపాయల వరకు పంట రుణాలు పొందిన రైతులు సకాలంలో రుణం తిరిగి చెల్లించినట్లయితే పావలా వడ్డీతో పంట రుణాలు పొందే సౌకర్యాన్ని కల్పించాం. దీనికొరకు రూ.5.44 కోట్లను ప్రతిపాదించాము.

పంటల బీమా పథకమును ఎక్కువ మంది రైతులకు వర్తించుటకు విధి విధానాలను తదనుగుణంగా మార్పు చేస్తూ కనీసం 50శాతం రైతులకు చేరే విధంగా "ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన" పథకాన్ని అమలు చేయుచున్నాం. దీనికొరకు రూ.485 కోట్లను కేటాయించాము.

రుణ ఉపశమనము:

రాష్ట్ర ప్రభుత్వ వాగ్దానానికి అనుగుణంగా రైతులను ఆదుకొనేందుకు రుణ ఉపశమనము 4వ విడతగా రూ.4100 కోట్లను ప్రతిపాదించాము.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

రాయలసీమ మరియు ప్రకాశం జిల్లాలలో కరువు నివారణ (IFAD Project) కొరకు రూ.100 కోట్లు కేటాయించాము.

ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం:

ఐదు దశాబ్దాల చరిత్ర కలిగిన ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

1) రైతుల ఆదాయం రెట్టింపు చేయడం, 2) వ్యవసాయాన్ని వాతావరణ అనుకూలంగా మార్చి భావితరాలకు వీలైన వృత్తిగా మార్చడం, 3) విద్యార్థులను, "ఉద్యోగాలు ఆశించడం" నుండి

"ఉద్యోగాలను సృష్టించేలా" తీర్చిదిద్దడం మరియు 4) పర్యావరణ వ్యవస్థలను పరిరక్షించి, ఆహార మరియు పోషక భద్రతను సాధించడం అనే అంశాలపై దృష్టి సారిస్తుంది.

'వ్యవసాయాన్ని లాభసాటి చేయడమ' నే ముఖ్య లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 13 జిల్లాలలో వ్యవసాయం, వ్యవసాయ ఇంజనీరింగ్ మరియు గృహ విజ్ఞాన శాస్త్రాల్లో విద్య, పరిశోధన మరియు విస్తరణ కార్యక్రమాల్ని విశ్వవిద్యాలయం చేపడుతున్నది. విశ్వవిద్యాలయం హెడ్ క్వార్టర్స్ భవనాలు మరియు ఇతర సదుపాయాలను కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతో ఏర్పాటు చేయడం జరుగుతున్నది.

విశ్వవిద్యాలయం ఐదవ డీన్స్ కమిటీ సిఫార్సుని అనుసరించి దేశంలోనే మొదటిసారిగా వివిధ డిగ్రీ ప్రోగ్రాంల పాఠ్య ప్రణాళికను సవరించినది. ఈ విశ్వవిద్యాలయం నుంచి పట్టా అందుకున్న విద్యార్థులు, ఉన్నత విద్యాభ్యాసం మరియు ఉద్యోగ అవకాశాలను దేశ విదేశాలలో పొంది, బాగా స్థిరపడ్డారు. విశ్వవిద్యాలయం యొక్క అడ్వాన్స్‌డ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ సెంటర్, గుంటూరు, ప్రత్యేకమైన మరియు సమగ్రమైన పి.జి. మరియు పి.హెచ్.డి. కోర్సులు అందజేస్తుంది. అలాగే, తిరుపతిలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్ ఎం.బి.ఎ. (అగ్రి బిజినెస్) కోర్సును అందిస్తున్నది.

2017-18 సంవత్సరంలో వరి రకం 'సమృద్ధి' (ఎమ్.టి.యు. 1155) ని జాతీయ స్థాయిలో విడుదల చేశాం. వరి, వేరుసెనగ, రాగి మరియు జొన్నలలో 17 అభివృద్ధి చేయబడిన రకాలు రాష్ట్ర స్థాయిలో విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నాయి.

బ్రీడరు విత్తనం 14,443 క్వింటాళ్లు మరియు మూల విత్తనం 10,297 క్వింటాళ్లు ఉత్పత్తి చేసి, వాటిని విత్తన సంస్థలకు మరియు రైతులకు సరఫరా చేశాం. అంతేగాకుండా, 370 టన్నుల జీవన ఎరువులు (335 టన్నులు పౌడరు రూపంలో, 35 టన్నులు ద్రవ రూపంలో) ఉత్పత్తి చేసి సరఫరా చేశాం.

2017-18 సంవత్సరంలో విజయరాయి (పశ్చిమ గోదావరి జిల్లా)లో ప్రత్యేకంగా మొక్కజొన్న పరిశోధనా కేంద్రం, గుంటూరు, లాం లో జియో స్పేషియల్ టెక్నాలజీ సెంటర్; వరి, అపరాలు, పసుపు మరియు మిరప కొరకు బాపట్లలో మోడల్ అగ్రో ప్రాసెసింగ్ సెంటర్‌లను ఏర్పాటు చేశాం. ఇవే

గాకుండా, "ఆంగ్రూ ఫుడ్స్" అనే 'బ్రాండ్ నేమ్' తో ఆహార పదార్థాలను తయారుచేయడానికి "ఫుడ్ ప్రాసెసింగ్ మరియు వాల్యు ఎడిషన్ యూనిట్‌ను" ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, లాంలో అంకుర పరిశ్రమ (స్టార్టప్) గా ఏర్పాటుచేశాం.

"ఆంగ్రూ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఎ.ఆర్.ఎమ్.ఎస్.) మరియు సమాచార ప్రసార టెక్నాలజీలైన మొబైల్ యాప్స్‌లను ఉపయోగించి రైతులకు సకాలంలో సమాచం చేరవేస్తున్నాం.

ఇటీవల విశ్వవిద్యాలయం కొన్ని పాలనాపరమైన మార్పులకు శ్రీకారం చుట్టింది. విశ్వవిద్యాలయంలో విద్య, పరిశోధన మరియు విస్తరణ సంస్థలకు ఒకే విధమైన సాధారణ పనివేళలు నిర్ణయించింది. సమగ్ర విశ్వవిద్యాలయం మేనేజ్‌మెంట్ వ్యవస్థ; విద్యావాన్ పోర్టల్‌తో యూనివర్సిటి సిబ్బంది మరియు విద్యార్థుల హాజరు అనుసంధానం; జిల్లా ఏరువాక కేంద్రాలను వేరుగా కాకుండా, కె.వి.కెలు లేదా పరిశోధనా స్థానాలలో ఏర్పాటు చేయడం ద్వారా పని తీరును సమర్థవంతంగా నిర్వహించడం జరుగుచున్నది.

2018-19లో మొత్తం బడ్జెట్ రూ.395 కోట్లు కాగా, రెవెన్యూ వ్యయము రూ.355 కోట్లు మరియు పెట్టుబడి (Capital) వ్యయము రూ.4 కోట్లను ప్రతిపాదించాం.

ఉద్యానశాఖః

ఆంధ్రప్రదేశ్‌లోని ఉద్యాన పంటల విస్తీర్ణం 37.78 లక్షల ఎకరాలు కాగా ఉత్పత్తి 246.98 లక్షలు మెట్రిక్ టన్నులుగా ఉంది. ఆంధ్రప్రదేశ్ మిరప, కోకో, నిమ్మ, ఆయిల్ పామ్, బొప్పాయి మరియు టమోట ఉత్పత్తిలో ద్వితీయ స్థానంలోను ఉంది. 2016-17 నందు సుగంధ ద్రవ్యాల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ అగ్ర స్థానంలో నిలిచింది.

సాధారణంగా వ్యవసాయ పంటల కంటే ఉద్యాన పంటలలో రైతులకు ఎక్కువ ఆదాయం వచ్చే అవకాశం ఉంది. అందువలన, గౌరవ ముఖ్యమంత్రి వర్యులు రాబోవు సంవత్సరాల్లో ఆంధ్రప్రదేశ్‌ను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఉన్నారు. దానికి అనుగుణంగా 40 లక్షల ఎకరాలుగా ఉన్న ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని కోటి ఎకరాలకు పెంచటానికి పంట వారీ కార్యాచరణ ప్రణాళికను ఉద్యానశాఖ తయారుచేయుచున్నది.

ప్రధానమంత్రి కృషి శించాయి యోజన పథకం (PMKSY) క్రింద సూక్ష్మ సేద్య పథకాన్ని (MIP) పెద్ద ఎత్తున అమలు చేస్తూ, దేశంలోని అగ్ర రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటిగా ఉంటూ 2017-18 సంవత్సరంలో 5,16,750 ఎకరాల లక్ష్యానికి గాను ఫిబ్రవరి - 2018 నాటికి 3,46,260 ఎకరాల్లో ఈ పథకాన్ని అమలు పరిచింది. అంతేగాక, 2018-19 సంవత్సరానికి గాను 6.25 లక్షల ఎకరాలను లక్ష్యంగా నిర్దేశించాం.

అధిక విలువ కలిగిన పూలు మరియు కూరగాయల ఉత్పత్తి కొరకు ప్రతీ సంవత్సరం 4.5 లక్షల చదరపు మీటర్లలో రక్షిత సేద్యం (పాలీహౌసెస్ & షేడ్ నెట్ హౌసెస్) చేపట్టటమే కాక, పందిళ్ల ద్వారా తీగజాతి కూరగాయలు, ట్రెల్లీస్ ద్వారా టమాట, మల్చింగ్ ద్వారా కూరగాయల సాగు వంటి నూతన పద్ధతులతో ఉత్పత్తిని 30 శాతం, అలాగే రైతుల యొక్క నికర ఆదాయాన్ని 35 శాతం పెంచగలిగాం.

కోత అనంతర నష్టాన్ని తగ్గించుటే గాకుండా పంట నాణ్యతను పెంచడానికి 45వేల టన్నుల సామర్థ్యం కలిగిన శీతల గిడ్డంగులు, 48 వేల టన్నుల ప్యాకింగ్ సామర్థ్యం కలిగిన ప్యాక్ హౌస్‌లు, 24 వేల టన్నుల సామర్థ్యం కలిగిన పండ్లు మాగబెట్టు గదులు మరియు 4200 టన్నుల సామర్థ్యం కలిగిన మినిమల్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేశాం.

కరవు నివారణ చర్యల్లో భాగంగా నీటిని నిల్వ చేసి అవసరమగు సమయాల్లో పండ్ల తోటలకు నీటి తడుల్ని అందించి తద్వారా తోటలను కాపాడుకొనుటయే గాక మంచి దిగుబడులను పొందుటకు 790 వ్యక్తిగత నీటి కుంటలు మరియు 16 సామాజిక నీటి కుంటలను ఏర్పాటు చేశాం.

రాష్ట్ర ప్రభుత్వం దేశీయ మరియు విదేశీ మార్కెట్ పెంపొందించుకొనడానికి కావల్సిన నాణ్యతా ప్రమాణాలను సాధించడానికి అగ్రికల్చర్ అండ్ ప్రాసెస్డ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ (APEDA) మరియు ఇతర కార్పొరేట్ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకున్నాం.

సేంద్రీయ వ్యవసాయంలో భాగంగా కూరగాయలు, పసుపు, మామిడి పంటల నాణ్యతా ప్రమాణాలు పెంచటానికి మరియు సర్టిఫికేషన్ కొరకు ఉద్యానశాఖ, ఇంటర్నేషనల్ కాంపిటెన్స్ సెంటర్ ఫర్ ఆర్గానిక్ అగ్రికల్చర్ (ICCOA) మరియు సిక్కిం మార్కెటింగ్ ఫెడరేషన్ (SIMFED) సంస్థలతో ఒప్పందం కుదుర్చుకొని 21,250 ఎకరాల్లో సేంద్రీయ సాగును చేపట్టాం.

రాష్ట్రంలో క్రొత్తగా కేంద్ర ప్రభుత్వ సంస్థలు మంజూరు కావడంలో రాష్ట్ర ప్రభుత్వం కీలకపాత్ర పోషించింది. అందులో భాగంగా రీజనల్ రీసెర్చ్ స్టేషన్ ఆఫ్ ఫ్లోరికల్చర్ - కడియం, సెంట్రల్ ప్లాంటేషన్

క్రాప్స్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ – సామర్లకోట, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ – విజయవాడ మరియు ఉద్యాన విశ్వవిద్యాలయానికి అనుబంధంగా 2 ప్రభుత్వ మరియు 4 ప్రైవేటు హార్టికల్చర్ కళాశాలలను ఏర్పాటు చేశాం.

కృష్ణా జిల్లా గన్నవరం నందు 12 ఎకరాల్లో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ (IIPM) సెంటర్ నెలకొల్పుటకు గాను రూ.23.00 కోట్లు మంజూరు చేసి రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.10.00 కోట్లను విడుదల చేశాం.

ఆంధ్రప్రదేశ్ రైతు – ఉత్పత్తిదారుల సంఘ పాలసీ 2016 ద్వారా రైతులు తమ సంఘం యొక్క కార్యక్రమాలను స్వంతంగా నిర్వహించుకొనుటకు అవకాశం కల్పించాం. రాబోవు మూడు సంవత్సరాలలో 1000కి పైగా రైతు – ఉత్పత్తిదారుల సంఘాల (FPO) ఏర్పాటుకు కృషి జరుగుతుంది. దీనిలో భాగంగా 10 లక్షల రైతులను రైతు – ఉత్పత్తిదారుల సంఘాలలో భాగస్వాములుగా చేయుటకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. ఉద్యాన శాఖ ద్వారా నేటికి 100 FPO లను ఏర్పాటు చేశాం.

ఉద్యానశాఖ, కార్పొరేట్ కంపెనీలు మరియు రైతు – ఉత్పత్తిదారుల సంఘాల భాగస్వామ్యంతో PPP-IHD (పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ – ఇంటిగ్రేటెడ్ హార్టికల్చర్ డెవలప్‌మెంట్) అమలుచేస్తూ ఉత్పత్తి మరియు నాణ్యతా ప్రమాణాలు పెంచడానికి అలాగే ప్రత్యేక మార్కెట్ సౌకర్యాల కల్పన కోసం కృషి చేస్తోంది. ప్రస్తుతం రూ.385.55 కోట్ల ప్రాజెక్ట్ విలువతో కూడిన 19 PPP-IHD ప్రతిపాదనలు అమల్లో ఉన్నాయి.

ప్రాథమిక రంగ మిషన్ (రైతుకోసం) ద్వారా రెండంకెల వృద్ధి రేటు సాధించటంలో ఒక ముఖ్యమైన వృద్ధి యంత్రం (Growth Engine) గా ఉద్యానశాఖను గుర్తించి తగిన ప్రాముఖ్యతను కల్పిస్తున్నాం.

అధ్యక్షా !

2018-19 సంవత్సరానికి గాను రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక పథకం (SDP) క్రింద రూ.102 కోట్లు ప్రతిపాదించడం ద్వారా పంట విస్తరణ, రక్షిత సేద్యం మల్టీ క్రాపింగ్ సిస్టమ్, ఉద్యాన యాంత్రీకరణ, నీటి కుంటలు, సమగ్ర కోత అనంతర యాజమాన్యం మొదలగు నూతన సాంకేతిక పద్ధతుల్ని ప్రోత్సహిస్తున్నాం.

అదేవిధంగా కేంద్ర ప్రాయోజిత రాష్ట్ర పథకమైన సమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్ పథకం (MIDH) ద్వారా ఉద్యాన పంటల సమగ్ర అభివృద్ధికి రూ.149.19 కోట్లు మా ప్రభుత్వం ప్రతిపాదించింది.

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సూక్ష్మ సేద్య పథకానికి (MIP) ప్రధాన మంత్రి కృషి శించాయి యోజన (PMKSY) ద్వారా 2017-18 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వ వాటాగా రూ.425 కోట్లు (60శాతం) మంజూరు కాగా, రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.282.36 కోట్లు (40 శాతం) మంజూరు చేస్తూ అదనపు సబ్సిడీని రైతులకు అందించుట కోసం మరో రూ.462.73 కోట్లు అనగా ముఖ్యమంత్రిగారి ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం మొత్తం రూ.749 కోట్లు మంజూరు చేశాం. 2018-19 సంవత్సరంలో పెద్ద ఎత్తున బిందు మరియు తుంపర సేద్య పరికరాలను రైతులకు అందించుటకు రూ.1152 కోట్లను ప్రతిపాదించాం.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (RKVY) ద్వారా కూరగాయల ఉత్పత్తి, నాణ్యత పెంచుటకు పందిళ్లు, ట్రెల్లీస్, సంకర జాతి కూరగాయ విత్తనాల సరఫరా, ప్లాస్టిక్ క్రేట్లు వంటి వాటిని రైతులకు రాయితీపై అందజేస్తున్నాం. అంతేకాకుండా పండ్ల తోటల విస్తరణ మరియు రైతు – ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటును కూడా పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నాం.

నేషనల్ మిషన్ ఫర్ ఆయిల్ సీడ్ మరియు ఆయిల్ పామ్ మినీ మిషన్ – II (NMOOP) ద్వారా పామాయిల్ తోటల సాగు ప్రోత్సహించుటకు గాను రూ.61.01 కోట్లను ప్రతిపాదించాం.

ఉద్యానశాఖకు 2018-19లో రెవెన్యూ వ్యయం రూ.1517.88 కోట్లను ప్రతిపాదించాం.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

ఉద్యాన విశ్వవిద్యాలయంః

ఉద్యాన విశ్వవిద్యాలయ లక్ష్యాలుగా విద్య ద్వారా మానవ వనరుల అభివృద్ధి, అవసరాలకు తగిన పరిశోధనలు నిర్వహించడం మరియు పరిశోధనా సాంకేతికతను విస్తరణ ద్వారా రైతులకు అందచేయడం ప్రధానంగా ఉన్నాయి. విశ్వవిద్యాలయ పరిధిలో 4 ప్రభుత్వ మరియు 4 ప్రైవేటు

ఉద్యాన కళాశాలలు, 17 పరిశోధనా కేంద్రాలు, 4 ప్రభుత్వ మరియు 5 ప్రైవేటు ఉద్యాన పాలిటెక్నిక్‌లు మరియు 4 కృషి విజ్ఞాన కేంద్రాలు కలవు.

ఉద్యాన విశ్వవిద్యాలయ పరిధిలోని వివిధ పరిశోధనా కేంద్రాల ద్వారా 14 ఉద్యాన పంటలకు చెందిన 23 రకాలను విడుదల చేశాం.

ఉద్యాన విశ్వవిద్యాలయానికి 2017-18 సంవత్సరానికి కొత్తగా ఒక ఉద్యాన కళాశాలను 50 మంది బి.యస్సీ (ఉద్యాన) హార్టికల్చర్ విద్యార్థులతో చినలాటరపి, గుడ్లూరు మండలం, కందుకూరు నియోజకవర్గం, ప్రకాశం జిల్లా నందు ప్రారంభించాం.

మూడు ప్రైవేటు ఉద్యాన కళాశాలలు విశ్వవిద్యాలయ పరిధిలో 2017-18 సంవత్సరానికి 60 మంది విద్యార్థుల చొప్పున బి.యస్సీ (ఉద్యాన) కోర్సు ప్రారంభించాం. ఉద్యాన విశ్వవిద్యాలయ పరిధిలో టి. వెంకుపాలెం గ్రామం, అనకాపల్లి మండలం, విశాఖపట్నం జిల్లా నందు ఉద్యాన పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేశాం.

ఉద్యాన పరిశోధనా కేంద్రం, చింతపల్లిలో నాబార్డ్-ఆర్.ఐ.డి.ఎఫ్. క్రింద ఏర్పాటు చేయబడిన విశిష్ట రక్షిత సాగు కేంద్రంలో ఆర్కిడ్ సాగు మరియు పరిశోధనల్ని ప్రారంభించాం.

రాష్ట్రీయ కృషి వికాస యోజన పథకం (ఆర్.కె.వి.వై.) క్రింద నాణ్యతా ప్రమాణాల పరీక్షా కేంద్రాన్ని గుంటూరు జిల్లాలోని ఉద్యాన పరిశోధనా కేంద్రం, లాం ఫాం నందు ప్రారంభించాం. విశ్వవిద్యాలయంలోని బి.యస్సీ హానర్స్ హార్టికల్చర్ డిగ్రీ కోర్సు ఆఖరి సంవత్సరం విద్యార్థులకు గ్రామీణ ఉద్యాన పంటల సాగులోని సమస్యలపై అనుభవం కొరకు READY (Rural Entrepreneurship Awareness Development Yojana) కార్యక్రమాన్ని ప్రవేశపెట్టాం.

జీవన ఎరువుల ఉత్పత్తి కేంద్రం ద్వారా 80 టన్నుల జీవన ఎరువులను రైతులకు అందించాం. వివిధ పండ్ల మొక్కల నాణ్యమైన అంట్లను మరియు కూరగాయలు, సుగంధద్రవ్యాల విత్తనాలను తయారుచేసి రైతులకు అందించాం.

ఐ.సి.ఏ.ఆర్. వారిచే ఉత్తమ సుగంధద్రవ్యాల అఖిల భారత సమన్వయ పరిశోధనా సంస్థలుగా ఉద్యాన పరిశోధనా కేంద్రం, లాం, గుంటూరు మరియు ఉద్యాన పరిశోధనా స్థానం, చింతపల్లిలకు పురస్కారం లభించింది.

నేషనల్ అకడమిక్ డిపాజిటరీ (NAD) మరియు అగ్రికల్చర్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ASCI) లతో ఉద్యాన విశ్వవిద్యాలయం అవగాహనా ఒప్పందాన్ని (MoU) కుదుర్చుకుంది.

2018-19లో మొత్తం బడ్జెట్ రూ.96.22 కోట్లు కాగా, రెవెన్యూ వ్యయం రూ.56.22 కోట్లు మరియు పెట్టుబడి (Capital) వ్యయం రూ.40 కోట్లను ప్రతిపాదించాం.

పట్టు పరిశ్రమ శాఖః

పట్టు పరిశ్రమ ఒక వ్యవసాయాధారిత వాణిజ్య పంట. ముఖ్యంగా మహిళలకు ఉపాధి కల్పిస్తూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నుదన్నుగా ఉంది. పట్టుపరిశ్రమ రైతులకు సాలీనా ఎకరానికి దాదాపు రూ.1,25,000/- నికర ఆదాయాన్ని కల్పిస్తుంది.

2016-17 సంవత్సరం నాటికి ఉన్న 82,889 ఎకరాల మల్బరీ తోటలకు అదనంగా 2017-18 సంవత్సరంలో 9,079 ఎకరాల్లో మల్బరీ తోటలు నాటుట ద్వారా మల్బరీ విస్తీర్ణాన్ని 91,968 ఎకరాలకు పెంచాం.

2017-18 సంవత్సరంలో 6389 మెట్రిక్ టన్నుల బైవోల్టైన్ పట్టు గూళ్లను 28.58 శాతం పెరుగుదల రేటుతో (2016-17 సంవత్సరంపై) ఉత్పత్తి చేశాం. 1022 మెట్రిక్ టన్నుల బైవోల్టైన్ పట్టుదారాన్ని 31.19శాతం పెరుగుదల రేటుతో ఉత్పత్తి చేశాం.

పట్టు నేత కార్మికులకు పట్టుదారంపై నెలకు రూ.1000/- చొప్పున ఇస్తున్న రాయితీ పథకం అమలుకై రూ.42.08 కోట్లను మంజూరు చేసి, తద్వారా 35000 పట్టు నేత కార్మికుల కుటుంబాలకు చేయూతనిచ్చాం.

2017-18 సంవత్సరంలో రాష్ట్ర అభివృద్ధి పథకం క్రింద 204.78 కోట్ల నిధులు విడుదల కాగా, జనవరి నాటికి రూ.140.22 కోట్లు వివిధ పథకాల అమలు కోసం ఖర్చు చేశాం.

2018-19 సంవత్సరానికి గాను రాష్ట్ర అభివృద్ధి పథకం క్రింద రూ.175.12 కోట్లను ప్రతిపాదించాం. ఇందులో రూ.74.976 కోట్లు పట్టు పరిశ్రమ శాఖ ద్వారా అమలవుతున్న వివిధ రైతు సంక్షేమ పథకాలకై ప్రతిపాదించాం.

ఈవిధంగా ప్రతిపాదించిన బడ్జెట్‌లో షెడ్యూల్డ్ కులముల మరియు షెడ్యూల్డ్ తెగల రైతులకు పట్టు పరిశ్రమ ద్వారా జీవనోపాధి పెంచడం కోసం 90శాతం రాయితీతో షెడ్యూల్డ్ కులముల కొరకు రూ.2.00 కోట్లు మరియు షెడ్యూల్డ్ తెగల కొరకు రూ.5.00 కోట్లను కేటాయించాం.

2018-19లో మొత్తం బడ్జెట్ రూ.175.12 కోట్లు కాగా, రెవెన్యూ వ్యయం రూ.175.108 కోట్లు మరియు పెట్టుబడి (Capital) వ్యయం రూ.0.0125 కోట్లను ప్రతిపాదించాం.

పశు సంవర్థక శాఖ:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అపారమైన పశు సంపదకు ఆలవాలం కనుక తదనుగుణమైన బడ్జెట్ కేటాయింపులు సైతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పశుసంవర్థక రంగం అందుకొంటుంది.

ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఒంగోలు మరియు పుంగనూరు గోజాతులు, శ్రేష్టమైన నెల్లూరు జిడిపి జాతి గొర్రెలు, ఆశీల్ జాతి కోళ్లు సైతం మన రాష్ట్రంలో ఉండడం మనకు గర్వ కారణం. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో సైతం స్థిరమైన ఆదాయ వనరుగా - సుస్థిర సూచికగా, ఈ రంగంపై ఆధారపడిన వారికి జీవనాధారంగా, వారికి బ్రతుకు తెరువు నిస్తున్న పశు సంవర్థక రంగానికి మా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తున్న విషయాన్ని గౌరవ సభకు తెలియజేయడం నా కర్తవ్యంగా భావిస్తున్నాను.

దేశ స్థాయిలో గొర్రెలు మరియు మేకలు సంఖ్యలో మొదటి స్థానం, కోళ్ల సంఖ్యలో మూడవ స్థానం గేదెల సంఖ్యలో 5వ స్థానం ఉంటూ, రమారమి 20 లక్షలకు పైగా కుటుంబాలు ఈ రంగంలో జీవనోపాధి పొందుచున్నవి.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

2016-17 సంవత్సరంలో పశుగణ ఉత్పత్తుల విలువ రూ.59,796 కోట్ల రూపాయలుగా, రాష్ట్ర ఆర్థిక విలువలో 9.32శాతంగా అంచనా వేశాం. రమారమి 1583 కోట్లు గుడ్ల ఉత్పత్తితో దేశంలో 5వ వంతు రాష్ట్రంలో ఉత్పత్తి చేస్తూ, సుమారు 6.32లక్షల మెట్రిక్ టన్నుల మాంసం ఉత్పత్తితో దేశంలో 5వ స్థానంలోను, 121.77 లక్షల మెట్రిక్ టన్నుల పాల ఉత్పత్తిలో దేశంలో 5వ స్థానంలోను ఉండి, 2022 సంవత్సరానికి దేశంలో పాలు, మాంసం, గుడ్లు ఉత్పత్తిలో మొదటి మూడు స్థానాలలో ఉండడానికి లక్ష్యంగా పెట్టుకొని ముందుకు వెళ్తున్నాం.

రాష్ట్రంలో పశుగ్రాస భద్రత సాధించే దిశలో పశుగ్రాస ఉత్పత్తి మరియు నిల్వ చేసే క్రమంలో 'ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం ' లో ఏడాది పొడవున సరసమైన ధరలకు నాణ్యమైన గడ్డిని రైతులకు అందుబాటులో ఉంచే లక్ష్యంతో అనేక చర్యలు చేపడుతున్నాం.

తద్వారా గ్రామీణ పాడి ఉత్పత్తి రంగాన్ని ప్రోత్సహించడంతోపాటు, ఔత్సాహికులను ఈ రంగం వైపు ఆకర్షించేందుకు కృషి చేస్తున్నాం.

2018-19 ఆర్థిక సంవత్సరానికి ఉత్పాదకతను వృద్ధి చేయుట, సంపూర్ణమైన విలువ జోడింపు మౌలిక సదుపాయాలు, పశు ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పన మరియు పశుగ్రాస వనరులందుబాటులోకి తీసుకొని రావటానికి చర్యలు తీసుకొంటున్నాం.

అలాగే రూ.393.31 కోట్లను సాధారణ రాష్ట్ర ప్రణాళిక పద్దు క్రింద రూ.24.00 కోట్లు గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి (RIDF) పద్దులోను, రూ.68.93 కోట్లను కేంద్ర ప్రభుత్వ సహాయ ప్రణాళిక పద్దు క్రింద, మొత్తం రూ.482.04 కోట్లు పశుసంవర్థక రంగం అభివృద్ధి కోసం 2018-19 సంవత్సరంలో రాష్ట్ర ప్రణాళిక పద్దును పొందుపరిచాం.

పశుగణ సేవలు అందించడంలో గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి (RIDF) ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రాంతాల్లో అవసరమైన పరికరాలతో పశు వైద్యశాలల నిర్మాణాలు చేపడుతున్నాం. ఈ పథకం కోసం రూ.20.00 కోట్లను ప్రతిపాదించాం.

2018-19 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర సహాయ ప్రణాళిక పథకంలో భాగంగా (CASP) జాతీయ పశుగణ ఆరోగ్య మరియు వ్యాధి నివారణ పథకం, జాతీయ పశుగణ యాజమాన్య పథకం, జాతీయ పశుగణ ప్రత్యుత్పత్తి మరియు పాడి పరిశ్రమ అభివృద్ధి పథకం అమలు కోసం రూ.68.93 కోట్లను ప్రతిపాదించాం.

పశుగ్రాస కొరతను అధిగమించటమే లక్ష్యంగా ప్రభుత్వం "మెగా పశుగ్రాస క్షేత్రాలు" అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఔత్సాహికుల సేవలను ఉపయోగించుకొని స్థానికంగా గ్రామాల్లో గడ్డిని పండించి అవసరాలకు పోను మిగిలిన పశుగ్రాసాన్ని "సైలేజి బేళ్ల " రూపంలోకి మార్చి పశుగ్రాస కొరతను తీర్చుటకై తగిన చర్యలు తీసుకుంటున్నాం.

పశుగ్రాస లభ్యత సమస్యను అధిగమించడానికి 10 లక్షల క్వింటాళ్లు మాగుడు గడ్డి మరియు 5 లక్షల క్వింటాళ్ల సంపూర్ణ దాణా మిశ్రమాన్ని రాష్ట్రంలో అందుబాటులో ఉంచేందుకు నిర్ణయించాం.

రాష్ట్రంలో ఇన్విట్రో ఫెర్టిలైజేషన్ ద్వారా మేలుజాతి పశు సంతతిని వేగవంతంగా అభివృద్ధి పరచడానికి పశుసంవర్ధక శాఖ జె.కె. ట్రస్ట్‌తో కలిసి ప్రణాళికను రూపొందించాం.

2018-19లో మొత్తం బడ్జెట్ రూ.1223.40 కోట్లు కాగా, రెవెన్యూ వ్యయం రూ.1121.04 కోట్లు మరియు పెట్టుబడి (Capital) వ్యయం రూ.102.37 కోట్లను ప్రతిపాదించాం.

శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయంః

ఈ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ప్రైవేట్ రంగంలో 2017-18లో కళాశాలలు ఈ క్రింది విధంగా క్రొత్తగా ఏర్పాటు చేయబడినవి.

1. డైరీ టెక్నాలజీ కళాశాల, పాటవోల, తూర్పుగోదావరి జిల్లా,
2. మత్స్య పాలిటెక్నిక్, పాటవోల, తూర్పు గోదావరి జిల్లా,
3. పాల ఉత్పత్తుల తయారీ పాలిటెక్నిక్, సంగంజాగర్లమూడి, గుంటూరు జిల్లా,
4. పశు సంవర్థక పాలిటెక్నిక్‌లు (1) కనుముల్ల, ప్రకాశం జిల్లా, (2) నరసరావుపేట గుంటూరు జిల్లా, (3) వక్కపట్లవారి పాలెం, నాగాయలంక, కృష్ణా జిల్లా.

ప్రభుత్వం రాపూరు పశు సంవర్థక పాలిటెక్నిక్ మరియు భావదేవరపల్లి కళాశాలలకు మౌలిక సదుపాయాల కొరకు బోధనేతర సిబ్బందిని మా ప్రభుత్వం మంజూరు చేశాం.

గరివిడి, విజయనగరం జిల్లా నందు నెలకొల్పబడనున్న క్రొత్త పశువైద్య కళాశాలకు మౌలిక సదుపాయాల కొరకు గ్రామీణ మౌలిక అభివృద్ధి పథకం జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంకు ద్వారా రూ.81.72 కోట్లను మంజూరు చేసి, భవనాల నిర్మాణాన్ని ప్రారంభించాం.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

విశ్వవిద్యాలయంలో 905 విద్యార్థులు వివిధ కోర్సుల్లో 2017-18లో ప్రవేశం పొందినారు. ఇతర సంస్థల ద్వారా 10 పరిశోధనా ప్రాజెక్టులకు రూ.66.00 కోట్లు మరియు ఆర్.కె.వి.వై పథకం క్రింద 6 పరిశోధనా ప్రాజెక్టులకు గాను రూ.346.00 లక్షలు విడుదల చేసి రాష్ట్రంలో పశుగణ ఉత్పాదకతను పెంచుటకు పరిశోధనలు చేపట్టాం.

విశ్వవిద్యాలయం ఐవెబ్ టెక్నాలజీలో ఆటోమేషన్, జియోతో అంతర్జాల సదుపాయం కోసం, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం మరియు శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంతో బోధనా మరియు పరిశోధనా అంశాలపై అవగాహన ఒప్పందాన్ని కుదర్చుకుంది.

అత్యుత్తమ ప్రమాణాలతో ఐవిఎఫ్ పరిశోధనాశాల మరియు ఘనీకృత వీర్యపరిశోధనా శాల గుంటూరు పశుపరిశోధనా స్థానంలో ప్రారంభించాం.

వివిధ ప్రాంతాల్లో సహాయ పశువైద్యుల వసతి గృహాలు మరియు రైతు వసతి గృహాలను ప్రారంభించాం.

జంతువులకు మరియు మనుషులకు వచ్చు 'లెప్టోస్పైర వ్యాధి' నివారణకు ఒకే టీకాను ఉత్పత్తి చేయుటకు పరిశోధనలు జరుగుతున్నవి.

పశువిజ్ఞాన పంచాంగాన్ని మొదటిసారిగా ముద్రించాం.

రాష్ట్రంలో పశుగణ ఉత్పత్తి పెంచుట కోసం 1.5 లక్షల దోసుల ఒంగోలు జాతి వీర్యం, 600 పుంగనూరు జాతి వీర్యం, 400 విత్తనపు పొట్టేళ్లు, 2000 సంకర జాతి పందులు, 70 మెట్రిక్ టన్నుల సంపూర్ణమేత, 5000 రాజశ్రీ కోళ్లు, సుమారు 200 ఎకరాలకు సరిపడు వివిధ గడ్డి మొక్కల పిలకల్ని రైతులకు సరఫరా చేశాం.

రైతుల కోసం టోల్ ఫ్రీ నెంబరును ప్రారంభించాం.

2018–19లో మొత్తం బడ్జెట్ రూ.130 కోట్లు కాగా, రెవెన్యూ వ్యయం రూ.100 కోట్లు మరియు పెట్టుబడి (Capital) వ్యయం రూ.30 కోట్లను ప్రతిపాదించాం.

మత్స్యశాఖః

మత్స్య మరియు ఆక్వా సాగులో విస్తారమైన వనరులు మరియు సామర్థ్యంతో నిరంతరం రాష్ట్రం రెండంకెల వృద్ధి రేటుని సాధిస్తున్నది. దేశంలోనే ఆంధ్రప్రదేశ్ మొత్తం రొయ్యల మరియు చేపల ఉత్పత్తి మరియు విలువలో మొదటి స్థానంలో ఉంది. ఆంధ్రప్రదేశ్ మత్స్య రంగం ద్వారా 6.4 శాతం రాష్ట్ర దేశీయ స్థూల ఉత్పత్తి (GSDP) నిస్తూ 14.5 లక్షల మందికి ఉపాధి కల్పిస్తుంది. 2016–17 సంవత్సరంనకు మన దేశ సముద్ర మత్స్య ఎగుమతుల విలువ రూ.37,871 కోట్లు కాగా మన రాష్ట్ర

సముద్ర మత్స్య ఎగుమతుల విలువ సుమారు రూ.17,000 కోట్లు. అనగా దేశ ఎగుమతుల్లో రాష్ట్రం దాదాపు 45శాతం వాటా కలిగి ఉంది.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

2017-18 సంవత్సరంనకు 33.84 లక్షల టన్నుల మత్స్య ఉత్పత్తి, స్థూల విలువ జోడింపు (GVA) రూ.42,110 కోట్లు (at constant prices) లక్ష్యంగా, మరియు ఉత్పత్తిపై 22.35 శాతం మరియు స్థూల విలువ జోడింపు (GVA) పై 35.65 శాతం వృద్ధి సాధించే లక్ష్యాన్ని నిర్దేశించాం. డిసెంబరు, 2017 నాటికి చేపల మరియు రొయ్యల ఉత్పత్తిలో 27.48 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి స్థూల విలువ జోడింపు రూ.34,041.43 కోట్లు (at constant prices) సాధించాం.

ప్రభుత్వం, మీ-సేవా ద్వారా ఆక్వా సాగు క్రమబద్దీకరణకు విధానాలు సరళీకృతం, ఆక్వా చెరువుల పాండ్ ఆటోమేషన్, DKT భూములలో ఆక్వా సాగుకు అనుమతించుట, 181 క్లస్టర్‌లలో విస్తరించి ఉన్న 1,86,241 హెక్టార్లలో 92,701 ఆక్వా రైతులకు క్లస్టర్ విధానం మరియు ప్రాథమిక ఉత్పాదక స్థాయిలో ఉత్తమ యాజమాన్య పద్ధతులపై నిరంతర శిక్షణ, రికార్డు కీపింగ్, యాంటీబయాటిక్ లేని ఉత్పాదకాలు వాడుట, వ్యాధి విశ్లేషణ ప్రయోగశాలలు స్థాపించడం ద్వారా వ్యాధి నిఘా అమలుచేయడం, అధిక ఉత్పాదకతను పెంచు సమర్థవంతమైన నర్సరీ మరియు గ్రో అవుట్ చెరువులు సాగు విధానం ప్రోత్సహించుట మరియు నూతన సుస్థిర, కొత్త సాంకేతిక పద్ధతులు ద్వారా చంద్రన్న ఆక్వా రైతు క్షేత్రాలు ద్వారా క్షేత్ర స్థాయి ప్రదర్శన ద్వారా నిరంతరం మత్స్య రంగం అభివృద్ధికి దోహదపడుతున్నాయి.

అధ్యక్షా!

2017-18 సంవత్సరంనకు వివిధ మత్స్య అభివృద్ధి పథకాలకు రూ.210.94 కోట్లు మంజూరు చేయగా, డిసెంబర్, 2017 నాటికి రూ.161.31 కోట్లు ఖర్చు చేశాం. మా ప్రభుత్వం, మత్స్య విధానం - 2015 ద్వారా చేపలు మరియు రొయ్యల ప్రాసెసింగ్ రంగానికి మా ప్రభుత్వం వివిధ ప్రోత్సాహకాలు, రాయితీలు కల్పిస్తున్నది.

సముద్ర రంగంలో సముద్ర నాచు (Sea-weed) పెంపకం, సముద్ర జలాలలో పంజరాలు పెట్టి చేపల పెంపకం (Cage Culture), సముద్ర లోతు జలాల్లో చేపల వేట (Deep Sea Fishing), ఫిషింగ్ హార్బర్లు, ఫిష్ లాండింగ్ సెంటర్లు, నాణ్యమైన చేప పిల్లల అందుబాటు కొరకు ఆక్వా రైతులకు

క్వారంటైన్ వసతులు, తల్లి చేపల పెంపక కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం. ప్రత్యామ్నాయ జాతులైన, మండ పీత మరియు పండుగొప్ప హాచెరీల స్థాపన, కాలువలు మరియు డ్రైన్ల పూడిక తీయుట, ఆక్వా సాగు ప్రాంతం వరకు విద్యుత్ లైన్లు మరియు రోడ్లు కల్పనకు ప్రభుత్వం చర్యలు చేపడుతుంది.

ఇట్టి ఉత్తమ యాజమాన్య పద్ధతులు మరియు విధానాల ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రపంచ ఆక్వాహబ్‌గా మార్చుటకు మా ప్రభుత్వం కృషి చేస్తున్నది.

2018-19లో మొత్తం బడ్జెట్ రూ.386 కోట్లు కాగా, రెవెన్యూ వ్యయం రూ.366 కోట్లు మరియు పెట్టుబడి (Capital) వ్యయం రూ.20 కోట్లను మత్స్య శాఖలో ప్రతిపాదించాం.

వ్యవసాయ మార్కెటింగ్ శాఖః

రైతులు మార్కెట్ యార్డుకు తెచ్చిన వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు మరియు విక్రయాల క్రమబద్ధీకరణ మరియు, రైతుల వారి ఉత్పత్తులను లాభధాయకంగా ఉండే ధరకు విక్రయించునట్లుగా చేయటమే వ్యవసాయ మార్కెటింగ్ శాఖ యొక్క ఉద్దేశ్యం.

మన రాష్ట్రంలో 191 వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఉన్నాయి. ఈ మార్కెట్ కమిటీల ద్వారా 324 మార్కెట్ యార్డుల నిర్వహణ జరుగుతుంది. వీటిలో ధాన్యాలు, పప్పులు మరియు వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్లు 10, పండ్ల మార్కెట్లు 21, కూరగాయల మార్కెట్లు 25, పశు మార్కెట్లు 33 మరియు ప్రత్తి కొనుగోలు కేంద్రాలు 43 కలవు.

ఈ శాఖలో 96 రైతు బజార్ల ద్వారా రైతులు పండించిన కూరగాయల్ని నేరుగా వినియోగదారులకు దళారీలు లేకుండా సరసమైన ధరలకు అందజేస్తున్నాం. అంతేగాక, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో 56 రైతు బజార్లను క్రొత్తగా మంజూరు చేశాం.

ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీల నందు 9,11,666 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం గల 1038 గోదాములు కలవు.

క్రొత్తగా రూ.54.6 కోట్లతో 47 గోదాములు 91,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నిర్మాణంలో ఉన్నవి. రూ.65 కోట్లతో 52,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల 13 కోల్డ్ స్టోరేజీలను 13 మార్కెట్ కమిటీల్లో నిర్మిస్తున్నాం.

వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ల నందు (22) ఈ-నామ్, మార్కెట్ల ద్వారా ఇప్పటివరకు రూ.2954.97 కోట్లు విలువ గల లావాదేవీలు జరిగినవి. క్రొత్తగా 47 మార్కెట కమిటీల్ల ఈ-నామ్ పథకాన్ని ప్రవేశపెట్టుటకు ప్రయత్నం జరుగుతుంది. ఈ సంవత్సరంలో అన్ని ఈ-నామ్ మార్కెట్లలో నాణ్యతను నిర్ధారించే ప్రయోగశాలలు త్వరితగతిన ప్రారంభించుటకు చర్యలు తీసుకున్నాం.

14 వ్యవసాయ మార్కెట్లను మరియు 89 రైతు బజార్లను ఈ సంవత్సరం నందు ఆధునీకరణ చేయుచున్నాం.

రైతులు మార్కెట్ కమిటీ గోదాముల్లో నిల్వ ఉంచిన సరుకునకు "రైతు బంధు" పథకం ద్వారా 75 శాతం విలువ లేదా గరిష్టంగా రెండు లక్షల రూపాయల వరకు రుణం, 180 రోజుల వరకు వడ్డీ లేకుండా ఇచ్చే పథకాన్ని అమలు చేస్తున్నాం. 2017-18 సంవత్సరంలో ఇప్పటివరకు ఈ పథకం ద్వారా 3637 రైతులు రూ.43.39 కోట్లు రుణాన్ని లబ్ధి పొందారు.

2018-19లో రెవెన్యూ వ్యయం రూ.11.83 కోట్లను ప్రతిపాదించాం.

సహకార రంగం:

వ్యవసాయ మరియు అనుబంధ రంగాల అభివృద్ధికి సహకార రంగం చాలా కీలకమైన పాత్ర పోషిస్తుంది.

ఆప్కాబ్ 2017-18 సంవత్సరానికి గాను రూ.6,861.96 కోట్లు స్వల్పకాలిక రుణాల క్రింద మరియు రూ.608.43 కోట్లు దీర్ఘకాలిక వ్యవసాయ రుణాల క్రింద 15,76,259 మంది రైతులకు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘములు మరియు జిల్లా సహకార బ్యాంకుల ద్వారా పంపిణీ చేశాం.

రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో జిల్లా సహకార బ్యాంకులు 18-12-2017 వరకు రూ.391.36 కోట్ల ఆర్థిక సహాయంగా 98,278 మంది కౌలు రైతులకు పంపిణీ చేశాం.

వ్యవసాయ పరపతి:

2014-15 సంవత్సరంలో ఉన్న వడ్డీ రాయితీ, వడ్డీ సబ్సిడీ బకాయిలను చెల్లించడం కోసం రూ.57.00 కోట్లను 2018-19 ఆర్థిక సంవత్సరంలో ప్రతిపాదించాం. దీనివలన, వడ్డీ రాయితీ ద్వారా 84,712 మంది రైతులు వడ్డీ సబ్సిడీ ద్వారా, 13,45,207 మంది రైతులకు లబ్ధి కలుగుతుంది.

ప్రాథమిక వరపతి సహకార సంఘముల (PACS) ద్వారా రైతులకు వివిధ సేవలుః

ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు అందజేయడమే గాక రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి సన్న, చిన్నకారు రైతులకు మద్ధతు ధర కల్పించి రైతు సమగ్ర అభివృద్ధి కొరకు సహకార సంఘములు కృషి చేయుచున్నాయి.

సహకార శాఖకు మొత్తం రెవెన్యూ వ్యయం క్రింద రూ.208.11 కోట్లను బడ్జెట్ 2018-19లో ప్రతిపాదించాం.

విద్యుత్ శాఖః

మా ప్రభుత్వం వ్యవసాయానికి నాణ్యత కల్గిన నమ్మకమైన 7 గంటల విద్యుత్తు సరఫరా ఉచితంగా ఇచ్చుటకు కృత నిశ్చయంతో ఉంది. రాష్ట్రంలో మొత్తం 16.97 లక్షల (డిసెంబరు, 2017) వ్యవసాయ సర్వీసు కనెక్షన్లు ఉన్నాయి.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

రాష్ట్రంలోని 7 జిల్లాల్లో 46,727 వ్యవసాయ సర్వీసు కనెక్షన్లు ఏర్పాటు చేయుటకు ఎ.పి. హై వోల్టేజి పంపిణి వ్యవస్థ (APHVDS) పథకాన్ని రూ.295 కోట్ల వ్యయంతో చేపట్టాం. ఈ పథకానికి JICA రూ.252.80 కోట్ల రుణ రూపంలో సహాయం మంజూరు చేసింది. డిసెంబరు, 2017 వరకు 49,319 వ్యవసాయ సర్వీసు కనెక్షన్ల కోసం రూ.297.69 కోట్లను ఖర్చు చేశాం.

మా ప్రభుత్వం, భారత ప్రభుత్వం రంగ సంస్థ అయిన ఎనర్జీ ఎఫిసియెంట్ సర్వీసెస్ లిమిటెడ్ (EESL) సహాయంతో AGDSM పథకంలో 1 లక్ష ISI మార్కులేని పంపుసెట్లను సామర్థ్యం గల (Five Star Rating) ISI మారు కలిగిన పంపుసెట్లతో మార్పు చేయుటకు చర్యలు చేపట్టింది. డిసెంబరు, 2017 వరకు 6969 పంపుసెట్లను ఉచితంగా మార్పు చేశాం.

విద్యుత్‌శాఖకు మొత్తం రెవెన్యూ వ్యయం క్రింద రూ.2500 కోట్లను 2018-19లో ప్రతిపాదించాం.

నెడ్‌క్యాప్ (NREDCAP):

మా ప్రభుత్వం సౌర శక్తితో నడిచే పంపుల కార్యక్రమాన్ని ప్రభుత్వ సంస్థ అయిన సాంప్రదాయేతర (నూతన మరియు పునరుద్ధరణీయ) ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ (నెడ్‌క్యాప్) ద్వారా భారీగా చేపట్టాం.

ఇందులో భాగంగా 3 హెచ్‌పి (3000 వాట్) మరియు 5 హెచ్‌పి (5000 వాట్) సామర్థ్యం గల పంపులను నిర్మిస్తున్నాం. సోలార్ పంప్ సెట్ ఖరీదులో 60శాతం రాయితీ రాష్ట్ర ప్రభుత్వం, 30శాతం రాయితీని కేంద్రప్రభుత్వం సమకూరుస్తున్నాయి. మిగిలిన 10శాతం లబ్ధిదారుడు భరించవలసి ఉంటుంది.

సౌర శక్తి పంపులు పగటి పూట పనిచేయడం వలన వ్యవసాయదారుడు రాత్రిపూట పొలమునకు వెళ్లవలసిన అవసరం ఉండదు. ఈ సౌర శక్తి పంపులను విద్యుత్ సౌకర్యం లేని మారుమూల ప్రాంతాల్లో నిర్మించడం వలన వ్యవసాయదారులకు ఎంతో ఉపయోగకరం.

ఇంతవరకు మా ప్రభుత్వం 25,000 పంప్ సెట్లను ముఖ్యంగా చిన్న, సన్నకారు, షెడ్యూల్డ్ కులాల / జాతుల వారికి మరియు "ఎన్.టి.ఆర్ జలసిరి" కార్యక్రమం క్రింద (8725 పంపులను) రూ.400 కోట్ల ఖర్చుతో నిర్మించాం.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

మా ప్రభుత్వం, 1,00,000 పంప్‌సెట్లను 2018-19 సంవత్సరంలో లక్ష్యంగా రూ.1800 కోట్ల రాయితీతో నిర్మించుటకు ప్రణాళికలను తయారుచేశాం.

వ్యవసాయానికి ఉపాధి హామీ అనుసంధానం:

చిన్న, సన్నకారు రైతుల భూముల్లో భూమి అభివృద్ధి ఉత్పాదకత, జీవనోపాదులను పెంపొందించే లక్ష్యంతో వివిధ రకాల పనులను చేపట్టడానికి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అవకాశం కల్పించింది. బంజరు, వ్యవసాయ యోగ్యం కాని భూముల్లో అభివృద్ధి పనులు, పండ్ల తోటలు, పొలం గట్లపై మొక్కలు, గడ్డి పెంపకం వంటి పనుల్ని మన రాష్ట్రంలో విస్తృతంగా చేపడుతున్నాం. అంతేకాకుండా భూగర్భ జలాల పెంపుదలకు, సాగునీటి కల్పనకు, భూసార పరిరక్షణ, నీటి సంరక్షణ, చెరువులు, కుంటలలో, కాలువలలో మరియు పంట కాలవల్లో పూడిక తీత పనులు వంటివి కూడా విస్తృతంగా చేపడుతున్నాం.

ఉపాధి హామి చట్టంలో షెడ్యూలు - 1 కి సవరణలను అనుసరించి వ్యవసాయ మరియు అనుబంధ రంగాలకు నేరుగా లబ్ది చేకూర్చే విధంగా జిల్లాల్లో చేపట్టే పనులలో కనీసం 60 శాతం విలువలు గల పనులు భూమి అభివృద్ధి, జల సంరక్షణ, వ్యవసాయంలో ఉత్పాదకత పెంచే పనులు మరియు అటవీ సంరక్షణ పనులపై తప్పనిసరిగా ఖర్చు చేయాలని నిర్దేశించారు.

ఈ అంశాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం, రైతుకు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి సుస్థిర ఆదాయాన్ని కల్పించేందుకు గాను వ్యవసాయ తదితర శాఖల్లో అందుబాటులో ఉన్న నిధులకు ఉపాధి హామి నిధులతో జోడించి వివిధ కార్యక్రమాలు చేపట్టడానికి ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తోంది.

రాష్ట్రంలోని చిన్న, సన్నకారు రైతులను వర్షాభావ, కరువు పరిస్థితుల నుంచి కాపాడటానికి అమలుచేస్తున్న నీరు - చెట్టు, నీరు ప్రగతి, వనం - మనం మరియు ఇతర కార్యక్రమాలతోపాటుగా 'పంట సంజీవని' కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతోంది. పంట సంజీవిని ద్వారా దీర్ఘకాలిక వర్షాభావ పరిస్థితులు, అతి తక్కువ వర్షపాత పరిస్థితులలో పంటలు కాపాడుకోవచ్చు.

అలాగే రైతుల భూముల్లో నుంచి వృధాగా పోతున్న వాన నీటిని ఒడిసి పట్టి, భూమిలోనికి ఇంకింప చేసి భూగర్భ జలాలు పెంపుదలను కూడా పంట సంజీవని ద్వారా సాధిస్తున్నాం. పంట సంజీవని అమలులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేశంలోనే అగ్రగామిగా నిలిచింది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 2.67 లక్షల పంట సంజీవనుల నిర్మాణం చేపట్టాం.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా!

2018-19 ఆర్థిక సంవత్సరంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం క్రింద రూ.3980 కోట్లను వ్యవసాయ అనుబంధ రంగాల్లో ఖర్చు చేయటానికి కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాం. 2017-18 సంవత్సరంలో నిర్దేశించుకున్న ప్రణాళికలో రూ.2722 కోట్లను వ్యవసాయ అనుబంధ రంగాలకు ఖర్చు చేశాం.

గ్రామీణాభివృద్ధికి ఉద్దేశించిన 10 స్టార్ల కార్యక్రమంలో ముఖ్యమైంది 8వ స్టార్. ప్రతీ కుటుంబానికి రూ.10,000/- ఆదాయం సమకూర్చే ప్రక్రియలో వ్యవసాయ శాఖ, ఉపాధి పథకం ద్వారా 65 శాతం కుటుంబాలకు ఈ క్రింది విధంగా సహాయపడుతుంది.

1. భూమిని అభివృద్ధి పనులు చేపట్టడం.
2. భూమిని సారవంతం చేయడం (సిల్ట్ అప్లికేషన్)
3. భూగర్భ జలాలను పెంచి పంటను కాపాడడం,
4. సేంద్రీయ ఎరువులను ప్రోత్సహించడం,
5. పంట మార్పిడి విధానంలో భాగంగా పండ్ల తోటల పెంపకాన్ని విస్తరింప జేయడం,
6. పంట నిల్వకు, గ్రేడింగ్‌కు అవసరమైన గ్రామీణ గిడ్డంగుల నిర్మాణం,
7. వ్యవసాయ క్షేత్రాలకు రహదారి సౌకర్యం కల్పన,
8. వాటర్ షెడ్, నీరాంచల్ ప్రాజెక్ట్ కింద ప్రత్యేక చర్యల ద్వారా అధికంగా నీటిని వినియోగించిన గ్రామాలలో భూగర్భ జలాలను పెంపొందించడం.

MGNREGA క్రింద వ్యవసాయ అనుబంధ రంగాలకు 2018-19లో రెవెన్యూ వ్యయం రూ.4730 కోట్లను ప్రతిపాదించాం.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ మరియు అనుబంధ శాఖల బడ్జెట్ 2018-19 సంవత్సరానికి గాను మొత్తం రూ.19070.36 కోట్లను ప్రతిపాదించాం. ఇందులో రెవెన్యూ వ్యయం రూ.18602.98 కోట్లు మరియు రూ.467.38 కోట్లు పెట్టుబడి వ్యయాన్ని ప్రతిపాదించాం.

ఆకుపచ్చని లోకంలోకి ఆశల లోగిళ్లలోకి...
మంచికాలం మళ్లీ వచ్చింది...
చంద్రన్న మనస్సంతా ఆకుపచ్చని అమరావతి కోసమే...
రైతును ప్రపం పటాన గర్వంగా నిలబెట్టడమే...
చంద్రన్న ఆశయం
ఇదే మా ప్రభుత్వ ధ్యేయం.

*****

(ఆ సందర్భంగా ట్రెజరీ బెంచ్ వైపు సభ్యుల నుంచి సభలో చప్పట్లు వినిపించాయి)

MR.SPEAKER: The House stands adjourned to meet on 12th March, 2018 at 9.00 A.M.

(Then the House adjourned at 2.P.M. to meet again on Monday the 12th of March, 2018 at 9.00 A.M.).

“Published under Rule 347 of the Rules Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati.”